


Creative Circle

విషయానుక్రమణిక

విడి ప్రతి వెలరు. 3.50



ముఖచిత్రం
డ్రీమ్ గర్ల్ ఖుష్బూ
ఫొటో జగ్ మోహన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులే యవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 21

13-1-1989

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు

సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్ (1938 - 1972)

శ్రీ విభవ నామ సం.
పుష్య శు షష్ఠి

అనుకోకుండా తలయెత్తిన "సున్నితమైన సమస్య!"

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్కసారిగా అనుకోని రీతిలో అస్తవ్యస్త స్థితి ఏర్పడిపోయింది' రాష్ట్రంలో ప్రతిపక్ష రాజకీయ పార్టీ(లు), ప్రభుత్వ పాలన చేస్తున్న తెలుగుదేశంపార్టీ- ఇవి పరస్పర నిందారోపణలు, దూషణ తిరస్కారాదులు, చేసుకోవడం విడ్డూరమేమీ కాదు- ప్రజాస్వామిక పద్ధతిని, కోరి వరించిన మనం- దీన్ని దీపం క్రింద' వదలకుండా వుండె నీడను వరించినట్లే- భరించవలసి వస్తున్నది ' ఒక్కోసారి ఈ పార్టీ తగాదాలు దిగజారి పోయిన స్థితి చూస్తూంటే సామాన్య పౌరులకి-భయం, విరక్తీ కూడా పుడుతున్నాయి' కాని యిప్పుడిది మరొక మలుపు తిరిగి, అస్త వ్యస్త స్థితినుంచి అయోమయ స్థితికి దారి తీస్తున్నట్లుగా కనపడుతున్నది గత డిసెంబర్ చివరి వారంలో, నాలుగు కోస్తా జిల్లాల్లో చెలరేగిన విధ్వంసకాండకు కాంగ్రెస్, తెలుగుదేశంపార్టీలు-పరస్పరం మాటల యీటెలు" దూసుకున్నది చాలక అందరూ పోలీసులనే వ్రేలెత్తి చూపించారు'- మంత్రివర్గం అత్యవసరంగా సమావేశమైనప్పుడు కూడా చాలామంది మంత్రులు పోలీసులదే ఈ బాధ్యత అంతా' అంటూ విమర్శల నిప్పులు కురిపించటంతో, పోలీసు వర్గాలలో ముఖ్యంగా, ఐ పి యస్, ఆదిగాగల పోలీసు ఉన్నత వర్గాలలో తీవ్ర సంచలనం కలిగింది ఆదివరకే 'పోలీసు శాఖ'లో రాజకీయాల జోక్యం కారణంగానో, లేదా ఉద్యోగ సదుపాయాలలో ఏర్పడ్డ అసంతృప్తి కారణంగానో, చాలావరకూ, ఆందోళనకర స్థితి'-నివురుగప్పిన నిప్పులాగ వున్నది కాబోలు- అది యీ మధ్య తల ఎత్తిన విమర్శలు, ఆరోపణల శర పరం పరకు తట్టుకోలేక కట్టలు తెగినట్లు కనిపిస్తున్నది. ఆంధ్రపదేశ్ పోలీసు అదికారుల సంఘం త్వరలో నే అల్లర్లు చెలరేగిన ప్రాంతంలో ని పోలీస్ స్టేషన్లను తాము నేరుగా దర్శించి, ఎక్కడెక్కడ రాజకీయ జోక్యం వల్ల అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయో దర్యాప్తు చేసి, బయటపెడతామన్నంత వరకూ వెళ్ళింది పరిస్థితి' ఇది చాలక, పులి మీద పుట్ర అన్నట్లు- ఐ ఏ ఎస్. అధికారుల సంఘం (రాష్ట్ర శాఖ) కూడా రాష్ట్రప్రభుత్వం మీద 'ఫిర్యాదులు' అనేకం ఏకరువు పెడుతూ రచ్చకెక్కింది' ఈ సంఘం కార్యదర్శి "కక్ష సాధింపు" చర్యలకు 'ఏంటీ కరప్షన్ బ్యూరో' శాఖ వారి 'దాడు'లకు- ప్రమోషన్లు యివ్వడంలో జరుగుతున్నాయన్న అవకతవకలకు సంబంధించి లెక్కలు, ఉదాహరణలూ పేర్కొంటూ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటన చేయడం- అమిత ఆశ్చర్యాన్నీ, కొంత ఆందోళనని కలిగిస్తున్నది

బ్రిటిష్‌వారి కాలంలో ఐ సి ఎస్ కేడర్‌లో ఉండే వారంతా, సాక్షాత్తూ దొరలే' దొరల పాలనే కదా వుండేది కలెక్టరుగారు దొరగారు జిల్లా పోలీసు అదికారి దొరగారే' ఇప్పటికీ యీ శాఖ యిండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌గా పేరు మార్చుకున్నప్పటికీ క్రింది వుద్యోగులు వీరిని, 'దొర' గారనే రిఫర్ చేస్తారు' అయితే, ప్రజల వోట్లు పడ్డ రాజకీయ పార్టీల అభ్యర్థులు- మంత్రులుగానో, ఎం. పి. లు గానో, ఎమ్ ఎల్. ఏ లుగానో మారి, ప్రజాప్రతినిధులై యీ అధికారులను కేవలం తమ తాబేదారులుగా 'ట్రీట్' చేస్తున్నప్పుడు, "బురాక్రసీ"కీ "డెమోక్రసీ'కి మధ్య రాకూడని "వైరం" వచ్చేస్తూ వుంటుంది. యీ ప్రమాదం యిటీవల విపరీతమైన ప్రజాబలంతో, మెజారిటీ శక్తితో అధికారాల్లోకి వచ్చిన వారు గుర్తించలేకపోయి ఉండవచ్చును. ప్రధానమంత్రి కలెక్టర్లను దేశం మొత్తం మీద పిలిపించి- సభ పెట్టి, వారికి ఉద్బోధించటమూ, రాష్ట్రం (రాష్ట్రాల)లోని పెద్దలు చాలామందికి, 'కినుక' తెప్పించింది. అది చిన్న నిప్పు 'రవ్వ' మాత్రమే కావొచ్చు! కానీ, దాన్ని విస్మరించిన ఫలితం కూడానా యిది? అని అనుమానించడంలో తప్పులేదు' ఏది ఏమైనా, మన రాష్ట్రపాలనకి ప్రజలసంఘ జీవితం చట్టబద్ధంగా గడవడానికి- ఐ ఎ యస్ , ఐ పి యస్ , కేడర్ ఉద్యోగులలోని "క్రమశిక్షణ", "కట్టుబాటు", నియమ నిబంధనల పట్లగల అతి విస్తారమైన భక్తిశ్రద్ధలు ఎట్టి పరిస్థితులలోను చెదిరిపోరాదు అదే విధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం కూడా నిస్తేజమై, అప్రతిష్టపాలు కాకూడదు ఇది తక్షణం, ఉభయ వర్గాలు పరిష్కరించుకోవలసిన అత్యవసర సమస్య రచ్చకెక్కినది చాలు' సమగ్రంగా, కూలంకషంగా, యీ వర్గాలలో కలిగిన రకరకాల అసంతృప్తిని తొలగించే విదంగా, ప్రభుత్వం ఆయా 'కేసు'లను పరిశీలించి చట్టయుతంగా, హేతుబద్ధంగా-పరిష్కరించుకోవడం- అవసరం'

(12-1-1989)

ముఖ్య సంపాదకుడు శివలెంక రాధాకృష్ణ

అస్వయిజరి సంపాదకుడు : వీరాజీ

ముద్రాపకుడు ప్రచురణకర్త శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్; గాంధీనగరం, విజయవాడ 3. ఫోన్‌లు: 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం



వాళ్ల అమ్మకన్నా "మిన్న" ఈ అన్నులమిన్న– ఎవరనుకున్నారు?–

"ప్రో"తిమాబేడీ కబీర్‌బేడీల పేర్లు మీకు తెలిసే వుంటాయి! ప్రతిమా (వాళ్లు ప్రోతిమా అంటా[illegible]) [illegible] అంటే యిండియాలో మొట్ట మొదట "స్ట్రీకింగ్" చేసిన డేరింగ్‌లేడీ!

[illegible] "బేడీ"లు దంపతులు కాదుకాని వారి దాంపత్య [illegible] "పూజా" [illegible] పద్దెనిమిది సంవత్సరాల అందాల [illegible] యిప్పుడు వాళ్ల "అమ్మ" [illegible] నాన్న పేరు [illegible]గులోకి తీసుకొని వస్తోంది! ఈ అమ్మాయి తల్లి[illegible] చాలా "అందగత్తె" వొయ్యారి, ఒప్పులకుప్ప—"గొప్ప" స్వతంత్రభావాలుగల "టీనేజర్"—[illegible]ంది సినిమా తెరని [illegible]దెక్కించనున్న "పూజా" అందాల విగ్రహ సౌష్ఠవ ప్రమాణాలు 36-23-34-23 [illegible]ల త అంటే పూర్వీకవులు కూడా పడిచస్తా[illegible]!

తెగసిగ్గు

ఈ అందాలబాల తొలి చిత్రం పేరు "విషకన్య"– తల్లిమీద పుకార్లున్నట్లే కూతురుమీద చాలా వున్నాయి. కాని ఆమెని ఎరిగిన వారంతా– 18 సంవత్సరాల హుషారైన అల్లరిపిల్ల అంటారు.

ఈ మాటే పూజాతో అంటే "నేను చిన్నప్పుడు తెగ



"పూజాబేడీ" రంగప్రవేశం

సిగ్గుపడిపోయేదాన్ని. నిజానికి ఎవరైనా నన్ను చూసి "హాయ్" అంటే యించుమించు వాడిపోయి మూర్ఛపోయేదాన్ని. అఫ్‌కోర్సు అప్పుడు నా వయస్సు పన్నెండేళ్లు" అన్నది.

ప్రశ్న : పన్నెం[illegible] చాలా తక్కువే! మరి అప్పుడు [illegible]కుంటూ వుండేదానివా? [illegible]

జవాబు : [illegible] లారెన్సు స్కూలు (బోర్డింగ్ [illegible]) [illegible] వాళ్లు చాలా "[illegible]" [illegible]ంధించేసేవారు! [illegible] నేను [illegible] [illegible]తింది. [illegible] చేయడం [illegible] వాళ్ళి పగలగొట్ట[illegible] [illegible] పారిపోయి [illegible] "పూటు"గా [illegible]తిరిగివచ్చి తన్నులు తినేసేవాళ్ళం. "అమ్మాయి[illegible] వొన్నలు దగ్గరలో వుంటే [illegible] అందులో చేరబడ్డాం [illegible] అవలేదనుకో[illegible] [illegible]త్సరాలు [illegible] తర్వా[illegible]

ప్రశ్న : అమ్మానాన్నలమీద నీ అభిప్రాయం చెప్పగలవా పూజా!

జవాబు : మా తల్లిదండ్రులు కూడా



మామూలు మనుషులేగా! వాళ్ళకి తెల్సు యిట్లా ఆ యిద్దరూ విడిపోతే నా చిన్నారి మనసు ఎంత క్షోభిస్తుందో... కాని ఏం చేస్తాం.. విడిపోయారు. మా "పాపా" మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నప్పుడు మా అమ్మ యిలా అంది "నాన్న వెళ్ళిపోయాడమ్మా... అక్కడాయనకి హాయిగా వుంది– వెళ్ళనీ– మనమంతా 'నాన్న' సంతోషంగా వుండాలనే కోరుకుందాం" అంతేనా యింకాయిలా అంది "ప్రతిమా" బేడీ "మేం విడిపోయాకా, ఆయన ఆ యింట్లో ఒంటరివాడయిపోయాడు... అతని కెవరైనా తోడుకావాలి మరి... అందుకే మీ నాన్న మళ్ళీ పెళ్ళాడాలని నేనే ఒత్తిడి చేశాను"–

అందుకే నేను అమ్మ "వొడి" వెచ్చదనంలో ఆ బాధ తట్టుకోగలిగాను.

ప్రశ్న : మీ "డాడీ" యిప్పుడు బొంబాయికి వచ్చేశారుకదూ?

పూజా : అవును... మా యింటికి దగ్గరగా వున్న "హాలిడే యిన్"లో నే దిగారు మా "డాడీ". ఆయన్ని కలుసుకోడం గొప్పగావుంది. ఆయన అమెరికాలో గాక యిండియాలో వుండాలని నా కోరిక. ఎందుకంటే నేనిక్కడ సినిమాస్టార్నైనాను"

ప్రశ్న : "యవ్వనమే మధురకాలము" కదూ? ఎలా వుంది మీ "యంగ్ వర్ల్డ్" పాత కాలంతో పోల్చితే?

నాటికీ నేటికీ తేడా

పూజా : వోహ్! చాలా తేడా మా అమ్మ చిన్నప్పుడే– టైట్ ప్యాంట్స్ తొడుక్కుని కాలేజీలకు వెళ్ళనిచ్చే వారుకాదుట! హాయిగా హాట్‌ప్యాంట్స్, నల్ల కళ్ళద్దాలు– విరబోసిన షాంపూడ్' (తలంటుకున్న జుత్తు) హెయిర్"లతో కాలేజీలకు వెళ్తాం మేం. వాళ్ళ చిన్నప్పుడు మా అమ్మకి పాకెట్‌మనీ' లేదుట (అఫ్‌కోర్స్ లంగాలకి పాకెట్లు వుండవుగా)

ఎప్పుడేనా "అయిసుక్రీము" కొనుక్కుతింటే అదే పెద్ద పార్టీ అన్నమాట! కాని మాకేం– దర్జాగా షామియానాలువేసి పార్టీలు చేసుకుంటున్నాం– ఫైవ్‌స్టార్ హొటల్‌లో కబాబ్‌లు లాగించేస్తాం– పిక్‌నిక్‌లు పార్టీలు వో హాయెుని వుంది మా యవ్వనం–

ప్రశ్న : ఆఖరిసారిగా ఒక ప్రశ్న. అమెరికా ఎలా వుంది పూజా!

జవాబు : నన్నక్కడికి "హైస్కూలు" చదువు పూర్తి చేయటానికి పంపేసింది అమ్మ. క్లాసు రూముల్లో కూచోవాలంటే నాకు "బోరు" జరుగు గదుల్లో కూర్చొని "తోరో" గారి వేదాంతం పాఠాలు, లాజిక్ పాఠాలు వినాలంటే విసుగే మరి! కాని నా మనసంతా అమెరికా "సముద్ర తీరా"ల్లో (బీచ్‌లలో) విహరించేస్తూ వుండేది. పదెనిమిది మాసాల్లోనే ఏడాది పాఠాలు లాగించేశాను నేను– వీలు చిక్కితే "చలో బీచ్" అని పారిపోడమే! అమెరికాలో బీచ్‌లు "గ్రేట్"! మనదేశంలో ఎవ్వరూ "బీచ్"కి వెళ్ళరూ– అమెరికాలో అంతా అక్కడికే వెళ్తారు. (ఎందుకో).

ప్రశ్న : నిజంగా ఆఖరి ప్రశ్న ఫైవ్‌స్టార్ "హొటల్స్"కన్నా గొప్పగా వుంటాయా? సముద్ర తీరాలు!?

జ : వోహెూ! అయిదు నక్షత్ర హొటల్స్ అంటే "డబ్బు" నీళ్ళలాగా అయిపోతుంది! సొంతంగా ఆర్జించలేని యువతీ యువకులకి యీ స్టార్ హొటల్స్"లో "కాఫీ పార్టీ" చేసుకుంటేనే చాలు ఐదువందల రూపాయలైపోయి గుండె గుభేలుమంటుంది– అంతకన్నా హాయిగా నేనూ నా ఫ్రెండ్సు "అక్కా" బీచ్‌కి వెళ్ళిపోతాం– "బీరు" తాగేసి, కూచొని కబుర్లు చెప్పుకోడం– ఆనక లేచి నృత్యం చేయటం– ఆ తర్వాత పోలోమని సముద్రంలో దూకి స్నానాలు యీతలు కేరింతలు బాబోయ్! భలే "మజా"గా వుంటుంది– డబ్బు ఖర్చులేని ఆనందం అది!

పూజాబేడీకి "పాప్" మ్యూజిక్, రాక్ మ్యూజిక్ లాంటి హంగామా సంగీతాలంటే యిష్టం!– జరీనా వాహెబ్ మొగుడు ఆదిత్యపాంఛోలీతో చాలాకాలంగా జతకట్టిందీ అమ్మాయి– జరీనాకి ఓ కొడుకు కూడా వున్నాడు. ఈ మధ్యనే యీ యిద్దరు జరీనాకి దొరికిపోయారు– చాలా గొడవ అయిపోయింది!– నీ పెళ్ళాన్ని కొడుకునీ వొదిలేసి నాతో వస్తావా? రా– లేదా "గుడ్‌బై" అనేసిందిట పూజా!

"దమ్ములు లేని మగాడంటే నా కసహ్యం" అనేసింది ఈ అమ్మాయి– తల్లిని మించిన తనయ అంటారా?

☆☆☆

"జై" మీద "వెన్నీరాడై"



జైలలిత మీద జానకి అమ్మాళ్ పోటీ చేస్తే బాగుండేదని తెలుగు వాళ్ళు తేలికగా అనేస్తున్నారు కాని– అరవ వాళ్ళు మాత్రం యిలాంటి రిస్కు తీసుకోడం యిష్టం లేనట్టు–

వెండి తెర మీద లోగడ, జైలలితకి బాగా పోటీ యిచ్చిన వెన్నీరాడై నిర్మలని తీసుకొచ్చి "బోడి"లో నామినేషన్ వేయించారు. "బోడి" అన్నది జయలలిత గారి నియోజకవర్గం పేరు లెండి! "బోడి" నుంచి పోటీకి నామినేషన్ వేసిన వెంటనే నిర్మల "నేనే జయలలిత కన్నా ఎం. జి. ఆర్. ఆదర్శాలను అమలు చేయగల అన్నుల మిన్నని" అంటూ వో ప్రకటన విడుదల చేసింది! అవును! లోగడ యీ నిర్మలనే ఎమ్. జి. యార్ శాసనమండలి సభ్యురాల్ని చేద్దామని చాలా ప్రయత్నాలు చేశారు.

తాజా కాలమ్



ఆంధ్రాలో అస్తవ్యస్తత

రాష్ట్రం చిత్ర విచిత్ర అపాయకర సంక్షోభంలో పడిపోయినప్పుడు- రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు- పదవీ బాధ్యతల్ని ప్రధాన కార్యదర్శికి, మంత్రివర్గ ఉపసంహారానికి అప్పగించి, చైతన్య రథమెక్కి తన సంక్రాంతి పండుగని మద్రాసులో కరుణానిధి పోటీ చేస్తున్న నియోజకవర్గంలో నిప్పులు చెరుగుతూ ఉపన్యాసం చేస్తూ గడుపుకోవడం నిజంగా ధైర్యం సాహసం గల చర్యే అనుకోవాలి! రంగా హత్య, తదనంతర విధ్వంస కాండల మీద న్యాయ విచారణకు పాట్నా మాజీ ఛీఫ్ జస్టిస్ కె. బి. యన్ సింగ్ పేరును ప్రకటించి- మూడు మాసాల కాలంలో నివేదిక యివ్వమని కోరామని చెబుతూ ఎన్. టి. ఆర్ రాష్ట్రం వదిలి పెట్టి వెళ్లారు. రెండో వైపు కాంగ్రెసువారు రాష్ట్రంలో 5 లక్షల మందితో ఒక రోజు నిరాహార దీక్షలు- ఆ వెనుకనే, రంగా సతీమణి రత్నకుమారి ఆమరణ నిరాహారదీక్ష వల్ల ప్రత్యక్షంగాను- అయి ఏ యస్., ఐ. పి. యస్‌ల అసంతృప్తి బావుటా వల్ల పరోక్షంగాను- బలపడి తమ డిమాండ్లను ముఖ్యంగా సి. బి. ఐ. దర్యాప్తు కావాలన్నదాన్ని- ఉధృతం చేసి టి. డి. పి. పార్టీకి "ఉచ్చు" బిగించాలని చూస్తున్న దశలో రాస్తున్న "యీ తాజా కాలమ్" కూడా శాంతంగా ఎక్కడ వున్నదా అని వెతుక్కుంటూ చూస్తుంటే- ఉపఖండంలో శ్రీలంకలో 68 నెలల తరువాత తొలగిపోయిన "యమర్జన్సీ" శుభవార్త కనపడ్డది.

శ్రీలంక చరిత్రలో మలుపు


ఉపఖండంలో శాంతి అంటే మొన్నమొన్నటి దాకా వింతగా వుండేది! శ్రీలంక పేరెత్తితే చాలు అల్లర్లు, చావులు- బాంబులు; విధ్వంసకాండలు యివే కనిపించేవి. ఐదు సంవత్సరాల ఎనిమిది మాసాల తరువాత అక్కడ అత్యవసర పరిస్థితి ఎత్తివేయగల ధైర్యం ప్రేమదాస గవర్నమెంటుకి వచ్చింది. ఈ వారంలో శ్రీలంక నుంచి రెండో పటాలం భారతీయ సైనికులు కూడా- పెట్టే బేడా సర్దుకొని వోడలెక్కేశారు!- తాను దేశాధ్యక్షునిగా యెన్నుకోబడితే- ఇండియన్ ఆర్మీని యిరవై నాలుగు గంటలలో సముద్రం దాటిస్తానన్న ప్రేమదాస- జనవరి రెండున గద్దె ఎక్కిన దగ్గర్నించి చాలా ధైర్యంగానే నిర్ణయాలు తీసుకుంటున్నారు.

వచ్చే నెల అక్కడ జరుగబోయే పార్లమెంటు ఎన్నికలకు "తుఫ్" వర్గంతో సహ ఆందోళనకారుల వర్గాలు నాలుగూ అయత్తమవుతున్నాయి! వెనకటికి శ్రీమతి యిందిరాగాంధీ బంగ్లాదేశ్‌కి పోయి యుద్ధం చేసి; అక్కడి ప్రజలకి పాకిస్తాన్ "కబ్జా" నుంచి విముక్తి ప్రసాదిస్తే- ఆ తరువాత యేర్పడ్డ ప్రభుత్వాలు- ఆ విశ్వాసం పిసరంత లేకుండా చీటికీ మాటికీ మనదేశం మీద "దుమ్మెత్తి" పోయడం ప్రారంభించాయి! అట్లాగా, పోయినేడాది ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీలంకతో అక్కడి "తమిళుల" కోసమే అనుకోండి- చేసుకున్న ఒప్పందం యింటా బయటా కూడా, తీవ్రమైన విమర్శలకు గురి అయింది. వృద్ధ సింహళ సింహం జయవర్ధనే చాలా మారాలోచన గల పెద్దమనిషి. నీ చేత్తో నా నెత్తి మీద తలుపు తీసేయి అన్న పద్ధతిలో శ్రీలంకలోని ఉత్తరాది ఆందోళనని అణచి వేయటానికి భారతీయ సేనలనే పిలుపునిచ్చాడు! తమిళ గెరిల్లాల మీద భారతీయ సేనలు యుద్ధంలాంటిది చేయడంతో- సింహళ సేనలకి ధన ప్రాణ మానరక్షణ లభించింది. ఏది ఏమైతేనేం తమిళ ప్రాంతాలకో స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రం ఏర్పడ్డది. గెరిల్లా దళాలు కూడా రాజకీయ మార్గంలో - ఎన్నికల రంగంలోకి దిగాలనుకోడంతో - ఐదారు సంవత్సరాలుగా రక్తసిక్తమై పోయిన యీ బుద్ధదేవుడి లంకలో మామూలు పరిస్థితులు నెలకొంటున్నాయనుకోగలుగుతున్నాం! యల్. టి. టి. ఇ. వర్గాలవారు ప్రాణాలను లెక్క చేయని రకం! వారు కూడా ఎలక్షన్ల రంగంలోకి దూకితే "లంక" మళ్లీ పచ్చగా మారుతుంది.

సైన్యాల ఉపసంహరణల వారం!

పోయిన వారమంతా ఒక రకంగా సైన్యాలు అవి పరాయి ప్రాంతాలలో తిష్టవేసి వున్న చోటు నుంచి కదలడం జరిగింది!


అంగోలా రాజధాని "లువాండా" నుంచి క్యూబా సైన్యాలు యింటి దారి పట్టడానికి సిద్ధమైనాయి! "అంగోలా" నుంచి కుటుంబాలను తీసుకొని "హవానా" విమానాశ్రయం చేరిన సైన్యం సంఖ్య కేవలం 450 మందే కావొచ్చును. కాని- సూత్రప్రాయంగా "నమీబియా"కి యీ సంవత్సరం ఏప్రిల్ ఒకటి (ఆల్ ఫూల్స్‌డే కనుక భయంగానే వుంది) నాటికి స్వతంత్రం లభించేటందుకు యిది అంగీకారమే అవుతుంది. అంగోలా, క్యూబా, దక్షిణాఫ్రికాల మధ్య అమెరికా ప్రాబల్యంతో కుదిరిన ఒప్పందం మధ్యలో నే భగ్నం కాకూడదని ప్రపంచ స్వేచ్ఛా ప్రియులంతా కోరుకుంటున్నారు-



అంగోలా నుంచి నిష్క్రమిస్తున్న క్యూబా సైన్యం.

రీగన్‌గారి చివరి దెబ్బ!


తిరిగే కాలూ, తిట్టే నోరూ వూరికే వుండలేవన్నట్లు – అమెరికా మధ్యధరా సముద్రంలో రెండు లిబియన్ ఫైటర్ విమానాల్ని పిట్టల్ని ప్రేల్చినట్లు ప్రేల్చి పారేసింది. అయితే 8 సంవత్సరాలుగా అమెరికా అధ్యక్షుడు రీగన్‌తో



సమానంగా వాగ్యుద్ధం- అవసరమయితే యుద్ధం రెండూ చేస్తున్న కర్నల్ గడ్డాఫీ ఒక ప్రక్క తిట్లను లంకించుకుంటే, ప్రపంచ రాజ్యాలన్నింటికి అన్యాయం జరిగి పోతున్నది "రక్షించండర్రో" అంటూ ఐరాసలో ప్రతిధ్వనించేలాగా ఆర్తనాదం చేశాడు. లిబియా చిన్న ఆఫ్రికన్ దేశం. 1957లో అక్కడ దండిగా చమురు బావులు బయటపడటంతో అది పాశ్చాత్య దేశాల దృష్టిని బాగా ఆకర్షించింది! లిబియాలో ప్రపంచ వినాశానికి హేతువు కాగల "రసాయనిక విషవాయువు" తయారు చేసే పెద్ద కర్మాగారం వున్నదని రీగన్‌గారి వాదం – తానెలాగ గద్దె దిగిపోతున్నాడు యీ నెల 20వ తేదీన. ఈలోగా గడాఫీ మీద దెబ్బతియ్యటానికి ఆయనకి దొరికిన సాకులో యిదొకటి! కర్నల్ గడాఫీ తన దేశం వచ్చిన అదివరకే అక్కడే మకాం వేసివున్న విదేశీ విలేఖరులందర్ని లిబియా రాజధాని ట్రిపోలీకి కాస్త దూరంలో వున్న ఒక ఫ్యాక్టరీకి బాగా ప్రొద్దు పోయాకా వెళ్లి చూడనిచ్చాడు. అది మందులు (మెడిసన్స్ అన్నమాట) తయారు చేసే "ప్లాంట్" అంటారు లిబియన్లు! అవునో కాదో లోపలికి పూర్తిగా వెళ్లి చూడలేక పోయినామని కొంతమంది విలేఖరులంటారు– అనండి అనకపొండి మొత్తం విదేశీ విలేఖరులు ముఖ్యంగా అమెరికన్ విలేఖరులంతా మా దేశం వొదిలి పొండి అని కర్నల్ గడ్డాఫీ– అందరినీ తరిమేశాడు. ఇక జార్జి బుష్‌గారి హయాంలో అమెరికన్ ఫైటర్ బాంబర్ విమానాలు మధ్యధరా సముద్ర విహారానికి వస్తాయో రావో చూడాలి!

వీరాజీ

మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి



ముందుగానే వండిన

ఫారెక్స్®-వెజ్




6 నెలల నుంచి

క్రొత్త ఫారెక్స్-వెజ్ విటమిన్లు సమృద్ధిగా గల కాయగూరలు-క్యారట్లు, టమాటాలలోని మరియు పెసరపప్పులోని సహజమైన పోషణ గుణములతో కూడినది.

ముందుగానే వండినది, కనుక మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణశక్తికి అనుకూలమైనది.

ఫారెక్స్-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.



ఫారెక్స్ పోషకాహారాల శ్రేణిలో ఇప్పుడు కలవు: 1. పాలతో కూడిన ఫారెక్స్-సిరియల్ 2. ఫారెక్స్-వెజ్ 3. ఫారెక్స్-ఎగ్

GX/31/244 TEL

సీరియల్

సూపర్ గర్ల్



వింజమూరి విజయ శాంతి

(గత సంచిక తరువాయి)

"శత్రువులు రహస్యం పసికట్టారు పారిపో విజయ వాడ వెళ్ళి లాయర్ రంగనాధంని కలిసి యిచ్చెయ్ ప్లీజ్ '

అతి ప్రయత్నం మీద ప్రాణం శరీరంలో నుండి ఎగిరిపోతున్న దయనీయ పరిస్థితిలో. దాన్ని ఓ నిమిషం పాటు తనని విడిచి పోకుండా సర్వశక్తులూ కూడదీసుకొని పట్టుకుని. తన గుండెల్లో నుండి పొంగి వస్తున్న రక్తంతోనే ఎంతో కష్టపడి వ్రాసిన ఆ అదృష్ట వాక్యాల్ని జాగ్రత్తగా మనసుకి పట్టించుకున్న కార్తి కళ్ళల్లో అప్రయత్నంగా నీళ్ళు తిరిగాయి

ఆ సాయంత్రం వరకూ ఈమెని గురించి తనకి అసలు తెలీదు కేవలం ఆమె దీన స్థితికి జాలిపడి ఈ సాయం చెయ్యడానికి ఒప్పుకుంది తను! తన నుండి ఆశించిన సాయాన్ని పొందకుండానే ఆమె ఆ మర్మార్గులకి బలయిపోయింది ఎలాగైనా సరే ఈ సూట్‌కేస్‌ని తను ఆమె కోరిన వ్యక్తికి అందించాలి

హఠాత్తుగా తను చాలా అపాయకరమైన ప్రదేశంలో పరిస్థితులలో వున్నవిషయం గుర్తుకు వచ్చింది కార్తికి

"సారీ రాణీ ప్రాణాలతో వున్న నిన్ను కలుసుకోలేక పోయినా... నువ్వు కోరిన సాయం చేస్తాను! విజయవాడవెళ్ళి ఆ వ్యక్తిని కలుస్తాను... గుడ్‌బై మై ఫ్రెండ్...." మెరుపులా కదిలి ఆ ఇంటిని వదిలి పెట్టి బయటికి వచ్చిందామె.

అంతే! ఓ వీధి కుక్క ఆమెని చూసి చెవులు, గింగుర్లు ఎత్తేలా మొరవసాగింది కార్తి! తృళ్ళిపడి చూసింది భయంకరంగా మొరుగుతూ ఆమె వెంటబడిందది! దాన్ని నరికి పోగులు పెట్టాలన్నంత కోపం వచ్చింది కార్తికి

శత్రువులు మళ్ళీ ఇక్కడికి తన కోసం రావటం అంటూ జరిగితే దీని గోల విన్నారంటే తన పని గోవిందా! ఒక్క క్షణం పాటు ఏం చెయ్యాలో దిక్కు తోచనట్టుగా నిలబడి పోయింది కార్తి! సరిగ్గా అప్పుడే అర్థమైంది కార్తికి ఆ గజ్జి కుక్క తన పాలిట దైవం అని

వీది లైట్లు కూడా వెలగకుండా మసక చీకటిగా వున్న ఆ సందులోకి దూసుకు వచ్చింది తనని తరిమిన రాణి శత్రువుల తాలూకు జీప్‌కు కార్తి అదిరిపడింది అరక్షణంలో ప్రక్కనున్న ఎలక్ట్రిక్ స్తంభం చాటుకి తప్పుకుందామె

కానీ ఆ గ్రామసింహం మాత్రం ఆమెని వదలి పెట్టలేదు! అలాగే మొరుగుతూ ఆమెని చూస్తూ నిలబడింది! ఇక కోపాన్ని నిగ్రహించుకోవడం కార్తి వలన కాలేదు! అలాగే సూట్‌కేస్ నెత్తి దాని నెత్తిన బాదింది బలంగా! అంతే! 'కుయ్యో'మంటూ పారిపోయిందా శునకరాజం!

రెండు నిమిషాల తరువాత రాణి ఇంటి ఆవరణలోకి వెళ్ళిన ఆ జీపు మళ్ళీ వెనుకకు తిరిగి వచ్చి ఆ సందు దాటిపోయింది!

"గుడ్ గాడ్ " కార్తి మెల్లగా స్థంభం చాటు నుండి బయటికి వచ్చింది

ఆమెకి అల్లంత దూరంలో నిలబడి తోకని వూపసాగింది ఇందాకటి గజ్జి కుక్క!

"బుద్ధి వచ్చిందా ఫ్రెండ్? ఒకే ఒక్క దెబ్బతో దారికి వచ్చావు! అయినా నీకు నేను థాంక్స్ చెప్పుకోవాలిలే! నీ గొడవ పుణ్యమాని ఇవతలే ఆగిపోయ్యాను! లేకపోతే సరాసరి వాళ్ళకి ఎదురెళ్ళి ఎంచక్కా వాళ్ళ చేతుల్లో చిక్కి పొయ్యేదాన్ని! సారీ ఫ్రెండ్ ప్రస్తుతం నీకు పెద్దగా ఫైకి కూడా

జరిగిన కథ-1: కార్తికి అంకుల్‌వాళ్ళ ఎదురింట్లో నుంచి ఒక ఉత్తరం అందుతుంది. ఆ ఉత్తరంలో చెప్పిన ప్రకారం రాణికి సాయం చెయ్యదలచుకుంటుంది కార్తి. చెప్పిన పని చేసుకుని రాణి దగ్గరికి వెళ్ళేసరికి రాణి చనిపోయి రక్తపు మడుగులో పడిఉంటుంది.

కృతజ్ఞతలు తెలుపుకోలేని నిస్సహాయ స్థితిలో వున్నాను " ఆప్యాయంగా దాని వైపు చూసి చప్పుడు కాకుండా ఆ సందు దాటి పోవడానికి ముందుకి అడుగు వెయ్యబోతున్న కార్తి

ఈ దాపుల్లో శత్రువులు మాటు వేసి వుండరు గదా?" అన్న అనుమానంతో ఒక్క క్షణం తటపటాయింపుగా ఆగిపోయింది!

అంతలోనే ఆమె ధైర్యం తెచ్చుకుంది

కానీ అంతగా అయితే అరిచి గోల చేస్తుంది! రివాల్వర్‌తో బెదిరించి పారిపోతుంది అంతేగానీ వాళ్ళ చేతికి చిక్కదు! ఈ సూట్‌కేస్‌ని తన ప్రాణం పోయినా వారికి అందనీయదు!

మొండిధైర్యంతో ముందుకి అడుగేస్తున్న కార్తి, తనని ఎవరో అనుసరిస్తున్నట్టుగా అనుమానించి ఒంటి మీద రోమాలు నిక్క పొడుచుకోగా మెల్లగా ప్యాంట్ జేబులో నుండి రివాల్వర్‌ని తీసి చప్పున వెనుదిరిగింది అప్పటిదాకా ఆమెని వెంబడిస్తూ వస్తున్న గజ్జి కుక్క "కుంయ్ కుంయ్"మంటూ తోక ఆడించసాగింది! కార్తికి ధైర్యం వచ్చింది!

"నువ్వా! ఫ్రెండ్? నువ్వూ వస్తావా? ఓ కె! నాకూ కాస్త ధైర్యంగా వుంటుంది కమాన్ " మనసులో అనుకుంటూ

"ఇస్కో ఇస్కో" చిన్నగా అంటూ చిటికేస్తూ ముందుకి నడవసాగింది!

ఈసారి అత్యంత ఉత్సాహంగా ధైర్యంగా ఆమెని అనుసరించసాగింది ఆ కుక్క!

అంతగా తనేదైనా ప్రమాదంలో చిక్కుకుంటే తన శక్తి మేరకు మొరిగి తనూ కాస్త సాయం చేస్తుందీ శునకరాజం..!"

అలా కార్తి ఆమె వెనుక ఆ గజ్జి కుక్క మెల్లగా ఆ సందు చివరిదాకా వచ్చారు. మెల్లగా జాగ్రత్తగా పరిసరాలను గమనిస్తూ చకచక నడుస్తూ వచ్చి ఆ సందు దాటి 'వీధిలోకి ప్రవేశించిందామె! వీధి మొదట్లో నిలబడి నిశితంగా చుట్టు ప్రక్కలకి దృష్టి సారించి పరిశోధిస్తున్నట్టుగా చూసి అక్కడ అనుమానించదగింది ఏదీ లేదని నిశ్చయించుకుని గబగబా బంకు వెనక దాచి వున్న స్కూటర్ దగ్గరికి చేరుకొని దాని మీద కూర్చుందామె!

అదే సమయంలో గట్టిగా మొరిగింది ఆమెను వెన్నంటి వచ్చిన కుక్క! ఉలిక్కి పడి సూట్‌కేస్‌ని గుండెలకి హత్తుకుని బంకు చాటు నుండి ముందుకి తొంగి చూసింది కార్తి!

రాణి యిల్లు వున్న సందులో నుండి ఇద్దరు వ్యక్తులు గబగబా పరుగెత్తుకు వస్తున్నారు.

ఎవరు వాళ్ళు? ఉలిక్కిపడింది కార్తి!

జీపులో తనని వెంబడించిన నలుగురు వ్యక్తులూ జీపులోనే వున్నారు వీళ్ళు ఎవరైనట్టు? తనని

గమనించి వెంబడించడం లేదు గదా? అదే నిజమయిన పక్షంలో అక్కడే తన మీద దాడి చెయ్యలేదేం?

ఎప్పుడు వెళ్ళిందో కార్తి ఫ్రెండ్ గజ్జి కుక్క 'భౌ'మంటూ వారి మీదకి వెళ్ళింది! అదిరిపడ్డ వారు కార్తి వున్న వైపుకి పరుగెత్తుకు రాసాగారు! కార్తి గుండె ఝల్లుమంది!

నిటారుగా రివాల్వర్‌తో . నిలబడిందామె ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా! కానీ ఆమె వూహించిన దానికి వ్యతిరేకంగా వారు ఆ ప్రక్కనే వున్న మరో బంకు చాటుకి పరుగెత్తారు అప్పుడే గమనించిందామె అక్కడే వున్న మరో స్కూటర్‌ని! వెంటనే దాన్ని స్టార్ట్ చేసుకొని బయలుదేరారు వారు! తేలిగ్గా వూపిరి పీల్చుకోబోయింది కార్తి .

ఇంతలో జరిగింది ఆ భయంకర సంఘటన!

వారు పది గజాలైనా వెళ్ళకుండానే రెండో వైపు నుండి వచ్చింది ఇందాకటి జీపు! దాన్ని గమనించి స్కూటర్ మీది వ్యక్తులు స్పీడ్‌ని హెచ్చించారు! అది గమనించి నట్టు రెట్టింపు వేగంతో ముందుకి రాసాగింది జీపు. కార్తి చూస్తుండగానే ఆ జీప్ అదే వేగంతో వెళ్ళి స్కూటర్‌ని గుద్దేసింది! స్కూటర్ మీద వున్న ఆ వ్యక్తులిద్దరూ ఏదో రాక్షస హస్తం కసిగా విసిరేసినట్లు ఇంతెత్తున పైకి ఎగిరి చెరో వైపుకి పడిపొయ్యారు!

కానీ జీపు ఆగలేదు! భయంకరమైన చప్పుడుతో వెనక్కి రాసాగింది! బొమ్మలా నిలబడి ఆ భయంకర దృశ్యాన్ని చూస్తున్న కార్తిలో అప్పటికి చలనం వచ్చింది! ముందుకు వస్తున్న ప్రమాదాన్ని గుర్తించిందామె! ఆ జీపు డ్రైవర్ కంట్రోలు తప్పి పోయింది!

క్షణం ఆలస్యం చేసినా తను వున్న వైపుకి దూసుకు వచ్చి బంక్‌ని గుద్దెయ్యడం ఖాయం! వెంటనే గుండె దడని అదుపు చేసుకొంటూ స్కూటర్‌ని స్టార్ట్ చేసిందామె!

ఆమె ఆ చోటున్నివదలడం వేగంగా వస్తున్న జీపు భయంకరమైన చప్పుడుతో బంకుని గుద్దెయ్యటం ఒక్కసారి జరిగిపోయింది! తోచిన దిక్కుగా పిచ్చి వేగంతో వస్తున్న తను మళ్ళీ రాణి ఇల్లు వున్న సందులోకే ప్రవేశించిందని ఇప్పుడు రాణి ఇంట్లో లైట్లు వెలగటం లేదని గ్రహించడమే గాక, తను వూహించినట్టు జీపు పల్టీలు కొట్టి దాంట్లో వున్న ఆ నలుగురు వ్యక్తులూ నుగ్గు నుగ్గు అయిపోలేదనీ ప్రమాదం నుండి తప్పించ కోవడమే గాక తనని గమనించి తరుముకు వస్తోందనీ కూడా గ్రహించింది


ఆమెకి ఒక్క క్షణం గుండె ఆగినంత పనయింది! ఆమె స్పీడు పెంచింది! ఏ క్షణంలో స్కూటర్ తన కంట్రోలు తప్పి ఏ ఇంటికి ఏ గోడకి గుద్దుకుంటుందోనన్న భయం ఆమెకి పిచ్చి ఎత్తేలా చేసింది!

రెండు నిమిషాల తరువాత ఆమె వెళుతూన్న సన్నని ఆ రోడ్డు మరో సందులోకి మళ్ళింది! అక్కడ పోను పోను చాలా ఇరుగ్గాతయారయింది ఆ రోడ్డు! స్కూటర్ తప్ప మరే వాహనాలు వెళ్ళడానికి వీలులేని విధంగా వుంది ఆ ఇరుకు సందు!

అక్కడ నివసించేదంతా మధ్యతరగతి వాళ్ళని చూడగానే తెలుస్తోంది! అప్పటికిగానీ ధైర్యం రాలేదు కార్తికి! మరో నిముషం తరువాత ఆ రోడ్డు అంతమయి పోయింది! ముళ్ళ పొదలూ తుప్పలూ వున్న ఖాళీ ప్రదేశం ప్రారంభమయింది అక్కడి నుండి దాంట్లోకి వెళితే సులభంగా శత్రువుల కంటపడటం ఖాయమే గాక వారి చేతికి చిక్కిపోవటం కూడా ఖాయమే! స్కూటర్‌ని ఆపి దిగింది కార్తి!

వాళ్ళు అవతలి సందులో జీపు ఆపి ఇక్కడికి నడిచో పరుగెత్తుకునో వచ్చేసరికి కొన్ని నిముషాలయినా పడుతుంది! ఈ లోపల తను 'ఏదైనా సురక్షిత ప్రదేశాన్ని వెదుక్కుని దాక్కోవాలి'ఆమె చుట్టూ చూసింది!మొదట ఆమెకి కనపడింది స్కూటర్‌ని దాచటానికి అనువైన తాటాకుల మోపులు గడ్డి మోపులు! ఆ ప్రక్కనే కప్పు విప్పేసిన పూరిల్లు వుంది!

ఒక్క క్షణం ఆలస్యం చెయ్యలేదు కార్తి! వెంటనే స్కూటర్‌ని తీసుకెళ్ళి రెండు గడ్డి మోపుల మధ్య పెట్టి గబగబా నాలుగు తాటాకులు లాగి దాని మీద కప్పేసింది! దూరంగా పరుగెత్తి చూసింది!అనుమానానికి తావులేదు! దగ్గరికి వెళ్ళి కదిలించి చూస్తే తప్ప స్కూటర్ ఉనికిని తెలుసుకోవటం కష్టం! కానీ, తనూ ఆ గడ్డి మోపుల్లో దాక్కుని కూర్చోవడం అంత క్షేమం కాదనిపించిందామెకి! ఆ సందుకి చివరగా ఆమె ప్రస్తుతం నిలబడి వున్న పూరింటికి ఇవతల ప్రక్కగా ఖాళీ ప్రదేశాన్ని ఆనుకొని వుంది ఒక పాత కాలంనాటి



పాఠకులకో సవాల్!

4

టిట్ ఫర్ టాట్!

"దింపమన్నావా? చంద్రుణ్ని! మెరుపు తీగల్ని! తెలుగు గంగని!"

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టవచ్చినట్టుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం. సంచిక విడుదలైన వారంలోగా పంపాలి. మర్చిపోకండి. –సం.

"కల్లో కూడా నువ్వేనా? ఏ రంభో, ఊర్వశో రాకూడదా?"

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ.

"మీ గురక విని భయంతో పారి పోయారు వాళ్ళు... నే నొచ్చా!"

ఆర్. జి. ప్రసూన. (బలిజేపల్లి)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ

"ఈ సారి నా కల్లోకి దేవేంద్రుడు వచ్చినప్పుడు మీ కోరిక తీర్చమని రికమెండ్ చేస్తాన్లెండి!"

–ఈతకోట (శ్రీహరికోట)

మరికొన్ని వాగ్బాణాలు:

"తాళి కట్టిన తరువాత రంభ కూడా రాక్షసి లాగే కనిపిస్తుంది మరి!"

–టి. ఎస్. మూర్తి (రాజమండ్రి)

"నేనేం చేసేది? వాళ్ళు సమ్మెలో వున్నారు మరి!" –టి. స్వర్ణలత (వరంగల్)

"అన్ని వేలు పోసి నిన్ను కొనుక్కున్నది నేను. రంభా, ఊర్వశీ కాదు"

–ప్రకాశరావు (రాజమండ్రి)

"మరే! నూటొక్క జిల్లాలకు అందగత్తెను నేనే కదా. అనొచ్చా!"

–కె. అన్నపూర్ణ (తాళ్ళపూడి)

"లక్కీ" పేర్లు:

శ్రీమతి పోలోజు ధనలక్ష్మి (బోధుప్పల్), మంచెం నాగశైలి (సామర్లకోట), బిట్రగుంట సాయిబాబా (ఒంగోలు), ఎ. భాస్కరరెడ్డి (ఒంగోలు), వై. రాజకుమార్ (అనపర్తి), జి. లలితా కిరణ్మయి (ప్రసాదంపాడు), దీదువాను శారద (విశాఖపట్నం), సి. ఎచ్. శరత్ (ఆదోని), టి. ఎ. రత్నావతి (రాజమండ్రి), ఎ. ఆర్. బి. (గురజాడ), ఎస్. జ్ఞానేశ్వరి (ఖమ్మం), జి. శ్రీనివాసరాజు (గుడ్లవల్లేరు), వి. ప్రేమలత (వరంగల్), వి. నిర్మల (హైదరాబాదు), ఎ. శ్రీనివాసరావు (చేబ్రోలు), టి. వెంకటశివరామకృష్ణ (వేమూరు), కె. శ్రీనివాసయాదవ్ (రామచంద్రపురం), ఎమ్. బి. కళ్యాణి (బెండమూర్లంక), వై. శ్రీనివాస్ (అనకాపల్లి), డి. లక్ష్మి (తోగుమ్మి).

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూ కాక– మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహం పడక మళ్ళీ ప్రయత్నించండి!

డాబా ఇల్లు!

చుట్టూ పడిపోవడానికి సిద్ధంగా వున్న కాంపౌండ్ వాల్ ఇనుప వూచల గేటూ వుంది ఆ ఇంటికి! కార్తి క్షణం కూడా ఆలస్యం చెయ్యలేదు! వెంటనే అటు పరుగెత్తి గేటు తీసుకుని ఆ ఇంటి ఆవరణలోకి ప్రవేశించిందామె! ఇదంతా రెండు మూడు నిముషాల్లో జరిగిపోయింది! కార్తి అలా ఆ ఇంట్లోకి ప్రవేశించింది.... ఆ ఆగంతకులు ఆ సందులోకి ప్రవేశించి మొదటి ఇంటి నుండి వెదకడం ప్రారంభించారు!

కార్తి ఆ ఇంటి తలుపులు గబగబ తట్టసాగింది! ఆమె గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి! ఒకటే హడావిడిగా పరుగెత్తడం వలన రొప్పుతోంది! సూట్‌కేస్‌ని మాత్రం చాలా జాగ్రత్తగా ప్రాణంలా గుండెలకి హత్తుకొనే వుందామె! ఆమె ఆ తలుపుల్ని అలా తడుతూనే వుంది! మరో నిముషం తరువాత గాని ఆ తలుపు తెరుచుకోలేదు! ఈ నిముషం సేపూ కార్తి నరకాన్నే చూసింది!

తలుపు తెరిచి గుమ్మంలో తన వైపు ఆశ్చర్యంగా వింతగా కళ్ళు పెద్దవి చేసి చూస్తూ నిలబడ్డ ఆ వ్యక్తిని నెట్టుకున్నట్టు లోపలికి ప్రవేశించిన ఆమె ఆ వ్యక్తి స్త్రీయో.... పురుషుడో అన్నది గమనించకుండానే ఆ వ్యక్తిని చెయ్యిబట్టి లాగి తనే తలుపు గడియ పెట్టింది! ఆమె సూట్‌కేస్‌ని మాత్రం క్రింద పెట్టలేదు! అప్పుడు చూసింది ఆ వ్యక్తి వైపు ఆమె ! చూసిన మరు క్షణం ఉలిక్కిపడింది! వెంటనే....!

"నువ్వా....." అంది ఖంగారుగా.

"నేనే...." వికటంగా నవ్వాడతను!

కార్తి నిబ్బరించుకుంది! మొహం సీరియస్‌గా మార్చుకుంటూ....

"ఇట్సాల్ రైట్! నేను ప్రస్తుతం ఒక ప్రమాదంలో ఇరుక్కుని వున్నాను! కొందరు వ్యక్తులు నన్ను వెన్నంటి వస్తున్నారు. ఇది నీ ఇల్లని తెలీక నేను ఇక్కడికి వచ్చినప్పటికీ ఇప్పుడు తెలిసీ ప్రస్తుతం నేను చెయ్యగలిగింది ఏమీలేదు. నా వెంటబడి వస్తున్న వారు నీకంటే ప్రమాదకరమైన వ్యక్తులు! కాబట్టి వెనకటి అవమానం నీ మనసులో వున్నప్పటికీ ఈ రాత్రికి నాకు నీ ఇంట్లో ఆశ్రయం ఇవ్వక తప్పదు. నన్ను ఆదుకోకా తప్పదు!" గంభీరంగా చెబుతున్న ఆమె వైపు సాలోచనగా చూస్తూ కసిగా నవ్వాడు!

"సో! మొత్తానికి కోరి కోరి నా గూట్లోకే వచ్చావన్న మాట....." అంటున్న అతని వైపు చిరాగ్గా చూస్తూ.... "ఏ క్షణంలోనైనా ఇక్కడికి రావచ్చు నా శత్రువులు. నన్ను వెంటనే ఎక్కడయినా దాచి పెట్టు".... అంది.

ఒక్క క్షణం ఆలోచించి అడిగాడతను.... "వాళ్ళు ఎలాంటి శత్రువులు? నువ్వు చిక్కుకున్న ప్రమాదం ఎలాంటిది?"

"అది తర్వాత.... ముందు నువ్వు వెంటనే నన్ను

వాళ్ళ కంటబడకుండా దాచాలి! తరువాత నేను నీ ఇంటికి రానట్టుగానే వాళ్ళని నమ్మించగలగాలి కమాన్ క్విక్'' గట్టిగా చెప్పింది కార్తి!

అతను తల పంకించి ''ఆల్ రైట్! నాకోసమైనా నిను ఆ ప్రమాదం నుండి ఆ వ్యక్తుల నుండి రక్షించుకుంటాను కమాన్ '' అంటూ కార్తి చెయ్యి పట్టుకుని లాక్కు వెళ్ళి ఓ రూమ్‌లోకి నెట్టి బయట గెడియ వేశాడు!

తను వున్న ఆ గదిని పరిశీలనగా చూసింది కార్తి! పట్టపగల్లా ట్యూబ్ లైట్లు వెలుగుతున్న ఆ రూమ్‌లో వున్న వస్తువుల్ని చూడగానే అది రమేష్ మేకప్ రూమ్ అని అర్థమయింది ఆమెకి! ఓ వైపు టేబుల్ దాని మీద మేకప్ సామగ్రి ఓ ప్రక్కగా అద్దాల బీరువా దాంట్లో నుండి కనబడుతున్న మేకప్‌కు సంబంధించిన వస్తువులు రకరకాల దుస్తులు గదులూ, కిరీటాలూ గిల్టు నగలూ ఆ గదిలో ఓ పాత మంచం మాత్రం వుంది!

ఆ మేకప్‌కి సంబంధించిన వస్తువుల్ని చూడగానే మెరుపులాంటి ఆలోచన వచ్చింది కార్తికి వాళ్ళు ఎలాగూ ఈ ఇంటికి వచ్చి తీరుతారు రమేష్ కాళ్ళు విరగ్గొట్టి ఈ ఇల్లంతా గాలించి తీరుతారు!

తను వారి కంటబడకా తప్పదు ఈ సూట్‌కేస్‌ని వారికి అప్పగించకా తప్పదు! తను తెలివిగా ఇక్కడ నుంచి తప్పించుకోవాలి! ఈ ఆలోచన రావటంతోనే ఆమె ఆ గది తలుపులకి లోపల్నుండి గడియ పెట్టింది!

సరిగ్గా అప్పుడే పడింది ఆమె దృష్టిలో ఆ తలుపు! ఈ గదిని అనుకొని అవతల వైపు వున్న మరో గదికి ఈ గదిలో నుండి వున్న తలుపులు అవి ఆమె ముందుకి కదలి వెళ్ళి ఆ తలుపుల్ని పరీక్షించి చూసింది! ఇటు వైపు నుండి తెరుచుకొని వెళ్ళడానికి గడియ కనిపించింది! ఆమె ఉత్సాహంగా ఆ గడియ తియ్యబోయింది అదే సమయంలో బయట తలుపు తట్టిన చప్పుడయింది!

ఉలిక్కిపడింది కార్తి! వచ్చేశారు శత్రువులు ఇంకో నిముషంలో లోపలికి వచ్చేస్తారు తను సూట్‌కేస్‌తో సహా వారికి పట్టుబడక తప్పదా?!

రమేష్ తలుపు తీస్తున్న చప్పుడైంది మెరుపులా కదిలింది కార్తి క్షణంలో సగం వంతు సేపట్లో ఆ తలుపు గడియ తీసింది చీకటిగా వున్న ఆ గదిలోకి ఇవతలి గదిలో నుండి ప్రసరిస్తున్న ట్యూబ్‌లైట్ కాంతిలో అది పాత సామాన్ల గదిగా గుర్తించింది కార్తి ఆమె కంటికి విరిగిపోయిన పాత కుర్చీలు బల్లలతో పాటు ఒకదాని మీద ఒకటిగా పెట్టబడి వున్న రెండు ట్రంకు పెట్టెలు కనిపించాయి బరువుగా వున్న పై పెట్టెని బలవంతాన దించి క్రింద పెట్టె మూత ఎత్తి అందులో పెట్టేసిందామె రెడ్ సూట్‌కేస్‌ని! వెంటనే మూత వేసి పై పెట్టెని దాని మీద పెట్టేసింది! అదే సమయంలో బయట రమేష్ ఆ వ్యక్తులతో మాట్లాడుతున్నాడు ఆ మాటలు స్పష్టంగా వినిపించసాగాయి!

'నిజం ఫ్రెండ్స్ నా ఇంట్లోకి ఎవరూ రాలేదు మీరు తలుపు తట్టిన చప్పుడుకు ఇప్పుడే నేను లేచి వస్తున్నాను అర్ధ రాత్రి ఏమిటి ఈ న్యూసెన్స్?' విసుగ్గా, కోపంగా అంటున్నాడు రమేష్

'సారీ ఫర్ ది ట్రబుల్ సార్! మా సిస్టర్ పెళ్ళి మరో గంటలో జరగాల్సి వుండగా ఇష్టంలేదని తప్పించుకుని పారిపోయి వచ్చింది అందుకని ఇంత ఖంగారు '' అతనికి నచ్చ జెప్పాలని వారి ప్రయత్నం!

"ఐ సి అయామ్ సారి! ఇక్కడికి ఎవరూ రాలేదంటున్నాను గదా! ఇక మీరు వెళితే నేను నిద్ర పోతాను చిరాకు, విసుగు తెచ్చి పెట్టుకున్న కంఠంతో అంటున్నాడు రమేష్!

మాటండిసర్ మి ఇంటో మిరుగాక

కరుణానిధి చెప్పిన "కాంగ్రెస్ పోటు"

ప్రభుత్వానికి వ్యతిరేకంగా వన్నియార్లు చేస్తున్న పోరాటంతో డి ఎం కె అధినేత కరుణానిధి చాల ఆనందాన్ని అనుభవిస్తున్నారు.

తమిళనాడు జనాభాలో వన్నియార్లు 20 శాతం ఉంటారు. వన్నియార్ అసోసియేషన్ ఆందోళన ప్రారంభించినప్పుడు అది డి ఎం కెకు వ్యతిరేకంగా సాగుతుందనే ఆలోచనతో కాంగ్రెస్ సంతోషాన్ని వ్యక్తం



చేసింది. కాని ఇప్పుడు వన్నియార్లు తమ ఉద్యమాన్ని ప్రభుత్వంపై ఎక్కుపెట్టారు, ఈ పరిస్థితిని వాడుకోవడానికి కరుణానిధి కాంగ్రెస్ వన్నియార్లకు ద్రోహం చేసిందని, వెన్ను పోటు పొడిచిందని ప్రకటించారు.

పంటవాడు వున్నా తంటున్నారు గదా అతన్ని అడిగి చూడండి ప్లీజ్ వాళ్ళ మాట పూర్తిగాక ముందే అరిచాడు రమేష్

నాన్సెన్స్ విసిగించకుండా వెళ్ళండి! లేకపోతే పోలీసులకి ఫోన్ చేస్తాను!

శ్రద్ధగా ఆ మాటల్ని ఆలకిస్తూనే చకచక తన రూపం మార్చుకో సాగింది కార్తి! బీరువాలో నుండి పట్టు చీర తీసి పాంటు మీద కట్టుకుంది! బయట ఆ వ్యక్తులు రమేష్ మాటలు నమ్మారో లేదోగాని అతనికి ట్రబుల్ ఇచ్చినందుకు మరోసారి సారీ' చెప్పుకుని వెళ్ళి పొయ్యారని అర్థమైంది కార్తికి! తేలిగ్గా వూపిరి పీల్చుకుందామె! వాళ్ళు మళ్ళీ రాకపోతే ఫరవాలేదు! రమేష్ బారిన పడకుండా తెల్లవారే లోగా ఇక్కడి నుండి బయట పడాలి తను!

తలుపు తట్టబోయే రమేష్ కోసం ఎదురు చూస్తూ ఆలోచిస్తోం దామె! కట్టుకున్న చీర విప్పెయ్య బొయ్యి ఆగి పోయింది! పులి బారి నుండి తప్పించుకుని సింహపు బోనులో దూరినట్టయింది తన పరిస్థితి! దురదృష్టం కాకపోతే ఈ ఇల్లు వీడిదే కావాలా? టైమ్ చూసుకుంది కార్తి! సరిగ్గా పదకొండు నలభై అయిదు! తను ఇంటి దగ్గర్నుండి బయలుదేరి రెండు గంటలైనా కాలేదు! ఈ లోపల మమ్మీగానీ, డాడీగానీ మేలుకోకపోతే ఫరవాలేదు!

లేచి తీసిపెట్టి వున్న తలుపుల్ని గమనించి తన రూమ్‌లో తను లేదన్న విషయం తెలుసుకుంటేనే వుండే గొడవంతా! వీలయినంత తొందరలో ఇక్కడి నుండి బయట పడాలి! అంత తేలిగ్గా రమేష్ బారి నుండి బయట పడటం సులభం కాదని తెలుసు కార్తికి

అతని చేతిలో నుండి తప్పించుకున్నా బయట అసలు అతిధి దేవుళ్ళు కాపేసి వుంటారు! ఎలా నేర్పుగా ఇక్కడ నుండి బయట పడటం? తీవ్రంగా ఆలోచిస్తుండగానే బయట నుండి రమేష్ తలుపు తట్టాడు!

తలుపు తియ్యి డియర్! నీ ఫ్రెండ్స్ వెళ్ళి పొయ్యారు! కమాన్!

సారీ రమేష్! తియ్యను ఖచ్చితంగా చెప్పింది కార్తి!

'తప్పదు డార్లింగ్! ఈసారి నా చేతిలో నుండి తప్పించుకోలేవు! పంజరంలో చిలకలా చిక్కిపొయ్యావు! నా తల్లివిగా తలుపు తియ్యమ్మ ' అనునయంగా లాలనగా అంటున్న అతని కంఠం మత్తుగా వుంది!

సారి అన్నానుగామ్మా ! తలుపు తియ్యబడదు " అదే లాలనతో చెప్పింది కార్తి!

'ఇడియట్ తియ్ తలుపు ' కోపంగా అరిచాడు ఈసారి రమేష్!

'యూ ఫూల్ తియ్యననటంలా ?" బింకంగా అన్నదేగాని ఎంతసేపిలా ఆ రూమ్‌లో తలుపు వేసుకుని కూర్చోవడమో ఆమెకి అర్థం కాలేదు!

ముందు నుయ్యి వెనక గొయ్యిలా వుందామె పరిస్థితి! రమేష్ కోపంగా తలుపుని తన్నాడు! కార్తీకి భయం వేసింది!

ఈ వెధవ తాగినట్టున్నాడు! గొడవ పెట్టుకుంటే వాళ్ళు అనుమానంతో వెనక్కి రాగలరు! ఎలా వీడ్ని అనునయించడం?

కార్తీ భయపడినంత పని జరగనే జరిగింది! ఇంకా ఆ ఇంటి ముందే తచ్చాడుతున్న ఆ వ్యక్తులు ఈ గొడవ విననే విన్నారు! మళ్ళీ వచ్చి వారు తలుపు తట్టారు! రమేష్ కోపంగా వెళ్ళాడు!

ఈసారి తప్పనిసరిగా వాళ్ళకి చిక్కిపోతుందన్న సత్యం అర్థమైంది కార్తీకి! ఆమెకి రమేష్‌ని మింగాలన్నంత కోపం వచ్చింది! ఇక ఆలోచించలేదామె! వేగంగా కదిలి అంతకు ముందు అనుకున్న పని పూర్తి చెయ్యటం ప్రారంభించింది! బయట రమేష్ వారితో ఘర్షణ పడుతున్నాడు! రెండు నిముషాల తరువాత అది తారస్థాయికి చేరుకున్నట్టు అర్థమైంది కార్తీకి! మరో నిముషం తరువాత "కెవ్వు" మన్న రమేష్ అరుపు వినిపించి తృళ్ళిపడిందామె! అది చావు కేక! వెంటనే గదులన్నీ గాలిస్తున్న చప్పుడు!

* * * *

రమేష్‌ని ఏం చేశారు? చంపేశారా? ఒక్క క్షణం కార్తీ ఒళ్ళు ఝల్లుమంది! గుండె దడదడలాడింది! మరుక్షణం ధైర్యం తెచ్చుకుందామె! అద్దంలో మరోసారి తన ప్రతిబింబాన్ని చూసుకొంది! ఇప్పుడామె పండు వృద్ధురాలిలా వుంది! కాలేజీలో నాటకాలు వేసిన అనుభవం.... ఆమెకి ఈ సమయంలో ఎంతో ఉపకరించింది! చకచక మేకప్ సామాన్లను తీసి వేసి మంచం క్రిందికి నెట్టేసింది! తలుపు గడియ తీసి మంచం మీద దుప్పటి కప్పుకుని మూలుగుతూ పడుకుంది!

మరో నిముషం తరువాత ఆ గది తలుపులు తెరుచుకున్నాయి!

"ఎవరూ? నాయనా రమేషూ...." అంటూ లేచి కూర్చుంది!

లోపలికి వచ్చిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకతను ఆమెకి రివాల్వర్‌ను గురి పెట్టాడు!

"ఏయ్ ముసలమ్మా కదలకు....ఈ గదిలోకి ఎవరైనా వచ్చారా?" తీక్షణంగా అడిగాడు రెండో వ్యక్తి!

కార్తీ అయోమయంగా అర్థం గానట్టు చూసింది.

"ఎవరు నాయనా మీరు? ఏమిటి మీరు అంటున్నది? మా వాడేమయ్యాడు?" వణుకుతున్న కంఠంతో ముక్కుతూ మూలుగుతూ అన్నది!

నిజంగా కార్తీ నటన ఎంత అమోఘంగా వున్నదీ అంటే వారికి కనీసం ఆమె మీద ఎలాంటి అనుమానమూ కలగలేదు!

"ముసలమ్మా! మాట్లాడకుండా కూర్చో...." కఠినంగా హెచ్చరించి ఆ గదిని ప్రక్క గదిని గాలించి డామిట్ ఏమైనట్టు! ఆ డెవిల్ కోపంగా కాలితో స్టూల్‌ని తన్నాడు ఒకడు

సందేహం లేదు! ఈ ఇంట్లో ఉండాలి నమ్మకంగా అన్నాడు రెండో వాడు

ఓ కే మిగతా గదులు వెదుకుదాం! వాడి చావు చూసిందంటే ఈ ముసల్దానికి పిచ్చెక్కి గోల చేస్తుందేమో! తలుపు వేసుకొని పోదాం ఇంగ్లీషులో మాట్లాడుకుంటూ గదిలో నుంచి బయటికి వెళ్ళి తలుపు గడియపెట్టారు

కార్తీ ఛంగున మంచం మీది నుండి లేచింది. కట్టుకున్న పట్టు చీరెను విప్పి అవతల పారేసింది. మెరుపులా సామాన్ల గదిలోకి వచ్చి ఆశగా ఆ గదంతా పరికించి చూడసాగింది! ఆమె అనుమానించినట్లు పైన కొయ్య వూచలు వూడిపోయిన పాత కాలంనాటి చిన్న కిటికీ కనిపించిందామెకి! సంతోషంతో డాన్స్ చెయ్యాలనిపించింది కార్తీకి!

కార్తీ అందరి లాంటి ఆడపిల్ల కాదు! అదే మరో ఆడపిల్ల అయివుంటే ఆ పరిస్థితుల్లో ఏం చెయ్యాలో దిక్కు తోచని స్థితిలో షాక్ అయి వుండేది! బయట రమేష్ హత్య చెయ్యబడ్డాడని తెలుసు ఆమెకి! అయినా ధైర్యం ఏమాత్రం దిగజారి పోలేదు! పైగా ఆమె బుర్ర చురుగ్గా పనిచేసి అక్కడి నుండి బయటపడే మార్గాన్ని ఆలోచించింది!

చప్పున ట్రంకు పెట్టిలో నుండి సూట్‌కేస్‌ని తీసుకుందామె! ఆ పెట్టె మీద పాత కుర్చీ ఒక దాన్ని వేసి దాని మీద మరో కుంటి స్టూల్‌ని పెట్టి జాగ్రత్తగా పైకి ఎక్కి సూట్‌కేస్‌తో సహా కిటికీలో నుండి బయటికి జారింది. అవతల పై కప్పులేని బాత్‌రూమ్! సంతోషంతో ఈల వెయ్యబోయి ఆగిపోయింది కార్తీ! మెల్లగా బాత్‌రూమ్‌లో నుండి బయటికి వచ్చిందామె! మెల్లగా నక్కుతూ కాంపౌండ్ వాల్ దగ్గరికి వెళ్ళింది! పాతబడి పెచ్చులూడిపోయిన ఆ పెద్ద గోడ మీదికి సులభంగా ఎక్కి అవతలికి దూకిందామె!

సరిగ్గా అదే సమయంలో ఏదో అనుమానంతో అంతకు ముందు ఆమె వున్న ఆ గదిలోకి వచ్చారు ఆ వ్యక్తులు! ఖాళీ మంచం వెక్కిరించింది వారికి! వారు నిర్ఘాంతపొయ్యారు! మరు క్షణం తెప్పరిల్లి పాత సామాన్ల గదిలోకి పరుగెత్తారు! అక్కడ కూడా వారికి ఇందాకటి ముసలమ్మ అయితే కనిపించలేదు గాని కార్తీ పారిపోవడానికి ట్రంకు పెట్టెల మీదుగా కిటికీ దగ్గరికి అమర్చి వున్న పాత కుర్చీ, కుంటి స్టూలు మాత్రం కనిపించాయి!

".... అనుమానం లేదు! అదే.... ఆ డెవిల్.... దాని పనే ఇది! మోసం చేసింది...." పిచ్చిగా అరిచాడు ఒకడు.

సరిగ్గా అప్పుడే వినిపించింది వారికి బయట స్కూటర్ స్టార్టయి బయలుదేరిన చప్పుడు.!

"అదిగో.... పారిపోతోంది.... పదండి.... ఆ డెవిల్ పారిపోతోంది....." " వెర్రిగా అరిచాడు వారి నాయకుడు!

లోపల వున్న ఆ ఇద్దరూ బయట ఆవరణలో నిలబడి వున్న మరో ఇద్దరూ పరుగెత్తుకుని బయటికి వచ్చేసరికి స్కూటర్ ఆ సందు దాటిపోతూ కనిపించింది వారికి!

"పదండి... కాప్ హర్.... వెంబడించండి.... పట్టుకోండి... హ్యరియప్..." పిచ్చిగా అరిచాడు నాయకుడు!


వారు ఆ సందు గొందులు దాటి వచ్చి జీపెక్కి గాలిలో తేలుతున్నంత వేగంతో కార్తీని వెతుకుతూ బయలుదేరారు!

కానీ! అప్పటికే వారికి అందనంత దూరం పారిపొయ్యి వచ్చేస్తున్న కార్తీ అప్పుడే తను చేసిన పెద్ద పొరపాటుని గ్రహించింది!

అది... తను తెచ్చిన సూట్‌కేస్ "రాణీ" సూట్‌కేస్ కాదు'

(ఇంకా ఉంది)

మంగుళూర్ విశ్వవిద్యాలయం వారు సప్తమ వార్షికోత్సవ స్నాతకోత్సవంలో దేశ ప్రగతికి విశేష సేవలను అందిస్తున్న ఆంధ్రుడు కళా సామ్రాట్ శ్రీ టి. సుబ్బరామిరెడ్డికి "డాక్టర్ ఆఫ్ లెటర్స్" డిగ్రీని ఇచ్చి గౌరవించారు.



కాకిగూడు... కె.తాయారమ్మ

"ఇవాళ వాళ్ళొస్తారా?"

వాళ్ళంటే ఎవరు?....

నిజంగా నీ అదృష్టమే ప్రతిమా అంటోంది పెద్దమ్మ....

అదృష్టమా? యిది దురదృష్టమా? ప్రతిమకి?

ఊరంతా నీరవ నిశ్శబ్దం ఆవరించింది. ప్రకృతి గాఢసుషుప్తిలో మునిగిపోయింది.

బ్రతుకుబరువును మోస్తున్న శ్రమజీవులకు రాత్రి ఒక వరం. ఆ నాలుగుక్షణాలు కంటినిండుగా నిద్రపోతారు.

ఘర్షణతో కూడిన జీవన వ్యవస్థయిది.

ఊరికి కొంచెం దూరంలో వున్న పాత పెంకుటింట్లో మాత్రం గుడ్డిగా ఓ దీపం వెలుగుతోంది ఆ దీపం ఏ క్షణంలో ఆరిపోతుందో తెలియదు ఆ వున్న కొంచెం చమురు ఆయిపోవస్తోంది.

ఆ దీపాన్నే తదేకంగా చూస్తూ పడుకున్న ప్రతిమలో ఎన్నో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి

తెల్లవారితే తన జీవితం యింకో మలుపుతిరుగుతుంది అది భవిష్యత్తుకి బంగారు సోపానం కావచ్చును కాని. . కాని. . . తన వర్తమానం"

ఆ ఆలోచనే భయంకరంగా వుంది.

ప్రతిమకి కన్ను పొడుచుకున్నా నిద్ర రావడంలేదు పక్కమీదనించి మెల్లగా లేచింది. వంశీ ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. "వాడికి ప్రశాంతికాక యింకేమిటి?" 'బాల్యం మనిషికి ఒక వరం'. "సంవత్సరంన్నర వంశీకి ఈ ప్రపంచంతో ఏం సంబంధం?"

"మత్సర దారిద్ర్యంనించి బండ బ్రతుకునించి తొలగిపోయిన అనుభూతితో వర్ధనమ్మ నిశ్చింతగా నిద్రపోతోంది.

"నిశ్చింత కరువైన దెవరికి?"

మెల్లిగా వీధి తలుపు తెరుచుకుని ఇవతలికొచ్చింది ప్రతిమ.

ఇంకా తెల్లారడానికి చాలా టైమున్నట్లుంది.

తలుపు చప్పుడుకి కాబోలు ఇంటి ముందున్న కొబ్బరిచెట్టు మీంచి కాకి "కావ్" అంటూ అరిచింది.

"అబ్బా ఇదో గొడవ! అప్పుడే తెల్లారిందనుకుంటోందేమో ఈవిడగారు! అయినా తెల్లారితే తను ఇలా వీధిలోకి రాగలదా? ఆ కాకి తనని పొడిచి పొడిచి చంపదూ?" ఆశ్చర్యం! "ఆ కాకి పెద్దమ్మ నేం చెయ్యదు! తప్పటడుగులు వేస్తూ తిరుగుతున్న వంశీని ఏం చెయ్యదు! కాని.. . కాని ... తనని చూస్తేనే ఇనుప ముక్కుతో పొడవడానికి సిద్ధపడుతుంది. ఎందుకు?"

చల్లని పిల్లతెమ్మర శరీరాన్ని తాకి గిలిగింతలు పెట్టింది. ఏదో హాయి. ఆ హాయి వెనకాల అంతర్లీనంగా కదిలేవేదన!

"బాధపడకే బిడ్డా! నీ బ్రతుకే మారిపోతోందే తొందర్లో!"

"రాబోయే బ్రతుకు తనకు శాంతి నిస్తుందా?"

లోపలి దీపం ఆరిపోయింది చమురు అయిపోయింది మరి" వంశీ ఒక్కసారి గునిసాడు. వెంటనే ఊరుకున్నాడు. పెద్దమ్మ వాడి పక్కలో పడుకున్నట్టుంది.

"పెద్దమ్మకి తనంటే ఎందు కింత ప్రేమ?" నడిసముద్రంలో నావలావున్న తనని ఒడ్డుకి చేర్చింది పెద్దమ్మ. ఆనాడు తను ఎంతో ఆనందించింది. ఆమెతో పాటే తను కూడా కాయకష్టం చేసుకుని జీవించవచ్చు!" అని. కాని. . పెద్దమ్మ స్వార్థం అనే సుడిగుండంలో చిక్కుకుపోయి తనని లాగుతోంది.

"ఆ ప్రలోభానికి తను కూడా లోనైపోతోందా? "అసలు వంశీ లేని తను జీవించగలదా? వంశీమీద ఆశ వదులుకుంటేనే తన కో భవిష్యత్తు ఏర్పడుతుంది! తన భవిష్యత్తు మాటకేం? వంశీకి ఉజ్వలభవిష్యత్తు ఏర్పడుతుంది! వాడు రేపొద్దున్న ఏ కలక్టరో, జిల్లా జడ్జియో అవుతాడు! అప్పుడు తనని కలక్టర్‌గారి తల్లి అనో, జిల్లా జడ్జిగారి మాతృమూర్తి అనో అంటారు! నిజంగా అలా... అంటారా? అప్పుడు తనెవరు? కేవలం . ఒక.... అనామకురాలు! తనని ఎవరూ గుర్తించరు! కాని. .. కాని. .. పెద్దమ్మ.. . ఇంకోలా చెప్తోంది! అంతా అయోమయం అగాధం! తను ఏమీ ఆలోచించలేకపోతోంది

అలా వీధి గడపలో స్తంభానికి

అనుకుని కూచున్న ప్రతిమకి లోకం అంతా అంధకారబంధురంగా కనుపించసాగింది.

ఇంతలో ఎదురింటి తలుపు తెరుచుకుంది. ఆ జీర్ణ శిధిల గృహంనించి ఇవతలికొచ్చాడతను. తనలాగే అతనికి కూడా తనలాగే నిద్రపట్టినట్టులేదు! అతను కూడా భవిష్యత్తుకు సోపానాలు వేస్తున్నాడు!

అతను సుందరమూర్తి! నిరుద్యోగ పర్వంలో తేలియాడుతున్న ఓ నిర్భాగ్య జీవి. చీకట్లో కూడా వెలుగుల్ని వెతుకుతున్న ఆశాజీవి.

ప్రతిమ పెదవులమీద చిరుదరహాసం వెలిగింది. "కొందరి వ్యక్తులకి పేరుకూ మనిషికీ సంబంధం వుండదు! సుందరమూర్తి! పేరు అందంగావుంది. కాని.... ఆకారం..... పీక్కుపోయిన ముఖం, లోతుకుపోయిన కళ్ళు, నల్లగా పొట్టిగా వుంటాడు. ఉన్న ఒకటి రెండు జతలబట్టల్నీ ఉతుక్కుని పొందికగా కట్టుకుంటా వుంటాడు.

చంకలో ఫైలుపట్టుకుని పది గంటలకి ఇల్లు వదిలి మళ్ళీ ఏ రాత్రికో నీరసంగా నిస్సత్తువగా ఇల్లు చేరుతాడు!

అప్పుడప్పుడు తనని చూసి పలకరింపుగా నవ్వుతాడు. ఎందుకో సుందరమూర్తిని చూస్తే తనకు జాలి!

తెల్లవారుతున్న దనడానికి సూచనగా కాకులు అరుస్తున్నాయి. "ఇంక తను లోపలికెళ్ళాలి!" లేకపోతే ఆ చెట్టుమీది కాకి తనని పొడుస్తుంది.

మెల్లిగా లేచింది. లోపలికెళ్ళడానికి.

పెద్దమ్మకాని లేస్తే "ఏమే ప్రతిమా అలా కూచున్నావు? నీకు మీ అయ్య మంచిపేరే పెట్టాడే! అచ్చం ప్రతిమలాగే వున్నావు!" అంటుంది. "ప్రతిమ" ఆ పేరులోని మధురిమను ఏనాడో మరచిపోయింది. చిన్నప్పుడు తనని తల్లితండ్రు లేం పిలిచారో తనకే గుర్తులేదు! కాని.... కాని మనసిచ్చిపుచ్చుకున్న వివేక్ మాత్రం "ప్రతిమా!" అని తియ్యగా పిలుస్తూవుండే తనని తానే మరచిపోయేది! కాని.... కాని..... ఇప్పుడా మధురనిస్వనం ఏది?"

వెచ్చని కన్నీటి బిందువులు జలజలా రాలాయి ప్రతిమ చెక్కిళ్ళమీదుగా.

తూరుపురేకలు విచ్చుకుంటున్నాయి.



ధర్మపథం

శక్తి ప్రదర్శన

మనలో కొందరు శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారు. కొందరు శక్తి హీనులూ ఉంటారు. శక్తిహీనులలో కొందరు అహంభావపరులు ఆర్భాటం చూపుతూ "ఇలా చేస్తాం, అలా చేస్తాం" అని పలుకుతూ పై వారిని బెదరిస్తారు. శక్తి కలవారు లేనిపోని బడాయిలు కొట్టక మౌనం వహించి వుంటారు. అవసరమైనప్పుడు గాని తమ శక్తి చూపరు. వారిలో కొందరికి, ఇతరులు హెచ్చరిస్తేనే గాని తమ శక్తి సామర్థ్యాలు తెలియవు. హనుమంతుడా తెగకు చెందిన వాడు. అతడు గొప్ప సామర్థ్యం కలిగి ఉన్నా తన శక్తిని తెలుసుకో లేడు. ఇతర వానర వీరులు తన్ను ప్రశంసించి, ప్రోత్సహించిన మీదనే అతడు సముద్ర లంఘనానికి సంసిద్ధుడయినాడు.

కొందరు శక్తి సామర్థ్యాలు కలవారు- అంతవరకూ మౌనంగా ఉన్నా తమ కేదయినా క్షోభ కలిగినప్పుడే- తమ మహిమను గుర్తింప గలుగుతారు. ఆ తర్వాతనే ప్రతిఘటించడం జరుగుతుంది. దీనికి మనకు హనుమంతుడే దృష్టాంతం. అతడు మహా శక్తి సంపన్నుడయినా, ఆవిధంగా అతడనుకో లేదు. మహేంద్ర పర్వత ప్రాంతాన్నుంచి సముద్రం దాటి లంకకు ఎలా వెళ్ళడమా! అని వానర వీరులాలోచిస్తున్నప్పుడు అతడు మౌనంగానే ఉండి పోయాడు. ఇతర వానర వీరులు అతన్ని ప్రశంసించి ప్రోత్సహించిన పిదపనే హనుమంతుడు సముద్రాన్ని దాటి లంకలో ప్రవేశించి,చూచి రమ్మంటే కాల్చివచ్చి తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించాడు.

ప్రాణాలను తీసే విష సర్పం తన దారిని తాను పోతూ ఉండగా ఎవరైనా దానిని కొట్టి చంపడానికి ప్రయత్నించినప్పుడే- తనకు అపాయం కలుగుతుందని తో చినప్పుడే బుస్సుమని పైకి లేస్తుంది.

కాళిదాస మహాకవి తన అభిజ్ఞాన శాకుంతల నాటకంలో ఈ విషయాన్నే ఇలా చెప్పాడు:-

"జ్వలతి చలితేంధనోఽగ్నిః
  విప్రకృతః పన్నగః ఫణాంకురుతే,
ప్రాయః స్వం మహిమానం
  క్షోభాత్ ప్రతిపద్యతే హి నరపి"

దూర్వాస మహర్షి శాపం వల్ల; తాను గాంధర్వ రీతిని వివాహ విస్మరించిన దుష్యంతుడు, ఆమె తన వద్దకు రాగా, తిరస్కరించి, శాప విముక్తి అయిన పిదప మిక్కిలి పశ్చాత్తాపం పొంది, విమనస్కుడై యుండగా, ఇంద్రసారథి మాతలి వచ్చి అతనికి ఉత్తేజాన్ని కలిగిస్తూ, పరాక్రమ ప్రదర్శనానికి దోహదమిస్తూ, తిరస్కరణిచే తన రూపం కానరాకుండా చేస్తూ, రాజ విదూషకుణ్ణి హింసిస్తాడు. అప్పుడు దుష్యంతుడు తన పరాక్రమ ప్రదర్శనకు సిద్ధపడతాడు. ఇది సముచితమైన సందర్భం.

శక్తి సామర్థ్యాలు కలవారు క్షోభం వంటి అవసరాలు ఉన్నప్పుడే శక్తిని ప్రదర్శిస్తారు.

– బులుసు వేంకటరమణయ్య

మెల్లిగా లోపలికి నడిచింది ప్రతిమ.

"లేచావా ప్రతిమా? తొందరగా తెములు! ఇవాళ ఉదయం వాళ్ళు వస్తామన్నారు! బాబుకి కూడా స్నానం చేయించు!" అంటూ ఉత్సాహంగా లేచి పెరట్లోకి నడిచింది వర్ధనమ్మ.

"ఇవాళ వాళ్ళొస్తారా? వాళ్ళంటే ఎవరు?" ధర్మారావుగారూ, యశోదమ్మ గారు....!

"నిజంగా నీ అదృష్టమే ప్రతిమా! ఆ పుణ్యదంపతుల దృష్టి నీ బిడ్డమీద పడడం! వాళ్ళకి పిల్లలు దొరకకనా? వంశీ పూర్వజన్మఫలం!" అస్తమానం వర్ధనమ్మ నోట్లోంచి వచ్చే మాటలివే'!

"వంశీ అదృష్టవంతుడు కావచ్చు. కాని తను?"

ఇంకా వంశీ నిద్రలేవలేదు! మెల్లగా వీధిలోని బావిదగ్గర కొచ్చింది. ఒక్కసారి నెత్తిమీద పొడిచి పారిపోయింది కాకి.

"ఛీ! దీనికేం పొయ్యేకాలమో! తననే పొడిచి చంపుతోంది.

తలమీద చేతితో తడుముకుంటూ కళ్ళుపైకెత్తి చూసింది.

చెట్టుమీద కాకి పుల్లలతో గూడు కట్టింది. అందులోంచి కాకిపిల్లలు కాబోలు కావుకావు మని అరుస్తున్నాయి. "ఇదన్నమాట అసలుసంగతి?" అనుకుంది ఒక్కసారి. అంతలోనే మళ్ళీ అనుకుంది "కాకి గూడు పెట్టడానికీ తనకీ ఏమిటి సంబంధం?"

నాలుగు రోజుల క్రితం సంగతి ఒకటి గుర్తొచ్చింది ప్రతిమకి. ఆ రోజు ఉదయం క్రిందపడివున్న చిన్న కొబ్బరి పింజని మళ్ళీ చెట్టుమీదికే విసిరింది. అది గూడుకి తగిలిందికాబోలు? అసలుసంగతి బోధపడింది ప్రతిమకి.

దానికి తన బిడ్డల మీద, గూడుమీద ఎంత మమకారం! గాలివానకి గూడు రాలిపోతుందని తెలిసి కూడా విపరీతమైన కాంక్షపెంచుకుంటుంది దానిమీద.

వివేక్‌తో తన కాపరం మూడునాళ్ళ ముచ్చట అయ్యింది. వంశీ కళ్ళు తెరవక ముందే వివేక్ కళ్ళు మూశాడు. దిక్కులేక

పిక్కటిల్లి పోయింది. అప్పుడు ఆదుకుంది దూరపు బంధువు వర్ధనమ్మ.

వర్ధనమ్మని తను పెద్దమ్మా! అని పిలుస్తుంది. ఆ పెద్దమ్మ ఒక శ్రీమంతుల ఇంట్లో వంట చేసుకు బ్రతుకుతోంది.

ఆయన ధర్మారావు గారు, ఆమె యశోదమ్మ గారు. పేర్లకి తగినట్లే వుంటా రంటుంది పెద్దమ్మ. "నిజంగా ధర్మారావు గారు ధర్మమూర్తి, యశోదమ్మ గారు గోపాల బాలుణ్ణి పెంచి పెద్ద చేసిన యశోదమ్మనే తలపిస్తారు!"

"వాళ్ళకి ఒక్కటే లోపం... బిడ్డలు లేరు!"

ఒకసారి అంది ప్రతిమ, "పెద్దమ్మా! ధర్మారావు గారితో చెప్పి నాకేదైనా ఉద్యోగం యిప్పించ రాదూ?" అని. తను ఇంటర్ వరకూ చదివింది పెళ్ళికి ముందే.

అలాగే అని అప్పటికి సమాధానం చెప్పి తరువాత కొన్నాళ్ళకు ఒక సంగతి మోసుకొచ్చింది. "ప్రతిమా! నిజంగా నువ్వు అదృష్టవంతు రాలివి! ధర్మారావు దంపతులు బిడ్డని పెంచుకోవాలను కుంటున్నారు!" అప్పుడు నీ సంగతి చెప్పాను. వాళ్ళు సరే నన్నారు. పేద బిడ్డయితే తనకు మరీ మంచి దన్నారు! వాణ్ణి కలక్టర్నో, జడ్జినో చేసి మురిసి పోవాలనుంది వాళ్ళకి. "ప్రతిమా! ఇంతకు మించిన ఆనందం నీకు మాత్రం ఏముంటుంది? బాగా ఆలోచించు!" అని.

రోజులు దొర్లి పోతున్నాయి.

ఇంతలో ఓ విచిత్ర మైన సంఘటన జరిగి పోయింది. అదే.... అది.... సుందరమూర్తి సంగతి.... సుందర మూర్తి ఎవరు? తానెవరు?

మనిషి అలికిడైతే తలెత్తి చూసింది.

ఎదురుగా సుందరమూర్తి నిలుచుని వున్నాడు. అతని నిర్జీవమైన కళ్ళల్లో ఏవో మెరుపులు! అతని ఎండిన పెదాల మీద సన్నని దరహాస రేఖలు! ఇతనిలో ఎంత ఆశ? కొంత కాలం క్రితం వరకూ ఇతని ముఖంలో దైన్యం గూడు కట్టుకుని వుండేది! కాని ఇప్పుడు? కొండంత గుండె ధైర్యం ద్యోతక మవుతోంది అతనిలో.

"వర్ధనమ్మ గారు నన్ను కూడా రమ్మన్నారు!" అన్నాడు నెమ్మదిగా.

అర్థమైన దానిలా తల ఊపి "రండి!" అంది ప్రతిమ అతనికి దారి యిస్తూ. ప్రతిమని ఆరాధనగా చూస్తూ అతను లోపలికి నడిచాడు.

"ఇంకా అక్కడే నిలబడ్డావా? లోపలికి రా!" అంటూ కేక లేసింది వర్ధనమ్మ.

మెల్లగా లోపలికి నడిచి వంశీని తయారు చేసి తను కూడా తయారయ్యింది.

ధర్మారావు దంపతులు వంశీని అడగడానికి వస్తున్నారు.

వర్ధనమ్మ ముఖంలో కోటి దివ్వెల కాంతి. మనసు నిండిన సంతృప్తి. ఆమె కూడా త్వరలోనే తన ఒక్కగా నొక్క

కూతురు దగ్గిరకి ఉత్తర భారతం వెళ్ళి పోతుంది.

ఈ పాత ఇంట్లో తన కొత్త జీవితం ప్రారంభ మవుతుంది! ఆశ నిరాశల మధ్య ఆమె హృదయం కొట్టుకుంటోంది.

ఇంతలో వీధిలో కారు ఆగింది.

నవ్వుతూ ఎదురు వెళ్ళి వాళ్ళని సాదరంగా లోపలికి ఆహ్వానించింది వర్ధనమ్మ.

ఎర్రని డ్రస్‌లో ముద్దొస్తున్న వంశీని చూసి మురిసి పోయారు వాళ్ళు. మురిపెంగా ఎత్తు కున్నారు యశోదమ్మ గారు "నీ పేరేంటి బాబూ?" వాడి బుగ్గలు ముద్దాడుతూ ప్రశ్నించా రావిడ

"వంశీ!" అన్నాడు వాడు చిలకలా...

"మాతో వస్తావా బాబూ?"

"ఊఁ!" అన్నాడు వచ్చీరాని ముద్దు మాటల్తో. "చూశారా! వీడిప్పుడే ఎంత మాలిమి అయ్యాడో?" అంటూ భర్తకి అందిచ్చారు వాణ్ని.

"అవునమ్మాయ్ వీణ్ని మా కివ్వడానికి నీకేమైనా అభ్యంతరమా?" ధర్మారావు గారు ప్రశ్నించారు.

ప్రతిమ నోట్లోంచి మాట రాకమునుపే అందుకుంది వర్ధనమ్మ.. "ఎందు కిష్టం వుండదు బాబుగారూ! మీ లాంటి వాళ్ళ చేతుల్లో పెరిగే అదృష్టం ఎవరి కుంటుంది? మీ దగ్గర వాడుంటే నందసదనంలో వున్నట్టే! యశోదమ్మ గారి చేతి వెన్న ముద్దలు తింటూ హాయిగా జీవిస్తాడు వంశీ!"

క్షణకాలం ఆగి మళ్ళీ అంది వర్ధనమ్మ. ప్రతిమ వయస్సులో వుంది. "వంశీ ఆమె భవిష్యత్తుకి ఆటంక మవుతాడేతప్ప, ఏవిధమైన ఆనందాన్నీ కలిగించ లేడు! అందుచేత నేను చెప్తున్నాను వినండి బాబుగారూ! వంశీని మీరు పెంచుకోండి!"

ధర్మారావు దంపతుల ముఖాలు వికసించాయి.

ప్రతిమ మౌనంగా వుండి పోయింది.

వాళ్ళు వెళ్ళి పోయారు వెళ్తూ వర్ధనమ్మతో ఏదో చెప్పారు "దత్తత అయింతరువాత కాదు! ముందుగానే బాబుగారూ!" అంటోంది వర్ధనమ్మ.

"అయితే అలాగే!" దత్తత ముహూర్తం నిర్ణయించి కబురు చేస్తాం!" అంటూ కారెక్కి వెళ్ళి పోయారు.

ఒక్కసారి ప్రతిమ దగ్గరగా వచ్చి చెక్కిళ్ళు నిమిరి కణతలకి నొక్కుకుని లోపలికి నడిచింది వర్ధనమ్మ.

సుందరమూర్తి ఎప్పుడు వెళ్ళి పోయాడో తెలియ లేదు.

గతం, వర్తమానం, భవిష్యత్తు కలగాపులగంగా చేరి ప్రతిమని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.

రోజులు దొర్లి పోతున్నాయి.

మరొక్క నాలుగు రోజులలో దత్తత ముహూర్తం వుందని ధర్మారావు గారు కబురు పెట్టారు.

సన్నని బాధ మెలి తిరిగింది ప్రతిమలో.

"పెద్దమ్మా! ఇంక వంశీ ధర్మారావు గారింటికి వెళ్ళిపోతాడు కదూ? నేనక్కడికి వెళ్ళొచ్చా?" బేలగా ప్రశ్నించింది ప్రతిమ.


"ఎందుకు వెళ్ళకూడదే వెర్రిదానా! కాని.... కాని.... వాడు ధర్మారావు గారి బిడ్డ అన్న సంగతి నువ్వు మరచి పోకూడదు!"


గతుక్కు మంది ప్రతిమ.

భవిష్యత్తుని ఊహించలేక పోతోంది. తన జీవితాన్నేదో చక్క దిద్దినట్టు! తన భవిష్యత్తుకి బంగారు బాట వేసినట్టూ భావిస్తోంది పెద్దమ్మ. కాని.... కాని.... తను.... అలా.... జీవించ గలదా? వంశీలేని తన బ్రతుకేమిటి? వివేక్‌ని మరచి తను ఇంకొకరితో జీవితాన్ని పంచుకో గలదా?

ఒక్కసారి ఆమె అంతరంగంలో సుందరమూర్తి మెదిలాడు. ఊహలలో నే భరించలేక పోతోంది సుందరమూర్తిని. ఇక వాస్తవం....? "అసలు సుందరమూర్తి ఎవరు?" "తానెవరు?" మగతగా కళ్ళు మూతలు పడ్డాయి.

గడుసులోకం — బాబు





స్వీట్ పులావ్!


వేసవి సెలవల్లో మా ఇంటికి విచ్చేసిన మా అక్క, బావకు ఓ చల్లని సాయంత్రం క్రొత్తగా నేను నేర్చుకొన్న 'బీహారీ వంటకం' స్వీట్ పులావ్ వంట చేసి వడ్డించాను. ఈ వంటకం రుచి చూసి ముగ్ధులైన మా అక్క, బావగారు నాకు అభినవ 'నలభీముడు' అనే బిరుదునిచ్చారు.

నేను చేసిన 'బీహార్ వంటకం– స్వీట్ పులావ్' తయారి విధానం–

కావలసిన వస్తువులు : ఒక కప్పు అటుకులు, తేజ్‌పత్తా ఆకు (విరింజ ఆకు) ఒకటి, అర్ధటీస్పూన్ జీలకర్ర,

నలభీమపాకం

నలభీమపాకం



కిస్‌మిస్‌పళ్ళు– 10, జీడిపప్పు పలుకులు– 4, డాల్డా ఆరు టీస్పూనులు, ఒక ఏలక్కాయ, ఒక లవంగం, ఒక టీస్పూను చక్కెర, చిటికెడు ఉప్పు. —

తయారు చేయు విధానం : ముందుగా కప్పు అటుకులు శుభ్రంగా కడిగి నీళ్ళు వంచేసి ప్రక్కన పెట్టుకోవాలి. పొయ్యిపైన బాణలి పెట్టి నాలుగు స్పూనులు డాల్డావేసి, అందులో తేజ్‌పత్తా ఆకు చిన్న చిన్న ముక్కలుగా తుంచి ఆ ముక్కలు, జీలకర్ర, కిస్‌మిస్ పళ్ళు, ఏలకులు దంచిన పొడి, జీడిపప్పు పలుకులు, లవంగం వేసి బాగా వేయించిన తరువాత అటుకులు, ఉప్పు, చక్కెర వేసి కలిపి, మిగతా రెండు స్పూనుల డాల్డా వేసి కలిపి అయిదు నిముషాలు పొయ్యిపై ఉండ నిచ్చి, దింపాలి. ఇది వేడి వేడిగా తింటే బాగుంటుంది.

– ఇ. ఎస్. హరిబాబు, పాకాల

హృదయం ఏదో పరిభ్ర మిస్తోంది. కొద్ది నెలలు గతంలోకి జారింది మనస్సు.

★ ★ ★ ★ ★ ★

వంశీని ఎత్తుకుని వీధిలో నిలుచుంది ప్రతిమ. ఇంకా వర్ధనమ్మ రాలేదు. రాత్రి తొమ్మిది గంటలయ్యింది. ఒంటరిగా వుండాలంటే ఏదో భయంగా వుంది.

ఎదురింట్లోంచి ఓ మానవాకారం నడిచి వచ్చింది.

"ఎవరూ?" క్రీనీడలో నిలుచున్న అతన్ని ప్రశ్నించింది.

"నా పేరు సుందరమూర్తి! మీ ఇంటికి ఎదురుగా వున్నాను! నా గురించి చెప్పాలంటే ఏమీ లేదు! నిరుద్యోగిని!" ఎండిన పెదవులలో నవ్వు వెల్లి విరుస్తుండగా అన్నాడతను!

అతని చొరవకి కాస్త విస్తుపోయినా, తనని తాను సంబాళించుకుని అంది ప్రతిమ, "డిగ్రీ చేశారా మీరు?"

"పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసేను. టైపు, షార్ట్ హ్యాండ్ నేర్చుకున్నాను! ఉద్యోగాల మార్కెట్‌లో దిక్కుతోచక నిలుచున్న అధమాధముణ్ణి!" మరోసారి ఎండిన పెదవుల మీద నవ్వు".

"పెద్దమ్మ లేదు!" ఇబ్బందిగా ఫీలవుతూ అంది.

'ఓ!' అని.... బాబూ నాతో వస్తావా?" అన్నాడు. బాబు సుందరమూర్తి దగ్గర కెళ్ళ లేదు. ప్రతిమ మెడ గట్టిగా కావలించు కున్నాడు.

"బాబు నన్ను చూసి భయపడు తున్నాడు!" అన్నాడు సుందరమూర్తి.

బాబుకే కాదు! తనకే భయం వేస్తోంది సుందరమూర్తిని చూస్తూవుంటే!

కొంతసేపు ఏవేవో మాటలాడి తరువాత వెళ్ళిపోయాడు సుందరమూర్తి.

అది మొదలు సుందరమూర్తి తరుచు వస్తూనే వున్నాడు. పెద్దమ్మతో మాట్లాడి వెళ్తూ వుంటాడు. అప్పుడప్పుడు పెద్దమ్మ కూడా సుందరమూర్తి గదికి వెళ్ళి ఏవేవో మాట్లాడుతూనే వుంటుంది.

మాటల సందర్భంలో రెండు మూడు సార్లు అంది వర్ధనమ్మ, "సుందరమూర్తి చాలా మంచివాడే అమ్మాయ్! బాగా చదువుకున్న వాడు ఉద్యోగం వేటలో వున్నాడు. యాభై వేలు డిపోజిట్ కడితే ఏదో ఆఫీసులో ఉద్యోగం వస్తుందిట! పాపం అతనెలా తేగలడు?"

సుందరమూర్తి విషయంలో తన కెలాంటి అభిప్రాయం లేదు. కాని.... కాని.. . పెద్దమ్మ ఏవేవో ఆలోచిస్తోంది.

ఆ రోజు తనకి బాగా గుర్తు.

వర్ధనమ్మ ముఖం నిండా సంతోషం పులుముకుని వచ్చింది. "ప్రతిమా! నిజంగా నువ్వు అదృష్టవంతురాలివి! ధర్మారావు దంపతులకి బిడ్డ కావాలిట! వాళ్ళు ఏదో ముట్ట చెప్తానన్నారులే! దానితో నీ జీవితం ఓ కొలిక్కి వస్తుంది. నేను కూడా నా కూతురి దగ్గరకు పోయి హాయిగా ఈ చివరి రోజులు గడుపుతాను!" అంటూ చెవిలో ఏదో చెప్పింది.

"ఏమిటీ?" అంటూ ఆశ్చర్యంతో కళ్ళు వెడల్పు చేసింది ప్రతిమ.

అది మొదలు సుందరమూర్తి ముఖంలో నవ్వు కనుపిస్తోంది. ఆశ ఊపిరి పోసుకున్న కళ్ళలో ఏవో కొత్త వెలుగులు కనుపిస్తున్నాయి.

మనిషి ఎంత స్వార్థపరుడు?

ఎదుటి వాళ్ళ నిరాశ ఇంకొకరికి ఆశ! ఒకరి హృదయ వేదన ఇంకొకరి ఆనంద వాహిని.

పెద్దమ్మ, సుందరమూర్తి, ధర్మారావు దంపతులు అందరూ తలో రకంగా స్వార్థపరులే!

ఆ రోజు ఉదయం సంఘటన గుర్తొచ్చింది ప్రతిమకి. ఏదో ఆలోచిస్తూ నూతి గట్టుమీద

నిలుచుంది. కాకి రివ్వున ఎగిరి వచ్చి తల మీద పొడిచింది. ఇంకా నొప్పి తగ్గలేదు. కాకికున్న ఇంగితం తనకు లేకపోయింది. తన బిడ్డల్ని ఎవరు ఏం చేస్తారో అని దాని భయం!" మరి తను?"

ఆలోచనల మధ్య నిద్ర పట్టింది.

★ ★ ★ ★ ★ ★ ★

ఇల్లంతా అందంగా అలంకరిస్తోంది వర్ధనమ్మ. మరుచటి రోజే దత్తత. ఇక వంశీ శాశ్వతంగా తన నించి దూరమవుతాడు. సన్నని నీటి తెర కదిలింది ప్రతిమ కన్నులలో.

వర్ధనమ్మలో ఉత్సాహం పరవళ్ళు తొక్కుతున్నది రాను పోను వంశీని ముద్దులు పెట్టుకుంటోంది తన ముఖాన్ని చేతుల్లోకి తీసుకుని కణతలు నొక్కుకుంటోంది.

"ప్రతిమా నిజంగా నువ్వు అదృష్టవంతురాలివే! వంశీ మంచి ఇంట్లో పడ్డాడు. సుందరమూర్తి నిన్ను పెళ్ళి చేసుకుంటా నన్నాడు. త్వరలోనే సుందరమూర్తికి ఉద్యోగం కూడా వస్తుంది! నిన్ను చేరదీసినందుకు నాకీ నిశ్చింత చాలు! నేను ఎక్కడికి వెళ్ళి పోయినా బాధలేదు! ఆమె కళ్లల్లో స్వార్థం గూడు కట్టుకుని వుంది.

క్షణ కాలం నిస్సహాయంగా చూసింది ప్రతిమ

వర్ధనమ్మ ఎక్కడెక్కడికో తిరిగి వస్తోంది. సుందరమూర్తి కూడా హడావిడిగా తిరుగుతున్నాడు.

"ఇతని కెంత సంబరం! "ఎద్దు పుండు కాకికి నొప్పి కలిగించదు! తన నుంచి యాభై వేలు గుంజి తనని స్వీకరిస్తాడన్న మాట? డబ్బుకి బిడ్డని అమ్ముకుంటోంది తను! కాకి తన బిడ్డల్ని ఎవరేం చేస్తారో అని అనుక్షణం కాపలా కాస్తోంది ఏమాత్రం అనుమానం వచ్చినా ముక్కుతో పొడిచి చంపుతోంది. కాని .. కాని.... తనకేదీ ఆ ఇంగితం" స్వార్థం వైపు పయనిస్తోంది. నిజంగా ఆలోచిస్తే తనూ, వర్ధనమ్మా, సుందరమూర్తి అందరూ స్వార్థపరులే! అందరూ అభం శుభం తెలియని వంశీనే పావుగా వాడుకుంటున్నారు దీనితో సుందరమూర్తి స్థాయి పెరుగుతుంది. తనని చేరదీసిన వర్ధనమ్మ కీర్తి ఇనుమడిస్తుంది. తనకి గృహిణీ స్థానం వస్తుంది.

"కాని.... కాని... తను వంశీని వదులుకోగలదా? ఏమిటీ వలయం?"

వర్ధనమ్మ అస్తమానం సందుకాపెట్టె దగ్గర కెళ్ళి తలుపు తెరిచి ఓ సారి సంతృప్తిగా చూసుకుని మళ్ళీ తిరిగి వస్తోంది.

"అందులో ఏముంది?"

రోజులో మూడు వంతులు కరిగి పోయాయి.

ఆ రాత్రి ఎంతకీ నిద్ర పట్టలేదు ప్రతిమకి.

మెల్లగా వీధిలోకి వచ్చింది. ఏదో అలికిడి కేమో కాకిగూడు లోంచి పిల్లలు కావుమని అరుస్తున్నాయి. జరజరమని ఓ పాము కాకిగూడు వైపు పాకుతోంది.

అంతే!... దృఢమైన నిర్ణయాని కొచ్చిన ప్రతిమ నెమ్మదిగా లోపలి కొచ్చింది.

వర్ధనమ్మని వాటేసుకుని పడుకున్నాడు వంశీ. వర్ధనమ్మ ఏదో నిశ్చింతను సంతరించుకుని గాఢ నిద్రా పరవశురాలై వుంది.


ప్రతిమ మెల్లగా వంశీని తీసి ఎత్తుకుని... సందుకాపెట్టె తలుపు తీసి, అందులోంచి వంశీ బొమ్మల బుట్ట తీసుకుని వీధి గుమ్మం దాటి స్టేషన్ వైపుగా నడిచింది

అప్పుడే వచ్చి స్టేషన్లో ఆగింది ప్యాసెంజరు బండి. తొందర తొందరగా ఓ పెట్టెలోకి ఎక్కి నిశ్చింతగా ఊపిరి తీసుకుంది.

★ ★ ★ ★ ★ ★ ★

గమ్యం తెలియని ప్రయాణం చేస్తున్న ప్రతిమని ఓ పేపరు వార్త ఆకర్షించింది. ఎదుటి బెర్తు అతను పేపరు చదువు తున్నాడు. అతని చేతిలోంచి పేపరు తీస చూసింది "లక్ష రూపాయలు పట్టుకుని ఓ యువతి పరారీ! పట్టి యిచ్చినవారికి ఐదు వేల రూపాయల బహుమానం ఇట్లు: ధర్మారావు దంపతులు. వర్ధనమ్మ. సుందరమూర్తి.

ఏదో చిన్న స్టేషన్లో బండి దిగింది. ప్రతిమ బొమ్మల పెట్టె భద్రంగా పట్టుకుని. "వంశీ, నాన్నా నిన్ను విడిచి వుండలేను నేను! నీ కోసం ఓ గూడు నిర్మిస్తాను! నిన్ను పెంచి పెద్ద చేస్తాను! పద ఎవరికీ తెలియని చోటుకి పోదాం! అలా నడిచి పోయింది ప్రతిమ వంశీని ఎత్తుకుని. ●



అమూల్య

చెక్కిలం విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

తెలుగు లిటరేచర్ అభిమాన విషయంగా ఎన్నుకున్నాను. రాయ లంతటివాడు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని మెచ్చుకున్న తెలుగు తేనె మాధుర్యాన్ని మరింత జుర్రుకోవాలని నా ఆశ.

తెలుగు లెక్చరర్ 'తెలుగు పండితు'డిలా లేరు. యూరోపియన్‌లా మరీ తెల్లగా వున్న తెలుగు లెక్చరర్ నల్లని సూట్‌లో చురుకైన చూపుల్తో హేండ్ సమ్‌గా, హుందాగా వుంటారు. పేరు ప్రసాదరావు.

తెలుగు ఆయన కంఠంలోని తీపిలో తడిసి మరీ మాధుర్యాన్ని ప్రోది చేసుకుంటుంది!

ఒకసారి క్లాసులో లెక్చర్ వినకుండా విద్యార్థులు చాలా గోల చేస్తున్నారు.

ప్రసాదరావుగారు క్లాసంతటినీ గంభీరంగా చూస్తూ "ఆస్వాదించే రసహృదయం లేనప్పుడు 'సొగసు' అన్న మాటకు అర్థమే లేదు. మిమ్మల్ని ఆకట్టుకోలేని నా ఉపన్యాసం ఎంత రసస్ఫోరకంగా వున్నా లేనట్లే. ఆల్‌రైట్. నేనూ మీ మాటల్లో పాల్గొంటాను. సో, ప్రొసీడ్". అంటూ చిరునవ్వుతో పుస్తకం మూసి వేశారు.

ఆయన అన్న మొదటి వాక్యానికి విద్యార్థులు కంగు తిన్నారు. మాటల్లో క్షమాపణ కోరలేదుగానీ చూపుల్తో ఆ భావాన్ని వెల్లడిస్తూ మౌనం వహించారు.

అయితే మాస్టారు మళ్లీ ఉపన్యాసం కొనసాగించలేదు గానీ, ఎవరూ మాట్లాడక పోవడం కాసేపు గమనించి "మీరందరూ బాల్య చాపల్యాన్ని దాటి బాధ్యతాయుతమైన వయసులోకి వచ్చేశారు. కాలం విలువ మీకు తెలుసు. ఈ నాడు మీరు పోగొట్టుకున్న ఈ అమూల్యమైన గంటకాలం జీవితంలో ఎన్నడూ ఏమిచ్చీ కొనుక్కోలేరు. ఈ రోజుకు మీరు నేర్చుకునే పాఠమిదే" అంటూ బయటకు వెళ్లిపోయారు.

అందరూ నిశ్చేష్టులై పోయారు. ఎందుకో నేనలా వుండలేక పోయాను. గభాలున లేచివెళ్లి మాస్టార్ని బయట వరండాలో కలుసుకున్నాను.

నేను వెనక వెనక నడిచి వస్తూంటటం గమనించి నట్టున్నారు. ఆగిపోయి నావైపు తిరుగుతూ "నా వీపున స్టిక్కర్ అంటించమని పంపించారా?" అన్నారు.

ఆయన కంఠంలో కోపం లేదు. ఆయన కళ్ళు నవ్వుతున్నాయి.

నా వీపున కొరడాతో చెళ్ళున కొట్టినట్టుగా వులిక్కి పడ్డాను. నిజమే. లెక్చరర్ల హృదయంలో అలాంటి భావనలు అంకురింప జేసే వయసే య స్థితిలో వున్నారు విద్యార్థులు. ఇది లెక్చరర్ల దురదృష్టంకాదు. ఖచ్చితంగా విద్యార్థుల దురదృష్టమే.

"నో నో. అలాంటిదేం లేదు" అన్నాను కొంచెం బాధగా.

నేను బాధపడ్డంలోని నిజాయితీని గ్రహించినట్టున్నారు. నొచ్చుకున్నట్టుగా చూస్తూ "మరి మీరు..." అంటూ ఆగిపోయారు.

"మీరు.... మీరు.... ఈ రోజు చాలా విలువైన ... చాలా అమూల్యమైన పాఠం చెప్పారు. ఈ గంట మీరు చెప్ప వలసిన పాఠ్యాంశం కంటే కూడా" అన్నాను కొంచెం తడబడుతూ.

ఆయన కళ్లలో ఆశ్చర్యం మెరమెరలాడింది.

ఒక్క క్షణం తర్వాత నిట్టూరుస్తూ అన్నారు "పాఠాల విలువ, అమూల్యత ఆ పాఠాలను గ్రహించి అనుసరణీయం చేసుకోవడంలో వుంది. పాఠాలు చెప్పడంలో లేదు."

అంటూనే ముందుకు సాగిపోయారు. నాలుగడుగులు కూడా వేయలేదు. ఆగి, మెడమాత్రం పక్కకు త్రిప్పి అడిగారు "మీ పేరు?"

"అమూల్య"

"అ...మూ.... ల్య!" ఆయన పెదిమలు చంపకపు పువ్వుల్లా కదిలాయి.

నా పేరు మెత్తగా, తీయగా, తేనె బిందువులా బయటకు వచ్చింది!

నేను తెల్లబోయి చూస్తూంతగానే ఆయన చటుక్కున కదిలి చకచక ముందుకు వెళ్లి పోయారు.

అది లాస్టవర్ కావడం వల్ల నేనిక క్లాసులోకి వెళ్లలేదు.

సరాసరి హాస్టల్లోని నా రూముకు వచ్చేశాను.

* * * * *

గంట తర్వాత తన పుస్తకాలతో పాటు నా పుస్తకాలు కూడాపట్టుకుని మైనా వచ్చింది.

మైనా నా క్లాస్ మేట్, రూం మేట్.

రాగానే "నాటకంలో పోర్షన్ మరచిపోయిన పాత్ర ధారిలా క్లాసు మధ్యలో ఎక్కడికి వెళ్ళి పోయావ్?" అంది.

అబద్ధం చెప్పాలనిపించలేదు. ఉన్న విషయం చెప్పాను.

"మొగుడు చచ్చాక ముండ పతివ్రత అయిందని ఈ రోజు పాఠాలు చెప్పక ఏం చేస్తాడు? స్టూడెంట్‌గా తనూ ఎన్నయినా అఘాయిత్యాలు చేసి వుంటాడు." అంది నిర్లక్ష్యంగా పుస్తకాలు టేబిల్‌మీదకు విసిరేస్తూ.

మైనా విసిరేసిన పుస్తకాలు సర్దుతూ అన్నాను "మాస్టారు అలా కనిపించరే. ఆయన స్వతహాగానే జంటిల్‌మాన్ అనిపిస్తారు."

"ఎర్రగా, బుర్రగా వుండి సూట్ వేసుకుంటే రిక్షావాడు కూడా జంటిల్ మాన్ లాగానే కనిపిస్తాడు" అంది.

"జంటిల్ మాన్ అంటే నా వుద్దేశం ఆకారమూ ఆహార్యమూ అని కాదు. పోనీ, నువు చెప్పు నీ దృష్టిలో జంటిల్‌మెన్ అంటే ఎలాంటివాడు?" అన్నాను.

"నా వుద్దేశం, డిక్షనరీలోంచి జంటిల్ మాన్ అన్న పదాన్ని తొలగించాలని. జంటిల్ ఉమన్ వుంది. కానీ ఈ ప్రపంచంలో జంటిల్ మాన్ అన్నవాడు ఒక్కడూ లేడు. ఉండడు. ఈ మగవాళ్ళున్నారే? వీళ్ళు జంటిల్ మన్ కారు. జంగిల్ మన్. అంటే అర్థమైందా? అడవి మనుషులు – ఊహూ– అడవి మృగాలు" అంటూ పడిపడి నవ్వింది మైనా.

ఈ పిల్ల అంటే నాకు పెద్దగా సదభిప్రాయం లేదు. ఎప్పుడూ ఏదో పిచ్చిగా, అర్థం పర్థం లేని వాగుడు వాగుతూ వుంటుంది. దేనికీ పద్ధతి లేదు. వేళా పాళా లేని తిరుగుళ్ళు.

నేనేమీ అనక పోవడం చూసి టవల్ తీసుకుని బాత్‌రూంలోకి వెళ్లిపోయింది.

మైనా పుస్తకాలు సర్దుతూ వుంటే ఓ పుస్తకంలోంచి చిన్న చీటీ జారి క్రింద పడింది. అది మడత పెట్టి లేదు. ఒకే ఒక వాక్యం పైకే కనిపిస్తూ

జరిగిన కథ- 3: అమూల్య సెలవుల్లో జానకి, రామంల ఊరు వెళ్లి వస్తుంది. అమూల్య అక్క కుసుమకు నలకూబరుడి వంటి భర్త దొరుకుతాడు. అమూల్య ఇంటర్ పాసయి, డిగ్రీ కోసం హైదరాబాద్ చేరుతుంది.

వుంది.

సాయంకాలం ఆరు గంటలకు పార్కులో కలుసుకో – ఉత్తమ్.

అనివుంది. ఆశ్చర్యంతో నా నోరు తెరచుకుంది. ఇది వరకు శ్యామలరావు రాసిన ఉత్తరం తనే చూపించింది. ఏదో లవ్ ఎఫైర్ లెమ్మని నేనంతగా పట్టించుకోలేదు. మరి ఇదేమిటి! మైనా శ్యామల రావునూ, ఉత్తమ్‌నూ ఇద్దర్నీ ప్రేమిస్తోందా!? లేక శ్యామల రావు విషయం తెలియక ఉత్తమ్ మైనా ప్రేమ నర్థిస్తున్నాడా? ఇది ప్రేమ నర్థిస్తూ వ్రాసినట్లుగా లేదు. బాగా పరిచయం వుండి తరచూ కలుసుకునేవాళ్ళు రాసినట్లుగా వుంది. మరి ఇప్పుడు మైనా పార్కుకు వెళ్తుందా?

మైనా స్నానం అయిపోయినట్లుంది. నీళ్ల శబ్దం లేదు. కూనిరాగం తీస్తోంది.

చటుక్కున చీటీ పుస్తకంలో పెట్టేసాను.

తడి ఒంటి మీద టవల్ చుట్టుకుని బయటకు వచ్చింది మైనా.

బాత్‌రూంలోకి బట్టలు తీసికెళ్లదు మైనా. టవల్ మాత్రం తీసికెళ్ళి, అది కూడా అస్తవ్యస్తంగా చుట్టబెట్టుకుని వస్తుంది. అలా రావద్దని చాలా సార్లు చెప్పాను.

"చూడలేకపోతే కళ్ళు మూసుకోవే దోస్త్" అంటుంది నిర్లక్ష్యంగా నవ్వుతూ.

ఒక్కోసారి నిజంగానే మూసుకోవలసి వస్తుంది. ఎందుకంటే ఆ టవల్‌తోనే అటూ ఇటూ తిరుగుతూ వుంటుంది. కట్టుకోవలసిన బట్టలు వెతుక్కుంటుంది. ఒక్కోసారి అలాగే తల దువ్వుకుంటుంది. అలాంటి సమయాలలో ఎప్పుడైనా ఆ టవల్ కాస్తా వూడి పడుతూ వుంటుంది. కలకల నవ్వుతూ "కళ్ళు మూసుకో కళ్ళు మూసుకో" అంటుంది.

నిట్టూరుస్తూ మైనాకేసి చూశాను.

బట్టలు కట్టుకుంటూ ఏదో హిందీ ట్యూన్ ఈల వేస్తూ వుంది.

"ఎక్కడికి?" అడిగాను.

"పార్కుకు" అంది.

"ఒక్కదానివేనా?"

"ఇక్కడ్నుంచి ఒక్కదాన్నే. అక్కడ ఉత్తమ్ తోడుంటాడు".

అవాక్కయ్యాను. ఏదో అబద్ధం చెబుతుందని ఆశించిన నేను షాక్ తిన్నాను.

"నీ ప్రేమికుడు శ్యామల రావా? ఉత్తమా? కొంచెం సేపటికి తేరుకుని వ్యంగ్యంగా అడిగాను.

నిజానికి ఇలా అడిగే హక్కు నాకు లేదు. కానీ అంత సిగ్గులేనితనాన్ని భరించలేకపోయాను.

"ఎవరని చెప్పను? ఏమని చెప్పను? వచ్చాక లిస్ట్ రాసిస్తాను. చదువుకో" అంది. అద్దంలో చూస్తూ చూస్తూ వ్రేలితో వెంట్రుకలు మెలికలు తిప్పి నుదుటి మీద అమర్చుకుంటూ.

ఇది నిజాయితీనా? విచ్చలవిడితనమా?

"ప్రేమికుడు అన్న మాట వాడినందుకు లెంపలు వేసుకుంటున్నాను మైనా" అన్నాను.

మైనా సిగ్గుపడలేదు. బాధ పడలేదు. పైగా నవ్వుతూ "గట్టిగా వేసుకో" అని, జోళ్ళు వేసుకొని బయటకు వెళ్ళిపోయింది.

నా మనసంతా చిరాగ్గా తయారయింది. చదువుకోవలసింది చాలా వుంది. కానీ ఈ రోజుకు ఇక చదవలేనని తెలిసిపోయింది. రఫ్ పేపరు తీసుకొని ఈ నెల జమా ఖర్చులు వ్రాస్తూ కూర్చున్నాను. పిచ్చి కాకపోతే నాకు జమ ఎక్కడిది! అంతా ఖర్చే!

నాకు వచ్చే స్కాలర్‌షిప్‌కు, నేను పెట్టవలసిన తప్పనిసరి ఖర్చులకు చాలా అంతరం వుంది. హాస్టల్ ఖర్చు, చాకలి ఖర్చు, తల నూనెలు, సబ్బులు, ఫీజులు, పుస్తకాలు! అబ్బో! చాలా చాలా ఖర్చు!

ఇందులో కొన్ని ఖర్చులు తగ్గించుకో వలచుకున్నాను. ముఖ్యంగా హాస్టల్ ఖర్చు. బయటెక్కడైనా చిన్న గది తీసుకుని స్వయం పాకం మొదలెడితే సగానికి సగం ఖర్చు తగ్గుతుంది. చాకలి ఖర్చు కూడా కొంత వరకు తగ్గించుకోవచ్చు. కాటన్ చీరెలకు గంజి పెట్టి ఇస్త్రీ చెయ్యాలి. నైలెక్స్, సింథటిక్స్‌కు ఆ అవసరం వుండదు. స్వంతంగా వాష్ చేసుకొని ఆరేసుకోవచ్చు. ఈసారి వూరికి వెళ్ళినప్పుడు కాటన్ చీరెలు అక్కడ వదిలేసి నైలాన్స్ లాంటివి తెచ్చుకోవాలి. నూనెలు, సోపులు– ఊహూ– ఈ ఖర్చు తగ్గించుకోలేనివి.

లేచి వెళ్ళి నాన్నగారు వ్రాసిన ఉత్తరం వెతికి తెచ్చుకుని కూర్చున్నాను.



'కరువులో అధిక మాసమని ఈ సంవత్సరం వ్యాపారం కూడా అంతంత మాత్రం గానే వుంది పైగా నీవు వూహించినది వృధా పోలేదు మీ పెద్ద బావ ఇల్లు కట్టిస్తున్నాడట పదివేలు తక్కువ పడిందట అది ఎలాగైనా అడ్వాన్స్ చేయండి అంటూ మీ కమలక్క ద్వారా చెప్పి పంపాడు

కుసుమ బాగుందట ఉత్తరం వచ్చింది నీ నుంచే ఎలాంటి సమాచారమూ లేదు ఏది ఎలా పోయినా నీవు చేరిన దానివి ఎలాగూ చేరావు ఇంటి సమస్యలేవీ మనసులో పెట్టుకోకుండా శ్రద్ధగా చదువుకో డబ్బు అవసరమైనప్పుడు వ్రాస్తూ వుండు ఈ మధ్యనెప్పుడయినా శలవు దొరికితే వచ్చి వెళ్ళు ఒక్కసారిగా నీవూ, కుసుమా ఇంట్లో లేకుండా పోయేసరికి మీ అమ్మ బెంగపడిపోయింది'

ఇలా సాగింది ఉత్తరం

ఎంతటి ధీమంతుణ్ణయినా ఆర్థికపరమైన ఇబ్బందులు కృంగదీస్తాయి ఒక్కసారిగా ఇన్ని నష్టాలూ, ఖర్చులూ మీద పడేసరికి నాన్నగారు మతిస్థిమితం తప్పిన వారిలా అయ్యారు పైగా నా బరువు ఖర్చొకటి అదనం ఒక్కోసారి అనిపిస్తూ వుంటుంది ఎందుకు చేరానా బి ఏ లో అని కానీ ఇప్పుడు చేసేదేమీ లేదు వీలైనంత తక్కువ ఖర్చుతో ఈ చదువు దాటించుకుని వెళ్ళడం తప్ప

* * *

రాత్రి బాగా పొద్దుపోయాక వచ్చింది మైనా

హాస్టల్లోకి తనను ఆ వేళప్పుడు ఎలా 'ఎలో' చేస్తారో అర్థమే కాదు ఆ విషయమే అడిగితే "నీకు తెలీదూ? హాస్టల్లోంచి బయటకు, అంటే బయట నుంచి హాస్టల్లోకి సొరంగ మార్గం వుంది నేనే వేయించానులే" అని అంటుంది

"సొరంగ మార్గంలోంచేనా?" అని అడిగాను, ఇప్పుడు

"యూ సిల్లీ. అంత కష్టపడి తవ్వించింది వేరే మార్గంలోంచి రావడానికేనా?" అంది

ఆ మాట మైనా సిన్సియర్‌గా చెబుతోంటే అంత కోపంతోనూ నాకు నవ్వు వచ్చింది

నా నవ్వు చూసి, వచ్చి భుజాలు వెనక నుంచి పట్టుకుంది మైనా తన బట్టల్లోంచి ఖరీదైన సెంటు వాసన వస్తోంది

"అమూ డియర్ ఇంత కోపమైతే ఎలా? నేను చాలా మంచిదాన్ని నీవు అర్థం చేసుకోవాలి క్షమిస్తూ వుండాలి" గోముగా అంది మైనా

ఆమె చేతులు విడిపించుకోడానికి ప్రయత్నిస్తూ-

"మంచిదానివైతే ఇక క్షమించటమెందుకూ?" అన్నాను

"మంచి రకరకాలు నాది చెడ్డ మంచి నీది మంచి మంచి అందుకు నీవు నన్ను క్షమించేసెయ్యాలి"

ఫక్కున నవ్వాను

"థేంక్ గాడ్" అంటూ ఎగిరి మంచం మీద పడింది

* * *

యూనివర్సిటీ కాంపస్ తప్ప బయటి ప్రపంచంతో నాకంతగా సంబంధం లేకుండా పోయింది అందువల్ల బయటెక్కడైనా నాకు గది వెదికి పెట్టే బాధ్యత మైనా మీదే వేశాను

"చూశావా? నేను కూడా అంత పనికి మాలిన దాన్నేమీ కాదు ఈ విషయం నిరూపించుకొనేందుకైనా నీకు గది వెదికి పెడ్తాను" అంది మైనా

"ఆ విషయం నిరూపించుకొనేందుకు ఇది కాదు మార్గం ఆ తిరుగుళ్ళు మానేయ్ బాగు పడ్తావ్" అన్నాను

"నీకు తెలీదు లెవోయ్ మగాడు తిరిగి చెడిపోయాడు ఆడది తిరక్క చెడిపోయిందని పెద్దలన్నారు వినలేదా" అంది.

కావాలని తిరగేసి చెబుతోంటే నవ్వు వచ్చింది

"అయితే నీవిప్పుడు బాగు పడ్డానంటావ్?

'నూటిక నూట పదిపాళ్ళు అంది కాలర్

రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కింది సూచనలని గమనించ కోరుతున్నాము

రచనలు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్‌పెన్‌తో రాయాలి కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకి మించకుండా ఉంటే మంచిది వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫొటోలు జతపరిచి పంపటం అవసరం

రచనలు స్వంత రచనలై ఉండాలి అనువాదాలు, అనుసరణలు, కాపీ రచనలు పంపరాదు ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటే పంపాలి

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి వ్రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి

కథల పరిశీలనకి 1–2 నెలలు, నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును పరిశీలన అయిన తర్వాత ఏ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటే స్వంత చిరునామా కల తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన కవరు జత పరచి పంపాలి లేకపోతే వాటిని తిప్పి పంపటం సాధ్యం కాదు రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయే వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదు

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం

ఉత్తరాలు తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు, పూర్తి చిరునామా ఇవ్వాలి రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలని సంపాదకుడు ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం విజయవాడ – 520003" అనే చిరునామాకి పంపాలి కవరు [illegible]లో శీర్షిక పేరు రాయటం మంచిది

– సంపాదకుడు


ఆరోగ్యానికి సప్తగుళికలు

○○○○○○○

డాక్టర్ బి.జి.వి. నరసింహారావు

మూడవ గుళిక

సమతులాహారం



సృష్టిలోని జీవరాశి జీవన రక్షణకు జీవన నడకకు తుల్య ఆహారం అవసరం. మనం తినే ఆహారంలో మనిషి జీవనానికి కావలసిన ప్రోటీనులు, పిండి పదార్థాలు, క్రొవ్వులు, ఖనిజ లవణాలు, విటమినులు ఎన్నో ఉన్నాయి. ఏ వొక్క ఆహారంలోను మనిషికి కావలసిన అన్నీ పోషకాలు లభించవు. అందుచేత అన్ని అవసర పోషకాలు ఉండేట్టు ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. మనం తినే ఆహారాన్ని శక్తినిచ్చే ఆహారమని (పిండి పదార్థాలు, క్రొవ్వులు ఎక్కువగా నున్న ఆహారం); శరీర నిర్మితికి కావలసిన ఆహారమని (ప్రోటీనులు అధికంగా ఉన్న ఆహారం), రక్షణ ఆహారమని (ప్రోటీనులు, విటమినులు, ఖనిజాలు అధికంగా ఉన్న ఆహారం) వర్గీకరింపవచ్చు.

శరీర సక్రమ పని నిర్వహణకు సుమారు మూడు వేల కెలోరీల శక్తి నిచ్చే ఆహారం సరిపోతుంది. దీనికి గాను రోజూ మనం 400 గ్రాముల ధాన్యములను; 85 గ్రాముల పప్పు, గింజలను; 114 గ్రాముల ఆకుకూరలను; 85 గ్రాములు యితర కూరలను, 85 గ్రాములు దుంపలను; 284 గ్రాముల పాలు, పాల ఉత్పన్నాలను, 125 గ్రాముల మాంసాహారాన్ని; 57 గ్రాముల పంచదార, బెల్లంలను; 57 గ్రాముల నూనెలు, క్రొవ్వులను తీసుకోవాలి.

ఉదయం ఫలహారాన్ని రాజులా తీసుకొని, మధ్యాహ్నపు భోజనాన్ని రారాజులా ఆరగించి, రాత్రి భోజనాన్ని పకీరులా తింటే ఎంతో ఆరోగ్యంగా ఉంటారు. భోజనం – భోజనానికి మధ్య అయిదు గంటల తేడా ఉండాలి. ఈ మధ్యలో చిరు తిళ్ళు తినకూడదు. భోజనం చేసేటప్పుడు తాపీగా భోజనం చేస్తూ, బాగా నమిలి మ్రింగాలి. ఎందుకంటే పొట్టకు దంతాలు లేవు కాబట్టి ఆ పనిని నోటిలోనే చెయ్యాలి.

(వచ్చేవారం నాల్గవ గుళిక)

ఎత్తు చున్నట్టుగా నటిస్తూ

నేను నిట్టూర్చాను

"ఇదిగో అమూల్యా నీకో రహస్యం చెబుతాను విను బ్రతకడం రానివాళ్ళూ, బాగుపడ్డం తెలీని వాళ్ళూ నాలాంటి వాళ్లను చూసి జాలి పడ్తుంటారు నిట్టూర్పులు విడుస్తుంటారు నిజానికి జాలి చూపవలసిన దయనీయమైన స్థితిలో వుండేది వాళ్ళే సుమా" మెల్లగా రహస్యం చెబుతూన్నట్టుగా అంది మైనా

నేను కోపంగా చూడబోతే బయటకు పారిపోయింది

* * *

రాను రాను నాకు తెలుగు అంటే ఒక క్రేజ్ అయిపోయింది. దానికి కారణం తెలుగు మీద నాకున్న ఆసక్తి, బి ఏ. లో నాకు లభ్యమైన పోర్షన్ ప్రత్యేకతా మాత్రమే కాదు. తెలుగు లెక్చరర్ కంఠంలోని మాధుర్యం, ఆయన ఉపన్యాసంలోని రస పోషణ, బోధనా పద్ధతిలోని చమత్కారం కూడా

ఉపన్యాస సమయంలో పాత్రల స్వభావం ఆయన ముఖంలో వ్యక్తమౌతుంది. పాత్రల స్వభావ భావం, మాటల తాత్పర్యం ఆయన స్వరంలో పలుకుతుంది. రసపోషణ తెలిసిన కళాకారుడు. మేధావి

ప్రతి విద్యార్థీ మాటలు మరచి పోయినట్టుగా నిశ్శబ్దంగా, తన్మయత్వంగా ఆయన ఉపన్యాసంలో లీనమై పోతాడు ఒక్కోసారి మాస్టారే "ప్రియమైన విద్యార్థులారా, గంట కొట్టేశారు మరి" అంటూ గుర్తు చేయవలసి వస్తుంది

ఆయన ఉపన్యాసంలోని మాధుర్యం నన్నెంత తన్మయత్వంలో ముంచినా మాస్టారి చూపు అప్పుడప్పుడూ నా మీద వాలి చలనాన్ని కోల్పోవటం గమనిస్తూనే వున్నాను ఆ చూపులో అల్లరి లేదు; ఆరాధన లేదు, ఒక గాంభీర్యం వుంది. ఈ విశాల విశ్వమంతా నిండిన భగవంతుడు కోట్లాది అల్ప మానవుల్లో ఒక్కరి మీద చూపు బరపినప్పటి ఆ మానవుడి దివ్యానుభూతి నాది అల్పుడికి అనల్పమైన వరం లభించినప్పుడు దిగ్భ్రాంతి. గగుర్పాటు

ఒకసారి అనుకోకుండా మాస్టారు ఎదురయ్యారు విష్ చేశాను. ఆయన ఆగారు.

ఆయన కళ్ళు నవ్వుతున్నాయి!

"అ. మూ.... ల్యా"

ఆయన పెదిమలు కదిలాయి దానిమ్మ పువ్వుల్లా.

నా పేరు ఆయన కంఠంలోని పన్నీటితో. తడిసి అందంగా, చల్లగా, పరిమళభరితంగా.....

ఆయన కదిలిపోయారు.

వెనుదిరిగి చూడాలన్న బలవత్తరమైన కోర్కెను బలవంతంగా ఆపుకుని ముందుకు నడిచాను

* * *

ఆ రోజు లైబ్రరీ నుంచి ఆలశ్యంగా హాస్టల్‌కు వెళ్లాను మైనా గదిలోనే వుంది నన్ను చూడగానే "హాయ్ డియర్. నీకు ఉత్తరం వచ్చింది" అంటూ అందించింది అది అందుకున్న మరుక్షణమే తన ముఖానే విసిరికొట్టాను ఉత్తరం అప్పటికే తెరచి వుంది

పరుపు మీద బోర్లా పడుకుని కాళ్లాడిస్తున్న మైనా అంది రాగయుక్తంగా "అంత కోపమైతే నేనెంత బాధపడతానో తెలుసా?"

"ఇదిగో మైనా, నీ ఏడ్పు నీవెలాగైనా ఏడు. నాకేమి అభ్యంతరం లేదు కానీ నా విషయాల్లో మాత్రం జోక్యం చేసుకోకు నేనెంత మాత్రం సహించను" కోపంగా అన్నాను

నవ్వుతూ అంది" ఆ విషయం తెలుస్తూనే వుందిలే. ఇంతకూ నేను చేసిన ఆ మహాపరాధం ఏమిటటా!?"

"నాకు వచ్చిన ఉత్తరం ఓపన్ చేయడానికి నీకెన్ని

గుండెలు!" కోపంతో వూగిపోతూ అన్నాను.

"ఓస్! అదా! ఇంకేమో అనుకున్నాను. సరే, చెబుతాను. నాకెన్ని గుండెలన్నావు కదూ? ఒకే ఒక గుండె. దాన్నిండా నీవే. అంటే నీవు నా బహిః|ప్రాణమన్న మాట. ఊహూ, అంతర్ ప్రాణమన్న మాట. అంటే ఆ ఉత్తరం నీకు వచ్చినా నాకు వచ్చినట్లేనన్న మాట. అందుకని నేను ఓపన్ చేశానన్న మాట...."

"ఛీ ఛీ! నోర్ముయ్. నేను నీ ప్రాణమేమిటి! నీ నీడ తొక్కడం కూడా నాకిష్టంలేదు" ఈసడింపుగా అన్నాను.

మైనా ముఖం చిన్నబోయింది. నల్లని ముఖం ఇంకా నల్లగా మాడిపోయింది. కళ్లలో ఉత్సాహం జారిపోయి ఉసూరుమన్నట్లుగా నెమ్మదిగా లేచింది.

తను లుంగి, టీ షర్ట్ వేసుకుంది. జుట్టు విరబోసుకుంది. ముఖానికి వేసుకున్న మేకప్ అంతా చెరిగిపోయి అసహ్యంగా వుంది. అయినా లేచి ఒక్కసారి నాకేసి దీనంగా చూసి అలాగే బయటకు వెళ్లిపోయింది. జోళ్ళు కూడా వేసుకోకుండా.

మైనా వెళ్లిన పావు గంటకు గానీ నేను కొంచెం స్థిమిత పడలేదు. వెళ్లి మైనా మంచం మీద పడిన కవర్ అందుకున్నాను.

కవర్ మీది అడ్రస్ చూశాను. వ్రాత అపరిచితంగా వున్నా అందంగా వుంది. కవర్ మీది నుంచి సెంటు పరిమళం గుభాళిస్తోంది. ఆశ్చర్యంవేసింది నాకు. ఎవరు వ్రాసి వుంటారు!?

లోపలి కాగితం బయటికి లాగి చూశాను.

అది చూడగానే నిర్ఘాంతపోయాను.

అది.... అది.... రవీంద్రబెనర్జీ అనే అతను వ్రాసింది. ప్లెయిన్‌గా చెప్పాలంటే అది ఒక ప్రేమలేఖ.

అత్తయ్య రాసిన వాక్యాలు గుర్తు వచ్చాయి.

చిలుక కొట్టుంటాయి!

రాళ్ల దెబ్బలుంటాయి!

ఎంత చక్కగా రాసింది అత్తయ్య!

ఉత్తరం పొంతం చదివాను.

మామూలే . నా అందం పొగడబడి వుంది. నా ప్రేమ సర్శించబడి వుంది. తన ప్రేమ గొప్పతనం వర్ణించబడి వుంది. చివరన 'మీ ప్రేమ పొందలేకపోతే దేవదాసు మళ్లీ పుడ్తాడు". అని ముగింపు వుంది.

కోపమూ, నవ్వూ రెండూ వచ్చాయి.

ఈ రవీంద్ర బెనర్జీ ఎవరో కూడా నాకు తెలీదు. మనిషిని చూసి వుండవచ్చు. కానీ ఫలానా అతనే రవీంద్ర బెనర్జీ అని తెలీదు.

నేను చాలా పుస్తకాలు చదివాను. ప్రతి పుస్తకంలోనూ ఏదో ఓ రూపంలో 'ప్రేమ' అన్నది సాక్షాత్కరిస్తూ వుంటుంది. ఏ పుస్తకంలోనూ ఈ ప్రేమ భావానికి సరియైన అర్థం నేను తెలుసుకోలేక పోయాను.

స్త్రీ పురుషుల మధ్య ఈ ప్రేమ ఎలా అంకురిస్తుందో ఎవరూ చెప్పలేరు. తొలి చూపులోనే ప్రేమ వుత్పత్తి అవుతుందని కొందరన్నారు. సామీప్యం వల్ల పరస్పరం ఆకర్షింపబడి ప్రేమకు బందీలవుతారని మరి కొందరంటారు. కనీసం మనిషిని కూడా చూడకుండా ప్రేమించేవారూ, రేడియోలో, టెలిఫోన్‌లో, కంఠస్వరం విని ప్రేమించేవారూ, ఫోటో చూసి మనసు పారేసుకునేవారూ వున్నారు. ఇవన్నీ నిజమైన ప్రేమలేనా? ఇప్పుడీ రవీంద్ర బెనర్జీ ప్రేమ?తనెవరినైతే ప్రేమిస్తున్నాడో ఆ అమ్మాయికు తనెవరైందీ తెలీదు. బాగుంది! తను ప్రేమించే ఎదుటి మనిషికి తనెవరైందీ తెలీదు. కనీసం ఈ విషయమైనా- అంటే- నాకు రవీంద్ర బెనర్జీ ఎవరైందీ తెలీని విషయం అతనికి తెలుసా? అతని ప్రేమనెలా అర్థం చేసుకోవాలి? అసలు దీన్ని ప్రేమనే అంటారా? నన్ను ప్రేమిస్తున్నాడని తెలిసినంత మాత్రాన నాకు అతని మీద ప్రేమకలుగుతుందా? కలిగితే మాత్రం 'అది ప్రేమ కాదు. అతను నన్ను ప్రేమించేస్తున్నాడు అనే గర్వం మాత్రమే అవుతుంది. మరి కలగకపోతే అతని ప్రేమను అన్యాయం చేసినట్లే అవుతుందా?

నా ప్రేమ లభించకపోతే దేవదాసునవుతానన్నాడు బెనర్జీ. సహజంగా వుత్పన్నం కాని ప్రేమను కృతకంగా అతనికి నేనెలా అందివ్వగలను? నేను అలా అందివ్వలేక పోయినప్పుడు సంభవించే దుష్పరిణామాలకు బాధ్యత నాదెలా అవుతుంది? ఎదుటి మనిషి అభిప్రాయాలు సూచనా మాత్రంగానైనా తెలుసుకోకుండా దేవదాసయ్యేంతటి తీవ్రంగా అభిప్రాయాలు గానీ, ఆశలు గానీ పెంచుకోవటం తప్పని నా అభిప్రాయం.

మరోసారి ఉత్తరం చదివాను. చాలా అందంగా, పకడ్బందీగా వుంది. బాగా చేయి తిరిగినట్లుగా, ప్రేమలేఖ వ్రాయడంలో బాగా చొరవ వున్నట్లుగా వుంది వుత్తరం. ఇలాంటివి చాలా వ్రాసిన అనుభవం ప్రతి వాక్యంలోనూ కనిపిస్తోంది.. అంటే బెనర్జీ చాలా మందిని ప్రేమించి, చాలా ఉత్తరాలు రాశాడా?

నాకు హఠాత్తుగా మైనా గుర్తు వచ్చింది. మైనా కూడా చాలా మందిని.....

నా ఆలోచన మధ్యలోనే తెగిపోయింది. బహుశా ఆ విషయం ఆలోచించటం నాకు రుచించనందుకేమో!

ఇంతకూ మైనా ఏమైంది?


నాకు జాలి వేసింది. సహజంగా ఇతరుల ఉత్తరాలంటే ఎవరికైనా కుతూహలంగానే వుంటుంది. పైగా వయసులో వున్న విద్యార్థినులకు వచ్చాయంటే, అవి సెంటు పరిమళాన్ని గుభాళిస్తున్నాయంటే ఖచ్చితంగా ఏదో తీయని విశేషం వుండే ఉంటుందని ఎవరికైనా అనిపిస్తుంది. ఆసక్తిని ఆపుకోవడానికి ఎంతో నిగ్రహం కావాలి. మైనాలాంటి మనిషికి అంత నిగ్రహం చూపవలసిన అవసరంలేదు కూడా. అనవసరంగా కోపగించుకున్నానని కొంచెం బాధ వేసింది. భోజనం చేయకుండా ఎక్కడికి వెళ్లిందో! మళ్లీ ఏ అర్ధరాత్రికో గానీ రాదు.

మైనా కోసం చాలాసేపు ఎదురు చూసి భోజనం చేసి వచ్చాను. తను బయటెక్కడైనా తింటుందా? ఏమో!

అర్ధరాత్రిదాకా మెలకువగానే వున్నా మైనా రాలేదు. నొచ్చుకుంటూనే నిద్రలోకి జారిపోయాను.

(ఇంకా ఉంది)

అమ్మ బాబోయ్! బూటే?



ప్రపంచంలో కెల్లా పెద్దదైన పాదరక్షను తయారు చేశాడు మాడ్రిడ్‌కు చెందిన ఆంటోనియో అలోన్సో డిలా ప్రీటా. ఈ అతి పెద్ద స్పానిష్ జోడు 1.3 మీటర్లు (4.26 అడుగులు) పొడవు, 72 కిలోలు (158 పౌండ్లు) బరువు ఉంది. దీన్ని తయారు చేయడానికి రెండు ఆవుల చర్మాలు అవసరమయ్యాయి.

"ధైర్యంగా ఉండు, మిగిలినవన్నీ
వాటంతటవే వస్తాయి"

జవహర్‌లాల్ నెహ్రూ

1930 అక్టోబరు *26*వ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ తమ కుమార్తె ఇందిరా ప్రియదర్శినికి వ్రాసిన లేఖలోని మాటలివి

జవహర్‌లాల్ నెహ్రూ శతాబ్దిని జరుపుకుంటూన్న ఈ సంవత్సరపు రిపబ్లిక్ దినమైన ఈ రోజున వారి మాటలతో బాటుగా తమ క్షేమాన్ని ఏమాత్రం లెక్క చెయ్యకుండా సేవా ధర్మాన్నే లక్ష్యంగా పెట్టుకొని దానికి తగ్గట్టుగా జీవిస్తూ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించిన ఆ సాహస బాలలందరినీ మనం గుర్తుకు తెచ్చుకుందాం



davp 88/619 TEL

ఫాలాక్షుని డైరీ

దుబాయ్ బాబు!

మధురాంతకానికి చెందిన తుంబకళై అనే అతను సుగుణ అనే ఆమెను రెండో పెళ్ళి చేసుకుని, ఆనక ధనార్జనకోసం వంటరిగా దుబాయ్ వెళ్ళి నాలుగుచేతులా ఆర్జించి, తిరిగి వచ్చాక, యిరుగుపొరుగు వాళ్ళ గుసగుసలతో తన భార్య శీలం మీద అనుమానంవచ్చి ఆమెను పొడిచి చంపేశాడట!

తల్లిని బాదిన తనయుడు!

సేలం స్టీల్‌ప్లాంట్ ప్రాంతానికి చెందిన సత్యాయి అనే ఆవిడ తన ఇద్దరు కొడుకులకూ తన పొలాన్ని, ఆస్థిని పంచి, తాను పెద్ద కొడుకు ఏళుమలై వద్ద వుంటున్నదట పక్క పక్క పొలాల్లో వ్యవసాయం చేసుకుంటున్న ఏళుమలై, అణ్ణామలై అప్పుడప్పుడు కొట్లాడుకుని చచ్చేవారట. వో నాటి పోట్లాటను విన్న వారి తల్లి ఏళుమలై పెళ్ళాంతో యీ పోట్లాట విషయం మాట్లాడేసరికి కోడలు అత్తగారిని దుయ్యబట్టిందట అత్తా కోడళ్ళు కొట్లాడుకున్నారట ఈ సీనులో ఏళుమలై తనపాత్రవహిస్తూ తల్లిని చితకబాదేసరి కామె ఆ దెబ్బలకు చచ్చేపోయిందట!

ప్రాణాలు తీసిన చలి మంట!

పర్లాకిమిడికి చెందిన పోలూరు గ్రామానికి చెందిన రామానుజ స్వామి అనే వృద్ధుడూ, ఆయన మనుమడూ కలసి పొలంలో మంచె మీద పడుకున్నారట మధ్య రాత్రి చలి బాధ భరించలేక మంచె క్రింద నిప్పురాజేసి ఆ పెద్దాయన పడుకున్నాడట. ఆ మంట రాజుకుని, పొలమంతా చుట్టబెట్టి, వీరిద్దరి ప్రాణాలతో పాటు ఆ పొలాన్ని భస్మం చేసి, వో ముప్పయి వేలకు పైగా నష్టం కలుగ జేసిందట.

ఇ"వేమన" పద్యాలు

మహాపాపం

హత్య చేయరాదు అది యెందులకు నైన
హత్య చేయువాడే యధముడౌను
హత్య చేయువాని కాజ్ఞ యేమనవచ్చును
విశ్వదాభి రామ వినురవేమ



కాపీ కొట్టనివ్వక పోతె కత్తి పోట్లు!

తనను పరీక్షలో కాపీ కొట్టనివ్వక పోవడం వల్లే తాను పరీక్ష తప్పానని బళ్ళారికి చెందిన గురుశాంతప్ప జూనియర్ కాలేజికి చెందిన నాగన్న అనే విద్యార్థి తనను కాపీ కొట్టనివ్వని లెక్చరరు రామలింగప్పను కత్తితో పొడిచి పారిపోయాడట తననా విద్యార్థి వో హోటలు వద్ద కొట్టేసరికి రామలింగప్ప ఆ నాగప్పను తరుముకుని తుంగభద్రా కాలువ వరకూ వెళ్ళాడట. అక్కడ ఆ విద్యార్థి కత్తితో అయన్ను పొడిచి పారిపోయాడట.

కోర్టు ఆవరణలో హత్య!

డిశంబరు 5వ తేదీ వుదయం పదకొండు గంటలకు హైదరాబాదు సిటి సివిల్ కోర్టులో వందలాది జనుల సమక్షంలో 21 ఏళ్ళ అజారుద్దీన్ అనే యువకుణ్ణి కొందరు ఈటెలతోనూ, కత్తులతోనూ తరిమి తరిమి పొడిచి చంపేశారట అతను ప్రాణ రక్షణ కోరుతూ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణంతా పరుగెట్టాడట కూడాను

బాలిక బలాత్కారం!

తిరుపతి భవాని నగరు ప్రాంతంలో ట్యూషన్‌కు వెళ్తున్న వో తొమ్మిదో క్లాసు విద్యార్థినిని రిటైరైన సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆర్. ఎల్ రెడ్డి పట్టుకుని తన ఇంట్లోకి లాక్కుపోయి బలాత్కరించ బోయాట్ట ఆ పిల్ల అతన్ని కొట్టి, కరిచి, తప్పించుకుని బయటపడి కేకలు వేసేసరికి ఆ ముసలాయన తలుపుల్లోపలకు వేసుక్కూర్చున్నాడట. ఆనక పోలీసులాయన్ని అరెస్టు చేశారట – చైరామరి! ●

దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో

మొదటి బహుమతి పొందిన వ్యాసం

దీపావళి కథల పోటీలో చివరి కథగా ప్రచురించిన 'శేషప్రశ్న'ని మొదటి ఉత్తమ కథగా చెప్పుకోవచ్చు తాత ఒకప్పుడు తండ్రే తండ్రీ ఒకప్పుడు కొడుకే ఈ ధర్మ సూక్ష్మం తెలియకే తండ్రి రాసిన ఉత్తరాన్ని చదవకనే నిర్లక్ష్యం చేశాడు సూర్యారావు తన కొడుకు సుధీర్ అలా చేయడన్న గ్యారంటీ ఏమిటి? పేగు తెంచుకు పుట్టిన రక్త బంధం పెరిగి పెద్దయ్యాక పెంచిన వాళ్లే భారం అయితే ఆ బ్రతుకు దుర్లభమే కాదు, నరకం కూడా చివరగా తను శాశ్వత విశ్రాంతి కోసం వెళ్లిపోతూ సూర్యారావుకి వ్రాసిన ఉత్తరం నిజంగా సగటు కొడుకులకో చెంపపెట్టు ఈ కథలో ఆర్ద్రత కన్నుల్ని తడుముతుంది

ఇక రెండవ కథగా 'గడ్డి గులాబీ'ని మహోన్నతమైన మానవతా దృక్పధాన్ని చాటి చెపే కథగా చెప్పుకోవచ్చు బవబంధాలనేవి కొందరి మధ్య ఎందుకు పెనవేసుకుపోతాయో చెప్పలేం ఏ ప్రతిపలమూ ఆశించక గడ్డి గులాబిలా గాలికి పెరిగే పిల్ల అనాధల్ని ఆదుకునే అమ్మ కోసం ఎందుకు ఆరాటపడింది? తనలా మిగతా పిల్లలు అనాధలు కాకూడదని, చనిపోతానని తెలిసీ చేసిన సేవకు – సంసార జీవితంలో సెటిలవుదామనుకున్న 'సిస్టర్'కి బతికిన కొద్ది క్షణాలు జీవితాన్ని సార్ధకతను చేసుకోవాలన్న తలంపును ఆ పిల్ల కలిగిస్తుంది మానవత్వాన్ని మేల్కొలుపుతుంది

ఎంతైనా కొడుకులు కృతఘ్నులు అన్న భావంతో తండ్రిగా తన కర్తవ్యాన్ని మరిచి తన భవిష్య స్సుఖ జీవనం కోసం స్వార్ధంతో ఆలోచిస్తున్న తండ్రి తన బవిష్యత్తు అర్ధాంతరంగా తుంచినా – తండ్రి మీద గౌరవం చెడక తన కొడుక్కి అమెరికా సీటు కోసం అన్నిటినీ త్యాగం చేయడం – సగటు తండ్రులకో కనువిప్పు – కర్తవ్యం నీవంతు ఈ కథలో కూడా మనకు ఆర్ద్రత కనిపిస్తుంది అది అందరికీ తెలిసిన

ఆర్ద్రత ఆవిష్కరించిన దీపావళి కథలు

కోణంలో కాక మరో కోణంలో ఈ కథని మనకు తెలియచెబుతారు

ఆడపిల్ల జీవితం అరిటాకు కంటే అల్పమైంది తన స్వార్ధం కోసం ఆమెను చెడుగా వక్రీకరిస్తే పరిణామం ఊహించని అతను – పశ్చాత్తాపడ్డా పలితం లేని విదంగా జీవితాన్ని బలి తీసుకుంది అబద్ధపు ప్రచారం ఆడపిల్ల జీవితం మీద ఎంతటి పభావాన్ని చూపుతుందో చక్కగా చెప్పారు– నిప్పులేని పొగ కథలో

ఇక విద్యాదేవి కథలో భార్యాభర్త లిద్దరూ ఉద్యోగాలు చేస్తూ సంపాదనాపరులైతే ఖర్చులతో అదుపు తప్పిన భర్త చెడు వ్యసనాలకు లోనయితే అప్పుడు భార్య ఏం చేయాలో చెబుతారు రచయిత అయితే వచ్చిన చిక్కల్లా ఉద్యోగ రాజీనామా పరిష్కారమే ఈపరమైన సందేశంలో కొంత సందేహం కూడా వుంటుందన్నది ఆలోచించదగ్గ విషయం

ఇక రాజకీయ 'పులి' కథలో – పంచాయితీ ఎన్నికల నుండి పార్లమెంటు ఎన్నికల వరకూ రాకీయాలు ఎలా కలుషితమైపోయాయో పులి కథలో పాత్రల ద్వారా చెప్పిస్తారు– రచయిత చేతులకు మట్టి అంటకుండా అమాయకులను ఎలా పావులుగా ఆడుకుని బలి పెడతారో వాళ్ల వియ్యంతో ముడిపడ్డ పెళ్లి రాజకీయం చెబుతుంది

మొత్తం ఈ సంవత్సరం దీపావళి కథల పోటీలో ఎన్నుకోబడ్డ కథల్లో అసహజమైన సన్నివేశాలు లేవు కల్పనలు లేవు అన్ని కథల్లో జీవితం కన్పించటం విశేషం వాస్తవానికి చాల దగ్గరగా వున్నాయి అయితే కొన్ని కథలు సాధారణంగా వున్నాయని చెప్పుకోక తప్పదు

– యన్నంరెడ్డి పార్వతీదేవి

సౌందర్య దీపం

చల్లా ఝాన్సీరాణి



వధువుని నవనవలాడించే బ్యూటీ మసాజ్

పెళ్ళికి ముందుగా ఎవరి స్థాయిని బట్టి వాళ్ళు పది రోజులు, వారం, ఐదు, లేదా మూడు రోజుల ముందు నుంచీ నలుగు పెట్టి– వదూవరులకి మంగళ స్నానాలు చేయిస్తుంటారు

ఓ పది రోజుల పాటు క్రింద చెప్పిన విదంగా స్నానం చేస్తే– ఏ రంగు వాళ్ళయినా అందంగా మెరిసిపోతూ 'పెళ్ళికళ'తో ప్రత్యేకంగా కనిపిస్తారు

'పెళ్ళికళ' కోసం మీరు పెద్దగా డబ్బు కూడా ఖర్చు పెట్టే పని లేదు కమలాపండు (సంత్రా) తొక్కలు నిమ్మకాయ తొక్కలూ బాగా ఎండబెట్టి పొడి కొట్టుకోవాలి సన్నటి పిండి జల్లెడతో జల్లించి పెట్టుకోవాలి


1 టేబుల్ స్పూను ఎండిన కమలా పండు తొక్కల పొడి, 1 టేబుల్ స్పూను ఎండిన నిమ్మకాయ తొక్కల పొడి, 2 టేబుల్ స్పూన్లు బాదాం పప్పు పొడి, చిటికెడు ఉప్పు, చిటికెడు పసుపు, 4 టేబుల్ స్పూన్లు గోధుమ పొట్టు, 1 టేబుల్ స్పూను మరువం ఆకు పొడి. (మరువం ఆకుని ఎండ బెట్టి పొడి కొట్టాలి) అందులో 1 టేబుల్ స్పూను శెనగపిండిని కలిపి మంచి వాసన కోసం నాలుగైదు చుక్కలు శాండిల్‌వుడ్ ఆయిల్ వెయ్యండి

ఒక నిమ్మకాయ రసం తీసి బాదాం నూనెని గానీ– మంచి నూనెని గానీ వేస్తూ పేస్ట్‌లా తయారు చెయ్యండి

స్నానానికి ఓ గంట ముందు ఈ పేస్ట్‌ని వధువు శరీరానికి బాగా పట్టించి చర్మం నూనె తేలే వరకూ బాగా మర్ధించండి

దీనివల్ల చర్మం మీద మురికంతా పోయి శుభ్రంగా మెరుస్తూ కొత్త కాంతులీనుతూ వుంటుంది

పెళ్ళికి ముందు పది– పదిహేను రోజుల ముందు నుంచీ యిలా స్నానం చేస్తే శరీర ఛాయ పెరగడమే కాకుండా ముఖం మీద– మిగిలిన శరీరం మీదున్న శాశ్వత మచ్చలు కూడా మాయమైపోతాయి.



(గత సంచిక తరువాయి)

"డామిట్! ఐ మస్ట్ డూ యిట్!"

జస్టిస్ రణదీర్ తనలో తాను మరోసారి అనుకున్నాడు అలా అనుకున్నప్పుడల్లా ఆయన మీద ఆయనకూ- అలాగే తనని ఇరకాటంలో పెడుతున్న ఈ కేసు మీదా చాలా చిరాకు కలుగుతోంది కాని తప్పదు తన సర్వీస్‌లో ఇలాంటి కేసెప్పుడూ రాలేదు తనకే కాదు భారతదేశంలో మరే జడ్జికీ ఇంత విచిత్రమైన పరిస్థితి ఏర్పడి ఉండదు

ఉడెన్ బాక్స్‌లోంచి సిగార్ తీసి ఓ చివర కొరికి దాన్ని వెలిగించాడు రణదీర్ అది ఎయిర్‌కండిషన్డ్ చాంబరయినా ముచ్చెమటలు పడుతున్నాయ్ ఆయనకి

రాకా కేసులో తీర్పు చెప్పడానికి పది నిముషాలే టైముంది

జనం జనం

నేల ఈనినట్టుగా జనం

ఇసుక వేస్తే రాలనట్టుగా జనం

కోర్టు బయటా- లోపలా

నడవడానికి చోటు లేనంతగా జనం

కిక్కిరిసిపోయి వున్నారు

రాకా కేసులో తీర్పు వినడానికి చుట్టు ప్రక్కల ఊళ్ళ నుంచే కాక- రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనం హైకోర్టు ప్రాంగణాన్నే కాకుండా పాత నగర వీధులన్నిటినీ నింపేశారు

ఆ జనాన్ని కంట్రోల్ చెయ్యడానికి రాష్ట్ర పోలీసులు చాలక అదనపు పోలీసు దళాన్ని ఇతర రాష్ట్రాల నుంచి అక్కడికి తరలించారు అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు ఇంటిలిజన్స్ అధికారులు అంచనా వేస్తున్నారు హైకోర్టు రోడ్డు మీద నుంచి పక్క దారులకు ట్రాపిక్‌ని మళ్ళించలేక ట్రాఫిక్ పోలీసులు సతమతమై పోతున్నారు

కోర్టు లోపల-

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్‌రాం వాచీ చూసుకున్నాడు

సమీపంలో ఉన్న ఐ జి క్రైమ్స్ బరద్వాజ వేపు చూశాడు

"కెన్ ఉయ్ బ్రింగ్ హిం సర్?" అడిగాడు ఐ జి

"యస్ !" చెప్పాడు కళ్యాణ్‌రాం

కోర్టు హాలుకి చివర ఉన్న గది వేపు నడిచాడు బరద్వాజ

అక్కడున్న ఆర్మ్ గార్డ్స్ సెల్యూట్ చేశారు

ఆ గదిలో -

కాళ్ళకూ చేతులకూ సంకెళ్ళు వేయబడిన రాకా నిర్లిప్తంగా ఓ కుర్చీలో కూర్చుని ఉన్నాడు అతనికి వేసిన సంకెళ్ళను మరో క్రైమ్ ఇన్‌స్పెక్టర్ చేతులకు 'లింక్' చేశారు రాకా చుట్టూ మిషన్ గన్స్ పట్టుకున్న స్పెషల్ పోలీసు దళం!

రాకా తప్పించుకోకుండా పోలీసులు తీసుకున్న ముందు జాగ్రత్త చర్య అది!

"కమాన్! ప్రొడ్యూస్ హిం ఇన్ కోర్ట్ రూం!" ఆదేశించాడు ఐ జి

రాకా లేచి నిలబడ్డాడు

మెల్లగా వలయాకారంలో గార్డ్స్ నడుస్తుండగా కోర్టు హాల్లోకి బయల్దేరాడు రాకా

ఈ వార్త ఎలా పాకిందో బయటికి-

"రాకాని మేము చూడాలి!"

"రాకా సంఘర్ష్ కరో హమ్ తుమారే సాథ్ రహేంగే!

"రాకా ! కం అవుట్!"

"జో రాకాసే రక్‌రాయేగా- ఓ మిట్టీమే మిల్జాయేగా!"

"రాకా జిందాబాద్!"

"రాకా జిందాబాద్!"

"జనఘోష ఆకాశాన్నంటుతోంది జన సముద్రం ఘూర్ణిల్లుతోంది!

ప్రజా కెరటం విరుచుకుపడుతోంది!

"సర్! దేరీజ్ ఎ పాండియోనియం! లాఠీచార్జి చెయ్యమంటారా?" అడిగాడు టాస్క్ ఫోర్స్ డి సి పి అక్కడే వున్న పోలీస్ కమీషనర్ని

"నో ఫస్ట్ వార్న్ దెమ్!" చెప్పాడు కమీషనర్-

వ్యాన్‌లో కూర్చున్న పోలీస్ అధికారులు రౌండ్స్ కొడుతూ మైక్స్‌లో ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. అయినా జనం వాళ్ళ హెచ్చరికల్ని పట్టించుకోవడంలేదు

పోలీస్ కమీషనర్ చక్రవర్తి ఇక లాభం లేదని మైక్‌ని చేతిలోకి తీసుకున్నాడు

"ప్రజలకు పోలీసు హెచ్చరిక!" గంభీరమైన ఆ కంఠం విని ఒక్క నిముషం జనసముద్రం నిమ్మళించింది

'కోర్టులో తీర్పుకై రాకా న్యాయమూర్తి ఎదుట బోన్‌లో నిలబడి ఉన్నాడు ఇంకో ఐదు నిముషాల్లో తీర్పు వెలువడుతుంది దయచేసి మీరంతా కోర్టు ఆవరణలో అలజడి సృష్టించకండి మీరు అల్లరి చేస్తే కోర్టు ఆవరణ నుంచి బయటకు పంపి- ఈ ప్రదేశాన్ని ఖాళీ చేయించవలసి వస్తుంది దయచేసి నిశ్శబ్దంగా ఉండండి!"

మళ్ళీ రెండవసారి హెచ్చరిక చేయబోతుండగా జనం విరుచుకు పడ్డారు. వాళ్ళ నినాదాలతో కోర్టు ఆవరణ దద్దరిల్లింది

"రాకాని మేం చూడాలి! రాకా మా ముందుకు రావాలి!"

అరుస్తున్నారు జనం!

వాళ్ళిక కంట్రోలవరని కమీషనర్ లోపలికి పరుగెత్తాడు

"వాట్ మిస్టర్ రావ్? ఎలా ఉంది పరిస్థితి?" అడిగాడు డి జి పి

"సారీ సార్! పరిస్థితి చేయి దాటి పోతోంది.

జరిగిన కథ- 26: రాకాపై విచారణ ముగుస్తుంది. శిక్ష విధించడమా, లేదా అన్న ధర్మ సందేహంలో ఉండగా, అగస్త్యశాస్త్రి బోనెక్కి రాకా జీవిత కథను వివరిస్తాడు. రాకా పవిత్ర పాపి అని, శిక్షార్హుడు కాదని వాదిస్తాడు. రాష్ట్రానికి మదర్ కేథరిన్ రాబోతున్నారనే విషయంపై ముఖ్యమంత్రికి, హోం మంత్రికి విభేదాలు కలుగుతాయి. అగస్త్యశాస్త్రి వాదనలపైపై ఎత్తు వేయడానికి అగ్నిమిత్ర, రాకాకు మళ్ళీ వైద్య పరీక్ష జరిపించమంటాడు. మదర్ కేథరిన్ తనకు రక్షణ ఏర్పాట్లు అవసరం లేదంటుంది.

రాకాను చూడాలంటున్నారు జనం ''

"అదెలా కుదురుతుంది? దానికి జస్టిస్ పర్మిషన్ తీసుకోవాలి ఆయన ఒప్పుకోడు- రూల్స్‌కి విరుద్ధం!"

"అవును సార్! కానీ ఇప్పుడేం చెయ్యమంటారు?" అడిగాడు కమీషనర్

"అవసరమైతే చార్జ్ దెమ్!" అన్నాడు డి జి పి

కమీషనర్ బయటికి వెళ్ళి- పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశాడు

పరశురాం కంఠం మైక్‌లో ఖంగుమంది

"లాఠీ చార్జ్!"

పోలీసుల లాఠీలు వీరవిహారం చేస్తున్నాయి

జనం దెబ్బలు తింటూ కూడా ముందుకు తోసుకు వస్తున్నారు

డి జి పి బయటకొచ్చాడు

"సార్! షెల్స్ ఉపయోగించాల్సి వస్తుందేమో!" అన్నాడు కమీషనర్

"నో వద్దు జస్టిస్ దగ్గరకు వెళ్తాను ' అని కళ్యాణ్‌రాం లేచి గబగబా జస్టిస్ ఛాంబర్స్ వేపు వెళ్ళాడు.

పరిస్థితి విన్న జస్టిస్ రణధీర్-

"సరే. రాకాని రెండు నిముషాల్లో కోర్టు టెర్రేస్ మీదికి తీసుకెళ్ళి చూపించి తర్వాత కోర్టు రూంలోకి తీసుకు రండి...." అన్నాడు.

ఈ అసాధారణ అనుమతికి ఆశ్చర్యపోతూ-ప్రజలకి విషయం తెలియజెయ్యమని చెప్పాడు డి. జి. పి.

పరుగులు పెడుతూ బయటకి వెళ్ళారు పోలీసు అధికారులు.

"ప్రజలకు విజ్ఞప్తి! మీ కోరిక మేరకు రాకా మీ ముందుకు రావడానికి న్యాయాధికారి అనుమతి ఇచ్చారు. రెండు నిముషాల్లో కోర్టు టెర్రేస్ మీదికి రాకా వస్తాడు....!" ఎనౌన్స్ చేశారు పోలీస్ అధికారులు. అంతే!

అప్పటివరకూ రణరంగంగా ఉన్న కోర్టు ఆవరణ ప్రశాంతంగా మారిపోయింది.

జనం తలలు పైకెత్తారు.

నిముషాలు గడుస్తున్నాయి....

రాకాకి పోలీసు అధికారితో ఉన్న లింకుని తొలగించి-

"రా రాకా! పైకి వెళ్దాం!" చెప్పాడు డి. జి. పి.

"ఎక్కడికి సార్!" అడిగాడు రాకా.

"ప్రజలు నిన్ను చూడాలంటున్నారు- ఒక్కసారి...."

"సారీ సర! ఎన్నో కేసుల్లో ముద్దాయిగా నిలబడి- ఇప్పుడు తీర్పుని ఎదుర్కోబోతున్నాను. నేను ప్రజలకు ఏ సేవా చెయ్యలేదు. పైగా ద్రోహం చేశానని మీరంతా అంటున్నారు. పైగా ప్రజలకు కన్పించడానికి నేనేం గొప్పవాడిని కాదు! క్షమించండి!" అన్నాడు స్థిరంగా.

ప్రజలకు అతని పట్ల ఉన్న అభిమానాన్నీ- వాళ్ళు సృష్టిస్తోన్న గందరగోళాన్ని వివరించాడు డి. జి. పి.

ప్రజలకు తన పట్ల ఉన్న అభిమానానికి రాకా మనసు ఆర్ద్రతతో నిండిపోయింది.

"ఇప్పుడు నువ్వు రాకపోతే లా అండ్ ఆర్డర్ సమస్య ఏర్పడుతుంది ప్లీజ్!" అన్నాడు డి జి పి

డి జి పి అంతటివాడు తనను బతిమాలేసరికి కాదనలేక పోయాడు రాకా మెల్లగా లేచి టెర్రేస్ మెట్లెక్కాడు అతని వెనకే పోలీస్ అధికారులు

జనం తలలు పైకెత్తి చూశారు!

గ్రీకు శిల్పంలా అందమైన విగ్రహం!

ముఖంలో అనిర్వచనీయమైన తేజస్సు!

పెదవులపై చెరగని చిరునవ్వు-

మెల్లగా సంకెళ్ళతో బంధించబడిన చేతుల్ని పైకెత్తి జనసమూహానికి అభివాదం చేశాడు రాకా!

దిక్కులు మార్మోగేటట్లు హర్షం వ్యక్తం చేస్తూ కరతాళ ధ్వనులు చేశారు జనం!

"రాకా! నువ్వు నేరస్థుడివి కాదు! నిర్దోషివి!"

"నువ్వు చావకూడదు!"

"నువ్వు బతకాలి! మా కోసం బతకాలి!"

"రాకా జిందాబాద్! రాకా జిందాబాద్!"

జయ జయధ్వానాలు మిన్నుముడుతున్నాయి

వాళ్ళ అభిమానానికి రాకా కళ్ళలో నీళ్ళు నిండాయి-

కళ్యాణ్‌రాం వేపు అర్థిస్తున్నట్లుగా చూశాడు.

డి జి పి కనుసైగతో- మైక్రో ఫోన్‌ను రాకా నోటి దగ్గరుంచాడు ఓ అధికారి

మెల్లగా- గంభీరంగా- రాకా చెప్పసాగాడు

"మిత్రులారా! నా పట్ల మీరు చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు మీ అభిమానం నా పూర్వజన్మ సుకృతం గతంలో నేను మీకేం మేలు చేశానో తెలీదు నేను బ్రతికుంటే మీకు సేవ చేస్తూ మీ అభిమానాన్ని పదిలంగా కాపాడుకుంటూ బ్రతుకుతాను " అన్న అతని కంఠం రుద్ధమైంది అస్తమయ సూర్యుని బంగారు కిరణాలు అతని కళ్ళలో పడి తళుక్కున మెరిశాయి

పోలీస్ అధికారి మైక్ ఆఫ్ చేశాడు రాకా మరో సారి ప్రజలకు అభివాదం చేసి జనం చేస్తున్న నినాదాలు మిన్నుముడుతుండగా- ఓ స్థిర నిశ్చయానికి వచ్చిన వాడిలా వెనక్కి తిరిగాడు

★ ★ ★ ★

జస్టిస్ రణధీర్ తన తీర్పును వినిపించసాగాడు

"కేసును సమగ్రంగా పరిశీలించిన మీదట ప్రస్తుత రాకా మానసిక స్థితి మామూలుగా



పవిత్రపాపి

వున్నదనీ- ప్రఖ్యాత న్యూరో సర్జన్ల తాజా నివేదిక దృష్ట్యా ముద్దాయి రాకా ఉరి శిక్ష వాయిదా వేయాల్సిన అవసరం లేదని న్యాయపీఠం అభిప్రాయ పడుతోంది".

ఆ తీర్పు విన్న- కోర్టు హాలంతా కోలాహలంగా తయారైంది. విజయ గర్వంతో సీట్లోంచి లేచాడు అగ్నిమిత్ర.

"మిలార్డ్.... రాష్ట్ర న్యాయ భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఉరిశిక్షను వెంటనే అమలుపరిచే విధంగా ఆదేశాలు జారి చెయ్యమని రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయస్థానాన్ని అభ్యర్థిస్తున్నాను" అన్నాడు.

శాండిల్య చివాలున లేచి-

"మిలార్డ్! రాకా తరపున న్యాయవాదిగా ఈ కేసుని సుప్రీంకోర్టుకి అప్పీలు చేసుకోవడానికి అనుమతించవలసిందిగా ధర్మాసనాన్ని కోరుతున్నాను" అన్నాడు.

"నో...." అరిచాడు అప్పుడే ఆ హాల్లో కడుగు పెట్టిన రాకా. అతను నెమ్మదిగా అడుగులేస్తూ బోను వేపు నడిచాడు.

"మిలార్డ్ ఒక కోర్టులో చెప్పిన తీర్పును పై కోర్టు ధృవీకరిస్తుందో లేదా ఆ తీర్పుకు విరుద్ధంగా న్యాయాన్ని చెబుతోందో కూడా తెలీని ఈ న్యాయ వ్యవస్థ మీద నాకు నమ్మకంలేదు. ఏ కోర్టులో ఏ న్యాయమూర్తి తీర్పు చెప్పినా న్యాయ శాస్త్రాన్ని అనుసరించే చెప్పాలి. కానీ- అలాంటి తీర్పులు ఒకదానికొకటి పొంతన లేకుండా విరుద్ధంగా ఎలా వస్తాయో కూడా నాకు అర్థం కావడంలేదు.

వాస్తవాల మీద కాకుండా కేవలం న్యాయవాదుల వాక్చాతుర్యం మీద- శక్తిసామర్థ్యాల మీద కేసుల భవిష్యత్తు ఆధారపడి వుండటం అనేది న్యాయ వ్యవస్థను చూసి జాలి పడాల్సిన విషయంగా నేను భావిస్తున్నాను" అని న్యాయమూర్తి పక్కనే ఉన్న న్యాయ దేవత విగ్రహం వేపు చూపిస్తూ-

"కళ్ళెదుటే అన్యాయం జరిగినా చూసి న్యాయం చెప్పలేక అధికార బలానికి తలవంచి అగ్నిగుండంలో మండిపోతున్న ఆ న్యాయదేవత పట్ల నా ప్రగాఢమైన సానుభూతిని ప్రకటిస్తున్నాను" అన్నాడు.

కోర్టు హాలంతా నిశ్శబ్దంగా మారిపోయింది. ప్రెస్ రిపోర్టర్లు అతని మాటల్ని శ్రద్ధగా నోట్ చేసుకుంటున్నారు.

తిరిగి రాకా చెప్పడం ప్రారంభించాడు.

"మిలార్డ్! నా ఉరి శిక్షని తగ్గించమంటూ ఏ న్యాయస్థానం తలుపులు తట్టడానికీ నేను సిద్ధంగా లేను. ఏ కోర్టుకూ అప్పీల్ చేసుకోడానికి నేను అంగీకరించడం లేదు మీ బాధ్యత మీరు నిర్వర్తించండి నాకు ఉరిశిక్ష ఎప్పుడు అమలు జరపాలో త్వరగా నిర్ణయించండి దట్సాల్ మిలార్డ్!" అంటున్న రాకా గొంతు ప్రశాంతంగా



భలే కొడుకు!

శ్రీమతి బేనజీర్ భుట్టోను ఈ మధ్య ఎవరో ఆమె కొడుకు బిల్యాల్ పుట్టుక గురించి ఓ ప్రశ్న వేశారు. "మీ ప్రసవం మీరు చెప్పిందాని కంటె ముందే జరిగింది గదా. మీ అబ్బాయి సెప్టెంబర్ 21న ముందే బైటికి వచ్చేశాడా? లేదా మీరు జియాను తప్పుదోవ పట్టించడానికి అలా చెప్పారా?" అని అడిగితే "బహుశా బాబు నన్ను, జియాను కూడా తప్పుదోవ పట్టించినట్టున్నాడు" అన్నారట!


నాకు తెలిసిన నేరం...

ప్రధాని కూతురైతే మాత్రం?! అదిఇంగ్లండు!

బ్రిటన్ ప్రధాని మార్గరెట్ థాచర్ కూతురు కెరోల్ థాచర్ కస్టమ్స్ శాఖ శిక్షకు గురయి జరిమానా చెల్లించారు కెరోల్, వయసు 35 సంవత్సరాలు, ఆమె పాత్రికేయ వృత్తిలో ఉన్నారు. పాకిస్తాన్ ప్రధాని బేనజీర్ భుట్టోను ఇంటర్వ్యూ చేయడానికి పాకిస్తాన్ వెళ్ళి తిరిగి వస్తున్న కెరోల్‌ను హీత్రో విమానాశ్రయంలో ఆపివేశారు. "ప్రకటించ వలసిన వేమీ లేని" వారు వెళ్ళే గ్రీన్ ఛానల్ గుండా వెళుతున్న కెరోల్‌ను ఒక కస్టమ్స్ అధికారి ఆపి, ఆమె ధరించిన 1500 పౌండ్ల విలువగల గడియారాన్ని ఆమె అక్రమంగా తేవడం లేదని రుజువు చేసుకొమ్మని కోరారు. 15 నిమిషాల ఇంటర్వ్యూ తర్వాత ఆమెను వెళ్ళనిచ్చినప్పటికీ, సంతృప్తి కరమైన సమాధానం రాలేదనే కారణంపై గడియారాన్ని జప్తు చేసుకున్నారు. కొన్నాళ్ళ తర్వాత 100 పౌండ్ల జరిమానా చెల్లించి ఆమె తన గడియారాన్ని తిరిగి పొందారు.

కళ్లారా చూసిన హత్య!

నాకు అప్పటికి 14 సం.లు. 9వ తరగతి చదువుచున్నాను. వేసవి శెలవులలో తుని దగ్గర "రాజవరం" అనే గ్రామములో మా బంధువుల ఇంటికెళ్లాను. ఒక రోజు మధ్యాహ్నం మా బంధువుల పొలానికి వెళ్లాను. తిరిగి వచ్చుచుండగా పొలానికి ప్రక్కనున్న చెఱకు తోటలో ఇద్దరు వ్యక్తులు ఒక వ్యక్తిని నోటిలో గుడ్డ పెట్టి రుమాలుతో పీక నులిమేస్తున్నారు. అది చూసిన నేను వణికిపోయాను. ఎలాగో ధైర్యం తెచ్చుకుని ఇంటికి పారిపోయాను. ఈ విషయం



నేను మా బంధువులకు చెప్పాను. పొలంలో ఆ వ్యక్తిని చంపిన ఇద్దరు హంతకులను నేను గుర్తించగలను. వారు ఎవరో కాదు మా బంధువుల ఇంటి ప్రక్క ఇంటివారు. మరునాడు పోలీసులు వచ్చి అందరినీ అనేక రకాలుగా ప్రశ్నలు వేయడం మొదలుపెట్టారు. నేను నిజం చెప్పేద్దాము అనుకొన్నాను కాని మా బంధువులు చెప్పనీయలేదు. పోలీసులు విచారణ చేస్తున్నారే తప్ప హంతకులు దొరకలేదు. తరువాత నేను మా ఊరు వచ్చేసాను తరువాత ఆ కేసు ఏమయిందో నాకు తెలియలేదు

దంట్ల దాసు (పిఠాపురం)

వుంది. ఏదో తెలియని కాంతితో అతని ముఖం వెలిగిపోతోంది. ఏదో అనిర్వచనీయమైన భావం రాకా ముఖంలో ప్రస్ఫుటమవుతోంది.

అతని మాటలకు అందరూ షాక్ తిన్నారు

న్యాయమూర్తి కంఠం విప్పారు.

"ముద్దాయి తనకు తానుగా అప్పీల్ పిటీషన్ను నిరాకరించడంతో ఉరి శిక్షను వెంటనే... అంటే రేపు ఉదయం ఎనిమిది గంటలకు అమలు పరచాల్సిందిగా కోర్టు ఆదేశిస్తోంది".

నల్లటి సిరాతో తీర్పు పాఠాన్ని రాసి ధర్మాసనం మీద నుంచి నిర్లిప్తంగా లేచాడు జస్టిస్ రణధీర్.

ఆ వార్త వినగానే దేదీప్య కెవ్వున అరిచింది. కింద పడిపోలేదు. భావరహితంగా కూర్చుని ఉంది.

"రేపు ఎనిమిది గంటలకంటే... సరిగ్గా మదర్ కాథరిన్ సిటీలో ఉండే టైంలో నన్ను మాట....." తనలో తాను గొణుక్కున్నాడు కళ్యాణ్‌రాం.

* * * *

తన ఎదురుగా నిలబడ్డ పంథొమ్మిదేళ్ళ దేదీప్యను నిర్ఘాంతపోయి చూస్తుండి పోయాడు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్‌రాం. ఆమె అంటున్న ఒక్కొక్క మాట ఆయన్ని ఆశ్చర్యచకితుణ్ణి చేస్తోంది.

ఇన్నేళ్ళుగా తనలో రగులుతున్న అశాంతికి, అంతర్మథనానికి, అంతరాంతరాళల్లో దాగిన పరస్పర వైరుధ్య ప్రతిస్పందనలకీ, మనసు అట్టడుగు పొరల్లో దాగివున్న విచిత్రమయిన ఆలోచనలకీ భాష్యంలా నిలబడి వున్న ఆ పసిదాన్ని చూసి గంట సేపట్నుంచి ఆయన ఆశ్చర్యపోతూనే వున్నాడు.

"దేదీప్యా... నువ్వు నువ్వేనా....? నాలో చెలరేగుతున్న భావాలకి స్పష్టమైన ప్రతిబింబంలా ఎలా మాట్లాడగలగుతున్నావ్? రాష్ట్ర పోలీస్ శాఖకి అధికారి నైన నాతో ఇలాంటి విషయాలు చెప్పడానికి నీకు భయం వెయ్యడం లేదూ....?"

"ఎందుకంకుల్....? మిమ్మల్ని నా చిన్నప్పట్నుంచి చూస్తున్నాను. మీరు అందరిలాంటి పోలీసాఫీసర్ కాదని నాకు తెలుసు. మీరు గడుపుతున్న ఒంటరి జీవితం, మీ గతం, వీటన్నిటినీ మించి మీ ఇంట్లోని పుస్తకాలు, మీ అలవాట్లు- మీ వ్యక్తిత్వాన్ని స్పష్టంగా విప్పి చెప్పాయ్!"

కళ్యాణ్‌రాం ఆలోచనలు పాతికేళ్ళ వెనక్కి వెళ్ళాయ్.

తను కొత్తగా ఐ. పి. యస్. పాసైన రోజులు- తనక్కాబోయే హిమాంశతో పిక్నిక్- కారు యాక్సిడెంట్లో ఆమె చనిపోయి తను బ్రతకడం- చేతులారా తనే చంపుకున్నాననే భావంతో జీవితంలో పెళ్ళి చేసుకోకూడదనే తన నిర్ణయం-

అన్నీ ఒక్క క్షణం కళ్ళలో మెదిలాయ్!

"ఏంటంకుల్.... మీ గతం నాకెలా తెలుసనని ఆలోచిస్తున్నారా? అమ్మ చెప్పింది. ఒక్క గతమే కాదు. మీ క్రమశిక్షణ, పట్టుదల, అభ్యుదయ భావాలు, స్వార్థంలేని మీ ఆశయాలు.... అన్నీ నాకు తెలుసు. అందుకే... మీ ఆలోచనలకి ఓ రూపం ఇవ్వమంటున్నాను. ఆశయ సాధన కోసం నాతో చేతులు కలపమంటున్నాను"

ఆమె మాటలు వింటున్న కళ్యాణ్‌రాం కొన్ని క్షణాలు కళ్ళు మూసుకొని అలాగే వుండిపోయాడు.

"ఇంకా ఏం ఆలోచిస్తున్నారంకుల్.... నా ఈ నిర్ణయం క్షణికమైన ఆవేశంతోనో, ఏదో బలహీన క్షణంలోనో తీసుకున్నది కాదు అనే విషయం మీకు తెలుసు. నాతో సహకరించి ఓ పెద్ద దిక్కుగా నిలబడమంటున్నాను. జరగబోయే కార్యక్రమాన్ని పకడ్బందీగా ప్లాన్ చేసి ఓ పురోహితుడిలా నిలబడి జయప్రదంగా జరిగేలా చూడమంటున్నాను. ఓ ప్రగతిశీల శక్తిగా, సమాజం పట్ల బాధ్యత గల ఓ పౌరుడిగా మీ కర్తవ్యాన్ని నిర్వహించండి. అంకుల్, భవిషత్తు తరం మీకు ఈ ప్రభుత్వాలిచ్చే మెడల్స్, అవార్డులూ ఇవ్వకపోవచ్చు- కానీ తమ హృదయాల్లో శాశ్వతమయిన స్థానాన్ని మీకిస్తుంది".

అంటూ పక్కకి తిరిగి చూసిన దేదీప్య ఆశ్చర్యపోయింది. అక్కడ కళ్యాణ్‌రాం లేడు.

"అంకుల్...." అంది కంగారుగా.

"యస్ బేబీ... అయాం రెడీ...."

డ్రస్ చేసుకుని బయటికెళ్ళడానికి సిద్ధంగా నిలబడ్డ కళ్యాణ్‌రాంని సంభ్రమంగా చూసింది దేదీప్య.

"పదమ్మా.... వెళదాం...."

అంటూ బయటికి నడిచిన కళ్యాణ్‌రాంని అనుసరించింది దేదీప్య. కొన్ని క్షణాల్లో వాళ్ళెక్కిన కారు రాకాని బంధించిన సెంట్రల్ జైలు వేపు దూసుకుపోయింది.

* * * *

దేదీప్య- కళ్యాణ్‌రాంల మధ్య ఈ సంభాషణ జరిగిన ఐదు గంటల తర్వాత-

అంటే తెల్లవారు ఝామున మూడున్నర గంటలకి-

'సెంట్రల్ జైల్ 'బ్రేక్' అయింది'

తన అనుచరుడు భైరాజ్‌దాదాతో కలిసి రాకా జైలు నుంచి పరారయ్యాడనే వార్త తెల్లవారేసరికి దావానలంలా వ్యాపించింది.

రాకా పరారీకి సాయపడ్డ వాళ్ళలో తోటి ఖైదీలే ప్రముఖ పాత్ర వహించారనీ- కొందరు సెంట్రీలూ, మరికొందరు అధికారులు కూడ రాకాకు సహకరించారనే విషయాలు పోలీస్ వర్గాల్నీ, ప్రభుత్వాన్నీ కలవరపరిచాయ్.

జాతీయ రహదారులన్నీ స్తంభించిపోయాయ్!

ఒక వేపు రాకాని వెదకడం కోసం- మరో వేపు మదర్ కాథరిన్ రక్షణ కోసం పోలీసు బలగం రెండు వర్గాలుగా చీలిపోయింది. అయితే ఆ రెంటిలోనూ ప్రధాన పాత్ర వహించాల్సిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్‌రాం అర్థాంతరంగా మాయమవడం ప్రభుత్వానికి ఓ ప్రశ్నగా మిగిలిపోయింది.

ఈ తాజా వార్తల చుట్టూ రసవత్తరమైన కథలు అల్లి ఉదయం ఏడు గంటలకల్లా ప్రత్యేక సంచికలు ప్రచురించాయ్ ప్రముఖ వార్తాపత్రికలన్నీ.

* * * *

ఉదయం ఏడు గంటల నలభై ఐదు నిముషాలు-

పేదల కాలనీలో మదర్ కేథరిన్ పట్టాలు పంచే కార్యక్రమం పూర్తి అయింది. ఇసుక వేస్తే రాలనంత జనంతో ఆ ప్రదేశమంతా నిండిపోయింది మఫ్టీలో ఉన్న పోలీసులు జనంతో పాటు కూర్చుని ఉన్నా- మదర్ కేథరిన్ని వెయ్యి కళ్ళతో

గమనిస్తున్నారు గూండాల్లా కన్పించే ఏ వ్యక్తినీ ఆవరణలోకి రానివ్వడం లేదు స్టేజి మీద ప్రపంచ శాంతి దూత మదర్ కేథరిన్ ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడుతున్నారు- ఆమె పక్కనే ఆమె ట్రాన్స్‌లేటర్ నిలబడి- ఆమె ప్రసంగాన్ని తెలుగులో చెబుతున్నాడు

మఫ్టీలో వున్న పోలీసులు- తాము పోలీసులమనే విషయం ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు జంటనగరాల్లో ఉన్న అనేక మంది స్కూలు పిల్లలు మదర్ కాథరిన్ని చూడ్డానికొచ్చారు అక్కడికి ఏ చిన్న గొడవ జరిగినా- మధ్యలో పిల్లలు సఫరవుతారని పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు

మదర్ కాథరిన్ ప్రసంగం పూర్తయినట్టుగా కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి జనం గుంపులు గుంపులుగా వెళ్ళిపోతున్నారు

సరిగ్గాఅదే సమయానికి-

రెండు జీప్స్ వ్యానులు ఆ ఆవరణలోకివచ్చి ఆగాయి పోలీసులు అలర్టయారు కార్యకర్తల వేషాల్లో ఉన్న పోలీసులు హడావుడిగా ఆ వ్యాన్లని సమీపించారు

అయితే- వాళ్ళూహించినట్టు కాక- ఆ వ్యాన్లలోంచి పన్నెండుమంది నన్స్ దేవదూతల్లా దిగారు

"వుయ్ ఆర్ ఫ్రం సెంట్‌ఫిలోమినా చర్చ్ మైసూర్" అంటూ దగ్గర్లో ఉన్న ఓ కార్యకర్తకి తమని తాము పరిచయం చేసుకున్నారు

"మేం మదర్ కాథరిన్ని చూడ్డాని కొచ్చాం.. మాకు పర్మిషనెవరిస్తారు? ఎవర్ని అడగాలి?" అడిగారు వాళ్ళు

మఫ్టీలో ఉన్న ఆ అధికారి-

"వన్ మినిట్! ప్లీజ్ వెయిట్!" అని చెప్పి హడావుడిగా కమీషనర్ దగ్గరికి పరుగెత్తాడు

"సార్! వాళ్ళు సెంట్ ఫిలోమినా చర్చి నుంచి వచ్చారట మదర్‌ని చూస్తారట పర్మిషన్ అడుగుతున్నారు-" చెప్పాడు

"వాళ్ళ వ్యానులు పరిశీలించారా?" అడిగాడు కమీషనర్

"యస్సర్! మన కార్యకర్తలు. సారీ. మన ఆఫీసర్స్ చెక్ చేశారు. అనుమానాస్పదమైన వస్తువులేవీ లేవు. వాళ్ళేదో ప్లెజర్ ట్రిప్ మీద సిటీకి వచ్చినట్టున్నారు"

"ఐ సీ అయితే రెండు నిముషాలు మించి మదర్ కాథరిన్ని డిస్టర్బ్ చెయ్యడానికి వీల్లేదని చెప్పు తొమ్మిదిన్నరకి మదర్ ఎయిర్‌పోర్టులో ఉండాలి! నేను వెళ్ళి మదర్ పర్మిషన్ తీసుకుంటాను!"

"ఓ కే సర్!"

అంటూ తిరిగి వాళ్ళ దగ్గరికి పరుగెత్తాడు ఆ అధికారి

"సిస్టర్! మదర్‌ది చాలా టైట్ షెడ్యూల్. రెండు నిముషాలు మించి పర్మిషన్ లేదు పదండి!" అన్నాడు

"థాంక్యూ థాంక్యూ " అంటూ వాళ్ళు అతన్ని అనుసరించారు


తన మీద అత్యంత అభిమానంతో వచ్చిన సిస్టర్స్‌ని ఆప్యాయంగా రిసీవ్ చేసుకుంది మదర్ కేథరిన్

టైం ఎక్కువ లేకపోవడంతో- మదర్ కాథరిన్ తన సిబ్బందితో కలిసి కారు పార్కింగ్ వైపు నడుస్తూనే వాళ్ళతో మాట్లాడుతోంది. నన్స్ ప్రేమగా ఆమె చేతుల్ని ముద్దు పెట్టుకుంటున్నారు

వాళ్ళకి కొద్ది దూరంలో నడుస్తోన్న మఫ్టీలో ఉన్న పోలీసులకి వాళ్ళేం మాట్లాడేదీ వినబడ్డం లేదు పైగా- అందరూ మదర్ కాథరిన్ వేసుకున్నలాంటి ముసుగులే వేసుకోవడంతో మదర్ కాథరిన్‌ని స్పష్టంగా గుర్తించటానిక్కూడా వీల్లేకపోతోంది వాళ్ళు వ్యాన్స్‌ని సమీపించారు

సిస్టర్స్ మదర్ కాథరిన్ దగ్గర సెలవు తీసుకుని ఒక్కొక్కరే వ్యాన్ ఎక్కసాగారు. పోలీసులు గుండెల్నిండా గాలి పీల్చుకున్నారు ఈ కొద్ది సేపూ కాపాడగలిగితే చాలు మదర్ క్యాథరిన్ తన ఫ్లైట్ ఎక్కేస్తుంది సిస్టర్స్ వచ్చిన వ్యాన్లు కదిలాయి. వాళ్ళు సంతోషంగా చేతులు బయటపెట్టి ఊపారు కార్యకర్తల వేషాల్లో ఉన్న పోలీసులు కూడా వాళ్ళకి చేతులూపారు. క్షణాల్లో ఆ వ్యాన్లు కనుమరుగయ్యాయి-

అయితే- మదర్ కాథరిన్ కూడా ఆ వ్యాన్‌లలో ఎక్కేసిన విషయం ఎవరూ గమనించలేదు



జరిగిందేదో తెలుసుకొనే సరికే కొన్ని క్షణాలు ఆలస్యమైపోయింది.

క్షణాల్లో పోలీస్ వ్యాన్స్- జీపులూ సైరన్లతో రోడ్ల మీద ఉరికాయి.

అయితే-

అయిదారు కిలో మీటర్లు వెళ్ళగానే ఆ వ్యాన్లు కనిపించాయి. కానీ ఖాళీగా- అప్పటికే ఆ సిస్టర్లు వ్యాన్లు అక్కడ వదిలేసి మరో వాహనంలో ఎవరికీ అందకుండా వెళ్ళిపోయారు-

మదర్ కాథరిన్ కిడ్నాప్ చెయ్యబడిన వార్త కార్చిచ్చులా ప్రపంచం నలుమూలలకీ వ్యాపించింది

* * * *

ఉదయం పది గంటలు-

రాష్ట్ర సెక్రెటేరియెట్ భవనంలోని ముఖ్యమంత్రి చాంబర్స్-

ఒక పక్క నిమిష నిమిషానికీ ఎడతెగక వస్తున్న ఫోన్‌కాల్స్-

మరో పక్క పాత్రికేయుల ప్రశ్నాపరంపర-

టెన్షన్‌తో ముఖ్యమంత్రి ఏకాంబరం బట్టలు చెమటతో తడిసిపోయాయి.

మదర్ కాథరిన్ కిడ్నాప్ గురించి

కేంద్ర హోం శాఖ నుంచి-

ప్రధానమంత్రి సెక్రెటేరియట్ నుంచి-

రాష్ట్రపతి భవన్ నుంచి-

ఐక్యరాజ్య సమితి కార్యాలయం నుంచి-

ప్రపంచంలోని వివిధ న్యూస్ ఏజెన్సీల నుంచి-

వూపిరాడనివ్వకుండా ఫోన్‌కాల్స్-

వాళ్ళకేం జవాబు చెప్పాలో అర్థం గాక జుట్టు పీక్కునే పరిస్థితి ఏర్పడింది ఏకాంబరానికి

అంతలో మరో ఫోన్- "హలో " ఫోనెత్తి విసుగ్గా అన్నాడు.

"హలో నమస్కారం సార్ మేము ఎయిర్‌పోర్ట్ నుంచి మాట్లాడుతున్నాం మదర్ కేథరిన్ ఇక్కడ క్షేమంగా వున్నారు ఒక యువకుడెవరో వచ్చి ఆమెనిక్కడ మాకప్పగించి వెళ్ళాడు సార్. ." అంటున్న అతని మాటల్ని కట్ చేస్తూ

"ఓ. కే ఓ కే ఆమెని సేఫ్ కస్టడీలో వుంచండి. సెక్యూరిటీ జాగ్రత్త ఎడిషనల్ ఫోర్సెస్‌ని ఇప్పుడే పంపిస్తున్నాను " అంటూ ఫోన్ పెట్టేసిన ఏకాంబరానికి సంతోషంతో నోట మాట రాలేదు. క్షణంలో తేరుకుని

"మదర్ కాథరిన్ సేఫ్ ." ఆనందపడ్డారు.

సెక్రెటరీ వెంటనే ఆ వార్తను టాప్ అఫిషియల్స్‌కీ, వివిధ న్యూస్ ఏజన్సీలకి అందజేశారు

అంతలో -

"సార్ ఎవరో మీకీ వుత్తరాలు అందజేయమని సెక్యూరిటీలో ఇచ్చారట "

అందించాడు ఓ అధికారి

ఆ ఉత్తరాలు విప్పిన ఏకాంబరం నిశ్చేష్టు

డయ్యాడు

అందులో మొదటిది డి. జి. పి. కళ్యాణ్‌రాం రాజీనామా లేఖ.

రెండవది రాకా రాసిన ఉత్తరం.

ఆ అక్షరాల వెంట ముఖ్యమంత్రి కళ్ళు పరుగెత్తాయ్!

"రాష్ట్ర ప్రభుత్వ అధినేతకు, రాకా వ్రాయునది-

మీ ప్రభుత్వాలూ, న్యాయశాస్త్రాలూ, చట్టాలూ, పరిపాలనా యంత్రాంగం మీదా- వీటికి మూలమైన ఈ వ్యవస్థ మీదా నాకు నమ్మకం లేదు

ఈ అదికార, ధనస్వామిక ఆధిపత్యం కొనసాగినంత కాలం రోజుకో రాకా నిముషానికో రాకా పుడుతూనే వుంటాడు ఆ ప్రజాస్వామిక విప్లవాల వెలుగులో మీ యంత్రాంగం శాశ్వతంగా కన్ను మూయక తప్పదు ఎంతో ప్రేమగా మీరు పెంచుకున్న ఈ వ్యవస్థ కూకటి వేళ్ళతో కూలిపోవడం అనివార్యం

అందుకే ఈ వ్యవస్థను మార్చడానికి రాకా మళ్ళీ పుడుతున్నాడు ఈ రోజుతో నా జైత్రయాత్ర మళ్ళీ ప్రారంభమవుతోంది ఈ అరాచక వ్యవస్థను ఎంతో పదిలంగా కాపాడుకుంటున్న మీరంతా నా కోసం ఎదురు చూస్తూ కళ్ళు తెరుచుకుని నిద్రపొండి

ఈ వ్యవస్థ గుండెల్లో నిద్రపోయే

"రాకా"

ఆ ఉత్తరాన్ని మళ్ళీ మళ్ళీ చదివాడు ఏకాంబరం

అంతలో సెక్రెటరీ పరుగెత్తుకుంటూ వచ్చి హోంమినిస్టర్ త్రిభువనరావు 'హత్య చేయబడ్డాడు' అనే వార్త చెప్పాడు

జైల్లోంచి పరారైన రాకా మదర్ కాథరిన్‌ను రక్షించడానికీ-

డి జి పి కళ్యాణ్‌రాం రాజీనామాకూ-

త్రిభువనరావు మరణానికీ పొంతన కుదుర్చుకోలేక తల పట్టుకున్నాడు ముఖ్యమంత్రి

* * * *

సరిగ్గా అదే సమయానికి-


నగరానికి కొన్ని మైళ్ళ దూరంలో-

వ్యధార్త జీవుల గుండెల్లోని విషాద సముద్రాలను తనలో దాచుకున్న మహా శక్తిలా, కన్నీటి హాలాహలాన్ని మింగిన గరళకంఠుడిలా, అన్యాయాల- అక్రమాల- అమానుషాల చరిత్రను ఔపోసన పట్టిన మహర్షిలా, ధనమదాంధుల శిరస్సులపై నర్తించే ప్రళయ రుద్రుడిలా- కాలనేత్రుడిలా- వ్యత్యాసాలూ, వైషమ్యాలూ లేని ప్రజా రాజ్య స్థాపనకు దీక్షాకంకణ బద్ధుడై అడుగు ముందుకేశాడు రాకా.

అతని పక్కనే దేదీప్య

వారి వెనకే కళ్యాణ్‌రాం- అగస్త్యశాస్త్రి జైరాజులు.

(అయిపోయింది)



పెద్ద కథ ప్రారంభం!

చదివి ఏం సాధిస్తావ్?

ఎప్పుడో– కుటుంబ నియంత్రణ ఇంకా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే ఇద్దరు కూతుళ్లతో సంసారాన్ని పొదుపు చేసుకున్నారు మాస్టారు. లావణ్య – సీత ఇద్దరు బిడ్డలూ అతడికి రెండు కళ్ళు. వారి చిన్న కుటుంబం లోని చిరుప్రమెదలు వాళ్ళు.

"–నేను సంపాదించే జీతం రాళ్ళతో అమ్మాయిని కాలేజీకి పంపించటం ఎలా కుదురుతుంది కూడదంటే చిట్టి తల్లి బాధ పడుతుందేమో అనాడు భోజనం చేస్తున్నప్పుడు అన్నాడు మాస్టారు

ఏం చేస్తామండీ మనకిక ముందుకు సాధ్యం కాదు ఎవరో తగిన వాన్ని చూసి ఒక ఇంటిదాన్ని చేసామంటే మన ఋణం తీరిపోతుంది చిన్నదానికి ఇంకో నాలుగేళ్ళ దాకా ఫరవాలేదు– అనసూయమ్మ కూడా భర్త మాటలను బలపరుస్తూ తన వంతు ఆలోచనలను బయటపెట్టింది

"–అవును' ముక్తసరిగా అన్నాడు మాస్టారు '–చదువు విషయం మాత్రం నువ్వే ఏదో విధంగా దాని మనసు కష్టపడకుండా చెప్పు .

ఆ రాత్రి కూతుళ్ళకు అన్నం వడ్డిస్తూ ఆ విషయం వెళ్ళ బెట్టింది అనసూయమ్మ. "మీ నాన్న గారింకో ఏడాదిలో రిటయరయి పోతున్నారట' నువ్వు కాలేజీకి వెళ్తానంటే ఇబ్బంది "

ఆమె మాటలు పూర్తి కాలేదు నెమ్మదిగా తలెత్తింది లావణ్య విశాలమయిన ఆ కను దోయిలో పూర్తిగా నిండియున్న భావరాహిత్యం – పెదవి మాత్రం విప్పలేదు

"లేదమ్మా – అక్కను కాలేజీకి పంపి తీరవలసిందే స్కాలర్‌షిప్స్ ఎలాగూ వున్నాయి సీత వెంటనే జోక్యం చేసుకుంటూ అంది

చదవటానికి స్కాలర్‌షిప్ వస్తుందేమో కాని పట్నంలో వుండటానికి – హాస్టలు ఖర్చు అవీ భరించటం వీలవుతుందో ' ఓపికగా చెప్పు కొచ్చింది అనసూయమ్మ

ఏమాత్రం అవుతుందని? మూడేళ్ళు ఇట్టే గడిచిపోతయ్ అనక ఏదో ఉద్యోగం చేసుకోవచ్చు" నొక్కి చెప్పింది సీత

"అదికాదు .." అంటూ ఏదో చెప్ప బోయింది తల్లి కాని చెప్పనీయలేదు సీత "–ఏదికాదు? అక్కను డిగ్రీ చదివించాల్సిందే!" మొండిగా అందీమారు

వారి సంభాషణను శ్రద్ధగా వింటున్న లావణ్య అప్పుడు పెదవి కదిపింది– "సీతా! మీరు మీరే వాదించుకోవటమే కాని నా అభిప్రాయ మేమిటో అడగరూ?" అంటూ తల్లి వైపు చూస్తూ చెప్పింది. "మీకు చదివించే శక్తి వున్నా కూడా– ఇంకా ముందుకు డిగ్రీకి వెళ్ళే ఓపిక మాత్రం నాకు లేదమ్మా నేను చదవనిక అంతే ఇక మీ పోట్లాట చాలించండి'

ఆ మాటలంటున్న కూతురు వైపు ఆశ్చర్యంగా చూసింది అనసూయమ్మ ఆ చూపుల్లో జాలి పరిస్థితులతో– చేదు నిజాలతో నిస్సహాయంగా రాజీపడుతున్న ముద్ద మందారం లాంటి కూతురు పట్ల అంతులేని వాత్సల్యం ఆ చూపుల్లోంచి ఒలికి పడింది

సీత మాత్రం రోషంగా తల ఎగుర వేసింది "నీవెప్పుడూ యింతే అక్కా! అన్నింటికీ కాంప్రమైజ్ అవుతావు నేను మాత్రం ఫ్యూచర్‌లో డిగ్రీ చేసి తీరుతాను . '

సమాధానంగా నవ్వింది లావణ్య ఆ విధంగా పక్క వూరిలోని జూనియర్ కాలేజీ చదువుతో లావణ్య విద్యార్థి జీవితానికి తెరపడింది

* * * * * * * * *

పిండారబోసినట్లుంది వెన్నెల. వాకిట్లో పడుకున్న కాసేపటికి మళ్ళీ చదువు విషయం లేవనెత్తింది సీత

నిజంగానా అక్కా . నిజంగానే నీకు డిగ్రీ చేయాలని లేదా ?' మోచేతిపై లేచి అరచేతిలో చెంపను ఆన్చుకుని పక్కకు వత్తిగిలుతూ అడిగింది చుక్కలను లెఖ్ఖిస్తున్న లావణ్య చూపులు తిప్పుకోకుండానే నవ్వింది.

'నువ్వు కూడా నిజంగానే తెలియక అడుగుతున్నావా? ఎదురు ప్రశ్నించింది

ఏం? తెలుస్తే ఎందుకూ అడగటం ?' ముఖం చిట్లించి రెట్టించింది సీత.

అయితే – నా ఇంకో ప్రశ్నకు సమాధానం చెప్పు ' నన్ను పట్నంలోని హాస్టల్లో వుంచి చదివించే శక్తి నాన్నగారికి వుందంటావా–?' సూటిగా అడిగింది చెల్లెలు కళ్ళలోకి చూస్తూ

"అయితే. " అంటూ తడబడ్డ సీత ఈసారి జవాబు చెప్పలేక పోయింది

'అందుకేనే పిచ్చి . చదువుకుంటానూ అని గోల చేస్తే కాదంటాడు నాన్న. ఆయన తన నిస్సహాయతను మనముందు ఒప్పుకోవటం నాకిష్టం లేదు





కొమ్మిడి మత్స్యేంద్ర రెడ్డి



అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను."

సీత కళ్ళలో విస్మయం – స్వచ్ఛంగా నవ్వుతున్న లావణ్య వైపు కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా చూస్తూ ండి పోయింది ఆ తర్వాత తటాలున ఆమె గుండెల్లో ఒదిగి పోయింది చిన్నపిల్లలా.

* * * * * * *

కుక్కి మంచంలో పడుకున్న మాస్టారుకు కూడా నిద్ర పట్టలేదు. ఆ రాత్రి కూతురి నిర్ణయాన్ని భార్య ద్వారా విన్న తర్వాత అర్థమయింది అతడి హృదయం "తన చేతుల మీదుగా ఎదిగిన మొక్క ఎంత అందమైన పూలు పూస్తూ ంది! ఎంతగా ఎదిగిపోయిందో తన బిడ్డ!" గర్వంగా అనుకున్నాడు.

ఇంకో ఏడాదిలో తన వుద్యోగం ముగుస్తుంది. అటుపై వచ్చే ప్రావిడెంట్ ఫండ్ – గ్రాట్యుటీతో ఎంత కష్టమయినా సరే– ఏం చేసయినా సరే బంగారంలాంటి సంబంధం తేవాలి. తన బిడ్డ పుట్టినింట్లో కన్నా మెట్టినింట్లో నే ఎక్కువ సుఖపడాలి సంపద లేకుంటేనేం? అష్టైశ్వర్యాలను మించిన రత్నాలనిచ్చాడు దేముడు.... తనకది చాలు అనుకుంటూ తృప్తిగా పక్కకు వత్తిగిలి నిద్రలోకి జారిపోయాడు; తెలతెలవారి తొలికోడి కూస్తుండగా

* * * * *

"ఈ రోజే తెలిసిన వాళ్ళు నలుగురికి చెప్పి పెడ్తాను మంచి సంబంధం కుదిరితే ముహూర్తాలు కూడా పెట్టుకోవచ్చు".

భర్త మాటలకు హాయిగా నవ్వింది అనసూయమ్మ. "ఏమిటో మరీ అంత తొందర? కుదిరితే మాత్రం ఇప్పుడు చేయటానికి డబ్బులేవీ ..." ఇంకా నవ్వుతూనే అంది

"రిటైరయిన తర్వాత ఎలాగూ డబ్బు వస్తుంది, కదా. . ఎవరయినా సర్దుతారు. ఇన్నేళ్ళబట్టి ఈ వూర్లో ఆ మాత్రం నమ్మకం సంపాదించుకోలేదనుకున్నావుటే?" తనూ ముసిముసిగా నవ్వుతూ అన్నాడు మాస్టారు.

అనుకున్న విధంగా నలుగురి చెవిలో తన అభిప్రాయాన్ని వేసాడు కూడా. ఒకవేళ అవసరమయితే డబ్బులు ఎవరిని అడగాలో కూడా నిర్ణయించుకున్నాడు.

తలిదండ్రుల ఆలోచనలను చూచాయగా గ్రహిస్తూనే వున్నది లావణ్య కూడా.

"–మీ వివాహ మహోత్సవం జరిపించటానికి పెద్దలు నిర్ణయించుకున్నారండీ లావణ్య గారూ!" చేదబావి వద్ద బట్టలు వుతుకుతూవుంటే ప్రక్కనే వున్న రాతి పలకపై కూర్చుంటూ తమాషాగా చెప్పింది సీత.

మనసు ముసిముసి నవ్వులు నవ్వుకుంటూంటే కోపంగా చూసింది లావణ్య "నీకు వేరే పనేం లేదా? వెధవ కబుర్లు చెప్పే బదులు చదువుకో కూడదూ" అంటూ.

"అబ్బో – ఏమీ తెలియని దానిలా పెద్ద బెట్టు. ఇంతకీ తమరికి ఎలాంటి భర్తగారు కావాలో చెప్పగూడదూ? ముందే పెద్దల చెవిన వేస్తే బావుంటుంది?" వుడికించింది మళ్ళీ.

'ఏయ్ . వెళ్తావా లేదా?" సబ్బు నురగను దోసిలిలోకి తీసుకుని విసురుగా లేచిన అక్కను చూడగానే అక్కడినుండి గబుక్కున పారిపోయింది సీత

అననయితే అన్నది కాని ఆమెలోనూ ఒక స్వప్నం కదులాడింది ... ఆరడుగుల ఆజానుబాహువు వుంగరాల జుత్తు. . పొడవాటి ముక్కు బలమైన కౌగిలిలో తననుపొదువుకుంటే ..

ఒక చిన్ని కుటీరంలో అతనూ– తను అంతే!

ఆఫీసరు వుద్యోగం– పుష్కలమయిన సంపద – సాయంత్రం వేళల్లో అలా– అలా తోటలో షికార్లు ...

అలా సాగిపోయిందా కల

ఛ! ఛ! తనేమిటి ఇలా ఆలోచిస్తూంది?

తమ పరిస్థితి తెలియనిది కనకనా!

అంతటి యోగ్యుల్ని తెచ్చే శక్తి నాన్నకు ఎక్కడిదని? ఏదో గంతకు తగ్గ బొంత!

ఎవరో ఒక చిన్న వుద్యోగస్తున్ని కట్టబెడ్తే వారి భారం తగ్గుతుంది అదే పదివేలు– 'అంతకన్న తనింకేం గొంతెమ్మ కోర్కెలు కోరుకోదు. దేవతల లాంటి తలిదండ్రులను ఎలాంటి స్థితిలో నయినా తను క్షోభపెట్టదు

'ఏవిఁటే లావణ్యా' బారెడు పొద్దెక్కింది ఇంకా కాలేదా?" తల్లి కేకతో వూహల్లోంచి బైటకు వస్తూ "ఆఁ . .ఆఁ ... వస్తున్నాను" అంటూ పిండిన బట్టలు ఆరేయటానికని బుజంపై వేసుకుని లేచింది.

* * * * *

ఆనాడు ఆదివారం

"ఇదిగో. . ఏమే ... నిన్నే. " కాఫీగ్లాసు క్రింద పెట్టి వంటింట్లోకి మరోసారి కేకేసాడు మాస్టారు

"ఆ. .. వచ్చే... ఏమిటా గావుకేకలు..." అంటూ వచ్చింది అనసూయమ్మ కొంగుకు చేతులు తుడుచుకుంటూ.

చేదబావి కవతల వైపున గుబురు మామిడి చెట్టు మొదట్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ కాఫీలు చప్పరిస్తున్నారు అక్కాచెల్లెళ్ళిద్దరూ

"–అమ్మాయిని చూసుకోవటానికి ఆ హైదరాబాదు అబ్బాయి వాళ్ళు శుక్రవారం నాడు వస్తారట! శాస్త్రులు చేత కబురు పంపించారు.. " సంతోషంతో ముఖం వెలిగి పోతూంటే చెప్పాడు

దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో

కర్తవ్యం నీ వంతు . భానుమూర్తి ఆలోచన్లు బావాలు, బయాలు చదువుతున్నపుడు నాకిది కథలాగా తోచలేదు ఓ సజీవమైన వ్యక్తి నా కళ్ళ ఎదురుగ్గా నిలిచాడు ఆయనకు మా నుండి తీసుకోవటం ఇష్టం లేదు మా నోట్లో నుండి పలుకు రాగానే అది తనను ఇబ్బంది పెట్టే మాటే అని ఉలికి పాటు బానుమూర్తిలాగే బయట పడదు అందరికీ ఆయనో తెలివైన ప్రాక్టికల్ ఊహలున్న వ్యక్తిలాగా తోస్తాడు ఎప్పుడో భానుమూర్తిలాగే ఒంటరితనం శాపమైనపుడు గాని ఆయనకు అర్ధం గాదు బంధాలు అనుబందాలు ఇచ్చి పుచ్చుకోవడం వలన మరింత బలపడతాయనే నిజం ఇన్నాళ్ళు కన్నవాళ్ళని గురించి ఆలోచించని పిల్లల్ని గురించి వ్రాస్తున్న కథలు చదివితే పిల్లల్ని గురించి ఇలాంటి తల్లి దండ్రుల్ని గురించి ఒక్కరూ రాయరేం అని ఆశ్చర్య పోయే వాడిని బహుశా నా ఆలోచనల్లోనే పొరపాటేమో అని సమాదానపడే వాడిని కాని ఈ కథ చదివాక నా ఆలోచనల్లో బలం ఉన్నట్లుగా తోస్తుంది ఇన్నాళ్ళు పిల్లలు మాత్రమే స్వార్ధపరులుగా కన్న వాళ్ళను చివరి రోజుల్లో సరిగ్గా చూసుకోలేని కర్కోటకులుగా చూసే వాళ్ళము కాని ఇప్పుడు తలిదండ్రుల్లోనో చివరి వరకు నేను, నా జీవితం అనే ఆలోచన పెరిగి పోయింది అవి కన్నవాళ్ళ తప్పు ఎంత మాత్రం గాదు పిల్లలు స్వార్ధపూరితంగా మారటం వల్ల ఏర్పడ్డ పరిణామం ఇది ఏది ఏమైనా ఓ మంచి కథ, కాదు, కాదు, నిజమైన వ్యక్తి చుట్టూ అల్లబడ్డ ఈ కథనం నా మనస్సు కెంతగా నచ్చిందో చెప్పలేను

శేషప్రశ్న : పై కథకు పూర్తిగా విరుద్ధం ఇలాంటి కథలు పత్రికలో ప్రతి దీపావళికి మామూలే కాని చివరిలో సూర్యారావు తండ్రి వ్రాసిన లెటర్‌లోని వాక్యాలు నా కళ్ళ నీరు తెప్పించాయంటే అతిశయోక్తి కాదేమో చనిపోతూ నీ తల్లిపడ్డ ఆవేదనా నిన్ను ఆఖరిసారి చూడకుండానే అనంత లోకాలకు పయనమై పోతున్నందుకు ఆ తల్లి పడ్డ

రెండవ బహుమతి పొందిన వ్యాసం!

క్షోభ నవ మాసాలు ఆనందంగా మోసి కన్న తన కన్నడిని కడసారిగా చూడాలనీ ఆ మాతృమూర్తి ఆవేదన ఆవేదన మాన్పి, ఆ కళ్ళల్లో చివరిసారిగా వెలుగుల్ని చూడాలనే ఆరాటంతో ఆ వర్షపు రాత్రి నీ యింట ముగిట నిల్చిన నాకు నీ మనసు తెలుసుకున్నాక ఆ పెనుగాలిలో ఆ బయంకర వర్షపాతంలో నీ యింటి వాకట్లోనో ఏ దేవతలైనా కనికరించి నన్ను సమాది చేయలే దెందుకని? ఆ నరకయాతన నిజంగా ఆ కన్న తండ్రి ఆవేదన ఏ రోజుకైనా కన్న కొడుక్కు అర్ధమవుతుందా? కన్న తల్లిదండ్రులను, జీవితాన్నిచ్చి జీవితానికో అర్ధమిచ్చిన ఆ దేవతలపైన కనీసం సాటి మనుషులపైన మనిషి చూపాల్సిన కరుణా,

సహజత్వం ఉట్టిపడుతోంది!

ఔదార్యమన్నా ఈ కన్న పిల్లలు చూపరెందుకని? ప్రతి మనిషి తనను కన్న వాళ్ళను నిర్దాక్షిణ్యంగా ప్రక్కకు తోసి, తను కన్నవాళ్ళ పాదాలు కూడ కందిపోకుండా తన అరచేతులు అడ్డు పెడతా రెందుకో? ఇది నిజంగా కన్నవాళ్ళకు తనకు తను కన్నవాళ్ళకు మధ్య ఎప్పటికీ జవాబు దొరకని శేష ప్రశ్నే కదూ

విద్యాదేవి : అవసరాన్ని మించిన డబ్బు అనవసరపు అలవాట్లకు బానిసను చేస్తుంది కాదనలేని పచ్చి నిజం ఎంత మంది భార్యలు అవసరం లేకున్నా హోదాకోసం గౌరవం కోసం నలుగుర్లో గొప్పగా కనపడ్డం కోసం అనవసరంగా ఉద్యోగం చేస్తున్నారు నిజంగా వాళ్ళే విద్యలాగా ఆలోచిస్తే మరో నిరుద్యోగి కుటుంబం నిలబడదా? కాని అలా ఎవరాలో చిస్తారు అందరికీ అవసరాన్ని మించిన సౌకర్యాలు కావాలి ఒకటుంటే మరొక దానికోసం ఆరాటం పోరాటం నిజంగా విద్యలాగా నిస్వార్ధంగా ఒక్కరంటే ఒక్కరు ఆలోచించ గలరా? ఆలా ఆలోచించిన నాడు కొన్ని కుటుంబాలైనా రెండు పూటలా భోంచెయ్యవూ! ఆ రోజు కోసం కనీసం కథలో లాగానైన ఎదురు చూద్దామా!

గడ్డి గులాబి : నాది, నా స్వంతం అనుకునే తాపత్రయం . రోజులో ఒక్క నిముషమైనా, నాది, నా స్వంతం అనుకోకుండా గడపటం నిజంగా అసాధ్యం గాదూ? సుశీల అన్నట్లు నిష్కామంగా ఎవరైనా సేవ చెయ్య గలరా? నిష్కామ కర్మ చేసి ఫలాన్ని ఆశించని వాడిని ఏ కర్మలు బంధించవు నిజమే కాని ఆలోచించే చిత్తస్థైర్యం ఎవరి కుంది? అప్పుడు నిజంగా మనం యోగులమై పోమా?

పులి : ఈ రాజకీయాల పులులకు ఎన్ని మేకలు బలై పోతున్నా, వాటికి అర్ధమవుతుందా? ఒక వైపు అమాయకులు, మరొక వైపు విద్యార్ధులు రాజకీయ యజ్ఞానికి సమిధలై పోతున్నారు ప్రసాదరావు ఆయన కొడుకు చంద్రరావు ఈ రాజకీయ పులుల మధ్య నూకాలమ్మ, పోతురాజు పల్లాలమ్మ సమిధలై మాడిపోయారు ఈ రాజకీయపు మత్తుకు లొంగి పోయి పదవి అనే పారవశ్యంలో మునిగిన నూకాలమ్మకు అంతా పోగొట్టుకున్న తర్వాతగాని ఏం పోయిందీ అర్ధం గాలేదు కాని ఒక్కటి నిజం ఎప్పటికీ పెద్ద వాళ్ళు ఎన్ని కక్ష్యలున్నా వాళ్ళకు, వాళ్ళ పిల్లలకు వాళ్ళ హోదాలకు గౌరవాలకు లోపం రాదు కాని ఈ ఎత్తుగడల మధ్య చిక్కి బలైపోయేది నూకాలమ్మ, పోతురాజు, పల్లాలమ్మ లాంటి వాళ్ళే. ఎన్ని జరుగుతున్నా, ఎన్ని చూస్తున్నా వీళ్ళలో చైతన్యం రాదెందుకో? బహుశా దీపం వెలుగుకు భ్రమసి మాడిపోయ్యే దీపం పురుగులు కాబోలు వీళ్ళు

— ఆర్. విశ్వనాధరెడ్డి, అనంతపురం

చచ్చి ఏం సాధిస్తావ్?

'శుభం కానీ నసిగింది అనసూయమ్మ

శుభమంటూనే కానీలూ- అర్ధణాలేమిటే మధ్యలో '

అది కాదండీ అబ్బాయి హైదరాబాదులో లెక్చరరు వుద్యోగం చేస్తున్నాడన్నారు పైగా స్థితిపరుడు మన అమ్మాయిని ' మళ్ళీ గొణుక్కున్నట్లుగా అంది అనసూయమ్మ

'అయితే-? అయితే ఏం? పిచ్చి మొహమా' మనమ్మాయికేం తక్కువయిందని? పువ్వు లాంటి బిడ్డ, చిదిమి దీపం పెట్టుకోవచ్చు అసలు మన అమ్మాయిని చేసుకోవటం వారి అదృష్టమే " ఏదో చెప్పి నవ్వుతున్న కూతురును గమనిస్తూ అన్నాడు మాస్టారు

మనమ్మాయికి తక్కువయిందని కాదు కట్నం కానుకలు మళ్ళీ అర్ధాంతరంగానే ఆపేసింది

అదా నీబయం' చూడు అనసూయా నీకు లోకజ్ఞానం తక్కువ అందరూ డబ్బు మనుష్యులే వుందరు సాంప్రదాయాలు- సంస్కారాలను గౌరవించేవారు కూడా ఇంకా మిగిలివున్నారే

అబ్బాయి బాగా చదువుకుని నలుగురికి విద్యాదానం చేస్తున్నాడు డబ్బుకు కక్కుర్తి పడే రకంలా లేడు అయినా- మనం మాత్రం ఏమీ యివ్వమంటున్నామా? పదిహేనువేల పైగా వస్తుందిట రిటైరయినాక కావాలంటే అంతా యిచ్చేద్దాం బిడ్డ సుఖం కన్నా మనకు కావలసిందేముందని " కుర్చీలో జారగిలబడి ఇంటికప్పు కేసి చూస్తూ కలలో మాదిరి చెప్పుకు పోయాడు మాస్టారు

లావణ్యను చూడటానికి పెళ్ళి వారొస్తున్నారన్న వార్త తెలిసినాక ఆ యింటి వాతావరణమే మారిపోయింది

గోడ-గోడా మూల-మూలా దులిపి శుభ్రం చేసారు ఇల్లంతా అలికి ముగ్గులతో నింపేసారు వూళ్ళోని పెద్దల్లందరికీ ఈ విషయం తెలియపర్చాడు

మాస్టారు. అతడికి ఎక్కడా ఒక్కక్షణం సేపు కాలు నిలవటం లేదు. ఇక సీత సంగతి సరేసరి! స్నేహితులందరికీ ఇంటింటికి తిరిగి చెప్పి వచ్చింది. తన అక్క పెళ్ళి కాబోతూందని కనిపించిన ప్రతి పక్షికి- వాకిళ్ళల్లోని ప్రతి మొక్కకు -చెట్టుకూ- పుట్టకూఒకటనేమిటి ప్రకృతి మొత్తానికి చాటి చెప్పింది. మూడు రోజుల ముందే ఇరుగు పొరుగు వారిళ్ళలో నుండి అందంగా వున్న పది కుర్చీలను సేకరించి వరండాలో వేసారు. అనసూయమ్మ మరో ఇద్దరి పనివాళ్ళ సహాయంతో ఏవేవో పిండివంటలు చేయటంలో నిమగ్నురాలయింది.

అసలు ఆ యింట్లో పెండ్లి చూపులు కాదు- ఇంకో నాలుగు రోజుల్లో పెళ్ళే అన్నట్టుగా వుంది వాతావరణం.

ఏ ఆర్భాటం లేకుండా వున్నది ఒక్క లావణ్య మాత్రమే.

ఏవేవో వూహలు - సందేహాలు అదేపనిగా ముప్పిరిగొంటూంటే నిర్లిప్తంగా అందరినీ గమనిస్తూ వుండిపోయింది.

అతడేవరో లెక్చరరట! అందగాడు! ఆస్తిపరుడు. తనలో ఏం చూసి చేసుకుంటాడు?

అందమా? చదువా?

ఏం తను అందంగా లేదా? ఏమో?

లేచి అద్దంలో చూసుకుంది తదేకంగా- పరీక్షగా చూసుకున్నాక తృప్తిపడింది. ఫరవాలేదు! తనూ అందగత్తెనే!

మళ్ళీ అంతలోనే మరో సందేహం. అదే అతి ముఖ్యమైన విషమ సమస్య.

అతడు కోరినంత కట్నం యివ్వగలరా తాము?

ఇంకో ఆరు నెలల్లో పదిహేను వేలు వస్తుందట నాన్నగారికి

అంత మొత్తానికి ఒప్పుకుంటారా? అందునా లెక్చరరు- స్థితిపరుడు .... ఏమో!

అనుకూలంగా ఎంత ఆలోచిద్దామనుకున్నా మనస్సు మాత్రం ఎదురు తిరగ సాగింది.

ఆ సమయంలో తన స్నేహితురాలు మాధవి గుర్తొచ్చింది.

వాళ్ళు కాస్త వున్నవాళ్ళే. మాధవి కూడా అందంగా వుంటుంది. అతడు బ్యాంకు ఆఫీసరు..... అమ్మాయిని ఒప్పుకున్నారు. కట్నం వద్దే వచ్చి పడింది చిక్కు.

స్కూటరు కొనిచ్చి ఏభయి వేలు యిస్తామన్నారు వీళ్ళు. కారుతో పాటు ఏభయి వేలు కావాలని పట్టు పట్టారు వాళ్ళు. చివరికి ఆ సంబంధం వదులుకోవలసి వచ్చింది.

తన అదృష్టం ఎలా వుందో? నాన్న మాత్రం ఎక్కడి నుండి తేగలడు? ఈ ఇల్లు తప్ప మరే ఆస్తీ లేదు అప్పు చేద్దామన్నా ఏం చూసి ఇస్తారు.....

అయితే ఈ సంబంధం కుదరనట్లేనా?

ఏమో?

అన్నీ సమాధానాలు లేని ప్రశ్నలే!

అలసిపోయి పడుకుంది చివరికి.

*　*　*　*　*

అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్న ఆ శుక్రవారం రానే వచ్చింది. ఉదయం పదిగంటలకల్లా టాక్సీ వచ్చి ముంగిట్లో ఆగింది.

లేచినప్పటి నుండీ వసారాలోనే పచార్లు చేస్తున్న మాస్టారు గుబగుబలాడే గుండెలతో ఎదురు వెళ్ళాడు. కొంత సేపటి క్రితం దాకా మాటి మాటికి వీధి చివరిదాకా వెళ్లి పెళ్ళి వారికోసం చూసిన సీత హడావుడి గా లోనికి పరుగుతీసింది ఆడవాళ్ళకి విషయం చెప్పాలని.

పెళ్ళికొడుకు భాస్కరం- అతడి తల్లీతండ్రీ- అక్కా, చెల్లీ కూర్చున్నాక-

"ఇంకెందుకండీ మాస్టారూ ఆలస్యం? మళ్ళీ వర్జ్యం వచ్చేస్తుంది-" వాచీ చూసుకుని అంటూ 'అమ్మాయిని తీసుకు రండి' పురమాయించ శాస్త్రులు.

తలుపు చాటున నిలబడి భాస్కరాన్ని గమనిస్తున్న సీత ఆ మాటలు వింటూనే లోనికి వెళ్ళింది.

"లావణ్యా! వాళ్ళడిగిన వాటికి ధైర్యంగా సమాధానం చెప్పు తల్లీ... భయపడవద్దు...." చెప్పుకు పోతూంది అనసూయమ్మ.

"అక్కా.... నీ కాబోయే శ్రీవారు అచ్చం శోభన్‌బాబులా వున్నాడు తెలుసా..." చెవిలో గుసగుసగా చెప్పింది సీత.

ఆ మాటలకు కొడతానన్నట్లు చేయి లేపింది లావణ్య. కాని అంతలోనే పెళ్ళి కొడుకు రూపం వూహల్లో కొచ్చి బుగ్గలు ఎఱుపెక్కినయ్యి.

నిజంగానా? అంత అందంగా వుంటాడా?

సీత ఏడిపించటానికి అన్నదా- నిజంగానే



జానకీ రామచంద్రన్

"వి.ఎన్. జానకీ, నేనూ 18 సంవత్సరాలు కలిసి మెలిసి జీవించిన తర్వాతే న్యాయశాస్త్ర రీత్యా వివాహం చేసుకున్నాం", అంటూ కీ శే శ్రీ ఎం జి ఆర్ వేలూరులో హాజరైన ఓ వివాహ మహోత్సవంలో వధూవరులను ఆశీర్వదిస్తూ తెలిపారు. అచ్చెరువుతో ఆ వార్తను తమిళ పత్రికలు అప్పట్లో ప్రముఖంగా ప్రచురించాయి

వి ఎన్ జానకి కేరళ ప్రాంతీయురాలు 1924 సెప్టెంబర్ 23న జన్మించారు 13వ ఏట మద్రాసుకు వచ్చినప్పుడు ఇన్బ సాగరం అనే తమిళ చిత్రంలో నటించారు దురదృష్టవశాత్తు ఆ చిత్రం విడుదల కాలేదు 1940లో 'కృష్ణ మాతు" అనే చిత్రంలో నటిస్తున్నప్పుడు ఈమెకు గణపతి భట్ అనే హాస్య నటుడితో వివాహం జరిగింది. ఈయన మేకప్‌మన్ కూడా. అప్పటి ప్రగతి స్టూడియోలో ఛీఫ్ మేకప్‌మన్‌గా ఉండేవారు. దరిమిలా హాస్య నటుడుగా పలు చిత్రాలలో నటించి, అస్తమించారు. వీరికి సురేంద్ర అనే అబ్బాయి జన్మించాడు.

1950లో జానకి "మరుదనాట్టు ఇళవరిసి' అనే చిత్రంలో నటిస్తుండగా ఆ చిత్రంలో హీరో ఎం. జి. ఆర్. తో పరిచయం ఏర్పడి, ప్రణయం మొగ్గ తొడిగింది.

ఎం. జి. ఆర్. తర్వాత ఈమె తమిళనాడు ముఖ్యమంత్రి పదవిని కొన్ని రోజులపాటు అలంకరించారు.

-(జి వి జి.)



మరపురాని అనుభవాలు

"ఆలిండియా రేడియోలో వార్తలు చదివేటప్పుడు, నేను నా మామూలు డ్రస్ అయిన గౌన్ లోనే ఉంటాను గాని, టిలివిజన్‌లో వార్తలు చదివేటప్పుడు మాత్రం చీర ధరించాలి.

అప్పటికి నేనింకా చీర కట్టుకోడానికి బాగా అలవాటు పడని రోజులు..... ఒక సారి దూరదర్శన్‌లో వార్తలు చదివేటప్పుడు నా చీర కొంగు తొలగి పోయినా– అది గమనించకుండా అలాగే వార్తలు చదివేశాను!

పైగా.... టి. వి. లో 'క్రోమా ఎఫెక్ట్' మూలంగా నీలంరంగు దుస్తులు ఎవరూ ధరించ కూడదు. ఆ విషయం మరచి ఒకసారి నేను నీలం రంగు చీరతో నే 'కేంద్రాని'కి వెళ్ళాను. అక్కడ అధికారులు ఆ చీర మార్చేయాలన్నారు. ఇంటికి వెళ్ళి చీర మార్చుకు రావడానికి వ్యవధి లేదు. అక్కడి కాస్ట్యూమ్స్ గది తాళం వేయబడి ఉంది. నాకేం చేయడానికీ తోచలేదు. ఇంతలో ఒక చోట ఓ కర్టెన్ కనిపించింది. దానిని నేను కెమెరాలో కనిపించే మేరకు నా భుజం చుట్టూ కప్పుకొని, అది జారి పోకుండా అక్కడక్కడ గుండు సూదులు గుచ్చుకొని, ఆ రోజు వార్తలు చదివానన్న మాట!" అంది రినీ సైమన్.

ఈమె స్వస్థలం కేరళ: కాని, ఈమెకు మలయాళం అంతగా రాదు. తండ్రి డిఫెన్స్ శాఖలో ఉన్నతాధికారి. తల్లి ఢిల్లీలో ఒక స్కూల్ హెడ్‌మిస్ట్రెస్. తమ్ముడు ఇటలీలో ఉద్యోగి.

"వివాహ మయ్యాక కూడా నేను వార్తలు చదవాలి. నా కాబోయే భర్తకు నేను చెప్పే మొట్ట మొదటి షరతు ఇదే", అంటుంది రినీ సైమన్.

–(జి. ఎ. జి.)

వచ్చి ఏం సాధిస్తావ్

అంటున్నదో అంతు పట్టలేదు.

వారి ముందుకు వెళుతున్నప్పుడు మాత్రం తల పూర్తిగా వాలిపోయింది నేలపై వేసిన పీటపై కూర్చున్నదన్న మాటే కాని కళ్ళెత్తటానికి ధైర్యం చాల లేదు పచ్చని పాదాలకు రాసుకున్న పారాణి వైపే తదేకంగా చూస్తూండి పోయింది

'అమ్మాయి చాలా బిడియస్తురాలి లా వుందే... కాస్త తలెత్తు తల్లీ. " పెండ్లి కుమారుని తల్లి అంది

"ఏమో దిష్టి తగులుతుందని భయపడుతూందేమో?" భాస్కరం చెల్లెలు ఓ విసురు విసిరింది కిసుక్కున నవ్వుతూ.

ఇవేమీ వినబడటం లేదు లావణ్యకు. తన, ఆలోచనలలో తనుండి పోయింది

వింటున్న మాస్టారు– అనసూయమ్మల గుండెల్లో దడ హెచ్చింది

సీత మాత్రం లావణ్య నడుముపై మెల్లిగా గిల్లింది.

అప్పుడు– వులిక్కిపడి చూసింది లావణ్య.

తన వైపే ఆతృతగా చూస్తున్న అతడి కళ్ళలోకి ఆమె చూపులు సూటిగా దూసుకుపోయినయి.

"బావున్నాడు.." ఆ ఒక్క సెకనులో నే చెప్పేసింది మనసు.

"విజయశాంతిలా అందంగా వుంది" అనుకున్నాడు అతడు కూడా.

"పేరేమిటమ్మా–" ఆ క్షణం నిశ్శబ్దాన్ని భాస్కరం అక్కగారు భంగపరచటంతో తడబడింది లావణ్య.

"ఆఁ... ఆఁ.." అంటూ ఆమె అడిగిందేమిటో వినిపించనట్లు – అర్థం కానట్లు చూసింది.

"అదే తల్లీ.... తమరి నామధేయం..." దీర్ఘం తీసింది భాస్కరం చెల్లెలు.

ఆమె ధోరణికి సీతకు వళ్ళు మండి పోతున్నది. 'వెధవ ఫోజు– వేరే సమయంలో అయితేనా– ఏడిపించి– ఏడిపించి కాళ్ళు పట్టుకునేలా చేసేదాన్ని– బోడి!" కసిగా అనుకుంది.

అంతలో నే సన్నగా వీణా వాద్యంలా ఉచ్చరించింది లావణ్య కంఠం తన పేరును.

అలా– అలా దాదాపు ఇరవయి నిమిషాల పాటు సాగింది. ఒక్క భాస్కరం మినహా అందరూ తమ సందేహాలను అనేక విధాలుగా తీర్చుకున్నారు. అంతసేపూ ముళ్ళపై కూర్చున్నట్లు అనిపించింది లావణ్యకు.

మాస్టారు దంపతుల మనోస్థితి అయితే వేరే చెప్పనలవి కాదు. కూతురు పెదవి కదిపినప్పుడల్లా ఆదుర్దాగా చూస్తూండి పోయారు. ఆమె సమాధానం వారిని సంతృప్తి పరిచిందా అని పెళ్ళి వారి హావభావాలను జాగ్రత్తగా గమనిస్తూ వుండిపోయారు. అయితే– అప్పుడప్పుడే యౌవనంలోకి ప్రవేశిస్తున్న సీతకు మాత్రం చాలా అసహనంగా వుంది.

"ఏమిటీ చూపులు– ఎన్నో జతల కళ్ళు ఒక వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా తూట్లు పొడవటం, సంతలో ని వస్తువులా ప్రాణమున్న ఆ వ్యక్తిని అన్ని కోణాల నుండి... పరిశీలించటం– ఛ! ఛ! తను మాత్రం ఏమయినా కానీ ఇలాంటి పెళ్ళి చూపులు తతంగానికి ఒప్పుకోదు!"

ఎట్టకేలకు వారి ప్రశ్నల పరంపర ముగిసింది.

"ఇక అమ్మాయిని లోనికి తీసుకు వెళ్ళండమ్మా.. చివరికి పెళ్ళి కుమారుని తల్లిగారి పర్మిషను లభించటంతో తడబాటుగా లేచి వడివడిగా లోనికి వెళ్ళింది లావణ్య చెల్లెలు తోడు రాగా.

కూతుళ్ళిద్దరూ కనుమరుగయ్యే దాకా చూసి పెళ్ళివారి వైపు తిరిగాడు మాస్టారు. అతడు కుర్చీ వెనకాల బుజాల నిండుగా కొంగు లాక్కుంటూ నిల్చుంది అనసూయమ్మ.

లోకాభిరామాయణం మధ్య టిఫిన్లు– కాఫీలు పూర్తయినయి.

అసలు విషయం కదపమన్నట్లుగా శాస్త్రులు వైపు చూసాడు మాస్టారు. అతడి చూపుల్లోని సారాంశాన్ని గ్రహిస్తూనే గొంతు సవరించుకున్నాడతను.

"ఆఁ... ఒక తంతు ముగిసింది... శుభం! ఇక మీ అభిప్రాయం పైనే మిగతా కార్యక్రమమంతా ఆధారపడి వుంది. అది కూడా తేల్చి వేస్తే...."

వచ్చిన వాళ్ళంతా ఒకళ్ళనొకళ్ళు చూసుకున్నారు కళ్ళలో నే ముచ్చటించుకున్నారు.

"అమ్మాయి మీకు నచ్చితే... ఏదో బావగారూ! నాకు వున్నదాంట్లోనే ఏదో యిచ్చుకుంటాను." అతి ప్రయాసతో గొంతు పెకల్చుకుని నెమ్మదిగా అన్నాడు మాస్టారు ఆశగా వరస కూడా కలుపుతూ.

"అవును బాబూ! ఇంకొద్ది రోజుల్లోనే ఆయన రిటైరయిపోతున్నారు. ఆవీ– ఇవీ ఎన్నో కొన్ని డబ్బులు చేతికంది వస్తాయట... కూతురంటే వారికి పంచ ప్రాణాలు. వారి శక్తికి తగినట్లు కార్యం జరిపిస్తారు..." చెప్పుకు పోయాడు శాస్త్రులు కూడా

లావణ్యను చూడగానే భాస్కరం ముఖంలోకి వచ్చిన వెలుగు ఇంకా అలాగే వుండి అతడు పూర్తిగా సంతృప్తి చెందినట్లు అందరికీ స్పష్టంగా తెలుస్తూనే వుంది. కాని తలిదండ్రుల ముందు మాట్లాడటం లేదు. అందరి సంభాషణ వింటూ శ్రోతగానే మిగిలిపోయాడు.

"సరేనండీ మాస్టారుగారూ! రెండు మూడు రోజుల్లో మా నిర్ణయాన్ని తెలియచేస్తాము– చివరికి తన రూలింగిచ్చేసాడు భాస్కరం తండ్రిగారు.

ఏమనాలో తోచలేదు మాస్టారికి. చేతులు నలుపుకుంటూ వారు కారు ఎక్కే దాకా దీనాతిదీనంగా చూస్తూ వుండిపోయాడు. భర్తను ఆ స్థితిలో చూస్తున్న ఆ భార్య పేగులు తెగిపోయినయి. అయినా– ఆమె మాత్రం ఏం చేయగలదు? నిస్సహాయురాలు!

(ఇంకా ఉంది)

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ల నుడి కట్టు -2

ఆధారాలు

నిలువు

1 కంటి కెదురుగా
2 వైలువ వంటి వాడు బ్రహ్మ
3 సూర్యుడు కలిగించేది
4 కోపగించి
5 పాండవులలో తోడేలు పొట్ట వుంది
7 రెండు నకారాలతో పువ్వు
9 చిన్నయసూరిగారి నక్క
12 ఇది వెంటనే మాయమవుతుంది
14 రఘునాధ నాయకుడు అభివృద్ధి చేసిన వాయిద్యం
15 నీరు
16 రెండు గకారాలతో ముంత
17 చూడడు


అడ్డం

1 ఉత్తములు ఇది పడితే ఆ పని అయినట్లే
3 రాముడి చేతిలో మరణించిన స్త్రీ
5 సీత నిచ్చేది
6 5 అడ్డాలు దీనిలో వుంటాయి
8 ఈ యుగం తిరగబడింది
10 ఈ వైపు యమలోకం
11 ప్రేలేది అటు నుంచి
13 పట్టణం తిరగబడింది
15 ఇది పడితే వదలదు
17 ఎక్కువ
18 యోగికి ఇది అవసరం
19 కృష్ణార్జునుల తగాదాకు కారణం

ఆధారాలున్నాయి. నుడి కట్టు గళ్ళు నింపండి! కూపన్ కత్తిరించిమీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు.|200/-లు బహుమతి లభిస్తుంది-ఒకరి కన్నాఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే !

-సం

గడువు : 28-1-1989



ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు : ....

పూర్తి చిరునామా : ....

....

.... పిన్‌కోడ్ : ....

తెలుగు విద్యార్థి

విద్యా సాంస్కృతిక మాస పత్రిక

పాఠకులకు, చందాదారులకు, రచయితలకు, ఏజంట్లకు, ప్రకటనకర్తలకు

విజ్ఞప్తి

గత 38 సంవత్సరాలుగా విద్యారంగానికి తన విశిష్ట సేవల నందజేస్తున్న "తెలుగు విద్యార్థి" ది. 26. 12. 1988న కోస్తా జిల్లాలలో చెలరేగిన దారుణ విధ్వంసకాండకు గురి అయిన వివరం మీకందరికి తెలిసినట్టిదే. మచిలీపట్నంలో పత్రిక కార్యాలయం. ప్రెస్సు, ప్రచురణల విభాగం, సంపాదకుని నివాసగృహం అరాచక శక్తుల చేతిలో దోపిడికి, విధ్వంసానికి గురి అయినవి. న్యూస్‌ప్రింట్, ప్రముఖుల రచనలు, 38 సంవత్సరాల "తెలుగు విద్యార్థి" వాల్యూములు-సర్వము అగ్ని జ్వాలలకు ఆహుతి చేయబడినవి. నివాసగృహములో విలువైన ఆభరణాలు, పరికరాలు దోపిడి చేయబడినవి. 38 సంవత్సరాల కృషి ఫలితంగా ఒక్క అక్షరంముక్క మిగులలేదు.

అయినా "తెలుగు విద్యార్థి" నిర్వేదం చెందటంలేదు. మీ అందరి అదరాభిమానాలతో దినదిన ప్రవర్ధమానమవుతున్న పత్రిక యిది. మీ అండదండలతోనే మరల మీ ముందు అజేయంగా నిలవాలని "తెలుగు విద్యార్థి" అభిలషిస్తున్నది. ఈ 38 సంవత్సరాలుగా ఒక్క సంచిక కూడా ఆగకుండా వస్తున్న పత్రిక యిక ముందు కూడా అలాగే రాగలదని విశ్వసిస్తున్నది. జనవరి 89 సంచిక ఫారములు కొన్ని దగ్ధము గావించబడినా-ఇంతటి కష్టకాలంలో కూడా కుంగిపోక - వాటిని పునర్ముద్రణ చేయించి, ఆ సంచికను మీకు అందజేశాం.

ఫిబ్రవరి 1989 సంచిక రిపబ్లిక్ దినోత్సవ సంచికగా వెలువడవలసియున్నది. రచయితలు, రచయిత్రులు పూర్వం వలెనే తమ రచనలను పంపించ ప్రార్థన. చందాదారుల వివరములు చాలా వరకు దగ్ధం గావించబడినవి. కావున చందాదారులు తమ చందా బకాయిలను పంపుతూ వివరములు అందించగోరుతున్నాం. ఏజంట్లు ప్రకటనదారులు ఎప్పటివలెనే తమ సహాయ సహకారాలను అందించగలరని ఆశిస్తున్నాం

మీ అందరి అండదండలే కొండంత బలంగా ముందుకు సాగిపోగలనని ఆశిస్తూ...

మచిలీపట్నం
ది. 5. 1. 1989.

మీ
కొల్లూరి కోటేశ్వరరావు
సంపాదకులు.

1989తో మీ 'రాశి' లాభనష్టాలు!

విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

కర్కాటకరాశి

(పునర్వసు 4పా, పుష్యమి ఆశ్లేష), జూన్ 22 జూలై 22తా)

'చంద్రుడు' రాశినాధుడు కర్కాటకమునకు క్షీరో దార్ణవ సంభూతుడు చక్కని చాయా సమన్వితుడు అలాగే, రాశి జాతకులు స్వచ్ఛమైన మల్లె సమానమైన, శంఖ సదృశమైన శరీరచాయగల వారు స్త్రీలు సౌందర్యవతులు

1989 సం ఈ రాశి జాతకులకు అభీష్ట సిద్ధి ఉదాహరణమునకు 88 సం ఎలా కొనసాగిందో, అంతకన్న మేలుగా, మహదానందదాయకంగా, వ్యాపార వ్యవహారాలందు కొనసాగును ధన, ధాన్య, వస్తు, వాహన సమృద్ధి యుండును నట విట గాయక వర్గానికి, పత్రికా సంపాదకులకు, రాజ్యాంగవేత్తలకు, శాస్త్రవేత్తలకు, పంపిణీ దారులకు, చిత్ర నిర్మాతలకు ఆనందదాయకమేగాక, దన దాయకవత్సరం మరేం కావాలి షష్మమ రాశియందలి 'శని' లాభమున గురుడు సంచరించు కాలమున జరుగనివేమి?త్రిషట్, ఆయః, మందః స్థితః శుభం భూయాత్ అను జ్యోతిష వచన రీత్యా శని ఆరింట సంచరించు కాలము, వివాహమునకు పాడి పంటలకు, జాయింటు వ్యాపారం పురోగమించుటకు, నిర్మాతలకు కార్య రంగమున దిగుటకు ఏప్రిల్ 14 నుండి మే, జూన్ జులై ఆగస్టు నెలలు సర్వాను కూలములు, వెనుక చేయలేని విదంగా చిత్ర నిర్మాణమునకు ఆస్కారం స్త్రీలకు

(గత సంచిక తరువాయి)

చలన చిత్ర రంగాన ప్రతిభగల వారికి చక్కని అవకాశాలు లభిస్తాయి నవంబరు, డిశంబరు నెలలందు గనుల, కార్ఖానాలందు శ్రమించే వారికి అనుకూలం

నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడి, ధన వంతుల సహాయ లబ్ధిగలిగి, వృత్తి యందు వికాసం గలిగి, గృహ నిర్మాణ మందు చొరవ గలిగి, గత కొన్ని సంవత్సరములకన్న 1989, మరీ రెండవ అర్ధ భాగం అందంగా, ఆనందంగా, సుందరంగా, ధన దాయకంగా జరుగుట జ్యోతిషశాస్త్ర సమ్మతం గ్రహానుకూల్యత గలదు అప్పుడు చెప్పవలసినదేమి? సర్వదా శుభదాయకమే 'అబీష్ట సిద్ధిరస్తు'

సింహరాశి


(మఘ, పుబ్బ), ఉత్తర 1పా లు, (జూలై 23-ఆగస్టు 23) తా)

పై రాశి యందు ఆ తారీకులందు జననమైన వారు, సింహరాశికి చెందిన వారు సింహ పరాక్రమం అంతో యింతో వారికి లేకపోదు. గట్టిగా మాట్లాడే స్వభావం. ప్రతాప వంతులు, స్త్రీలు, అంతే పట్టిన పట్టును గుహ వెలుపలి సింహం వలె సాధిస్తారు రాశియందున్న కేతువు, కర్కాటక రాశిని చేరిన 'కేతు గ్రహం' ఆరోగ్య ఐశ్వర్య, వృత్తి, ఉద్యోగములందు కొంత బాధిస్తాడు అయితేనేం? పంచమ 'శని' దశమ, ఏకాదశములందున్న గురుడు లాబ ప్రదాయకులు, రాహువు కుంభ, మకర రాశులందు ఉపకారియే అంటే జనవరి 14 తా మొదలు ఈ రాశి వారు మబ్బు వదలిన రవి బింబ సదృశులవుతారు మొదటి ఆరు నెలలు, 'జూన్' వరకు తమ పనులందు, వృత్తియందు వెనుకు ముందులు వచ్చినా, జూలై నుండి వ్యాపారం గాని, వ్యవహారాలుగాని, దనలబ్ధికిగాని ఎలాంటి లోటు రాదు అనాడు గ్రహిస్తారు వత్సరాంతం వరకు 'సింహరాశి' వికాసవంతమయినదని, సంవత్సరాంతాన చక్కని పంట పండుటకు ఆస్కారం ఆరోగ్య వృద్ధి, ఉన్నత చదువులకు, ఖండ ఖండాంతరాలకు, విద్యా నిమిత్తమో, ఉద్యోగ నిమిత్తమో వెళ్లే వారికి సదవకాశాలుంటాయి ఆదాయమందు వృద్ధి, కార్య రంగాన దీక్ష, నూతన వ్యాపారారంభానికి కొందరకు అవకాశం ఏర్పడుట గ్రహఫలం చలన చిత్ర రంగాన ముఖ్య పాత్ర ధారులగు స్త్రీ పురుషాదులకు చక్కని అవకాశాలు, అంటే పూర్వం లభ్యమయినవి గావు, విదేశ ప్రయాణానికి దోహదమవుతాయి డిశంబరు నెలాఖరున కొందరు కనీసం అనుకూలమైన మరొక గృహానికి చేరుకొంటారు ఉద్యోగ ప్రయత్నాలందు సతమతమవుతున్న మహిళలకు చక్కని ఉద్యోగం లభ్యమగుటయు 1989, డిశంబరులో చెప్పవచ్చు ఏమయినా 'కృషితో నాస్తి దుర్భిక్షమ్' గదా'ఆగస్టు' 23లోగా జన్మించిన వారికి యింత మేలు, అంత మేలు అని చెప్పనవసరం లేదు అపూర్వ వస్తు సేకరణకు ఆస్కారమైన సంవత్సరం 1989గా గ్రహించాలి ఎందుకైనా మంచిదే ఫలాశ పుష్ప సంకాశుని, కేతు గ్రహానికి పూజా పురస్కారాల వలన మేలుంటుంది. గ్రహించాలి 'ఇష్ట కార్య సిద్ధిరస్తు'

కన్యారాశి

(ఉత్తర 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా (ఆగస్టు 24-సెప్టెంబరు 24))

తారీకులందు, పైన ఉదహరించిన నక్షత్రము లందు జన్మించిన వారు 'కన్యారాశి' జాతకులే మృదువుగా సంచరించడం, బుధ గ్రహానుకూలతతో బుద్ధి వికాసం, సంఘంలో మంచి పేరు తెచ్చుకొనుటకు, సంస్కారవంతులతో తిరుగుటకు అవకాశం గల వారుగా నుందురు. రాశి నుండి 4వ యింట 'శని', అర్ధాష్టమ శనిగా సుఖ శాంతులకు, ఆనందానికి లోపం కలిగించనున్నాడు



సంవత్సరమంతా అపుడపుడు ఆయన చర్య కని పెస్తూనే ఉంటుంది అందుకే 'నీ లాంజన సమాబాసుని, రవి పుత్రుని, యమాగ్రజుని' ఆరాధించక, తప్పదు గ్రహారాదన సర్వాపాపహరం రాహు కేతువుల వలన ఎలాంటి యిబ్బంది జరుగదు భాగ్యరాజ్యా లందు సంచరించు 'గురుడు' వ్యాపార మందు, ఉద్యోగమందు, నూతన వృత్తి చేపట్టుటకు, జాయింటు వ్యాపారంలో లాబం గడించుటకు, అమూల్య వస్తు వాహన సేకరణకు అనుకూలుడు శుభ దినాలు సమీపించాయని గ్రహింపగులుగుతారు దూర బారాల నుండి బంధువులో మిత్రులో యింట రానున్నారు గ్రహించండి సెప్టెంబరు, అక్టోబరులందు నూతన వ్యాపారంగాని, ఉద్యోగ రీత్యా మేలు జరుగుటకు అవకాశమున్నది నవంబరు 14 తా నుండి డిశంబరు వరకు, వాహన సేకరణకు అవకాశమున్నది కన్యా రాశి జాతకులకు 1989లో లబ్యమయ్యే అవకాశాలు అపూర్వంగా ఉంటాయని, మిత్ర రంగాన సదవకాశాలు లభ్యం కాగలవని గ్రహించగలరు సబా రంగాన, పత్రికా రంగాన సదవకాశాలు లబించగలవు పంపిణీదారులకు, గాయకులకు, రచనా ప్రావీణ్యులకు, చక్కని అవకాశాలు లబ్యం కాగలవు పత్రికా రంగాన నూతనావకాశాలు లబ్యం కాగలవని గ్రహించగలరు కొర్టు వ్యవహారాలు వ్యాపార రీత్యా వ్యవహారాలుంటె సమగ్రంగా పరిష్కరింపబడగలవు గ్రహించండి 1989 శుబదాయకమగు గాక

తులారాశి

(చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా, (సెప్టెంబరు 24– అక్టోబరు 21)

పై నక్షత్రములందు, తారీకులందు జన్మించిన వారు తులారాశి జాతకులు పండ్రెండు రాశులందు గ్రహానుకూల్యత విశేషంగా గల, రాజయోగం లాంటి యోగములు గలది తులారాశి శుక్రుడు అదిపతి జాతకుల అంగ సౌష్ఠవాదులు, ఆహార విహారాదులు, యోగ్యత శుక్రగ్రహ సమన్వితములే బహు సౌందర్యవంతులు

1989 సం సకల సౌభాగ్యయుతం 'తులారాశి' వారికని ఒక్క తృతీయ రాశియందు, ధనుస్సు నందు స్థితుడైన "శని సంవత్సరమంతా యోగదాయకుడు శని తృతీయ, షష్ఠ, ఏకాదశము లందు 'శని" సంచారం సర్వానిష్టదాయకం ఉద్యోగం లేనివారికి అనుకూలదాయకము గురు సంచారం, జనవరి 14 తా నుండి నాల్గు మాసములు బాధాకరంగా ఉన్నా తక్కిన ఎనిమిది మాసాలు బహు లాభప్రదాయకాలు, గృహ నిర్మాణ కార్యక్రమం, చిత్ర రంగానుకూలతకు ఆస్కారం. నాట్య నాటక ప్రావీణ్యత గల వారికి, ఆట పాటల్లో ప్రావీణ్యమున్న వారికి జూన్ నుండి డిశంబరు వరకు చక్కని అవకాశా లుంటాయి అపూర్వ వస్తు సేకరణకు ఆస్కార మున్నది దూర ప్రాంతాలకు వెళ్లగల శక్తి యుక్తులు కొందరకు చెప్పనవును సంవత్సరంలో కొంతకాలం ఒకానొక వ్యవహారాన ఆశాభంగం కలిగిన యిబ్బంది రాదు తారుమారయిన పరిస్థితులు, వ్యాపార వ్యవహార రంగాలందున్నా, నవంబరు, డిశంబరు నెలలందు అనుకూలం చలన చిత్ర రంగావకాశాలు లభ్యం కాగలవు గట్టి ప్రయత్నంతో ఒకానొక వ్యాపార వ్యవహారం సానుకూలం కాగలదు ఉద్యోగాబివృద్ధిలో చేసే యత్నాలు సానుకూల మవుతాయి ఉత్సాహం ఉరకలు తొక్కే సమయం వివాహ నిశ్చయానికి కొందరకు చక్కని అవకాశాలు లబ్యం కాగలవు రచయితలకు, గాయకులకు, పాత్రికేయులకు, చక్కని అవకాశా లుంటాయి ప్రతి శుక్రవారం మేలు జరుగునని చెప్పవచ్చు స్వగృహానుకూలతకు ఈ రాశి జాతకులకు ఆస్కార మున్నది 1989 సం తులారాశి జాతకులకు సర్వ శుబదాయకం

వృశ్చికరాశి

(విశాఖ 4వ పా, అనూరాద, జ్యేష్ఠ 4వ పా లు (అక్టోబరు 23– నవంబరు 21 తా)

పై నక్షత్రము లందు, తారీకులందు జన్మించిన వారు వృశ్చికరాశి జాతకులు ప్రజ్ఞావంతులు, బహు చాకచక్యం గలవారు 1989లో సర్వ విధానుకూలా లుంటాయి మధ్య వయస్కులకు రాశికి ద్వితీయ శని ధనాదాయకుడు వృద్ధులకు ఆరోగ్య భంగం ఆ చర్య జనవరి 14 తా నుండే కనబడుతుంది. ధరణీ గర్భసంభూతుని' అంగారకుని ధ్యానించి మేలు పొందాలి ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలు గురుగ్రహాశీర్వులంతో, వ్యాపార విజయం, వ్యవహార జయం, నూతన వస్తు సేకరణకు అవకాశా లుంటాయి 'మే" నెలయందు చాలమంది యింట శుభకార్య నిర్వహణకు ఆస్కార మున్నది రాజకీయ వాదులకు చక్కని అవకాశ మున్నది తెలివి తేటలు రాణిస్తాయి ఉత్తముల స్నేహం లభ్యమవుతుంది సభా గౌరవం చేకూరుతుంది స్త్రీలకు చలన చిత్రరంగాన చక్కని అవకాశాలు లభ్యమవుతాయి విద్యావంతులకు, వయసు మీరని వారికి ప్రభుత్వ రంగాన ఉద్యోగావకాశా లుంటాయి ఎందరకో వ్యాపార నిమిత్తమో, ఉద్యోగ నిమిత్తమో, విదేశీ ప్రయాణం "రాహు, కేతు గ్రహానుకూల్యత వలన సంభవం అంగారకుని అనుకూలత వలన జూన్ మాసాన్నుండి అక్టోబరు వరకు సర్వ రంగాలలో అనుకూలత, అప్రయత్న ధనలబ్ధి నవంబరు 14 తా నుండి లాటరీ స్పెక్యులేషన్ అవకాశాలు ఏర్పడ నున్నవి రచయితలకు, గాయకులకు, నాట్య నాటక కోవిదులకు, దర్శక వర్గానికి, నేపథ్య గాయకులకు చక్కని అవకాశా లుంటాయి డిశంబరు ఆఖరున చాల మందికి నూతన గృహ నిర్మాణమునకు ఆస్కారం కొందరకు సంవత్సరాంతాన తోటలు దొడ్ల వలన లాబ మున్నది ఈ రాశి వ్యవసాయదారులకు పాడి పంటలకు సదవకాశాలు, ధనలబ్ధి ఎంతో కాలంగా రానట్టి, తటపటాయించే ఇంక్రిమెంటు రానున్నది మొత్తానికి సర్వవిధాలా అనుకూలదాయక వత్సరం 1989 శుభ వ్యయం కూడా చేయవలసి రావచ్చు గౌరవ ప్రాప్తిరస్తు

ధనుర్రాశి

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పా, (నవంబరు 23- డిశంబరు 21)

పైన ఉదహరించిన నక్షత్రాలందు తారీకులందు జన్మించిన వారు 'ధనుస్సు' జాతకులు గురుడు రాజ్యాధిపతి, బృహస్పతిని మించిన గ్రహమే లేదు పరిపూర్ణ శుభుడు, స్ఫురద్రూపులు సత్యసంధులు

రాశియందు, గగనాన బృహస్పతికి స్థితి. 6, 7 రాశులందు, (ధనుస్సు నుండి) గురుని స్థితి. రాహుకేతు గ్రహాలు అనుకూలరు. ఏ రంగాన ప్రవర్తించు వారికైనా, విద్యాయోగ్యత గల వారికి, ఉన్నతోద్యోగులకు, విశ్వ విద్యాలయాధికారులకు. సర్వ విధములైన అనుకూలతలుంటాయి. 'ప్రమోషన్' చెప్పవచ్చు కొందరకు నూతనోద్యోగం సిద్ధం. చిత్ర రంగాన, పత్రికా వ్యాసంగాన ప్రాకులాడు వారికి, జనవరి 14 తా నుండి 6 నెలల పర్యంతం అనుకూలం, ఫిబ్రవరి, మార్చి నెలలందు ధన సంబందంగా యిబ్బందులు రావచ్చు. అప్పులు తీసికొన్న వారు యివ్వకపోవచ్చు. 'కోర్టు' వ్యవహారాలు మీకు అనుకూలం కావచ్చు. మే, జూన్, జులై నెలలందు పత్రికా రంగాన సతమతమయ్యే వారికి అనుకూలతలుండావచ్చు. కొందరు, ఆగస్టు, సెప్టెంబరు నెలలందు దూర ప్రయాణాలకు ఉద్రిక్తులవుతారు న్యాయ శాస్త్ర కోవిదులకు చక్కని అవకాశాలుంటాయి ఆదాయమున్నది. నవంబరు 14 తా నుండి దాదాపు 'డిశంబరు' అంతము వరకు 'శని' కూడ అనుకూలుడై గృహ నిర్మాణావకాశాలతో, గృహం నిత్య కల్యాణ వైభవంగా ఉండును మొత్తమునకు ఉత్తరార్థం సంవత్సరమున శుభదాయకం. మొదటి మూడు నెలలందు, ఆరోగ్యం చూచుకోవాలి. ఆహార విహారాలందు జాగ్రత్త పడాలి ఆరోగ్యమే మహాభాగ్యం గదా! 'ఆరోగ్య మస్తు'

మకరరాశి

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా, (డిశంబరు 22- జనవరి 21 తా)

పై నక్షత్ర, తారీకు జాతకులు 'మకర రాశి' యందు జన్మించిన వారు, మహా పట్టుదలగలవారు, శని ప్రభావితులు, ఆరోగ్యంగల వారు, ఐశ్వర్యవంతులు రాజకీయాలందు ప్రవేశం గల వారికి 'శని' వ్యయరాశి ప్రభావాన, గురుని 5, 6 రాశుల స్థితి వలన చక్కని అవకాశాలు. ఎన్నికలుండినా గెలవగలరు. మంత్రి పదవి లభ్యం కాగలదు. రాజకీయాలందు యింతటి వాడు లేడను పించుకోలరు విద్యావేత్తలయినచో, ప్రసిద్ధమైన ఉద్యోగులు కాగలరు జనవరి మొదటి వారాన్నుండి, ఫిబ్రవరి, మార్చి నెలలందు చేసిన ఉద్యోగ యత్నాలు ఫలవంతమవుతాయి. పత్రికా విలేఖరులకు, అధిపతులకు, గాయకులకు, వాద్య ప్రవీణులకు అనుకూలమైన సమయం 1989 ఆట. పాటల్లో ప్రావీణ్యమున్న వారికి మేలు. ప్రపంచ విఖ్యాతులయిన ఆటగాండ్రకు సర్వానుకూలం. ఉత్తముల స్నేహము లభ్యమవుతుంది. చిత్ర రంగాన గతంలో, యిబ్బందులకు గురి అయిన వారికి, పంపిణీదారులకు సర్వానుకూల సమయం. మీ యింట శుభ కార్యప్రస్తావనలుంటాయి. ఆరోగ్యమందు వృద్ధి కనిపిస్తుంది. జూన్ 14 తా. మొదలు సెప్టెంబరు 15 వరకు వ్యాపార రంగాన

1989లో మీ 'రాశి' లాభ నష్టాలు!


సతమతమయ్యే వారికి అనుకూలం నూతన వ్యాపారాన ప్రసిద్ధి ఏర్పడుతుంది సభా గౌరవం కొందరకు, పత్రికా గౌరవం కొందరకు లభ్యమవుతుంది నవంబరు, డిశంబరు నెలలు పంపిణీదారులకు, పాత్రికేయులకు, పాశ్చాత్య దేశాలందు నివసించు ఆంధ్రులకు, వైద్య వృత్తియందున్న వారికి, యింజనీర్లకు ఉత్తమావకాశాలు లభించుట నిశ్చయం ఏమైనా, నీలాంజన సమాభాసుని, రవి పుత్రుని 'శనిగ్రహాన్ని' ఆరాధించి 1989 న అనితరలాభాన్ని వ్యాపారాన పొందండి. 'సజ్జన సాంగత్య సిద్ధిరస్తు'

కుంభరాశి

(ధనిష్ఠ 3, 4 పా, శతభిష, పూర్వాభాద్ర 1, 2 తా, (జనవరి 22 ఫిబ్రవరి 20 తా)

కుంభరాశి యందు జన్మించిన వారి '1988 డిశంబరు నుండి '89 డిశంబరు' వరకు దివ్యమైన దినాలు. అన్నీ పండుగదినాలే. ఆనందదాయకం. సర్వాభీష్ట దాయకం. శనిగ్రహ ప్రభావితులు బహుపట్టుదల గలవారు. ఎత్తిన ప్రతి ఎత్తు లాభదాయకం. క్రొత్త వ్యాపారం అయినా లాభదాయకం.'**జాయింటు**' వ్యాపారమయినా **అనుకూలం. ఉద్యోగించువారికి,** యితరదేశాలందున్న **తెలుగు** వారికి, వైద్యవృత్తి యందున్న వారికి, యింజనియర్లకు, అభ్రకం, రాళ్ళు మొదలగు గనులందు పరిభ్రమించు వారికి జనవరి 21 తా నుండి ఫిబ్రవరి, మార్చి, ఏప్రెల్, మే, జూన్ 15వ తా. వరకు చక్కని అవకాశాలు, వ్యాపారం, ఆదాయం కలిసి రాగలదు. శుభదాయక వత్సరం. విదేశీ వ్యాపారం చేపట్టిన వారికి, రచయితలకు, పత్రికారంగానుభవం గలవారికి జూలై 17 తా నుండి నవంబరు 16 తా. వరకు సర్వ విధాలా అనుకూలం.

చిత్రరంగాన సదవకాశాలు స్త్రీ పురుషులకు లభ్యం కాగలవు. తెనుగు చిత్రాలలో నిర్మాణ చాకచక్యం చూపిన వారికి 'హిందీ – కన్నడ' రంగాలకు కూడ చిత్ర నిర్మాణమునకు ప్రాకులాడు వారికి సదవకాశాలుంటాయి. రాజకీయ వాదులు, ఈ



రాశి జాతకులయినచో నూతనావకాశాలు, ఎన్నికలందు లభ్యం కాగలవు. అట్టి అవకాశాలు 89 సం లో బహుళంగా కన్పిస్తున్నాయి ఆంధ్ర దేశాన అనేక మార్పులు రానున్నవి ఈ రాశివారు గ్రహించగలవు. 'డిశంబరు' నెలలో యింట శుభకార్య ప్రస్తావనలు, కొందరకు విదేశ గమనావకాశాలు నిశ్చయంగా గలవని గ్రహించాలి గ్రహస్థితి అనుకూలమైన 'గవ్వ వజ్రమగును, కానిచో వజ్రం గవ్వగా మారుట నిశ్చయం 'శని, గురు, రాహు, కేతు' గ్రహానుకూల్యత గల వత్సరం 1989 సంవత్సరం

'కార్యాచరణ సిద్ధిరస్తు'

మీనరాశి

పూర్వా భాద్ర 4పా, ఉత్తరా భాద్ర, రేవతి, (ఫిబ్రవరి 23– మార్చి 20తా)


మీనరాశి జాతకులకు, 1989 సం. సర్వశుభదాయకం గ్రహసంపద ఉత్తమంగా గల సంవత్సరం. బుద్ధికి బృహస్పతి ప్రభావితులు, ఆరోగ్య వంతులు, ఐశ్వర్య వంతులు, ఉత్సాహ వంతులు, ఉద్యోగరీత్యా ఉత్తమ స్థాయి నందగలవారు. శుభకార్యాలో చనా తత్పరులు

సంవత్సరమంతా శుభదాయకమే గురుని తృతీయ, చతుర్థస్థితి, రాహుగ్రహ వ్యయ, ఏకాదశ స్థితి, శనిగ్రహభాకేంద్ర, స్థితి సర్వవిధాలా సర్వరంగాల వారికి మార్చి 17వ తా నుండి అనుకూలం అభీష్టసిద్ధి, వృత్తియందు అనుకూలం, నూతనోద్యోగ ప్రాప్తి, సుఖశాంతులు, ధనలబ్ధి

జనవరి 14 తా. నుండి మార్చి 16 వరకు వయసు మళ్ళిన వారు శ్రద్ధగైకొనాలి. ఆహార విహారాదులందు జాగ్రత్త పడాలి. ఎవరు మనవారో, ఎవరు పరాయి వారో గ్రహించి మెలగాలి ఉన్నత పదవులు అలంకరించిన వారి వలన, దేశవిదేశాలందున్న మిత్రుల వలన 'ఏప్రెల్' నుండి 'డిశంబరు' వరకు చాల మందికి, చక్కని అవకాశాలు లభ్యం కాగలవు రాశి జాతకులు, సమర్థులు రాజకీయరంగాన దూకవచ్చు! ఎలాంటి ప్రయత్నాలయినా చేయవచ్చు. పాత్రికేయులకు, పత్రికా రంగ ఒపసిద్ధులు ఒక చోటి నుండి మరొక చోటికి దుముకుటకు, ఆర్థికంగా మేలు పొందుటకు ఆస్కారమున్నది, గ్రహించి తెలివి తేటలు ఉపయోగించి మేలు పొందండి. శుభదాయకమైన వత్సరం. ఇంట శుభం జరుగవచ్చు. ఏమయినా పరాయి సంబంధాలకే మొగ్గు చూపగల సంవత్సరం. చిత్ర రంగాన అనుకూలత గలవారు 'ప్రయత్నించిరా?' సర్వశుభదాయకం. చిత్రనిర్మాణానికి యత్నించిరా? అఖండ ద్రవ్యప్రాప్తి, ఒక నూరేమి? అనేక దినాలు ఆ చిత్రం వీరవిహారం చేస్తుంది. చివరకు ఒక్కమాట, చతుర్థ స్థితిగల 'గురుడు' చేయలేని అనుకూలత లేదు, 'శని' సకలరంగాల కృషి చేసే వారిని ఆశీర్వదించగలడు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

హ హ్హ హ్హో!!



హ హ్హ హ్హో!!

గెలవండి రు. 3200 లు!

హాస్య నవలికల పోటీ!

– వర్తమాన సంఘం మీద కలం దూసి వ్యంగ్య రచనలు చేసే వారికి, రాజకీయ అవగాహన– సామాజిక స్పృహ వున్న చతుర కలం జీవులకి యిదే సవాల్!

– 40, 45 పేజీలు– పేజీకి 20 నుంచి 25 పంక్తులకు మించకుండా ఒక హాస్య చతుర సామాజిక నవలికను రాసి పోటీకి పంపండి! (వెకిలి రచనలు వద్దు సుమా!) మంచి యితివృత్తం ఎన్నుకోండి!

మొదటి బహుమతి	రు. 1500.00
రెండో బహుమతి	రు. 1000.00
మూడో బహుమతి	రు. 700.00

షరా మామూలే :

★ కాపీ కొట్టకూడదు– ప్రచురణ ప్రసారం అయిన వాటిని పంపకూడదు. సంపాదకుని నిర్ణయానికి. కట్టుబడి వుండాలి!

★ నిడివి ఎక్కువైనా చిక్కే.... తక్కువైనా యిబ్బందే...

★ రచయిత్రులు, రచయితలు అంతా పాల్గొనాలి! హామీ పత్రం జత చేయాలి. లావాదేవీలు వస్తే బాధ్యత వహించాలి!

★ రచనలు తిరస్కరింపబడితే త్రిప్పి పంపబడాలని కోరుకునేవారు– తగినన్ని తపాలా బిళ్ళలు అంటించిన– సొంత చిరునామాగల (చాలినంత) కవరుని పంపించాలి! లేదా ఆ వ్రాత ప్రతులు మరి దొరకవ్!

పోటీకి పంపే కథలని "సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003" అనే చిరునామాకి పంపాలి.

–సం.

గడువు తేదీ ఫిబ్రవరి 27, 1989 దాకా!



(గత సంచిక తరువాయి)

అనుకున్న ఆదివారం రానే వచ్చింది చూడామణి వచ్చేసరికి తన పెళ్ళిఫోటోలుగాని, ఆల్బమ్‌గాని, సూట్లుగాని, తన భర్తకు సంబంధించిన అన్ని వస్తువులు తీసి బీరువాలో పెట్టి లాక్‌చేసింది సులోచన

చూడామణి సిటీబస్సు ఎక్కి సులోచన ఇచ్చిన ఎడ్రసు చేత బట్టుకుని నడుచుకుంటూ వచ్చింది. .ఇంటి నెంబరు సరిచూసుకుని గుమ్మంలోకి అడుగు పెట్టగానే సులోచన ఎదురుగావచ్చింది పిల్లలిద్దరూ కూడా 'ఆంటీ! ఆంటీ!' అంటూ పరుగున వచ్చి చూడామణిని చుట్టేసారు

చూడామణి బాస్కెట్ నిండుగా బిస్కట్లు, యాపిల్సు వెంట తెచ్చింది

ఇవేమిటి. ఇన్ని పట్టుకొచ్చావు?'

'ఉండనివ్వు అక్కా పిల్లలు వున్న ఇల్లు. ఇవి చెల్లవా ఏమిటి?"

ముందు గదిలో మాటలు వినబడగానే లోపల నుంచి సులోచన అత్తగారు బయట కొచ్చింది

ఎవరే అమ్మాయి ఆ వచ్చింది?" అని ఆరాతీసింది.

నా స్నేహితురాలు మణి అని చెప్పుతానే ఆవిడ క్రిందటి ఆదివారం వీళ్ళ యింటికే వెళ్ళింది" చెప్పింది సులోచన

'మీ అత్తగారనుకుంటాను అంది చూడామణి.

అవును అంది

చూడామణి వంగి ఆమె పాదాలకు నమస్కరించింది. ఆమె చూడామణిని లేవనెత్తి 'నాకెందుకే పిల్లా నమస్కారాలు పెడుతున్నావ్?" అంది

పెద్దవారు నాకు తల్లి లాంటివారు" అంది చూడామణి

'నేను నీకు అక్కయ్య నయితే ఆమె నీకు తల్లి ఎలా అవుతుంది? అత్తయ్య అవుతుంది" సవరించింది సులోచన.

ఏదైతేనేం అభిమానంతో పిలిస్తే ఎలా పిలిచినా ఒక్కటే

"మీరు నన్ను దీవించలేదు' చూడామణి గుర్తుచేసింది

లక్ష్మీదేవిలాగ, అపర రతీదేవిలాగ వున్నావు. రెండు అంశలు నీలో వుట్టిపడుతున్నాయి. పిల్లా పాపలతో పది కాలాలపాటు దీర్ఘ సుమంగళిగా వర్థిల్లు' ఆవిడ నిండు మనసుతో దీవించింది.

సులోచన తనలో తాను నవ్వుకుంది ఆమె దీవెనలోని 'పిల్లా పాపలుతో' అన్న పదంలో వున్న దీవెన ఫలించదని ఎందుకంటే ఇద్దరు బిడ్డలు పుట్టగానే కిషోర్ వేసక్టమీ ఆపరేషన్ చేయించుకున్నాడు.

మా కోడలు సింహాచలం నుంచి వచ్చినప్పటి నుంచి నీ కబుర్లు చెపుతోంది. మీ ఆయన ఏం చేస్తూంటాడు?' ఆవిడ ప్రశ్న. ఆ ప్రశ్నకు చూడామణి బదులివ్వబోయేంతలో "అత్తగారూ మీరు రెస్టు తీసుకోండి మణికి మన ఇల్లు వాకిట్లో పూల చెట్లు చూపిస్తాను" అంటూ సులోచన చూడామణిని చేయి పట్టుకు వాకిట్లోకి తీసుకెళ్ళిపోయింది.

'ఏమిటి పాపం. పెద్దావిడ ఏదో మాట్లాడాలనుకుంటుంటే లాక్కొని వచ్చేసావు" అని కోప్పడింది చూడామణి.

"ఆవిడ పట్టుకుంటే వదలదు. బోర్.... తన చిన్ననాటి గాథలన్నీ కూర్చోబెట్టుకుని వెళ్ళబోస్తుంది "

"నాకు పెద్దవాళ్ళంటే చాల గౌరవం?"

అక్కడకు నాకు లేదనా నీ ఉద్దేశ్యం? వెళ్ళే ముందు కావలిస్తే నాలుగు గంటలు వోపికగా కూర్చుని విందువుగానిలే తల్లీ' అంది

వాకిట్లో విరబూసిన చామంతులు, గులాబీలు, సన్నజాజులు చూసి మురిసిపోయింది చూడామణి 'నీది మంచి టేస్టు మీ ఇల్లు చూస్తుంటే నందనవనం ఇలాగే వుండేదేమో అనిపిస్తున్నది" అంది చూడామణి.

"నీకు పువ్వు లంటే చాల ఇష్టం లాగుంది?"

'అవును నాకు పువ్వు లంటే అందులో గులాబీలన్నా, చామంతులన్నా తగని పిచ్చి ఎక్కడ కనిపించినా వెల ఎంతని ఆలోచించకుండా కొని తీరతాను "

"నాకూ అంతే పిచ్చి మనిద్దరిదీ ఒకే టేస్టులా వుంది." అంది సులోచన

చూడామణి "తెలుస్తూనే వుంది" అంది

సులోచన అంతరంగంలో తనలో తానే నవ్వుకుంది 'ఓ పిచ్చిపిల్లా! నీకు తెలియని చాలా విషయాల్లో మనిద్దరి టేస్టూ ఒకటే అందుకే మన బ్రతుకులు ఇలా తగలబడ్డాయి' అనుకుంటూ.

"ఏమిటీ నీలో నువ్వే నవ్వుకుంటున్నావ్?"

"ఇద్దరి టేస్టూ ఒకటిగా వున్నందువల్లే, ఇంత తక్కువ వ్యవధిలో ఆత్మీయులమైపోయాం అది గుర్తుకొచ్చి నవ్వుకుంటున్నాను" అంది సులోచన.

"ఆత్మీయులం కాదు. అక్కా చెల్లెళ్ళం" సవరించింది చూడామణి.

ఇద్దరూ గలగలా నవ్వుకున్నారు

వాళ్ళ సంభాషణలతోను చతురోక్తులతోను కాలమే తెలియలేదు. సాయంకాలం అయిదు కావస్తున్నట్లుగా సంధ్య చీకట్లు అలుముకుంటున్నాయి.

"సులోచనా ఇక నేను వెళతాను" అంది.

పద అత్తయ్యగారితో చెప్పి వెళుదువుగాని" అంది సులోచన

వెళ్ళేముందు ఆమెకు మళ్ళీ నమస్కరించింది. "నీ ముఖం చూస్తుంటే ముచ్చటేస్తుందే అమ్మాయి నాకు మరొక కొడుకు వుంటే నిన్ను పైకి వెళ్ళనిచ్చేదాన్ని కాదు నా కొడుక్కే ఇచ్చి కోడల్ని చేసుకునేదాన్ని నీ బుగ్గ చిదిమి దీపం పెట్టుకో వచ్చు" ఆమె అంది.

వాళ్ళు మనవాళ్ళు కాదు" సులోచన అంది

ఏదైతేనేం. ఇంత అందమూ సంస్కారమూ వున్న పిల్లని ఎవరూ వదులుకోరు" అంది

ఆమె మాటలకు చూడామణి కంటే సులోచనకు ఆశ్చర్యం కలిగించింది. ఇలాంటి అభ్యుదయ భావాలుగల తల్లిని కిషోర్ ఎలా చిత్రించి చెప్పాడు. స్వార్థంముందు కన్న తల్లి కూడా నిలవలేదనటానికి ఇది ఒక చక్కని ఉదాహరణ.

"మణీ! అప్పుడప్పుడూ వస్తూవుంటావుగా?" అంది సులోచన.

జరిగిన కథ- 8: చూడామణికి విశాఖపట్నానికి ట్రాన్స్‌ఫర్ అవుతుంది. కిషోర్ చూడామణిని రహస్యంగా పెళ్ళి చేసుకుంటాడు. సులోచనకు చూడామణి అనుకోకుండా పరిచయమవుతుంది. సులోచన, చూడామణి ఆత్మీయుల్లా కలిసిపోతారు. చూడామణిని కిషోర్ మోసగించాడని సులోచనకు అర్థమవుతుంది.

"నిన్ను మరిచిపోతానా అక్కా?" అంది

మణి ఒక్క నిమిషం ఆగు అంటూ లోనికివెళ్ళి కుంకుమ బరిణ, ఒక చీర, జాకెట్‌పీసుతో బయటకు వచ్చింది చూడామణికి బొట్టుపెట్టి చిలక ఆకుపచ్చ రంగు పట్టుచీర, అదే రంగు మేచింగ్ జాకెట్‌పీస్ చేతిలో పెట్టింది

ఇదేమిటి?" ఆశ్చర్యంతో అడిగింది చూడామణి

'చెల్లెలివి మొదటిసారిగా నా గడప తొక్కావు నిన్ను వట్టిచేతులతో పంపకూడదు" అంది సులోచన

"చూసావా? నే నెంత మొద్దునో నా ఇంటికొచ్చినప్పుడు నీ కేమీ ఇవ్వలేకపోయాను ఈ ఫార్మాలిటీసు నాకు తెలియవు' అంది బాధపడుతూ

బాధపడకే పిచ్చిపిల్లా! మళ్ళీ మీ ఇంటికి రానా ఏమిటి? అప్పుడు బదులు తీర్చుకుందువుగాని" అంది ఓదార్చుతున్నట్టు

చూడామణి ఎక్కిన ఆటో కదిలింది

* * *

చూడామణికి ఆ రోజు ఎక్కువగా పనిలేదు బ్రాంచ్ మేనేజర్ కిషోర్ ఊళ్ళో లేకపోటమే అందుకు కారణం కిషోర్ అంతకు ముందు రోజే కంపెనీ పనిమీద సింగపూర్ వెళ్ళాడు తాము ఇద్దరూ భార్యా భర్తలైనా ఆఫీసులో ఎవరికి ఎవరో అన్నట్టుగా ప్రవర్తిస్తారు ఆఫీసులో ఆఫీసు విషయాలు తప్పించి వేరే ప్రసక్తి వారిద్దరి మధ్య చోటు చేసుకోదు

ఆ రోజు సింగపూర్ ప్రయాణం "మేడమ్'మిమ్మల్ని బ్రాంచ్ మేనేజర్ పిలుస్తున్నారు" అన్న పిలుపువిని షార్ట్‌హేండ్ నోట్‌బుక్కు తీసుకుని లోనికి వెళ్ళింది అతను పాసుపోర్టు, ఇండియన్ ఎయిర్‌లైన్స్ టికెట్ తీసి బ్రీఫ్‌కేసులో సర్దుకుంటున్నాడు తను మౌనంగా నిలబడి అతని ముఖంలోకి చూస్తోంది "నో మోర్ డిక్టేషన్సు మరి పది రోజులవరకూ కంట్రీలో వుండను తమవద్ద శలవు తీసుకుందామని" అన్నాడు చాంబర్‌లో కిషోర్ తను తప్ప మరెవరూ లేరు

"క్షేమంగా వెళ్ళిరండి

"అంతేనా? మరేమీ ప్రజంటేషన్సు ఏమీలేవా?

నా దగ్గర మీ కివ్వదగ్గ ప్రజంటేషన్సు ఏమున్నాయ్?

"ఏమీలేవా? ఆలోచించుకోండి మేడమ్!

'ఉహూ ! ఏమీలేవు'

కిషోర్ హఠాత్తుగా తన బుగ్గల మీద ముద్దు పెట్టుకున్నాడు అనుకోని ఈ పరిణామానికి ఆమె తుళ్ళిపడింది

'ఇదివాలు పది రోజులవరకూ గుర్తుండే ప్రజంటేషన్

తను బుగ్గలు తుడుచుకుంది అతను గది తలుపులు తెరుచుకుని బ్రీఫ్‌కేస్ చేతో పట్టుకుని వెళ్ళిపోయాడు

చూడామణి ఆలోచనలను చేధిస్తూ ఆఫీసు మెయిన్‌హాల్లో ఏదో కలవరం చెలరేగింది స్టాఫ్ అంతా మేనేజర్ ఆనందరావు చుట్టూచేరి ఏదో ఆందోళనగా మాట్లాడుకుంటున్నారు చూడామణి సాధారణంగా తన గది దాటి బయటకు రాదు ఎవరితోను అంతగా మాట్లాడదు ఆమె చూస్తూవుండగానే అంతా గుంపుగా మెట్లుదిగి వెళుతున్నారు చూడామణి తన గదిలోంచి బయటకువచ్చి మేనేజరు ఆనందరావు దగ్గరకు వెళ్ళింది ఆయన హడావిడిగా సీటు సర్దుకుంటున్నాడు

"ఏమైంది ఆనందరావుగారూ అంతా ఆందోళనగా వున్నారు?

మీకు తెలియదా? మన బ్రాంచ్ మేనేజర్ కిషోర్‌గారి భార్యకు చాల సీరియస్‌గా వుందట ఆవిడను అమెరికన్ హాస్పిటల్లో ఎడ్మిట్‌చేసారట సమయానికి కిషోర్‌గారు కూడా కంట్రీలో లేరు అంతా అక్కడికి వెళుతున్నాం

ఆయన మాటలు వినగానే చూడామణి నెత్తిన పిడుగుపడినట్టయింది "ఆయనకు ఇదివరకే పెళ్ళయిందా?"

"ఇదివరకే అంటావేమిటి? ఆయనకు పెళ్ళయి అయిదేళ్ళయింది 'సులోచన' అని వాళ్ళు ఇదివరకు అద్దెకుండే ఇంటివారి అమ్మాయినే ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు ఇద్దరు మగపిల్లలు కూడాను" ఆనందరావు చూడామణి పరిస్థితి గమనించలేదు సీటు సర్దుకోవటం పూర్తిచేసి హడావిడిగా వెళ్ళిపోయాడు

చూడామణి కళ్ళు చీకట్లుకమ్మాయి ఒక్కసారిగా గుండె బ్రద్దలయినట్లనిపించింది తన చుట్టూ వున్న ప్రపంచం గాఢాంధకారంలో కొట్టుకుపోతూ గిర్రున తిరుగుతున్నట్లనిపించింది వెంటనే తను వున్న చోట కుప్పలా కూలిపోయింది

అప్పటికి ఆఫీసంతా ఖాళీ అయిపోయింది ఒక్క వాచ్‌మెన్ మాత్రం ఆత్రంగా అటూ యిటూ తిరుగుతున్నాడు కుప్పగా కూలిపోయిన చూడామణిని చూసి గాబరాపడిపోయాడు.



"ఈవిడకు హార్ట్ వీక్‌నెస్ అనుకుంటాను ఇలాంటి వాళ్ళకు ఆందోళనకరమైన వార్తలు చెప్పకూడదు" అనుకుంటూ కూజాలో నీళ్ళుతెచ్చి ముఖంమీద చల్లాడు. అయిదు నిమిషాల తరువాత తేరుకుని లేచి కూర్చుంది అతను గ్లాస్‌లో చల్లని నీళ్ళు అందించాడు చూడామణి మంచినీళ్ళు త్రాగి అక్కడవున్న ఒక సీట్లో కూర్చుని కాస్సేపు విశ్రాంతి తీసుకుంది. వాచ్‌మెన్ ఏబది ఏళ్ళు పైబడ్డ వృద్ధుడు.

'మీరు ఆందోళనపడకండమ్మా! సులోచనమ్మకు బాగైపోతుంది. ఆమె చాల మంచితల్లి. భగవంతుడు అలాంటివాళ్ళకు అన్యాయం చెయ్యడు" వాచ్‌మన్ మాటలతో ఆమె ఈలోకంలోకి వచ్చిపడింది

"ఆవిడను ఎక్కడ ఎడ్మిట్ చేసారు. అమెరికన్ హాస్పిటల్లో కదూ?" అంది

"అవుననుకుంటానమ్మా! ఈ పరిస్థితుల్లో మీ రెండుకమ్మా అక్కడికి. తట్టుకోలేవుతల్లీ!" అన్నాడు.

"లేదు నేను అక్కడికి వెళ్ళి తీరాలి' అంటూ సీట్లోకి వెళ్ళి వానిటీ బాగ్ తీసుకుని ఆఫీసు దాటి బయటకొచ్చింది రోడ్డుమీద ఆటోను ఆపి అందులోకి ఎక్కి కూర్చుని "అమెరికన్ హాస్పటల్‌కు పోనీయ్ అంది

ఆటోలో కూర్చున్న తరువాత పదేపదే వాచ్‌మెన్ మాటలు గుర్తుకొస్తున్నాయి 'ఆమె చాల మంచితల్లి! అలాంటి వాళ్ళకు భగవంతుడు అన్యాయం చేయడు "

'సులోచనా నీ సౌజన్యానికి, సంస్కారానికి, సహనానికి నా జోహార్లు నీ భర్త నీకు అన్యాయం చేసి మరో స్త్రీని పెళ్ళిచేసుకున్నాడన్న నిజం తెలిసికూడా గుండెల్లో అగ్నిపర్వతాలు దాచుకుని పైకి ఎంత సహనాన్ని ప్రదర్శించావు. నీ సంస్కారంతో నన్ను క్షమించి దగ్గరకు తీసుకున్నావు. నీ కాపురం కూలిపోతున్నా నన్ను ఆత్మీయురాలిగా చేసుకున్నావు. అందుకు కారణమైన నన్ను శపించకుండా సౌజన్యంతో అక్కున చేర్చుకుని నన్ను చెల్లీ అని పిలిచేవు నన్ను చెల్లీ అని ఎందుకు పిలిచావో నాకు ఇప్పుడు అర్థమవుతోంది' ఆమెలోని అంతరంగమథనం పూర్తికాకముందే ఆటో హాస్పిటల్ దగ్గర ఆగింది

ఆమె ఆటో దిగుతూనే పరుగులాంటి నడకతో హాస్పటల్లో ప్రవేశించింది ఒక గదిముందు ఆఫీసుస్టాఫ్ అంతా గుంపుగా నిలబడి నెమ్మదిగా తగ్గుస్వరంతో మాట్లాడుకుంటున్నారు ఒక మూలగా నున్న బెంచీమీద సులోచన అత్తగారు కళ్ళు వొత్తుకుంటూ కూర్చుంది ఆవిడను అంటిపెట్టుకుని పిల్లలిద్దరూ బిక్కుబిక్కుమంటూ కూర్చున్నారు. ఎదురుగావున్న బెంచీమీద సులోచన తల్లీ తండ్రి కూర్చుని ఆపరేషన్ థియేటర్‌వంక ఆత్రంగా చూస్తున్నారు

చూడామణిని చూడగానే పిల్లలిద్దరూ 'ఆంటీ' అంటూ చుట్టేసుకున్నారు 'అత్తయ్యగారూ! ఏం జరిగింది?' అని అడిగింది

"ఉదయం నీరసంగా వుందంటూ వెళ్ళి మేడమీద తన గదిలో విశ్రాంతితీసుకుంటానంటూ పైకివెళ్ళింది మెట్లు సగం ఎక్కేసరికి ఫిట్సువచ్చాయి అక్కడే స్పృహతప్పి పడిపోయి మెట్లమీద నుంచి క్రిందికి దొర్లిపోయింది తలకు పెద్ద దెబ్బ తగిలింది నేను చూస్తూవుండగానే ఈఘోరం జరిగిపోయింది" మధ్యమధ్య కళ్ళనీళ్ళు వొత్తుకుంటూ చెప్పింది.

'సులోచనకు ఫిట్సువస్తున్నాయా?"

'ఇదివరకు లేదుతల్లీ! ఒక వారం రోజుల నుంచీ కొద్దికొద్దిగా వస్తున్నాయి '

చూడామణి ముఖం నల్లగా మాడిపోయింది. సులోచన ఈ పరిస్థితికి రావటానికి పరోక్షంగా తనే కారణం ఆమె కాపురంలో నిప్పులుపోసి ఆమెను ఆమె భర్తనుంచి దూరంచేసింది తాను తెలియకచేసినా తప్పుతప్పే అందుకు తను శిక్ష అనుభవించాలి

చూడామణి ఆలోచనల నుంచి తేరుకోకముందే ఆపరేషన్ థియేటర్ తలుపు తెరుచుకుని ఒక డాక్టర్ బయటకొచ్చాడు చూడామణి అతని దగ్గరకు పరుగెత్తుకుంటూ వెళ్ళింది 'డాక్టర్! ప్లీజ్ సులోచన కెలావుందో చెప్పండి" అంది

"ఆవిడ ప్రాణానికేమీ ప్రమాదంలేదు కానీ రక్తం చాలా పోయింది వెంటనే రక్తం ఎక్కించాలి. ఆమె గ్రూపు రక్తం హాస్పటల్లో సిద్ధంగాలేదు "

డాక్టర్ మాటలు వినగానే ఆఫీసుస్టాఫ్ ముఖం చాటుచేసుకుని చల్లగా తప్పుకున్నారు.

డాక్టర్! నా రక్తం గ్రూపు ఏమిటో నాకు తెలియదు నా రక్తం పరీక్షచేయండి. సరిపోతే నా శరీరం నుంచి ఆఖరు బొట్టువరకూ పిండి యివ్వటానికైనా సిద్ధంగావున్నాను నేను ఏమైపోయినా పరవాలేదు సులోచన మాత్రం బ్రతకాలి ఆమె బ్రతుకు అన్యాయం కాకూడదు ఆమె బిడ్డలు తల్లిలేని బిడ్డలు కాకూడదు

సులోచన ఎమోషనల్‌గా మాట్లాడటం చూసి నెవ్వరబోయాడు వెల్! లోపలకి రండి. మీ రక్తం సరిపోతుందేమో చూస్తాను అన్నాడు

చూడామణి అతని వెనకేలోనికి వెళ్ళింది

అప్పటికే ఆపరేషన్ పూర్తయింది ఆమె తల బాండేజ్‌తో చుట్టబడివుంది ఆమె ఇంకా స్పృహలోనికి రాలేదు డాక్టర్ చూడామణి రక్తాన్ని పరీక్షించి 'మేడమ్ మీ బ్లడ్ కరెక్టుగా సూట్ అయింది" అన్నాడు

సులోచన బెడ్ ప్రక్కనే మరో బెడ్‌మీద చూడామణిని పరుండబెట్టి ఆమె రక్తనాళంనుంచి బాటిల్‌లోకి రక్తం బొట్టు బొట్టుగా పడుతోంది అది క్రమంగా సులోచన శరీరంలోకి ఎక్కుతోంది.

అలా ఎంతకాలం గడిచిందో చూడామణికి తెలియలేదు తన రక్తంతోపాటు తన ప్రాణం కూడా భగవంతుడు ఆమెకు ఇచ్చి, తను చేసిన తప్పుకు సరియైన దండన విధిస్తే అనుభవించటానికి సిద్ధంగావుంది అంతలో డాక్టర్‌వచ్చి "ఇటీజ్ ఇనఫ్ . థాంక్యూ మేడమ్ ఆమె ప్రాణాలు కాపాడారు" అంటూ చూడామణి రక్తనాళంలో గ్రుచ్చిన సూది తీసివేసాడు

చూడామణి లేచి నిలపటానికి ప్రయత్నించింది

గర్భస్థ శిశువుపై వినికిడి ప్రభావం

"స్త్రీలు గర్భం ధరించియున్న కాలంలో ఎక్కువగా అసభ్య పదజాలాన్ని వింటూ గడిపినా, లేక అంటూ కాలక్షేపం చేసినా వాటిని గర్భంలోని శిశువులు కూడా వింటారు కాబట్టి వాళ్ళు తిట్ల పండితులు కావడం తథ్యం" అని సుప్రసిద్ధ గైనకాలజిస్టు డాక్టర్ షైలా మహేశ్వరి 1500 మంది తల్లులను పరిశీలించి నిర్ణయానికొచ్చారని వార్తాపత్రికల్లో వెలువడింది.

కానీ ఈ విషయాన్ని వేల సంవత్సరాలకు పూర్వమే మన ఆయుర్వేదాచార్యులు తెలిపి ఉన్నారు.

గర్భిణి ఎప్పుడూ ఎక్కువగా వినే విషయాలకు అనుగుణంగా కూడా పుట్టబోయే శిశువుకు మనస్తత్వం ఏర్పడుతుందని చరకాచార్యులు తమ "చరక సంహితా" అనే గ్రంథంలో ఈ విధంగా తెలిపారు

"సత్త్వ వైశేష్య కరాణి పునస్తేషాం అంతర్వత్నాః శ్రుతయశ్చాభీక్ష్ణమ్"

శిశువు గర్భంలో ఉన్నప్పుడు మంచి మాటలు వింటే పుట్టిన పిదప మంచి మాటలు చెప్తూ, చెడు మాటలు వింటే చెడ్డ మాటలు చెప్తూ ముద్దు గొలుపుతుందన్న మాట కాబట్టి గర్భిణీ స్త్రీలు జాగ్రత్తపడాలి.

—ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

కానీ ఆమె కళ్ళు చీకట్లు కమ్మినట్లయి నిస్త్రాణగా తిరిగి బెడ్‌మీద వాలిపోయింది. స్టాఫ్‌నర్స్‌కాబోలు వేడివేడి హార్లిక్సు తెచ్చి చూడామణిచేత త్రాగించింది. హార్లిక్సు త్రాగిన తరువాత కొద్దిగా తేరుకుంది చూడామణి.

అప్పటికే ఆఫీసుస్టాఫ్ అంతా వెళ్ళి పోయారు. సులోచన అత్తగారు, తల్లిదండ్రులు లోనికి వచ్చి సులోచన చుట్టూ చేరారు.

చూడామణిని చూసి, "ఆమెకు చాలా ఋణపడి వున్నారు. ఆమె సమయానికి రక్తం ఇవ్వక పోయినట్టయితే పేషెంట్ పరిస్థితి చాల ప్రమాదంలో పడి వుండేది" అని చెప్పి వెళ్ళి పోయాడు. సులోచన తల్లిదండ్రులు చూడామణి దగ్గరకు వచ్చి, "ఎవరమ్మా నువ్వు! సమయానికి దేవతలా వచ్చి ఆదుకున్నావు?" అన్నారు కృతజ్ఞతా సూచికంగా.

"నేను సులోచన స్నేహితురాలనండీ!!" అంది.

"సులోచన స్నేహితురాలివా. ఇంతకు ముందు నిన్ను ఎప్పుడూ చూడలేదే" అన్నాడు సులోచన తండ్రి.

"ఈ మధ్యనే స్నేహమైంది. పరిచయమై కొద్ది కాలమే అయినా అక్కా చెళ్ళెళ్ళ కంటే ఆత్మీయులమై పోయాం" అంది చూడామణి.

"అవును ఈ మధ్య మన ఇంటికి కూడా వచ్చి వెళ్ళింది. సులోచన ఎప్పుడూ ఈ అమ్మాయి గురించే చెపుతూ వుండేది" సులోచన అత్తగారు అంది.

"అలాగా! చాలా థాంక్సు అమ్మా! నీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియటం లేదు" అన్నారు సులోచన తండ్రి.

"నేను చేసింది. పెద్ద సహాయం అనుకోవద్దు. సులోచనకే ఒక చెల్లెలు వుంటే ఇలా చేయకుండా వుండ గలదా?"

ఎంతో అభిమానంతోను కృతజ్ఞతా భావంతోను తనను చూసే వీరందరికి నిజం తెలిస్తే తనను ఎంత అసహ్యించు కుంటారు! కన్న కూతురు కాపురాన్ని కూల్చిన కులటనని గొంగళి పురుగును విదిలించి నట్టు విదిలించి వేస్తారు. తను చేసిన తప్పును దిద్దుకునే మార్గం గురించి ఆలోచనలో పడింది చూడామణి.

చీకట్లు పడ్డాయన్న సూచనగా హాస్పిటల్లో దీపాలు వెలిగాయి. సులోచన పెద్ద కొడుకు ఎందుకో నాయనమ్మను వేధిస్తూ గారాలు పోతున్నాడు. చూడామణి వాడిని చేతుల్లోకి తీసుకుని ఎందుకురా బాబూ ఏడుస్తున్నావ్?" అని అడిగింది.

"నాకు డాడీ కావాలి?" అన్నాడు.

"డాడీ ఊరెళ్ళారుగా. నువ్వు అల్లరి చెయ్యకూడదు."

"డాడీ ఎప్పుడొస్తారు?"

"నువ్వు అల్లరి చెయ్యకుండా బుద్ధిగా వుంటే వెంటనే వచ్చేస్తారు."

వాడు ఏమనుకున్నాడో ఏమో చూడామణిని వదిలి నాయనమ్మ వొడిలో చేరి "ఆకలి వేస్తోంది" అని ఏడుపు ప్రారంభించాడు.

"అత్తయ్యగారూ! మీరు పిల్లలను తీసుకు ఇంటికి వెళ్ళండి. నేను సులోచన దగ్గర వుంటాను" అంది.

"నువ్వెందుకే తల్లీ!! పెద్దవాళ్ళం మేమున్నాముగా!" అన్నారు సులోచన తల్లి తండ్రులు.

"మీరు వృద్ధులు. పెద్దవాళ్ళు. ఈ వయసులో మీకు శ్రమ ఎందుకు. నేను వంటరిదాన్ని. ఎక్కడున్నా వక్కటే. మీరు వెళ్ళి విశ్రాంతి తీసుకుని ఉదయం రండి. మీరు వచ్చేవరకూ సులోచనను కంటికి రెప్పలా చూసుకుంటాను" అంది.

సులోచన తండ్రి ఫ్లాస్కు నిండా పాలు పళ్ళు తెచ్చి చూడామణి చేతికి ఇస్తూ, "ఈ రాత్రి భోజనం లేకుండా ఎలా వుంటావు. ఇవైనా తీసుకో". అంటూ అక్కడ పెట్టి చూడమని చెప్పి వెళ్ళి పోయారు.

అరగంట తరువాత నైట్ డ్యూటీ డాక్టర్ వచ్చి టింపరేచరు పల్సు చూసి రికార్డు చేసాడు. "మీరు పేషెంట్ దగ్గర వుండకూడదు. డ్యూటీలో వున్న సిస్టర్ అంతా చూసుకుంటుంది" అన్నాడు.

"సారీ! డాక్టర్. ఈమెను వదిలి వెళ్ళటానికి నా మనసు అంగీకరించటం లేదు. దయవుంచి నన్ను వెళ్ళిపొమ్మనకండి" అంది చూడామణి.

ఆమె మాటలకు డాక్టర్ చెకితుడై తిరిగి ఏ సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయాడు. చూడామణి ఆ రాత్రి నిద్రపోకుండా సులోచన దగ్గరే

ఫొటో వ్యాఖ్య పోటీ ఫలితాలు



"రాజకీయాల్లో ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న వాణ్ణి. ఎలా దూషించుకోవాలో ట్రయినింగిస్తే మీ ఇద్దరికి గురుదక్షిణ ఇచ్చుకుంటా సార్!"

—బోనేపల్లి మురళి, తెనాలి

* * *

"ఎన్నా సార్, నాన్‌దా తమిళనాడ్ ముఖ్యమంత్రి?!? తెరియుమా!"

ఆర్. పద్మశ్రీ, ఒంగోలు

బహుమతిగా వీరికి రెండు మాసాలు ఆంధ్ర సచిత్ర వారపత్రిక పంపిస్తాము.

—సం.

లక్కీ పేర్లు :

చోరువరపు నాగేశ్వరరావు, సికిందరాబాదు, కె. వి. మధుసూదనరావు, కాకినాద, పి. చంద్రశేఖర్, నెల్లిమర్ల, సి. వి. నరసింహదాసు, విజయనగరం, కొవ్వూరి రవికుమార్, తెనాలి, జ్యోతిర్మయి, జనగాం, కె.రామారావు,హైదరాబాద్,ఎస్. వి. వి. మురళికృష్ణ, గవర కంచెరపాలెం, బచ్చు వీర్రాజు, రాజమండ్రి, జి. అశోక్‌చంద్ర, మెట్‌పల్లి, జంజనం కోటేశ్వరరావు, జెరుకుపల్లి, తుల్లి రాజగోపాల్, రాజమండ్రి.

స్వామియే శరణమయ్యప్పా! అయ్యప్ప మహిమలు!

ఎగతాళికి తగిన శాస్తి!

గతంలో ఒకసారి శబరిమలై యాత్రకని మా మిత్రులు అంతా కలిసి ఇరుముడి



ధరించి వెళ్ళారు. స్వామి దీక్ష 40 రోజులు నిష్ఠగా వుండి వెళ్ళాలి.

మధ్యలో ఒక మిత్రుడు సిగరెట్ త్రాగుతూ నల్లని వస్త్రాలు ధరించడం గమనించి ఆశ్చర్యపోయి "ఇదేంటి స్వామి అలా చేస్తున్నారు అంటే? "జ్యోతి వెలిగించా" అని ఎగతాళిగా అన్నాడట. అంతే కొంతదూరం వెళ్ళిన ఆ వ్యాను రోడ్డుపై వెళ్తూ వెళ్తూ ప్రక్కకు ఒరిగిందట. ఆశ్చర్యం ఏమిటంటే చెట్టు వద్ద ఒక ప్రక్కగా ఒరిగిన ఆ వ్యానులోని భక్తులు అంతా స్వల్ప గాయాలతో బయటపడి "స్వామి శరణం అయ్యప్ప శరణం" అనుకొంటూ వెళ్ళారట. సిగరెట్ త్రాగిన వ్యక్తి చెంపలేసు కున్నాడట! ఈ సంఘటన జరిగిందని నా మిత్రుడు చెప్పగా విన్నాను.

– లక్కరాజు ప్రఫుల్లచంద్ర, ధర్మవరం–515672

పేదల పాలిటి పెన్నిధి

నా స్నేహితుడు లారీ క్లీనరుగా పనిచేస్తున్నాడు. నిజానికి అతని ఆర్థిక పరిస్థితి బట్టి అతను శబరిమలై పోవుట దుర్లభం. కాని "అయ్యప్ప స్వామి" పై నున్న నమ్మకంతో దీక్ష పూనాడు. తన యజమానిని ధన సహాయం చేయవలసిందిగా కోరాడు. సాక్షాత్తు ఆ అయ్యప్పే యజమాని



మనసులో ప్రవేశించి ధన సహాయం చేస్తానని మాట ఇచ్చాడు. కట్ట కడకు యజమాని, బంధుమిత్రులు చేసిన ధన సహాయంతో శబరిమలై వెళ్ళి స్వామి దర్శనం చేసుకొని క్షేమంగా ఇంటికి వచ్చాడు. అయ్యప్పను నమ్మిన వారికి సర్వ సుభములు కలుగును!

–బత్తుల వెంకటేశ్వరరావు, కాకినాడ.



శాంతి నిలయం శబరిమలై

1985 సంవత్సరంలో మా స్వగ్రామం అయిన పాల కొండలో కొంత మంది స్వామి అయ్యప్ప వ్రత దీక్ష భక్తుల ప్రోత్సాహంతో నేను 41 రోజుల దీక్ష పూనాను.

ఈ వ్రత దీక్ష వలన నాకు ఈర్ష్య, అసూయలు నశించి మనసుకి ప్రశాంతత ఏర్పడింది. స్వామిని దర్శించి నపుడు అనిర్వచనీయానుభూతి కలిగి ఆనంద బాష్పాలు వచ్చినవి.

–డా. కడియం శ్రీనివాసులు (పాలకొండ)

హౌస్ వైఫ్

వుండి పోయింది.

* * * * * *

మూడు రోజుల తరువాత సులోచనకు స్పృహవచ్చి కళ్ళు విప్పి చూసింది. ఆమెకు ఎదురు అత్తగారు, పిల్లలు ఇద్దరు, తల్లిదండ్రులు కనుపించారు. పిల్లల కోసం చేతులు చాచింది. పిల్లలు ఇద్దరూ తల్లి దగ్గరకు వెళ్ళి చెరో వైపు కూర్చున్నారు. వాళ్ళను ప్రేమతో నిమిరింది. ఆమె కళ్ళు ఎవరికోసమో వెదక సాగాయి. అది గ్రహించి అప్పటివరకు సులోచన తలవైపునున్న చూడామణి ఆమెకు ఎదురుగా వచ్చి, "అక్కా నేను ఇక్కడే వున్నాను" అంది. ఆమెను చూడగానే సులోచన ముఖం ఆనందంతో విప్పారింది. అనుకోకుండా సులోచన కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

"అక్కా నువ్విప్పుడు ఏ ఆలోచనలు పెట్టుకో వద్దు. హాయిగా విశ్రాంతి తీసుకో. వారం రోజుల్లో నిన్ను డిస్‌చార్జ్ చేస్తానన్నారు" అంది చూడామణి.

సులోచన తనలో తను నవ్వుకున్నట్టు ఆమె బుగ్గలు సొట్టలు పడ్డాయి. ఏదో మాట్లాడాలని ప్రయత్నించింది. కానీ ఆమె పెదిమలు విడివడలేదు. ఏదో మైకం ఆవరించినట్టు కళ్ళు మూతలు పడ్డాయి. నెమ్మదిగా నిద్రలోకి జారుకుంది. చూడామణి ఆ మూడు రోజులు నిద్రాహారాలు మాని హాస్పటల్లోనే వుండి పోయింది.

చూడామణి సులోచన పట్ల చూపుతున్న ఆత్మీయతకు, అదే విధంగా సులోచన కళ్ళు విప్పగానే చూడామణి కోసం వెదకటం అక్కడున్న వారందరికీ ఆశ్చర్యాన్ని కలుగ జేసింది. వారిద్దరికీ మధ్య ముడి పడిన అనురాగ బంధం ఏమిటో వారందరికీ విడిదీయలేని చిక్కు ప్రశ్నవలే మిగిలి పోయింది.

సులోచన బాగా కోలుకున్న తరువాత ఆమెను ఇక రెండు మూడు రోజుల్లో డిస్‌చార్జ్ చేస్తారనగా చూడామణి ఎవరితోను చెప్పకుండా సులోచన నిద్రలో వున్నప్పుడు ఆటోలో ఇంటికి వచ్చేసింది.

(ఇంకావుంది)

బొమ్మల కథలు వేసేవారికీ, రాసేవారికీ

ఆంధ్రపత్రిక అపురూప ప్రచురణ

నవచిత్రకథ

మనవి!

- తొలి తెలుగు కామిక్స్ రంగుల మాస పత్రిక "నవచిత్ర కథ"లో ప్రచురణ నిమిత్తం బొమ్మల కథలను పంపవలసిందిగా రచయిత(త్రు)లను కోరుతున్నాము.
- మన ఇతిహాసాలు, పురాణాలు, చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలు, మహనీయుల జీవిత గాథలు– ఇలాంటి వాటికి సంబంధించిన అంశాలపై రూపొందించిన బొమ్మల కథలను పంపవచ్చు.
- ఉత్కంఠ, వైవిధ్యంతో కూడుకున్న కాల్పనిక ఇతివృత్తాల ఆధారంగా వేసిన బొమ్మల కథలనైనా పంపవచ్చు. సాహసంతో కూడుకున్న పరిశోధనల కథలు, మంత్రతంత్రాలతో నిండుకున్న జానపద కథలు,నీతిని బోధించే కథలు, విజ్ఞానాన్ని అందించే కథలు – వంటివి.
- బొమ్మల కథల నిడివి ఆంధ్రపత్రిక వారపత్రిక పేజీలలో 2 నుంచి 4 వరకు ఉండాలి. సీరియల్‌గా వెయ్యడానికైతే 24 పేజీలైనా ఉండాలి. రాత కాని, బొమ్మలు కాని స్పష్టంగా ఉండాలి. ఇండియన్ ఇంక్ వాడవచ్చు.
- బొమ్మల కథలను వేసి పంపేటప్పుడు రంగులను కూడా సూచిస్తే మంచిది. పోతే ప్రచురణకు స్వీకరించని బొమ్మల కథలు తిప్పి పంపబడాలంటే తగిన తిరుగు టపా జత చేయబడిన కవరు అవసరం. పోస్టులో పోతే మా బాధ్యత లేదు.
- బొమ్మల కథలను పరిశీలించి మా నిర్ణయం తెలపడానికి కనీసం రెండు, మూడు నెలల వ్యవధి పడుతుంది. ఈ లోగా ఉత్తరాలు రాస్తే ప్రయోజనం ఉండదు.
- ప్రచురణకు ఎంపిక కాబడ్డ బొమ్మల కథల విషయం మేమే తెలియ జేస్తాము. వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.
- ప్రచురించబడ్డ ప్రతి రచనకూ తగిన పారితోషికం ఉంటుంది. బొమ్మల కథ పడ్డ సంచికను ఉచితంగా పంపడం కూడా జరుగుతుంది.
- విచిత్రమైన విషయాలు, వింత గొలిపే సంఘటనలు, క్విజ్‌లు, ఫజిల్స్ వంటివి కూడా ప్రచురణ నిమిత్తం పంపవచ్చు. వీటినిడివి 1–2 పేజీల కంటే (ఆంధ్ర పత్రిక వారపత్రిక సైజులో) ఎక్కువగా ఉండ కూడదు.
- బొమ్మల కథలను, క్విజ్‌లు పజిల్స్ వంట రచనలను – సంపాదకుడు, నవచిత్ర కథ, తెలుగు కామిక్స్ మాస పత్రిక, ఆంధ్ర పత్రిక కార్యాలయం, గాంధీనగర్, విజయవాడ – 520003 చిరునామాకు పంపాలి.
- ప్రచురణ విషయంలో తుది నిర్ణయం సంపాదకుడిదే. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదని గమనించ గోరుతాము.
- ఈ అవకాశాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని బొమ్మల కథలు వేసేవారూ, రాసే వారూ తమ పూర్తి సహాయ సహకారాలను అందిస్తారని ఆశిస్తున్నాము.

–సంపాదకుడు



స్కాటిష్ గ్రామం "లాకర్బీ"కి మూడు మైళ్ళ దూరాన విరిగి పడిన విమానం కాక్‌పిట్ (తల భాగం) మొండెం మరో చోట పడిపోయింది.

258+22 మందిని అంతం చేసిన అంతు చిక్కని ఒక "విమాన" విషాదాంతం!

సమయం సాయంకాలం ఆరు గంటల ఇరవై అయిదు నిమిషాలు. తేదీ డిసెంబర్ 21. స్థలం లండన్‌లో హీత్రో విమానాశ్రయం. లండన్ నుంచి న్యూయార్క్ వెళ్ళే పాన్ అమెరికన్ 103 విమానం అప్పటికే ఇరవై ఐదు నిమిషాలు ఆలస్యమైంది.

క్రిస్మస్ సెలవుల్లో సంతోషంగా గడిపేందుకో, అత్యవసరమైన పనుల మీదనో బయలుదేరిన ప్రయాణికులు ఏడున్నర గంటల సేపు సాగే న్యూయార్క్ ప్రయాణానికి సిద్ధపడుతున్నారు

సిబ్బందితో సహా మొత్తం 258 మందిని మోసుకుని ఆ 747 బోయింగ్ చిట్టచివరికి రెక్క విప్పింది

క్షణాల్లోనే ఆకాశ మార్గాన ముప్పై ఒక్క వేల అడుగుల ఎత్తుకు ఎగిరిపోయింది.

ప్రయాణం ప్రారంభించిన ముప్పై ఐదు నిమిషాల్లో ఇంగ్లండ్ గగన తలాన్ని దాటి స్కాట్లండ్ ఆకాశ సీమలో అడుగు పెట్టిందా విమానం. ప్రెస్ట్‌విక్‌లోని భూకేంద్రంతో సంబంధం కొనసాగుతోంది. ప్రయాణికులు మెల్ల మెల్లగా విమానంలోని వాతావరణానికి అలవాటు పడుతున్నారు. పిచ్చాపాటీ సాగిపోతోంది. కునుకు తీసే వాళ్ళు కునుకు తీస్తున్నారు. పత్రికలు తిరగేసే వాళ్ళు పత్రికలు తిరగేస్తున్నారు. విమాన సిబ్బంది రాత్రి భోజనానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

అకస్మాత్తుగా...

లండన్‌లో విమానం రెక్క విప్పి గంట నిండడానికి ఇంకో ఎనిమిది నిమిషాలు... హఠాత్తుగా ప్రెస్ట్‌విక్ భూకేంద్రం రాడార్లలో చీకటి అలముకుంది. అప్పటి

దాకా స్కాటిష్ మేఘమాల లోంచి కాంతులు వెదజల్లుతూ సాగిపోతున్న పాన్ అమ్ 103 ఆరిపోయింది. రాడార్ తెర శూన్యాన్ని ప్రదర్శించింది. ఆ శూన్యంలోంచి బైట పడింది మహా విషాదం.

మహావిషాదం

స్కాట్లండ్‌లో ఒక చిన్న గ్రామం 'లాకర్బీ' ఆ విషాద రంగస్థలమయింది. మూడు వేల జనాభా గల ఆ చిన్ని గ్రామం డిసెంబర్ 21 నాటి చల్లని సాయంకాలం వేళ తన మీదికి నిప్పు ముద్ద ఒకటి గగనతలం నుంచి వూడి పడుతున్నట్లు వణికిపోయింది.

పిడుగు పడిందో, ఉల్కాపాతం జరుగుతోందో, సమీపంలోని అణు కేంద్రంలో ఏదయినా ప్రమాదం సంభవించి ఉత్పాతం ముంచుకొస్తోందో లాకర్బీ వాసులకు అర్థం కాలేదు.

ఆ సమయానికి తన కుక్కను షికారు తీసుకు వెళ్తున్న జార్జ్ గిల్మన్ మాటల్లో "పిడుగుపాటు లాగ వినిపించింది. ఏదో విమానం లాంటిది పడిపోతున్నట్టు అనిపించింది. నేలలోకి దూసుకుపోతున్నట్టు అనిపించింది."

ఆకాశంలో వెలుగు

ఆ సమయానికే పీటర్ ఓ బ్రీన్ సమీపంలోని రహదారి మీద కారులో వెళ్తున్నారు. "ఒక్కసారిగా ఆకాశమంతా పట్ట పగటిలా వెలిగిపోయింది. నా వెనుక వస్తున్న కారు ఉన్నట్టుండి తగలబడి పోవడం మొదలయింది. ఊళ్ళో ఇళ్ళన్నిటికీ నిప్పంటుకుంది. అది ఓ పెద్ద అగ్ని ప్రమాదం లాగనిపించింది" అన్నాడాయన.

ఏం జరిగిందో గాని, విమానం పేలిపోయి ముక్కలు చెక్కలయి ఆకాశం లోంచి వెదజల్లినట్టు నేల మీదికి రాలి పడింది. మంటలు మండే ఇంధనాన్ని వర్షిస్తూ ఒక ముక్క లాకర్బీ పక్కన ఒక కొండను ఢీకొట్టింది. అక్కడి నుంచి ఒక గ్యాస్ స్టేషన్‌లోకి దూసుకుపోయింది.

రెండు వరుసల ఇళ్ళను ధ్వంసం చేస్తూ చొచ్చుకుపోయింది. ఒక రహదారి మీద 20 అడుగుల గోతిని అవలీలగా తవ్వేసింది. విమానంలోని ఒక ఇంజన్ లాకర్బీలోని ఒక వీధిలో హాయిగా కూచున్నట్టు పడి ఉంది. మూడు మైళ్ళ అవతల ఆ విమానపు కాక్‌పిట్ విసిరి వేయబడి ఉంది.

విమాన శిథిలాలు, విధ్వంస శకలాలు ఎనభై మైళ్ళ దూరంలోకి కూడ ఎగిరి పడ్డాయట!

భూమాత ఆగ్రహించిన అర్మీనియన్ భూకంపంలోనైనా, ఎన్నాళ్ళ తర్వాతయినా సజీవంగా ఉన్న మనుషుల్ని కనిపెట్టవచ్చు గాని, ఈ విమాన విధ్వంసంలో మాత్రం విషాదం తప్ప మరేమీ మిగల లేదు. 258 మంది ప్రయాణీకులు అనంత వాయువుల్లో కలిసిపోయారు. మొత్తం మీద 60 మంది మృత దేహాలు మాత్రమే దొరికాయి.

ఒక మృతదేహం చెట్ల కొమ్మల్లో చిక్కి దొరికింది. మరో మృత దేహం ఇంటి వెనుక వరండా పైకప్పు మీద దొరికింది. లాకర్బీవాసులు 22 మంది ప్రాణాలు కోల్పోయారు.

నిజానికి ఇప్పటి వరకు తయారయిన విమానాలలో బోయింగ్ 747 విమానాలు చాల దృఢమైనవని అంటారు. కాని 'క్లిప్పర్ మెయిడ్ ఆఫ్ ది సీస్' అని పేరు పెట్టుకున్న ఈ బోయింగ్ 747 విమానం మాత్రం ఎలా పేలిందో వూహించలేం! 1970 ఫిబ్రవరి నుంచి వాడుకలో ఉన్న ఈ విమానం ఇప్పటికి 16500 ప్రయాణాలు చేసింది. ఇంత సుదీర్ఘ జీవిత కాలం ఉన్నప్పటికీ ఈ విమానం పాతబడి పోవడం గాని, చెడిపోవడం గాని జరగలేదని నిపుణులు అంటున్నారు. 15 నెలల కిందనే ఈ విమానాన్ని పూర్తిగా మరమ్మత్తు చేశామని, సరిగ్గా వారం కిందనే శాన్ ఫ్రాన్సిస్కోలో పరీక్షలు జరిపి అనుమతించామని అధికారులు అంటున్నారు.


విధ్వంసకాండ?

ఇక విమాన ప్రమాదానికి ఉండగల ఏకైక కారణం ఎవరయినా ఉద్దేశ్య పూర్వకంగా జరిపిన విధ్వంసక చర్య. ఈ కారణానికి అవకాశం కల్పిస్తున్నది యూరప్‌లోనూ, మధ్య ప్రాచ్యంలోనూ అమెరికన్ దౌత్య కార్యాలయాలకు అందిన ఒక హెచ్చరిక. డిసెంబర్ మొదటి వారంలో అందిన ఈ హెచ్చరికలో చాల స్పష్టంగా పాన్ అమ్ విమానాన్ని పేల్చి వేస్తామనే బెదిరింపు ఉంది.

ఈ విధ్వంసక చర్య వెనుక పాలస్తీనియన్ అబునిడాల్ గ్రూపు గాని, ఇరానియన్ తీవ్రవాద బృందం గాని ఉండవచ్చునని అనుమానిస్తున్నారు.

కారణం ఏమయినప్పటికీ, కారకులు ఎవరయినప్పటికీ 280 ప్రాణాలు హతమై పోయాయి. క్రిస్మస్ సెలవుల విమాన ప్రయాణం విషాదంగా మిగిలిపోయింది. ●

విమానం సీటుకు బెల్టుతో కట్టుకుని ఉండగానే ఎగిరిపోయి మరణించిన వ్యక్తి భౌతికకాయాన్ని ఒక ఇంటి పైకప్పు మీది నుంచి దించుతున్న దృశ్యం.



"ఏమండి" పోస్టుమేన్ వచ్చి వెళ్ళాడా? అబ్బాయి దగ్గర నుంచి జవాబు రాలేదా? అయినా ' అంటూ అర్థోక్తిలోనే ఆగి పోయింది అప్పుడే పెరట్లో పసుపు కొట్టించటం పూర్తి చేసి హాల్లోకి వచ్చిన అన్నపూర్ణ

వాలు కుర్చీలో పడుకుని తల పైకెత్తి, చూర్లో గూడు బయటికి ముక్కులు చాపిన పిల్లలకి మేత అందిస్తున్న తల్లి పిచిక కేసి పాలో వనగా చూస్తూ నిశ్శబ్దంగా, గంభీరంగా ఉన్న రఘునాథంను చూసి మాట మధ్యలోనే ఆగిపోయింది అన్నపూర్ణ అలా ఆగిపోవటాన్ని కారణం లేకపోలేదు

నిశ్శబ్దంగా కూర్చుని గంభీరంగా ఆలోచిస్తున్న భర్తని చూసినప్పుడల్లా అన్నపూర్ణ గుండె గతుక్కుమంటుంది ఏమంటే, రఘునాథం సాధారణంగా ఏమి మాట్లాడకుండా, ఒక మూల కూర్చునే మనిషి కాదు స్నేహితులతోనో, భార్యతోనో, ఎవరూ లేకపోతే ఆఖరికి పక్కింటి సాపాయితోనో హుషారుగా కబుర్లు చెబుతూ, తను నవ్వుతూ, ఇతరుల్ని నవ్విస్తూ, అస్తమానూ సందడిగా కాలక్షేపం చేసే మనిషి ముభావంగా ఒక్క క్షణం కూర్చునే తరహా కాదు ఆయన విధంగా ఎప్పుడయినా కూర్చుంటే అందుకు ఏదో విశేషం ఉండి ఉంటుంది అందులోనూ ఆయన మనసులో ఏదో బాధిస్తున్న విషయం ఉంటేనే గాని ఆయన మౌనంగా కూర్చోరు

వెనుకటికో మారు కాపురానికి వచ్చిన రోజుల్లో యిలాగే కూర్చున్నారు- ఆయన ఆప్త మిత్రు డొకడు రైల్ యాక్సిడెంట్‌లో కాలు విరగ్గొట్టు కున్నాడనే వార్త విన్నప్పుడు

ఆ తర్వాత మళ్ళీ అబ్బాయి ఏడాది పిల్లడు, అమ్మాయి చంట పిల్లగా ఉన్నప్పుడు తను ఏదో అన్నానని కోపం వచ్చి, అక్కడే ఊళ్ళోనే ఆయన చెల్లి పెళ్ళి జరుగుతుంటే వెళ్ళకుండా, యిక్కడ కుర్చీలో కళ్ళ నీళ్ళు పెట్టుకుంటూ విషాదంగా కూర్చున్నారు

మళ్ళీ ఉద్యోగంలో రివర్షన్ వచ్చినప్పుడు అప్పుడూ యింతే

ఇలా ఏదో మనసు బాధపడితేగాని, ఇంత స్థిమితంగా కూర్చో రాయన అందువల్ల ఇటువంటి సమయాల్లో పలకరించి, రకరకాల ప్రశ్నలతో వేధించి, ఆయన మనశ్శమితాన్ని మరింత చెడ గొట్టడం తనకి ఇష్టం ఉండదు ఒక్క నిముషం పలకరించకుండా ఉంటే సరి మళ్ళీ ఆయనే సర్దుకుని మామూలు మనిషి అవుతారు

ఇలా ఆలోచించింది కనుకే అంటూ అంటున్న మాటని కూడా మధ్యలో త్రుంచేసింది అన్నపూర్ణ

తిరిగి వంటింట్లోకి వచ్చేసింది కంది గుండ కోసం పప్పు వేయించాలి అప్పడాలు చేయించాలి వెండి కంచం- వెండి చెంబు పురమా యించాలి యిలా ఎన్నని? ఆడపిల్ల పెళ్ళంటే మాటలా? ఇవన్ని ఒక చేతి మీద తనెలా చేస్తుంది? అందుకే పది రోజులు ముందుగా కోడలిని పంపమని అబ్బాయికి ఉత్తరం వ్రాస్తే, ఇప్పటికి జాడా, జవాబు లేదు పోనీ నేను తర్వాత ఫలానా తేదీన వస్తున్నాను ముందు కోడలిని ఫలానా రైలుకు పంపుతున్నానని ఓ కార్డు ముక్క వ్రాయటాని కేమి? ఇక్కడ మా అవస్థలేం అర్థంకాక, తనని కానట్టు ఊరకుంటే ఎలాగ? చెల్లెలి పెళ్ళి అంటే తనకి బాధ్యత లేదూ? తల్లి తండ్రులుగా మేం ఎంతో, అన్నగారిగా తనూ అంతేకాదూ? ఉత్తరానికి జవాబు కూడా వ్రాయకుండా ఊరుకున్న కొడుకు ప్రవర్తన చూస్తుంటే అన్నపూర్ణ మనసు కుతకుత లాడిపోయింది.

చెల్లెలి పెళ్ళికి నువ్వో అయిదు వేలు సర్దవలసి ఉంటుందని ఆయన వ్రాసిన ఉత్తరానికి కూడా జవాబు వ్రాయలేదు . దౌర్భాగ్యుడు ఆయ నంతటి పౌరుషం అయిన వ్యక్తి, ఎవర్నీ ఎప్పుడూ నోరు విప్పి అడగని మనిషి- కన్న కొడుకు కదాని చనువుగా వ్రాస్తే తను ప్రవర్తించ వలసిన విధానం ఇదా?

ఈ ఆలోచనలతో అన్నపూర్ణకు చటుక్కున స్ఫురించింది. ఓహో ఆయనలా నిశ్శబ్దంగాను, గంభీరంగానూ కూర్చున్నారంటే ఇంకా ఏమిటో అనుకున్నాను ఇందుకా? ఆయనలా ఆలోచిస్తూ కూర్చున్నారు?. నోరు విడిచి డబ్బు సర్దమని వాడిని ఎందుకడిగాను? అడక్కుండా ఉండినా బాగుండిపోను అని బాధపడుతూ ఉండి ఉంటారు

దానికంతటికి కారణం తనే పాపం ఆయన వద్దంటూనే ఉన్నారు

కుర్ర మొహం వాడేం సర్దుతాడు పోనిద్దు! మనమే ఏ తలో తాకట్టు పెట్టి ఈ కాస్త శుభం అయిందని పిద్దాం! అవసరం అయితే ఈ ఇల్లు తనఖా అయినా పెట్టి డబ్బు తీసుకు వస్తాను కానీ, వాడిని ఇబ్బంది పెట్టడం ఎందుకో కోడలు, వాడు ఆ మహా పట్నంలో సరదాగా ఉండటానికే సరిపోదు వాడికొచ్చే జీతం పోనిద్దు! అంటుంటే తనే అంగీకరించ లేదు

'కుర్ర మొహం ఏమిటి? రాయండి, నాల్గయిదు వేలు సర్దమని పన్నెండొందలు తెచ్చుకుంటున్న మొగాడు ఆ మాత్రం సర్దలేడా ఏమిటి? రాయండి పర్వాలేదు!' అని పెద్ద బలవంతం మీద ముత్తానికి ఏమైతేనే వ్రాసారు కాని వ్రాసిన మర్నాడు నుంచి-

కుర్ర నాగమ్మ ఉత్తరం అందినప్పటి నుంచి ఎం తంటాలు పడుతున్నాడో ఏమిటో అంటూ గొడవ్వ సాగారు

ఉండండి' వాడి దగ్గర్నుంచి ఏ జవాబూ రాకుండా మీరు కంగారు పడతారు దేనికి?" అంటూ వచ్చింది తను

'జవాబు! హు! నా చాదస్తం కాని ఏం వ్రాస్తాడు డబ్బు సర్దగలను, అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేయండి అని వ్రాయాలని మన ఆశ అవునా? అయినా వాడంత డబ్బు ఒక్క మాటూ ఎక్కడ నుంచి తెస్తాడు ఇదీ ఆయన బెంగ

ఒక్క మాటూ కష్టం కనుకే ప్రతీ నెలా యింటికి పదో పరకో పంపరా రేపు చెల్లెలి పెళ్ళికి ఉపయోగ పడుతుంది ఉన్నదంతా నీ చదువులకే ఊడ్చి పెట్టెయ్యటం వలన ఆయన దగ్గరేం మిగల్లేదు పెళ్ళంటే మాటలా? ఒక్క చేతిమీద సర్దుకోవటం 'ఎంత కష్టం?' అంటూ చిలక్కి చెప్పినట్టు చెప్పాను- మొన్న వా డొచ్చినప్పుడు అలాగే నంటూ తలాడించాడు కానీ ఏదీ ఒక్క నెలైనా



చెల్లి పెళ్ళి

'పంపించాడా? అయినా వాణ్ణని ఏం లాభం లెండి? వాడికి పంపించాలనే ఉంటుంది కానీ ఆ మహాతల్లి పడనీయద్దూ? అప్పటి కప్పుడు పైసా కట్నం అక్కర్లేకుండా బంగారం లాంటి పిల్లాడ్ని వల్లో వేసుకుంది ఇదిగో వాణ్ణిప్పుడు చవట దద్దమ్మని చేసి యింటికి నయాపైసా పంపించ కుండా తయారు చేస్తోంది దొరికింది మహాతల్లి ఇంకా ఏదో చెప్పబోతోంటే ఆయన ఊ కొడితేనా! దానివంటి మీద ఈగ వాలనీయ కుండా అడ్డుకుని–

ఊరికే కోడల్ని ఎందుకే ఆడిపోసు కుంటావు? కట్నం లేకపోతేనేం, బంగారు బొమ్మ అబ్బాయి ప్రక్క నది నడుస్తుంటే ఎంత ముచ్చటగా ఉంటుందో చూడ్డానికి? ఆ నెమ్మది, వినయం! ఆ లక్షణాలన్నీ ఆ విద్యతో పాటు వస్తాయేమో! అసలు నీ మట్టుకి నీకు ఎంత గౌరవం చేస్తుందో! అత్తయ్యగారూ! అత్తయ్య గారూ అంటూ ఏమిటే నీ వెర్రికాని కట్నం పట్టుకు వచ్చిన పిల్ల గర్వంతో విర్రవీగుతూ ఉంటుందే కాని, యిలా నమ్రతగాను– విధేయత గాను ఉంటుందటే? అలా ఆయన దాన్ని పొగుడు తుంటే తనకి మహా చిరాకేసింది

చాల్లెండి మీ పొగడటం! దానికి వినయ-విధేయతలు, మనం అంటే అభిమానం ఉంటే అబ్బాయి చేత ఉత్తరమే వ్రాయించేది

అది వ్రాయించడ మేమిటే? వాడ్ని రాయొద్దని ఆదేశమైనా ఆపు చేయం దేమిటి?

అయ్యో రాత! మీకేం తెలుసు? ఆడది తల్చుకుంటే యిష్టం లేని వాడిచేత ఒప్పించనూ గలదు, యిష్టం ఉన్న వాడిచేత మాన్పించనూ గలదు

తను అన్న మాటలకి తనకేసి ఆయన అదోలా చూసి ఏదో పాత సంగతి జ్ఞప్తికి వచ్చినట్లు మొహం పెట్టి వెటకారంగా, అహా అలాగా! అవునవును జ్ఞాపకం వచ్చింది అలాగే నువ్వన్నది నిజమే సుమా? అన్నారు తన మాటకి ఆయన వెటకారంగా

ఎప్పటిదో మన సంగతి ఎందుకు? యిప్పుడు వీడు రాకపోవటానికి, అప్పుడు మీరు మీ చెల్లెలి పెళ్ళికి సాయం చెయ్యక పోవటాన్కి పోలిక లేదూ? మీ నాన్నగార్కి మీరు కాకపోతే మరో కొడుకు, మరో కొడుకు ఉన్నారు మన కెంత మందున్నారు? వీడొక్కడేగా? పైగా మీ చెల్లి పెళ్ళికి మన మెంత అప్పులో ఉన్నామో తెల్సా? అందుకే సాయం చెయ్యలేక పోయాం అయినా మీతో వాదిస్తూ కూర్చోటాన్కి నా కెక్కడ ఖాళీ? అవతల చెయ్యవలసినవి చాలా ఉన్నాయి అవన్నీ ఒక్క చేతిమీద చేసుకోవాలి డబ్బు పంపకపోతే మానె! మనుష్యులైనా వచ్చి చేతికి ఆసరా అయితే బాగుణ్ణు ఉత్తరం వస్తే కదయ్యింది

ఇలా రెండు మూడు రోజుల్నుంచి యింట్లో జరుగుతున్న సంభాషణలను జ్ఞప్తికి తెచ్చు కుంటూ పప్పు వేయించడం పూర్తి చేసి తిరగలి తేవటం కోసం తిరిగి పెరట్లోకి వెడుతుంటే హాల్లోంచి రఘునాదం వేసిన కేక వినిపించింది అన్నపూర్ణకు

ఉండండి వస్తున్నా! చేతిలో పనుంది సౌమ్య కాలేజీ నుంచి వచ్చిందా?. ఏమిటో ! తెల్లారితే పెళ్ళి కూతుర్ని చేయాలి కలవు పెట్టకుండా ఇంకా కాలేజీకి వెళ్ళటం ఏమిటి!! యింట్లో నేను అంటున్న మాట ఎవరూ విన్పించుకోరు కదా!! అబ్బబ్బా! ఏమిటా కేకలు?, వస్తున్నానంటే రాని అబ్బాయి మీద, కోడలు మీద రాదు కాని– ఒక్క క్షణం ఊపిరి తీసుకోకుండా పని చేస్తున్న నా మీద కోపం వస్తుంది మీకు" అంటూ హాల్లో ప్రవేశించిన అన్నపూర్ణకు, సోఫాలో ఉన్న పెట్టె, బెడ్డింగు చూడగానే తెల్లబోయింది 'యివెక్కడవండి?' అని అడిగే లోపుగా మెట్లు ఎక్కుతున్న కోడలు, ఆటో వాడికి డబ్బిచ్చి పంపిస్తున్న కొడుకు కన్పించారు వాళ్ళను చూసే సరికి అన్నపూర్ణ మొహం అంతమయింది

హమ్మయ్యా వచ్చారా? యింకా రాలేదు ఏమిటీ



వీళ్ళు? పెళ్ళికి రారేమిటి చెప్మా అంటూ తెగ ఆందోళన పడుతున్నా! అంది.

విజయ్ వెంటనే "అదేమిటమ్మా! ఎందుకు రాము?.... చెల్లెలి పెళ్లికి రాకుండా మానేసే వారెవరైనా ఉంటారా?"

"ఉండకేం? నిక్షేపంలా!.... భార్య నోటికి జడిసి, చెల్లెలి పెళ్లికి డబ్బు సర్దక పోయాననే సిగ్గుతో అసలు పెళ్లికి వెళ్లకుండా మానేసిన వారున్నారు– లోకంలో. ఏమంటావే పూర్ణా?" అంటూ అన్నపూర్ణ వైపు చురుగ్గా చూసాడు రఘునాథం.

ఆ చూపులోని వ్యంగ్యం గుండెలకు తగిలి కోపంతో, "చాల్లెండి! అంత ప్రయాణం చేసి వచ్చిన పిల్లల్ని హాల్లో నిలబెట్టి కబుర్లు మీరూనూ! వెళ్లండ్రా! లోపలకి వెళ్లి స్నానం గట్రా చెయ్యండి. ఈ లోపుగా అన్నం వడ్డిస్తాను. ప్రొద్దుననగా ఎప్పుడు తిన్నారో ఏమిటో!" అంటూ అడుగు కదిపింది అన్నపూర్ణ.

* * * * * *

అమ్మాయిని పెళ్ళి కూతుర్ని చేసారు. ఇంట్లో పెళ్లి పనులు జోరుగా సాగుతున్నాయి. ఓ ప్రక్క నుంచి ఆడపడుచుని వేళాకోళం చేస్తూ, నవ్విస్తూ, కవ్విస్తూ మరో ప్రక్కని తన చెయ్యి ఆసరాగా చేతిలోని పని అందుకుంటూ నడుం వంచి, నిముషం ఖాళీగా కూర్చోకుండా, గిర్రున చక్రంలా తిరుగుతూ అన్ని పనులు చక్కబెడుతున్న పద్మజని– తండ్రిని కుర్చీలోంచి కదల నీయకుండా బజారు సరుకులు తేవటం దగ్గర్నుంచి, పందిళ్లు, పాకలు వేయించడం దాకా అన్నీ తనే అతి చాక చక్యంగా చూస్తూ ఒక్క క్షణం కూర్చోకుండా శ్రమపడుతున్న విజయ్‌ను చూసేసరికి అన్నపూర్ణ కళ్లు గర్వంతో మెరిసాయి– నాకేకదా అటువంటి కొడుకు, కోడలు ఉన్నారన్న సంతృప్తితో.

'అయితే అబ్బాయి అనుకున్న ప్రకారం డబ్బు తెచ్చి ఆయనకు సహాయం చేసాడా? కోడలు కుండే బంగారం నెక్లెస్ మెళ్లో వేసుకోదేం? ఏమయినట్టు?"

ఆ రెండు ప్రశ్నలకి మాత్రం సమాధానం దొరక్క అన్నపూర్ణ తెగాందోళన పడుతోంది.... పోనీ, వాడిని అడుగుదా మంటే పనివాళ్లతో, ఒక్కొక్కరు దిగుతున్న చుట్టాలతో యిల్లంతా తెగ నిండి పోయి ఏకాంతమే దొరకటం లేదు. ఎప్పుడేది అడుగుదా మన్నా ఎవరో ఒకళ్ళు ప్రక్కనే ఉంటూనే ఉన్నారు.

బాజాలు, మంత్రాలు, తలంబ్రాలు, అలక పాన్పులు, విందులు, పెళ్లివారు, చుట్టాలు, నవ్వులు, కేకలు, కేరింతలు ఝామ్మంటూ జరిగింది పెళ్లి.

కూతురికి చీరా, సారె పెట్టి అత్తారింటికి పంపుతూ తలుపు వారగా నిల్చుని ఉన్న పద్మజను చూసి,

"ఆడపిల్లకి ఉన్న దాంట్లో త్మణమో, పణమో పెట్టి అత్తారింటికి పంపటం అప్పుడా ముచ్చటాను. అంతేకానీ, మరీ కొబ్బరి బొండం, పిల్ల నిచ్చి పంపటం మా వెధ్ధ నామోషి సుమా పౌరుషవంతు లకి.... అయినా చీర, సారె ఏం పెట్టకుండా అత్తారింటికి పిల్లని పంపటం మా యింటా వంటా లేదు." అంది గర్వంగా అన్నపూర్ణ.

ఆ మాటలు తనను ఉద్దేశించి అన్నవేనని గ్రహించి కూడా పద్మజ జవాబేం చెప్పలేదు. కాలి బొటన వ్రేలితే గచ్చుమీద రాస్తూ, కొంగు చివర వ్రేలికి చుట్టుకుంటూ తల వంచుకుని నిలబడింది.

వంట బ్రాహ్మణులకి, చాకళ్లకి, బేండ్ మేళానికి ఇవ్వవలసిన డబ్బు ఇచ్చేసి మిగిలిన చిల్లర తండ్రికి యివ్వటాన్కి వెళుతున్న విజయ్ చెవిలో అన్నపూర్ణ మాటలు పడ్డాయి. అతనికి పద్మజ మౌనంగా నిలబడి ఉన్న దృశ్యం కంటపడింది. అందుకే అక్కడికి వచ్చి–

"ఏంటమ్మా అంటున్నావు?.... చీరలూ, సారెలూ, వాటి విలువ ఎంతమ్మా? లక్షలకు లక్షలు విలువ చేసే మన సౌమ్యకంటే ఎక్కువా?.... మన చెల్లాయి విలువ తెలియక దాని అత్తారు చీరలు, సారెలు మీద మోజు పడ్డారు. కానీ పద్మ అత్తింటి వారంటే దాని విలువ తెల్సు కనుక చీర, సారె పెట్టమని అడగ లేదు. ఏమిటో ఈ పాత కాలపు సంగతులు.... పోనిద్దు!.... చీర లేమిటి? సారె లేమిటి? బంగారం లాంటి మనుష్యులు కావాలి కాని. నీకూ అలాగే అమిరారు.... సాక్షాత్తు లక్ష్మీదేవి లాంటి కూతురు, సరస్వతి లాంటి కోడలూనూ, ఏమంటావ్?" అంటూ నవ్వాడు విజయ్.

"ఆఁ! నా అదృష్టమే చెప్పాలి. అవునూ, అన్నట్టు బంగారం అంటే జ్ఞాపకం వచ్చింది. ఏమే పద్మా! నీ నెక్లెస్ ఏదీ? ఏమయిందీ? మెళ్లో వేసుకోవేం? పెళ్ళి కొచ్చినప్పటి నుంచి చూస్తున్నాను." అంది. ఆ మాటలకు తల ఎత్తి చూసిందే కాని, సమాధానం చెప్పలేక పోయింది పద్మజ. ఈ సారి విజయ్ కూడా తల వంచేసాడు.

"ఏం? జవాబు చెప్పవేం? మీ ఆడపడుచు పెళ్లికి ఎందుకు పెట్టుకో లేదు?"

విజయ్, పద్మజలు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు కాని సమాధాన మేమీ చెప్ప లేదు.

"చెప్పటాన్కి ఇష్టం లేకపోతే చెప్పు, నేన్ను మాట్లాడకుండా ఊరు కుంటాను. అంతేకాని ఏం మాట్లాడకుండా ఉంటే నే ఓర్వలేను. నువ్వయినా చెప్పరా, కోడలు నెక్లెస్ ఏమయిందో?" అంటూ నిలదీసింది అన్నపూర్ణ.


యింతలో హాల్లోంచి రఘునాథం "వాళ్లిద్దర్ని అలా నిలదీసి అడిగితే వాళ్లేం సమాధానం చెప్తారే?.... నీకు, కోడలి నెక్లెస్ కదా కావల్సింది?.... ఇదిగో!!" అంటూ అక్కడికి వచ్చాడు.

మావగారి చేతిలోని నెక్లెస్ చూసి తెల్లబోయింది పద్మజ. అంతకంటే ఎక్కువ తెల్లబోయాడు విజయ్. ప్రశ్నార్థకంగా ఒకళ్ల నొకళ్లు చూసుకున్నారు. నెక్లెస్ అయన దగ్గర ఎందుకుందో అర్థం కాలేదు అన్నపూర్ణకి.

వాళ్ల ముగ్గురి కంగారు చూసి నవ్వుకుంటూ "అమ్మాయి పద్మా! ముందీ నెక్లెస్ పెట్టుకుని గదిలో కూర్చున్న నా స్నేహితుడు గుర్నాథంకి కాఫీ, టిఫిను పట్టుకెళ్లమ్మా!" పురమాయించాడు.

పద్మజ నెక్లెస్ అందుకుని తడబడుతూ వంటింట్లోకి నడిచింది.

"గుర్నాథం వచ్చి ఎంత సేపయింది? ఎన్నాళ్లయింది అతన్ని చూసి. అతనికి శుభలేఖ పంపించ లేదా మీరు? పెళ్లయ్యాక వచ్చా డేమిటి?" అని గుర్నాథంను పలకరించటాన్కి అక్కడ నుండి వెళ్లి



చర్మవ్యాధులకు



అతి గాఢంగా పనిచేసే
అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

చర్మవ్యాధులకు ఉపయోగపడే సాధారణ ఆయింట్‌మెంట్లు ఎక్కువగా చర్మం లోపలకు
ప్రవేశించలేవు. కాని అమోఘమైన చర్మరోగ నివారణ ఔషధాలు విశిష్టంగా
చేరిఉండడంచేత అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంటు మాత్రము లోపలకు
ప్రవేశిస్తుంది. సాధారణ చర్మవ్యాధులను అతి శీఘ్రంగా నిర్మూలించి చర్మాన్ని
పూర్వస్థితికి తెచ్చి సహజంగాను ఆరోగ్యవంతంగాను ఉంచుతుంది.
అమృతాంజన్-డెర్మల్ ఆయింట్‌మెంట్ తామర, గజ్జి, దురద ఇతర చర్మ రోగాలకు
ఆదర్శమైన నివారిణి. నేడే కొనండి!

అమృతాంజన్ లిమిటెడ్ 42-45, లజ్ చర్చ్ రోడ్డు, మద్రాసు 600 004

Amrutanjan Limited

757-TG



న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

బీహార్‌లోని జమ్‌షెడ్‌పూర్‌లో తివారి అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అతని భార్య నీలిమా ప్రియదర్శిని. ఆమె సుప్రీమ్ కోర్టు ఛీఫ్ జస్టిస్‌కు 1987 సంవత్సరం జనవరి 15 తేదీన పిటిషన్ పంపుకున్నది. తన భర్త అన్యాయంగా గృహ నిర్బంధంలో వుంచాడని, ఆమెను రక్షించవలెనని వేడుకొన్నది. ఆ పిటిషన్ మార్చి 27వ తేదీన సుప్రీమ్‌కోర్టు జడ్జీలు థక్కర్, మరియు బి. సి. రే ముందు విచారణకు వచ్చింది. సుప్రీమ్ కోర్టుకు ఆమె 1986 నవంబర్ 21వ తేదీన పిటిషన్

ఆడదంటే అలుసా?

పెట్టినప్పటికీ అది సుప్రీమ్ కోర్టులో జనవరి 15వ తేదీన రిజిస్టర్ చేసినట్లు గుర్తించారు. విషయము ఇంత తీవ్రముగా వున్నప్పటికి సుప్రీమ్‌కోర్టు ముందు ఈ పిటిషన్ మార్చి 27వ తేదీన విచారణకు రావటం మాకు షాక్ కలిగించిందని జడ్జిలు పేర్కొన్నారు. ఇంతకంటె అర్జెంట్ విషయం ఎక్కడుంది? ఇంత ఆలస్యం చేసినందుకు బాధ్యులు అయిన ఉద్యోగులపై క్రమశిక్షణ చర్య తీసుకోనాలని ఛీఫ్ జస్టిస్‌ను కోరుతున్నాము అన్నారు. పిటిషన్ పోస్టులో వచ్చింది కనుక ఇప్పటికే ఆలస్యం అయినందున విచారణ చెయ్యడానికి ఇక ఏమాత్రము కాల వ్యవధి లేదు. అందుచేత తివారి వెంటనే నీలిమా ప్రియదర్శినిని జమ్‌షెడ్‌పూర్‌లోని ఛీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలని సుప్రీమ్‌కోర్టు వారు ఆదేశాలు జారీ చేశారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కూడా పోలీసుల ద్వారా ఈ ఉత్తర్వులు అమలు చెయ్యించాలి. ఛీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కూడా తన ఛాంబర్‌లో నీలిమా ప్రియదర్శినిని అడిగి నిజం తెలుసుకోవాలి. ఆమెకు ఇష్టం లేకుండా ఆమెను గృహంలో నిర్బంధించి ఉంచినట్లు మేజిస్ట్రేట్ గుర్తించినట్లయితే ఆమెను తక్షణం విడుదల చేసి పోలీసు రక్షణతో ఆమెకు ఇష్టమైనచోటుకు పంపించాలి. ఆతర్వాత ఆ విషయం సుప్రీమ్ కోర్టుకు తెలియపర్చాలి అని సుప్రీమ్ కోర్టువారు మేజిస్ట్రేటుకు ఆదేశాలు జారీ చేశారు. నీలిమాప్రియదర్శిని యొక్క స్వేచ్ఛకు, రక్షణకు భంగం కలుగకుండా చర్య తీసుకోనడానికి పోలీస్ ఆఫీసర్లకు సమాచారం పంపడం జరుగుతుందని బీహార్ రాష్ట్రం తరఫున కౌన్సిల్ హామీ ఇచ్చినట్లు సుప్రీమ్ కోర్టు పేర్కొన్నారు. ఏప్రిల్ 10వ తేదీన తగు వుత్తర్వుల కొరకు ఛీఫ్ జస్టిస్ అధ్యక్షతనగల సుప్రీమ్ కోర్టుకు ఈ విషయం నివేదించాలని కూడా సుప్రీమ్‌కోర్టు జడ్జీలు వుత్తర్వులు జారీ చేశారు. ●

"చెల్లెలి పెళ్ళి"

పోయింది అన్నపూర్ణ.

"గు....ర్నా.... ధ....ం .... గుర్నాధం అంటే?" అంటూ విజయ్ జ్ఞాపకం తెచ్చుకోవటాన్కి ప్రయత్నిస్తున్నాడు.

రఘునాధం నవ్వుతూ, "అదేరా! పట్నంలో నువ్వు కోడలి నెక్లెస్ మొదట తాకట్టు పెట్టబోయి, తర్వాత అమ్మేసావు చూసావా! ఆ కొట్టు యజమానే ఈ గుర్నాధం...."

"నాన్నా!" అన్నాడు విజయ్ బేలగా.

"వెర్రినాయనా! చెల్లెలి పెళ్ళికి డబ్బేమైనా ఉంటే సర్దరా అని నేను వ్రాస్తే, భార్య వస్తువు అమ్మి డబ్బు సర్దుతావా?.... నా దగ్గర లేదు నాన్నా! అని చనువుగా ఓ ఉత్తరం ముక్క వ్రాయలేక పోయావురా?.... నువ్వు ఇలా ఎక్కడ బాధపడి సర్దుతావోనని భయపడే మొదట్లో నీకు వ్రాయ నన్నాను. నువ్వు మొదట తాకట్టు పుస్తకంలో ఫలానా అని వ్రాయగానే గుర్నాధం "ఓహో" అని అది పసిగట్టి నీకు డబ్బు ఏం అవసరం వచ్చిందోనని కొంచెం ఎక్కువ ముట్ట చెప్పడం కోసం తాకట్టు కాకుండా ఏకంగా అమ్మకంగా తీసుకుని నాల్గువేల అయిదొందలకు అయిదు వేలు నీకు ముట్ట చెప్పాడుట. నువ్వు నాకిచ్చింది అయిదు వేలేగా? ఆ తర్వాత నా శుభలేఖ అంది వస్తూ ఈ నెక్లెస్ తెచ్చాడుట. పెళ్ళి రోజున రావటాన్కి అతనికి రిజర్వేషన్ దొరక లేదుట. దాంతో అర్థ మయింది నీకు డబ్బెలా వచ్చిందో!"

తప్పు చేసిన వాడిలా చేతులు నులుపుకుంటూ, "అది కాదు నాన్నా!" అంటూ ఏదో చెప్పబోయాడు.


రఘునాధం కొడుకు తల ఆప్యాయంగా నిమురుతూ, "నువ్వు నాకేం చెప్పనక్కర్లేదురా! నా కంతా అర్థ మయింది. చెల్లెలి పెళ్ళి చేయాలన్న కోరిక ఎంత బలంగా ఉంటుందో నాకు తెల్సురా! వెనుకటి కోమాటు నీ పరిస్థితే నాకూ వచ్చింది. మా చెల్లెలి పెళ్ళికి కొద్దిగా డబ్బు సాయం చెయ్యమని మా నాన్న వ్రాస్తే ఎలాగైనా డబ్బు పంపించాలని నా ప్రాణం గిలగిల్లాడి పోయింది. నేను మీ అమ్మకు నెల నెలా యిస్తున్న డబ్బు కూడ బెట్టి వెయ్యి రూపాయలు చేసి బ్యాంకులో వేసింది. ఆ డబ్బు తీద్దామను కున్నాను. మీ అమ్మ ససేమిరా వీల్లేదంది. పెద్ద రగడ చేసింది. అలగటం, అన్నం మానేయటం, ఒట్టు సత్యాగ్రహాలు. మీ రా వెయ్యి రూపాయలు తీసారంటే నా మీద ఒట్టే. తీశారంటే నా మీద ఒట్టు. ఈ బెదరింపులు, హూంక రింపులు తల్చుకుంటే ఇప్పటికి భయంగా ఉంది. ఆ డబ్బు నేను సంపాదించింది. నీ యిష్ట మేమిటని నేనడిగితే విన్పించు కుండేనా! అగ్గిమీద గుగ్గిలం అయి అసలు మీ సంపాదన ఎంత? నే కలే తిన్నానో, గంజే త్రాగానో మీకేం తెల్సు! పిల్లలు ఎదుగు తున్నారని జాగ్రత్త చేసాను కనుకనే మీ కా డబ్బు ఈ రోజు కన్పిస్తోంది. మా వాళ్ళు కట్నం యిచ్చిన డబ్బేనా దాచారా? పైగా ఈ డబ్బు దాచటం అంతా మీ ప్రజ్ఞ క్రిందే చేస్తా రేమిటి? ఆడది తల్చుకుంటే ఏదయినా దాచగలదు. ఈ డబ్బు మీ చెల్లి పెళ్ళికి పంపటాన్కి వీల్లేదు. అవసరం అయితే మీ అన్న దమ్ముల్లో ఎవరో ఒకరు సర్దుతారు లెండి. అంటూ అడ్డం పడిపోయింది. ఇంక చేసేది ఏమీ లేక ఊర్కున్నాను. డబ్బు సర్దలేక పోయాననే సిగ్గుతో దాని పెళ్ళికి.... నేను ప్రాణం కంటే కూడా ఎక్కువగా చూసుకునే నా చిన్నారి చె.... ల్లె.... లి.... పెళ్ళి.... కి...."

"ఊర్కోండి నాన్నా! ఎప్పుడో జరిగిందానికి ఇప్పుడు బాధపడతారు దేనికి?" అన్నాడు విజయ్ డగ్గుత్తికతో.

"అంతేలే!.... కానీ, నా కొడుకువైన నువ్వు నా కంటే ఎంతో నయం. చెల్లెలి పెళ్ళికి నడుం కట్టి బాధ్యత వహించావు. అసలు అభినందించ వలసింది నిన్ను కాదురా! దాన్ని.... పద్మజని. ఆడపడుచు పెళ్ళికి డబ్బు అవసరం అనే సరికి తన మీది ఆభరణం కూడా అమ్మెయ్య టానికి అంగీకరించింది.... ఎంత ఉన్నతు రాలురా నీ భార్య.... నిజానికి కోటి రూపాయలు పెడితే మాత్రం ఇటువంటి కోడలు దొరుకు తుందట్రా? ఆడది కాదంటే నువ్వు మాత్రం ఏం చేయ గలవు? అందుకే.... అందుకే.... నువ్వు నా కంటే అదృష్టవంతుడివిరా! మీ రిద్దరూ, మా యిద్దరి కంటే మీ బాధ్యత చక్కగా నిర్వహించారు. మేం ఏమిటి? చెల్లెలి పెళ్ళికి వెళ్ళకుండా యింట్లో దొంగల్లా దాంకొన్నాం! ఎలాగైనా ఇప్పటి పిల్లలు.... యిప్పటి పిల్లలు...." అంటుంటే రఘునాధం గొంతు బొంగురు బోయి కంట్లోంచి ఆనందాశ్రువులు రాలాయి."

విజయ్ తల మీద ఆశీర్వదిస్తున్న అభినందనల జల్లుంది. ●

అంచనాలను మించి యిచ్చేది గ్రోమోర్



ఎందువల్లనంటే, ప్రతి గ్రోమోర్ 28-28-0 బస్తాలోను 28 కిలోల పోషకపదార్థాలు-ఏ, ఇతర కాంప్లెక్స్ ఎరువులోను లేనంత నత్రజని-14 కిలోలు, కనుక శ్రేష్ఠమైన, బంగారు పంట రాలగలదు.

అంతేకాదు

- భాస్వరం, నత్రజని అత్యధికంగా సమపాళ్ళలో వున్న ఒకే ఒక ఎరువు
- దమ్ములోనేకాక పైరుమీద కూడా వేయుటకు అనువైనది
- ప్రతి గ్రోమోర్ 28-28-0 బస్తాలోను 50 కిలోల ఎరువు ' ాలా వాటిలోలా 10 కిలోలు కాదు

గ్రోమోర్ 28-28-0లో నత్రజని అమ్మోనియా రూపంలోనేగాక అమైడ్ (యూరియా) రూపంలో కూడా వుంది. అందువలన, నత్రజని అమ్మోనియా రూపంలో ఎక్కువ కాలం మొక్కలకు లభ్యమవుతూ వుంటుంది

గ్రోమోర్ 28-28-0 **చేనుకు చేవ. రైతుకు రొక్కం - గ్రోమోర్**



మన శాస్త్రవేత్తలు.... (12)

చంద్రశేఖర్ వెంకట రామన్ గురించి తెలియని వారు ఉండక పోవచ్చు. ప్రొఫెసర్ సి. వి. రామన్ అంటే చాలు ఎంతో మందికి వెంటనే గుర్తుకు వచ్చే పేరు నోబెల్ బహుమతి. అత్యంత ప్రతిష్ఠాకరమైన ఈ అవార్డును అందుకున్న తొలి భారతీయ శాస్త్రవేత్త ఈయనే! విశ్వ వ్యాప్తంగా సంచలనం సృష్టించి విజ్ఞానశాస్త్ర వికాసానికి ఎన్నో విధాలుగా దోహదపడిన "రామన్ ఎఫెక్ట్"కి నోబెల్ బహుమానం చిన్నదేనేమో కూడా!

రామన్ నవంబర్ 7, 1988న తమిళనాడుకి చెందిన తిరుచిరాపల్లిలో జన్మించాడు. ఈయన తండ్రి భౌతిక శాస్త్రంలో అధ్యాపకుడిగా ఉండేవాడు. చిన్నతనంలో ఇంగ్లీష్ భాషా సాహిత్యం పట్ల ఎక్కువ మక్కువను రామన్ ప్రదర్శించి నప్పటికీ, విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల కూడా ఎంతో ఆసక్తిని కనబరచేవాడు. ప్రయోగాలు చేయడం బాల్య దశ నుంచీ కూడా ఈయనకు అలవాటై పోయింది. విద్యుచ్ఛక్తిని నిలువ చేయడానికి ఉపకరణంగా వాడే లేడెన్ జార్‌ని రామన్ తండ్రి డిమాన్‌స్ట్రేట్ చేస్తుంటే... ఈయన అనారోగ్యంగా ఉన్నప్పటికీ దానిపై ఎంతో శ్రద్ధను చూపించి సారాంశాన్ని మొత్తం ఆకళింపు చేసుకున్నాడని తెలుసుకుంటే ఎవరికైనా ఆశ్చర్యం వేయవచ్చు.

ప్రథమశ్రేణి విద్యార్థిగా వెలుగొంతుతూ వచ్చిన రామన్‌కు కళాశాల కొచ్చేసరికి విజ్ఞాన శాస్త్రాల మీద విపరీతమైన ఆసక్తి, కుతూహలం, నూతన దృగ్విషయాలను వెలువరించాలన్న తపన అధికమైంది. 18వ ఏటనే కాంతి అంశం మీద ఈయన రూపొందించిన పరిశోధనా వ్యాసం లండన్ నుంచి వెలువడే ఫిలసఫికల్ మేగజైన్‌లో ప్రచురింప బడింది!

కళాశాల విద్యాభ్యాసం పూర్తయ్యాక విదేశాలకు వెళ్ళే అవకాశం ఉన్నప్పటికీ ఆ శీతల వాతావరణం తన ఆరోగ్యానికి సరిపడదని రామన్ బ్రిటిష్ ప్రభుత్వ ఉద్యోగిగా చేరాడు. సరిఅయిన ప్రయోగశాలలు అంటూ ఏమీలేని ఆ కాలంలో ఆయన అప్పటికి ఏమీ చేయలేక పోయినా తన విజ్ఞాన శాస్త్ర తృష్ణను మాత్రం వదలి పెట్ట లేదు. పరిశోధనా వ్యాసాలను ప్రచురించడం ఆపలేదు. విధి ఆయనకు అనుకూలించింది కూడా! 19వ ఏటనే ఆయన "ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ అఫ్ సైన్స్"లో సభ్యుడు కాగలిగాడు ప్రొఫెసర్‌గా ఎదిగి ప్రతిక్షణం పరిశ్రమించి మార్చి 16, 1928 నాటికి "రామన్ ఎఫెక్ట్" ఎలా ఉంటుందో బెంగళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చవి చూపించాడు. ఈ ఎఫెక్ట్ సామాన్య మైంది కాదు. అత్యంత కీలక మైంది కాబట్టే 1930లో నోబెల్ బహుమానాన్ని సాధించ గలిగింది.

రామన్ ఎఫెక్ట్‌కి ప్రేరణ కొంతవరకు క్రాంప్టన్ అని అనుకోవచ్చు. ద్రవ్యం గుండా ఎక్స్– కిరణం ప్రసార



అమోఘమైన రామన్ ఎఫెక్ట్!

మయ్యేటప్పుడు లోనయ్యే ప్రభావం క్రాంప్టన్ ఎఫెక్ట్ కాగా, సాధారణ కాంతి కిరణం ద్రవ్యం గుండా ప్రసారమయ్యేటప్పుడు లోనయ్యే ప్రభావం రామన్ ఎఫెక్ట్ అని అతి తేలికగా చెప్పవచ్చు.

అతిప్రకాశవంత మైన ధవళ కాంతికిరణాన్ని సేంద్రియ రసాయనిక ద్రవ్యం బెంజీన్ గుండా ప్రయాణం చేయించినప్పుడు ఆ కాంతికిరణం తన మార్గాన్ని మార్చుకున్నట్టుగా రామన్ స్పెక్ట్రోస్కోప్ ద్వారా గుర్తించ గలిగాడు. ఈ మార్పును నిర్ధారణ చేసి స్పష్టం చేయడానికి ఈయన ప్రయత్నించాడు. కాంతి కిరణం లోని ఫోటాన్‌లు బెంజీన్ అణువులను ఢీ కొన్నప్పుడు కొంత శక్తిని కోల్పోయి మార్గాన్ని మార్చుకుంటాయి. ఇలా కోల్పోయే శక్తి విలువ, కాంతి కిరణ ప్రసారంలో కలిగే మార్పుల విలువ– ఆ కిరణం ఢీ కొనే ద్రవ్యం భౌతిక, రసాయనిక ధర్మాలను బట్టి మారుతూ ఉంటుంది. అంటే ఒక్క మాటలో రామన్ ఎఫెక్ట్ ద్వారా కాంతికిరణాలను ప్రసారం చేయించి పదార్థాల భౌతిక, రసాయనిక ధర్మాలను స్ఫుటంగా తెలుసుకోవచ్చునని చెప్పవచ్చు. అందుకే నేడు "స్పెక్ట్రోస్కోపి" పెద్ద శాస్త్ర విభాగమై పోయింది.

రామన్ ఎఫెక్ట్‌ను ఉపయోగించి కొన్ని వందల స్ఫటికాల, వాయువుల, రసాయనిక సంయోగికాల అణునిర్మాణాలను తెలుసుకోవడం జరిగింది. సముద్రం నీలంగా ఉండడానికి, గులాబీ పూవు రంగురంగుల్లో ఉండడానికి, వజ్రాలు వింత కాంతులతో మిరమిట్లు గొలుపుతూ ప్రకాశించడానికి, పదార్థాల ధర్మాలు ఊహాతీతంగా మారిపోవడానికి కారణాలు ఏమిటో రామన్ ఎఫెక్ట్ వివరించ సాగింది. ఇది ఇలాగే కొనసాగుతోంది కూడా!

లేసర్ కిరణాలు రంగప్రవేశం చేయడంతో రామన్ ఎఫెక్ట్ మరింత ఎఫెక్ట్‌ను చూపుతోంది. ఫార్మసీటికల్స్, బయాలజీ, పొల్యూషన్‌స్టడీస్, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ – ఈ విభాగాలు అంచనాలకు అందకుండా బహు ముఖాలుగా విస్తరిస్తున్నాయి.

ఎన్నో పరిశోధనలు చేసిన రామన్ "విజ్ఞాన శాస్త్ర సారాంశం, నైగనిగ్యం ప్రయోగశాలా పరికరాలతో వికసించవు. నిరంతర పరిశ్రమ, స్వతంత్ర ఆలోచనా ప్రవృత్తి – ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి." అని అనడం ఎవరినైనా కదిలిస్తుంది.

రామన్ నవంబర్ 20, 1970న భౌతికంగా కన్ను మూసినా శాస్త్ర ప్రపంచంలో మాత్రం చిరంజీవి! నిత్యసాధకులైనవారే తన వారసులని ఆయన అన్నమాటలను మరచిపోరాదు.

–డాక్టర్ గుమ్మనూరు
రమేష్‌బాబు



శ్రీ వంగవీటి మోహనరంగారావు హత్యానంతర విధ్వంసం నుంచి రాష్ట్రం మెల్లమెల్లగా తేరుకుంటోంది. జరిగిన ఘోరకలిని సమీక్షించుకోవటం, బాధ్యులను కనిపెట్టి శిక్షించడం, భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవడం ఇవాళ రాష్ట్రం ముందున్న కర్తవ్యాలు. ఈ కర్తవ్యాల పరిపూర్తికి రాష్ట్రప్రభుత్వం నడుం బిగించింది.

ఈ మధ్య సమావేశమయిన రాష్ట్ర మంత్రి వర్గం జరిగిన దహన కాండ గురించి చర్చించింది. దౌర్జన్య సంఘటనలను నివారించడంలో పోలీసు వ్యవస్థ దారుణంగా విఫలమైందని మంత్రులలో చాల మంది అభిప్రాయపడ్డారు. పోలీసు వ్యవస్థ వైఫల్యం గురించి ప్రజలు, ప్రతిపక్షాలు, పాలక పక్షం ఏకీభావానికి వచ్చిన ఏకైక సందర్భం ఇదే కావచ్చు. మంత్రుల ప్రతిస్పందన ఎంత తీవ్రంగా ఉందో, ఆ సమావేశానికి అప్పటికప్పుడు పోలీస్ డైరెక్టర్ జనరల్‌ను పిలిపించి మందలించాలని ముఖ్య మంత్రి నిర్ణయించుకున్నారంటేనే తెలుస్తోంది.

ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని, కొన్ని పోలీసు స్టేషన్లలో ఆయుధాలు లేవని, మరికొన్ని చోట్ల ఆయుధాలు ఉన్నాకూడా పోలీసులు ఏమీ చేయలేదని మంత్రులు డి.జి.పి. కి ఫిర్యాదు చేసి ఆయన సంజాయిషీ అడిగారు. తన మీద అంత మంది



శ్రీ రంగా సతీమణి శ్రీమతి రత్నకుమారిని పరామర్శిస్తున్న హోంమంత్రి శ్రీ కె. కళా వెంకట్రావు.

"విధ్వంస కాండ : పోలీసుల వైఫల్యం"


మంత్రులు ఎక్కుపెట్టిన విమర్శలకు డి. జి. పి. శ్రీ పి. ఎస్. రామమోహనరావు జవాబు చెప్పలేక పోయారని తెలుస్తోంది.

చివరికి మంత్రివర్గం ఇక ముందు దౌర్జన్య చర్యలు జరగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుగా పోలీసు యంత్రాంగాన్ని పటిష్ఠం చేయాలని నిర్ణయించింది.

పోలీసు యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసి, సుదృఢం చేసే కార్యక్రమానికి సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తగిన సిఫార్సులు చేసేందుకు నలుగురు మంత్రులతో ఒక ఉప సంఘాన్ని నియమించాలని కూడ మంత్రివర్గం నిర్ణయించింది.

ఖండన

తమను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నంత కాలం వాడుకుని, ఇప్పుడు జరిగిన దారుణానికి పూర్తి బాధ్యత తమపై నెట్టడం గర్హనీయమని ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం ఖండించింది. ●



కోడలా! కోడలా!!

కోడలా కోడలా.... సినిమా రూపాన్ని సంతరించుకొంటోంది. ఒక వంచకుడు తిలక్ కవితల్లాటి కవితలు వ్రాస్తూ మోసం చేస్తాడు. ఇందులో నేరం చేసిన వారి కన్నా చూసి ఊరుకున్న వారే నేరస్థులు అని ప్యాన్ విషయంలో అన్నపూర్ణ అన్న మాటలు బాగున్నాయి.

వాల్మీకి బాగాలేదు

ఈ వారం రామాయణంలో వాల్మీకి ప్రవేశం అంత బాగాలేదు. క్రౌంచ పక్షులంటే దూది పక్షులా? మానిషాద శ్లోకాన్ని అది వినీ నారదుడినీ అలరుకి బ్రహ్మనీ కూడా రాంగ్ ట్రాక్‌లో ప్రవేశపెట్టారు. అదిగాక శ్రీరాముడికి విశ్వరూపం ఏమిటి? ఆయన మనిషిగా చిత్రించబడ్డాడు. మహోన్నతుడైన చక్రవర్తిగా జీవించాడు. అనంతరం దేవుడైనాడు. ఇలాంటి మహత్తర ఇతిహాస రచయిత వాల్మీకి మన ఆది కవి. ఆయన్ని సినిమాలో ఋషిని చూపించినట్లు చూపించి రెండు పాటలు పాడించి ఈ వారం ముగించేశారు. ఇలాగే నడిస్తే ఉత్తర రామాయణం ఫెయిల్యూర్. పైగా పత్రికలు ప్రచురిస్తున్న రామాయణ కథా భాగానికి టి. వి. లో వస్తున్న రామాయణ కథా భాగానికి సంబంధం ఉండటం లేదు.

ఈ వారం కౌసల్యా రాముల సంభాషణ వ్రాశాయి పత్రికలు. కాని వచ్చింది వాల్మీకి దూది పక్షీనూ. దూది పక్షుల బదులు ఏవో పక్షుల్ని చూపించవచ్చును. కాని వాటిని క్లోజ్‌షాట్‌లో కూడా చూపించారు. చాలా అసందర్భంగా పేలవంగా ఉంది ఈ వారం.

మికీ అండ్ డోనాల్డ్

ఆదివారం మికీ అండ్ డోనాల్డ్ మొదలు పెట్టి హీమాన్ అండ్ మాస్టర్స్ నించి ప్రేక్షకుల్ని రక్షించారు. ఒక ఏడాది నించి ఈ చెత్త హీమాన్ మహా విసుగ్గా ఉంది. వాల్ట్ డిస్నీ కార్టూన్ పిక్చర్స్ నా చిన్నప్పటి నుంచీ చూస్తున్నాను. ఇంతవరకూ విసుగు పుట్టలేదు.

మహాభారతం

మహాభారతంలో కృష్ణలీలలు చాలా హృద్యంగా ఉన్నాయి. భారత్ ఏక్ ఖోజ్.

తథాగతుడి కాలంలో గణతంత్ర పరిషత్తులతో పాటు మగధ కాశీ లాటి రాజ్యాలూ రాజులూ ఉన్నారు. శాక్య గణతంత్రపతి మహానాముడికీ– విరూఢకుడనే కోసల రాజుకీ బలి దగ్గర... అనగా పన్నుల దగ్గర తగాదా వస్తుంది. విరూఢకుడు సైన్య సహితంగా మహానాముడి గణతంత్ర ద్వారం దగ్గర నిలబడి ఉంటాడు. లోపల పరిషత్ సభ్యులు వ్యాపార దృక్పదంతో మహానాముడితో విభేదించి ద్వారం తెరుస్తారు– తథాగతుడి అజ్ఞ వల్ల అహింసే పరమధర్మం అనుకున్న పరిషత్ ప్రజలు చంపబడతారు. మహానాముడు విరూఢకుడి దగ్గరకు వెళ్ళి ఈ హత్య ఆపించు నేను ప్రాణార్పణ చేస్తానని జలసమాధి అవుతాడు. అయితే నేమి గణ తంత్ర వ్యవస్థ నశించింది కారణం తథాగతుడు. అహింస కొందరిని నిర్వీర్యుల్ని చేసింది. కాని చరిత్ర అది. ●

వారఫలం

20-1-1989 శుక్రవారం మొదలు
26-1-1989 గురువారం వరకు

మేషం: ఆశయ సిద్ధికి అనుకూల వారం ఆనందానికి అనుకూల సమయం ఆట పాటల్లో ప్రావీణ్యత గల వారికి అనుకూలం స్థితిగతు లందు పెంపు, రాజకీయాలందు మేలు చేకూరగల వారం. గ్రహించండి స్త్రీలకు చిత్త శుద్ధితో చేసిన పనికి విఘాతం రాదు

వృషభం: మంచి హోదా యందున్న వారిని, గౌరవనీయులను, దనాఢ్యులను కలసికో గలరు నిర్దుష్టంగా మీ కార్యక్రమం అమలు చేయగలరని వారపల సూచన ధన లోపం లేదు ప్రయాణించ వలసిన అగత్య మున్నది స్త్రీలకు ధనలబ్ధి, నూతన వ్యాపారానికి నాంది, బంధు సమాగమం

మిధునం: వారాంతాన యిరుగు పొరుగు గొడవలు రావచ్చు ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిది రాజకీయాల జోలికి పోరాదు ఇప్పట్లో ఎవిధంగా కలిసి రాదు గృహమార్పు సంకల్పం, నిర్మాణ సంకల్పం, యిప్పట్లో కలసిరాదు స్త్రీలకు మిత్రానుకూలం, స్వల్పాదాయం, ఆరోగ్య వృద్ధి

కర్కాటకం: వ్యాపారం చేసేలాగైతే, అది జాయింటు వ్యాపార మయితే మీకు లాభించేవారం బంధుమిత్ర సహాయం అందగలవారం కొందరు తమ కొరకు గాని, బిడ్డల కొరకు గాని, చేసే యత్నాలు సానుకూలం అయ్యే వారమే స్త్రీలకు ఉత్తమ వారఫలం ఎ వృత్తి అయినా వికాసవంతమే సబా గౌరవ మున్నది, గ్రహించాలి

సింహం: చాల మందికి సభా గౌరవానికి ఆస్కారం ఉద్యోగ మందున్న వారికి సదవకాశా లున్నాయి అనుకూలించే మిత్రు లున్నారు, ముందు వెనక లాలోచించి, కార్యక్రమానికి ఉపకరించి కృషి చేసి మేలు పొందండి స్త్రీలకు సర్వాభీష్ట సిద్ధి, వృత్తియందనుకూల వారం దనాదాయ మున్నది. గ్రహించండి

కన్య: ఎ వృత్తి చేపట్టినా శుభదాయకమే ఏ వ్యాపారం సాగించుచున్నా, ఈ వారమంతా మేలు ఎవరి సాయం అర్థించినా అనుకూలమే మి మాటను గౌరవించని వారుండరు మరి వయసు మిరిన వారు ఆరోగ్యరీత్యా జాగ్రత్త పడాలి స్త్రీలకు ఆదరణ, అనుకూలత, ఆదాయం, వృత్తి వికాసం గల వారంగా గుర్తించండి

తుల: మి స్థిరాస్థి వ్యవహారాలందు రేకెత్తిన పేచీలు క్రమంగా సమసి పోతాయి ఆదాయ మందు వృద్ధియున్నా, అంతకు అంత వ్యయమూ తప్పదు రాజకీయరంగ ప్రవేశం మీకు మేలే స్త్రీలకు సబా గౌరవం, పత్రికా గౌరవాదులకు ఆస్కారం గలవారం

వృశ్చికం. ఎవరిన్నమ్మాలో, ఎవరిని కాదో తెలిసికోలేక తికమక పడుతారు చేపట్టిన వృత్తి లాబదాయకమా కాదా? అని తెలిసికోలేక పోతారు ఆర్జించిన దనం అదిక వ్యయానికి గురి అయినదని బాధపడుతారు అంతా గ్రహబలానుకూలమే స్త్రీలకు వెనక సంభవించిన వృత్తి అవరోధాలు తొలగుతాయి, స్వల్పాదాయం

ధనుస్సు రాజకీయరంగాన మీరు గావించే కృషి రాణిస్తుంది కానివారున్నారు జాగ్రత్త! ఇప్పట్లో ప్రయాణించి మేలు పొంధజాలరని, కార్యానుకూలత కలసిరాదని గ్రహించి మానుకొనుట శ్రేష్ఠం స్త్రీలకు వృత్తియందు అనుకూలత, శుభవార్తా శ్రవణం, స్వల్పాదాయం

మకరం: రాజకీయాలందు మీ ప్రవేశం యిప్పట్లో శ్రేయస్కరం గాదు చిరకాల మిత్రులను కలసికొని కొన్ని వ్యవహారాలు సాధించుకో గలుగుతారు సభా గౌరవం, పత్రికా గౌరవాదులకు ఎలాంటి లోపం రాదు స్త్రీలకు అధికార వర్గానుకూలం, శుబవార్తా శ్రవణం

కుంభం: ఒడిదుడుకులున్నా, అనవసర లంపటలున్నా, అధిక వ్యాపారం చేయవలసిన పరిస్థితియున్నా, దనలబ్ధికి లోటు లేదు వృత్తి వికసింపక పోదు నూతన యత్నాలు ఫలించక పోవు స్త్రీలకు కుటుంబ చిక్కులు, అనవసర కలహాలు, ఆదాయ లోపం చెప్పక తప్పదు

మీనం: దరిదాపుల్లో మీ వ్యాపారం బాగుపడు తుందను నమ్మకం లేదు నూతన వ్యాపారానికి దిగుటకు అదునుగాదు అధిక వ్యయం చేయక తప్పదు అన్నింటికి తృతీయరాశి స్థితుడు గురుడే కారకుడు స్త్రీలకు కార్యానుకూలత, ఆదాయవృద్ధి సుఖ శాంతులు

– విద్వాన్ కోట సత్య రంగయ్యశాస్త్రి

సీరియల్

ఆడపిల్లలు - అనుభవాలు

హరికిషన్

(గత సంచిక తరువాయి)

వరకట్న సమస్య:-

జగదీష్ స్థాపించిన 'కలిమిలేముల పార్టీ"కి మంచి ప్రజాదరణ లభిస్తున్నది ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టటంలో లోగడ అపోహలు ఏవయినా ఉంటే అవన్నీ కూడా తొలగి పోయినయ్యి

తాలూకాలో ఉన్న కొన్ని చిన్న చిన్న గ్రామాల్లో, పరిశుభ్రపరిచి, సున్నం వేయించుకోటానికయినా నోచుకోని దేవాలయాల్ని చూసి, వాటి పరిసరాలు శుభ్రపరిచి చక్కగా సున్నం వేయించారు జీర్ణావస్థలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాలలను కూడా ఎన్నుకుని వాటినీ శుభ్రపరిచి, పై కప్పులు బాగు చేయించి సున్నం వేయించారు మరో అయిదారు గ్రామాల్లో బస్సు షెల్టర్లు నిర్మించారు అరవై మంది బీద విద్యార్థులను తీసుకుని వారందరికీ కొత్త బట్టలూ, కాలికి కొత్త చెప్పులూ, ఆ సంవత్సరం క్లాసు పుస్తకాలూ, నోట్సు పుస్తకాలూ, పెన్ను, సంచీ అన్నీ కొని వారికి ఇచ్చారు బీదవారిలో స్త్రీ పురుషులలో కంటి జబ్బులు ఉన్నవారిని కంటి డాక్టర్ల చేత పరీక్ష చేయించి, శుక్లాలు ఆపరేషన్ చేయించి, వారందరికీ కళ్ళ జోళ్ళు కూడా ఉచితంగా ఇచ్చారు మహా శివరాత్రి రోజున వెయ్యి మంది బీదలకు అన్నదానం చేశారు

ఈ విధంగా సేవా కార్యక్రమాలు ప్రారంభించి సరిగ్గా ఒక సంవత్సరం అయింది ఆ రోజున జగదీష్ పర్ణశాల ఆవరణలో పెద్ద సభ ఏర్పాటు చేశారు ఆ సంవత్సరం చేపట్టి చేసిన ఈ సేవా కార్యక్రమాల్ని గురించిన వివరాలన్నీ శార్వాణి తన అరగంట ఉపన్యాసంలో చెప్పింది ముతక నేత చీరె, ముతక నేత జాకెట్టు దరించి అనర్గళంగా శార్వాణీ తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తుంటే అంతా మంత్ర ముగ్ధులై వినసాగారు ఇక వివాహాల పరిస్థితిని గురించి మాట్లాడింది-

"సోదర సోదరీ మణులకు నమస్కారాలు జీవితంలో, వైవాహిక జవితంలో దెబ్బ తిన్న అబాగినులకు నా మనఃపూర్వక సానుభూతిని తెల్పుకుంటున్నాను

మన దేశ జనాబాలో దాదాపు సగం మంది స్త్రీలు ఉన్నారు అంటే పురుషులు స్త్రీలు పర్సెంటేజ్ కాస్త అటూ ఇటుగ సగం మన హిందూ మతంలో ఉన్నంత మంది దేవుళ్ళు, దేవాలయాలూ, ఆచార వ్యవహారాలు మరే మతంలోనూ లేవు భగవంతుడు ఒక్కడే, ఆయన సర్వాంతర్యామి అని ఒక వైపు చెపుతూనే మళ్ళీ ఇంత మంది ఇన్ని పేర్లు గల దేవుళ్ళు ఏమిటి? అని అనుమానం రావటానికి ఆస్కారం ఉన్నది పురాణాలూ, ఇతిహాసాలూ, ఆధ్యాత్మిక వాదనలలోకి పోకుండా స్థూలంగా ఆలోచిస్తే ఆ పరమాత్ముడు దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం దశావతారాలు ఎత్తిన విషయం అందరికీ తెల్సినదే ఈ పది అవతారాలూ ఎత్తినది శ్రీ మన్నారాయణ మూర్తి, శ్రీ మహావిష్ణువు అని అందరికీ తెలుసు అదేవిధంగా పరమ శివుడు కూడా దశావతారాలుగా కాకపోయినా ద్వాదశ జ్యోతిర్లింగాల రూపాలలో సాక్షాత్కరించాడు సోమనాథ్, శ్రీశైలం, ఉజ్జయినీ, ఓంకారేశ్వర్, కేదారనాథ్, భీమశంకర్, వారణాశి, త్రియంబకం, బైద్యనాథ్, నాగనాద్, రామేశ్వరం, ఘుశ్మేశ్వరం మొదలయినవి అదేవిధంగా వారి వారి దేవేరులు కూడా అవతార మూర్తులే వీరేకాక చాలా చోట్ల మరికొందరు చిల్లర దేవుళ్ళు, ఆలయాలు అంటే ఒకే దేవుని, ఒక్కడే భగవంతుని అనేక రూపాల్లో, అనేక పేర్లతో, వారి వారి ఇష్ట దైవాలుగా భావించి, స్మరించుకొని, ఆరాదించి వారి వారి కోర్కెలను తీర్చుకోటానికి వీలయింది భక్తుల కోసం భగవంతుడయినా వివిదరూపాల్లో వారికి దగ్గరగా ఉన్నాడుగాని, తన జీవిత సహదర్మచారిణీ అయిన స్త్రీ విషయంలో పురుషుడు తన అవసరం తీరాక దూరంగానే ఉంచుతున్నాడు కారణం స్త్రీ సబల అని సోదాహరణంగా ఎన్నో కొన్ని ఉదాహరణలుగా ఐ ఎ ఎస్, ఐ పి యస్ ఆఫీసర్లనీ, ఇంజనీర్లనీ, సైంటిస్టులనీ, విమాన చోదకులనీ, ఇంకా ఇంకా దేశాదినేతలనీ, పాతిక మంది కరాటే నేర్చుకున్న వారినీ చూపించినా స్త్రీ ఎప్పుడూ అబల కాని సబల కాదు మానసికంగా, ఆలోచనాపరంగా, ఉన్నత విద్యాభ్యాసపరంగా స్త్రీ జాతిలో ఒక పాతిక పర్సెంట్ సబలలు అని నిరూపించుకున్నా మిగిలిన వారంతా అబలలుగానే ఉండ పోతున్నారు దీనికి కారణం సమాజంలో, సంఘంలో ఉన్న పురుష ఆధిక్యత ఈ పురుషాదిక్యతకు కారణం అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలు రాజ్యాంగాని కయినా, దేశం కోసమయినా అనేక మార్పులూ, చేర్పులూ వస్తయ్యిగాని ఆచార వ్యవహారాలకి ఎమెండ్‌మెంట్సు రావు ఒక శాస్త్రానికి ఎమెండ్‌మెంట్ తీసుకు రావటానికి ప్రయత్నించినా ఎవ్వరూ, స్త్రీలు కూడా వప్పుకోరు

ఈనాటి ఆడపిల్ల, ఈనాటి స్త్రీ సబల కాకుండా అబలగానే ఉంటూ మళ్ళీ బేలగా ఉండటానికి కారణం ముఖ్యంగా రెండే రెండు విషయాలు (1) ఆడదాని శీలానికి అత్యధిక ప్రాదాన్యత ఇచ్చి, తన బార్య శీలవతిగా ఉండాలి, పరాయి స్త్రీని ఏదో భంగిమల్లో అనుబవించాలి అనే మగవాడి మనస్తత్వం ఈ ప్రాదమిక సమస్యకు అనేక చిల్లర సమస్యలు

(2) తన అర్ధాంగిగా, గృహిణిగా తన ఇంటికి వచ్చి తన సంసార బాధ్యతలు నిర్వహించే ఆ కొత్త పెళ్ళి కూతురు తను కోరినంత వరకట్నం తీసుకు రావాలి ఆ తర్వాత లాంచనాలు

స్త్రీ జీవితానికి ఈ రెండూ కూడా పెద్ద ప్రతిబందకాలూ ఆడ జన్మను నాశనం చేసి అప్రతిష్ట తెచ్చిపెట్టి, ఆత్మ గౌరవాన్ని అణగదొక్కేవి

మొట్టమొదటి ప్రాదమిక సమస్యకు కారణం ఆర్థిక సమస్య వంద మంది స్త్రీలలో మూడొ వంతుకు తక్కువగానే ఉద్యోగాలు చేస్తున్నారు గాని, మిగతా వాళ్ళకు ఆర్థిక సమస్య ప్రదాన మైనది మగవాడిలో నైతిక విలువలు ఎప్పుడయితే క్షీణించడం ప్రారంభించినయ్యో, దాని పలితం అనుభవించే పరిణామం ఆడదాని మీద పడ్డది స్త్రీ

జరిగిన కథ- 35: సత్యభామ అంతరంగ విశ్లేషణ చేస్తూ, హిత బోధతో ఒక ఉత్తరం వస్తుంది. సత్యభామ అభిలాషను తన వెంట తిరగమని కోరుతుంది. కోసలరామ్ తనకు, విజేతకు మధ్య జరిగిన సంఘటనలు సావిత్రికి చెపుతాడు. శ్రీవిద్య హేమంత్‌లు మళ్ళీ కలుసుకుంటారు. శ్రీవిద్య తనపై హేమంత్ రాసి పెట్టుకున్న అభిప్రాయం చదువుతుంది.


పతనానికి కారణం దిగజారిన మగవాడి నైతిక విలువలూ, ఆర్థిక సమస్య ఈ ఆర్థిక సమస్య వల్ల ఏర్పడిన విశృంఖల భావాలు. ఇదొక పెద్ద విషవలయం. మగవానిలో క్షీణ దశకు వస్తున్న ఈ నైతిక విలువల్ని కాపాడు కోవాలంటే సాంఘికంగా ఉన్నది ఒక్కటే మార్గం. అదే సేవా భావం మానవ సేవ, త్యాగనిరతి తన పరిధిలో తన కుటుంబంలో ఉన్న సమస్యల్ని మానవుడు పరిష్కరించుకోలేక పోతూంటే ప్రభుత్వానికి ఎన్ని సమస్యలు ఎన్ని చిక్కులు? వేశ్యా గృహాలకు అమ్మబడిన వెయ్యి మంది అమ్మాయిల్ని రక్షించినంత మాత్రం చేత, వారిని ఆ నరక కూపంలో నుంచీ తప్పించిన ఘనత ప్రభుత్వానికి వస్తుందేగాని, మొత్తం సమాజంలో, మగవాడి ప్రవృత్తిలో వ్యభిచారాన్ని అరికట్ట గలరా?ఇది చాలా కష్ట సాధ్యం అయిన విషయం ప్రభుత్వపరంఘా కొన్ని నేరాల్ని అరికట్ట వచ్చునేగాని, అందరి మనస్సుల్నీ సద్భావాలతో నింపటం అసాధ్యమైన విషయం ఈ రకమైన భావపరిణితికి కారణం ఎగోయిజమ్, అంటే అహంకారం. ఈ అహంకారం పోవాలంటే మమకారం పోవాలి మమకారం పోవాలంటే సమ దృక్పధం అలవర్చుకోవాలి దీనికి సరయిన మార్గం సేవాభావం. ఈ సేవా సంస్కార సాధనమే మనిషిలో ఉన్న అహంకారాన్ని పోగొట్టి మనిషి, మానవత్వపు విలువల్ని సంరక్షించ గలుగు తుంది ఈ మానవతా విలువల్ని గ్రహించ గలిగిన నాడు ఈ రకమైన అత్యాచారాలూ, అహంకార పూరితమైన చెడు తలంపులూ క్రమేపీ నశిస్తయ్యి. సేవకు మించిన సాధన, సంస్కారం మరొకటి లేదు మానవుడికి ముఖ్యంగా రెండు విధాలయిన సంస్కారములు కావాలి శారీరక సంస్కారం మొదటిది. మానసిక సంస్కారం రెండవది సమాజ శ్రేయస్సు కోసం ప్రతి మానవుడూ సేవ చేస్తే ఈ అత్యాచారాలు క్రమేపీ తగ్గుతయ్యి

ఇక రెండో సమస్య వరకట్నం

స్థూలంగా ఆలోచిస్తే, ఈ వరకట్నం అనేది పెళ్ళి కావలసిన యువతీ యువకుల వయస్సు పెరిగిన కొద్దీ, యౌవ్వనపు భావాలతో మానసిక పరిణితిలో మార్పు వచ్చిన కొద్దీ పెరుగుతునే ఉన్నది తాటిముంజలూ, తేగలూ రేటు ఎందుకుపెరిగినయ్యి అంటే, పెట్రోలూ, డీసిల్ ఆయిలూ పెరగటం చేత అంటారు వాటిని అమ్మేవాళ్ళు కట్నాల రేట్లు ఎందుకు పెరిగినయ్యి అంటే పార్మాలిటీల విలువ ఎక్కువ కావటం చేత అనే సమాధానం వస్తుంది

అసలు వరకట్నం అంటే?

వివాహానికి పది పదిహేను రోజులకు ముందుగానే



పెళ్ళి కొడుకు తండ్రి పెళ్ళి కూతురు తండ్రి దగ్గర ఒకరిద్దరు పెద్దల సమక్షంలో తీసుకునే నీతిమాలిన డబ్బు "మీ అమ్మాయిని మా కోడలుగా చేసుకుంటున్నాం గనక, ఈ కొడుకూ కోడలూ ఉద్యోగరీత్యానో, వ్యాపారరీత్యానో మరో ఊళ్ళో

కాపరం ఉంటున్నప్పటికీ, నేను గతిమాలిన వాడిని అయినందువల్ల, నా భార్యకు కూడా నచ్చ చెప్పుకోలేని అదముడను అయినందువల్ల, విధిలేక మీ దగ్గర ఇన్నివేలు తీసుకుంటున్నాను ఈ డబ్బు మీ రక్తమాంసాల ఖరీదే కావచ్చు. మా కోడలికి మేం పెట్ట వలసిన భోజనం ఖర్చులో కొంత ఖరీదయినా కావచ్చు. మా అబ్బాయిని మీకు అల్లుడుగా మేము అమ్ముకున్నందుకుగాను గత్యంతరంలేక మీరు ఇచ్చే మానవాకార పశువు ధర కావచ్చు. మీ దంపతుల రక్త మాంసాల ధర కావచ్చు. ఏది ఏ రీతిగా అనుకున్నప్పటికీ ఈ గతిలేని మీకు కాబోయే వియ్యంకునికి నేను పీడించి కోరినట్టి ఇన్నివేల రూపాయలు ఈ రోజున ఇవ్వవలసినది మీరు అప్పుచేసి ఇచ్చినా, కొంప అమ్మి ఇచ్చినా, ఎన్ని కష్టాలుపడి ఇచ్చినా, మానాభిమానాలు వదిలేసి పుచ్చుకుంటాను ఈ వరకట్నం అనే మాటను ఇంతటి ఏహ్యమైన, నీతి బాహ్యమైన అర్థం ఉన్నది ఈ నానార్థాలూ, గూఢార్థాలూ గుటక వేసి దిగమింగి ఆ వియ్యంకుడు ఇస్తే, ఈ వియ్యంకుడు పుచ్చుకుంటాడు ఎన్ని ఉపన్యాసాలూ, రాతలూ, అదికార రీత్యా బిల్లులూ చేసినా పరిష్కారంకాని, పరివర్తన కాని సమస్య ఇది ఇక ఈ విషయంలో మిగిలింది సంస్కారం మరో కోణం నుంచీ ఆలోచిస్తే ఈ సమస్య మరో విధంగానూ కనిపిస్తుంది మనస్తత్వమే అటువంటిది ఉదాహరణకి ఒకమ్మాయికి పాతిక కాసుల బంగారం ఏభైవేల కట్నంతో అయిదేళ్ళ క్రితం పెళ్ళయింది మరుసటి సంవత్సరం ఆ దంపతులకు కొడుకు పుట్టాడు వాడికి మూడో ఏడు జరుగు తున్నది ఈ తల్లి మనస్సులో అర్థాలూ, ఆవేదన, గుబులు, కోరిక వెంటనే నాలుగో ఏడు రాబోతున్న దనగా వాడిని చుట్ట చుట్టి ఏ కాన్వెంట్‌లోనో విసిరేస్తుంది డ్రస్సు, ఆయా, రిక్షా లేక బండి, మరీ కాస్ట్లీ కాన్వెంటయితే కాన్వెంట్ బస్సు రెండు మాసాలు గడిచేటప్పటికి వాడికి మమ్మీ, డాడీ' అనటం వచ్చేస్తుంది ఇంగ్లీషు మీడియం, ఎల్ కె జి నుంచి 6వ తరగతి వరకు ఆంగ్లో ఇండియన్ ఉపాధ్యాయినులచే విద్యాబోధ అనే కాన్వెంట్‌లకు సింపుల్‌గా 'మమ్మీ, డాడీ" స్కూళ్ళు అని పేరు వాడు ముద్దుగా "మమ్మీ" అంటే డాక్టరు అనీ "డాడీ అంటే ఇంజనీరు అనీ ఆ తల్లి చెవుల్లో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది ఇక వీలయినపుడు భర్తతో అంటూ ఉంటుంది "మన బాబుకి లక్ష రూపాయల కట్నం లాంఛనాలూ ఇచ్చి పిల్ల నిస్తామంటూ మనింటి ముందు క్యూలో నిల్చుంటారు ఆ భర్త కూడా కాబోయే వియ్యంకుడే కనక భార్య అభిప్రాయాన్నీ, ఆశనీ చిరునవ్వుతో స్వీకరిస్తాడు.

ఐదేళ్ళక్రితం తన తండ్రి ఎన్ని బాధలుపడి, కట్నం ఇచ్చి, లాంఛనాలు ముట్టచెప్పి తన పెళ్ళిచేశాడో మర్చిపోతుంది ఇప్పుడు ఆనాటి పెళ్ళి కూతురు నుంచీ, మగపిల్లవాడి తల్లి హోదాలోకి ఎదిగింది అంటే కాబోయే వియ్యపురాలు భావాలతో ఇప్పట్నుంచే కట్నాల గురించి ఆలోచిస్తున్నది. ఈ నాలుగేళ్ళ మగపిల్లవాడి తల్లి అంటే తనుపడ్డ బాధలు మర్చిపోయి యింకో తల్లిదండ్రుల్ని బాధపెట్టడానికి ఇప్పట్నుంచే ఆలోచిస్తున్నదన్నమాట మనిషి మనస్తత్వాలు ఈరకంగా మారిపోతూ ఉంటయ్యి. ఈ వ్యాధి నివారణకు మందులూ, ఇంజక్షన్లూ కనిపెట్టినకొద్దీ వ్యాధి పెరుగుతునే వున్నదిగాని తగ్గటంలేదు ఇక వాడవలసిన మందులు శరీరానికి కాదు మనస్సుకు

ఈ కట్నాల కోరల్లో ఇరుక్కుని నలిగిపోతున్న పెళ్ళికావలసిన కన్యల మనస్సుల్ని, వేధించే సమస్యలు –

1 చదువూ, తెలివితేటలూ ఉన్నా ఈ వరకట్న యజ్ఞంలో నేనూ ఒక సమిధినై తగలబడిపోవలసిందేనా?

2 ఈ కట్నాల విషసర్పం నుంచి తప్పించుకోటానికి పెళ్ళిచేసుకోకుండా, తగిన ఉద్యోగంచేసుకుంటూ జీవిస్తుంటే, సంఘంలో నాకు తగిన గౌరవ ప్రతిష్టలు ఉంటయ్యా?

3 సమాజంలోని వ్యక్తులు నా సమస్యని అర్థంచేసుకొని సానుభూతిని వ్యక్తంచేస్తారా?

4 సాంఘికంగా నేను నిలబడి ఉండగలిగినప్పటికీ నేను తల్లిదండ్రుల దగ్గరనే ఉండవలసినదాన్ని కనక, నేను వారికి భారమూ, సమస్యేకదా, తల్లిదండ్రులు వృద్ధులై వారే కొడుకులకు బారమవుతున్న ఈ రోజుల్లో నా పరిస్థితి ఏమిటి?

5. ఈ ప్రాథమిక సమస్యలకు పరిష్కారం కుదరనప్పుడు, నేను నా కన్యాత్వాన్ని కాపాడుకునేందుకు ఒక 'సన్యాసిని'గానో, మత సంస్థల్లో 'నన్'గానో మారిపోవలసిందేనా?

6 ఒకవేళ ధనికవర్గాలవారి కుటుంబంలో పుట్టినదానిని అయినప్పటికీ, ఆ తల్లిదండ్రులు కట్న కానుకల్ని ఇవ్వగల స్తోమత ఉన్నవారయినప్పటికీ, ఆ కోరిన కట్న కానుకలతో బాటుగా నాతో వున్న ఆస్థమా, టి. బి. ఏదైనా అంగవైకల్యం, గుండెజబ్బు మొదలయిన వ్యాధులువున్నా హర్షించిపెళ్ళిచేసుకోగలరా?

ఇటువంటి కొన్నికొన్ని ప్రాథమిక సమస్యలు కన్యల మనస్సుల్ని కలవరపెడుతానే వుంటయ్యి.

ఇక మనస్సుకు వాడవలసిన మందులు:

1 చిన్నపిల్లల్ని స్కూలుకు పంపించేవాళ్ళకు చెప్పే పాఠాలూ, నీతి కథలతో బాటుగా వరకట్నం ఎంత దారుణమైన సమస్యో వారి మనస్సుకు హత్తుకునేలా సోదాహరణంగా చెప్పాలి

2. చిన్నపిల్లలకు బొమ్మల పుస్తకాల రూపంలో వరకట్నంవల్ల ఏర్పడిన దారుణాలవల్ల ఒక సుజాత, ఒక సుందరి, మరో లలిత ఎంతటి బాధలకుగురి అయినారో ఆ యా చిత్రాల్ని ప్రచురించి వారికి అర్థమయ్యేట్లుగా చెప్పాలి.

3 ఇక హైస్కూల్ స్థాయివరకూ ఉన్న ప్రతి క్లాసులోనూ నాన్‌డిటెయిల్డ్, ఇంగ్లీషు, తెలుగు, సోషల్‌స్టడీస్ పుస్తకాల్లో వరకట్నాలవల్ల కలిగే చెడుఫలితాలూ, దానివల్ల సంసారాలు ఎట్లా ఆర్థిక బాధలకు గురవుతున్నవి, సాంఘికంగా ఈ జాడ్యం ఎట్లా వ్యాపిస్తున్నదీ, కన్యల జీవితాలు ఏవిధంగా ఈ కారణంచేత బలిఅవుతున్నయ్యి, ఈ వరకట్న కలరా వ్యాధినుంచీ తప్పుకొనేది ఎట్లా, ఈ సమస్య పరిష్కారానికి విద్యార్థినీ, విద్యార్థులు ఏం చెయ్యాలి, తల్లిదండ్రులకు ఎట్లా నచ్చచెప్పాలి

దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో

మూడవ బహుమతి పొందిన వ్యాసం!

కర్తవ్యం నీ వంతు : వాస్తవికతకు మరి దూరంగా మలచబడ్డ కథ తమ రక్తం పంచుకు పుట్టిన బిడ్డల భవిష్యత్తు ఎంతో అందంగా తీర్చి దిద్దాలని శాయశక్తులా ప్రయత్నించే తండ్రులున్న ఈ సమాజంలో, అందుకు భిన్నంగా ఆలోచిస్తూ, ప్రాక్టికల్‌గా ఆలోచిస్తున్నాననుకునే భానుమూర్తి పాత్ర కల్పన అసహజంగా ఉంది

గడ్డి గులాబీ : సెంటిమెంటల్‌గా ఉండ హృదయానికి హత్తుకు పోయేలా రాయబడ్డ కథ కాని సామాజిక స్పృహతో పారకులను ఆలోచింప చేసే కథాంశం కాదు జీవితంలో చాల అరుదుగా జరిగే ఒక సున్నితమయిన సంఘటనకు రూపకల్పన ఈ కథ

నిప్పులేని పొగ : మంచి సామాజిక అవగాహనతో రాసిన కథ సున్నితమయిన, స్వచ్ఛమయిన ఆడపిల్లల జీవితాలలో ఒక్క చిన్న నింద ఎంతటి విపత్కర పరిణామాలకు దారి తీస్తుందో, అటువంటి నిందకు గురయిన అమ్మాయిలు ఎంతటి మానసిక క్షోభకు గురవుతారో తెలియ చెప్పే కథ ఇది ప్రస్తుత సమాజంలో ప్రస్ఫుటంగా కాకపోయినా, పరోక్షంగా ఎందరో ఆడపిల్లల జీవితాలను నాశనం చేసే ఒక సామాజిక దురాగతాన్ని వెలికి తెచ్చి పారకులను ఆలోచింప చేసే కథ

పులి : గ్రామ రాజకీయాలలో అమాయకులను ఎలా పావులుగా వాడుకుంటున్నారో బాగా చూపించినా, ఓటమిని అంగీకరించక పంతాలకు పోయి నూకాలమ్మ తన పెనిమిటి చేత గెలిచిన ప్రత్యర్థిని చంపించటం, ఆ తరువాత అతన్ని పోలీసులు

> **వాస్తవానికి దూరమయినా సెంటిమెంటల్‌గా బాగున్నాయి!**

అరెస్టు చేస్తే చూసి వాపోవటం, పర్యవసానం ఆలోచించకుండా అంతా చేసి, ఆ తరువాత దీని కంతటికీ నీవే కారణం అన్నట్లు పోతురాజు నూకాలమ్మ వైపు చూడటం అసహజంగా ఉంది -

విద్యాదేవి : భవిష్యత్తు గురించి నిర్ణయాలు తీసుకునే ముందు అందరూ ఎంతగానో ఆలోచిస్తారన్నది సామాజిక సత్యం కేవలం తను సంపాయించే డబ్బు వల్ల తన భర్త బాధ్యతలను మర్చి పోయాడని విద్యాదేవి అనుకోవడం, తను ఉద్యోగం మానేయడం వల్ల అతను బాగుపడి పోతాడని అనుకోవడం అసమంజసంగాను, ఓవర్–కాన్ఫిడెన్స్‌తో కూడిన నిర్ణయం అనిపిస్తుంది అతను మారకపోతే మళ్ళీ ఉద్యోగం సంపాయించు కుంటాననే విద్యాదేవి ఆలోచన ఆప్టిమిస్టిక్ థింకింగ్ కాదు

శేషప్రశ్న : తండ్రీ కొడుకుల అనుబంధం, తల్లి ప్రేమ చాల హృద్యంగా వర్ణించ బడ్డాయి ఎన్ని ఉత్తరాలు వచ్చినా, వచ్చే ఉత్తరం కోసం ఆతృతగా ఎదురు చూడ్డం మనిషి ఆశాజీవి అనడానికి తార్కాణం అటువంటపుడు తనకు వచ్చిన ఉత్తరం సూర్యారావు అసలు చదవక పోవడం అవాస్తవికంగా ఉంది. ఇంటిదాకా వచ్చి విషయం చెప్పకుండా సూర్యారావు తండ్రి తిరిగి వెళ్ళిపోవడం, భార్య మరణ వార్తను కొడుక్కి రాయకపోవడం "సెంటిమెంటల్"గా బాగున్నా మరీనాటకీయంగా ఉన్నాయి

– జి. సత్యవతి

ఆడపిల్లలు – అనుభవాలు

అనే అంశాలమీద ఆ పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలి డిబేట్స్‌ద్వారా యిది ఒక సాంఘికనేరము అనే వాస్తవాన్ని వారి మనస్సులకి పట్టే విధంగా చెయ్యాలి

4 ఇక కాలేజీ అడ్మిషన్ ఫారాల్లో 'మేము వరకట్నంగాని, లాంఛనాలుగాని మా వైవాహికజీవితంలో ఇవ్వము, తీసుకోము అని ఒక క్లాజును పొందుపరిచి, ఆ విద్యార్థి, తండ్రి కూడా ఆ డిక్లరేషన్‌లో సంతకంచెయ్యాలి

5 ప్రతి మూడు సంవత్సరాలకూ ఈ వరకట్న సమస్యమీద రీసెర్చిచేసి థీసిస్ యిచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు పి హెచ్ డి ఇవ్వాలి

6 సంబంధం కుదిరి తాంబూలాలు పుచ్చుకునే సమయంలో ఆ కాబోయే వధూవరులకు అన్ని విషయాలూ, ఉభయుల తల్లిదండ్రులూ చెప్పి, దైవసాక్షిగా, లేక ఆ వధూవరుల సాక్షిగా తాము వరకట్నంగాని, లాంఛనాలుగాని ఇవ్వటంగాని, పుచ్చుకోవటంగాని జరగటంలేదని ప్రమాణంచేసి ఆ తల్లిదండ్రులు చెప్పాలి ఆతరవాతనే తాంబూలాలూ, శుభలేఖలు

7 వివాహాలుకూడా చాలా క్లుప్తంగా, ఆర్భాట, అట్టహాసాలు లేకుండా చేసుకుంటామని అదేసమయంలో వధూవరులూ, పెద్దలుకూడా ఒక నిర్ణయానికి రావాలి

8 పెళ్ళిలో బంధువులూ, స్నేహితులూ, ఇతరులూ ఎవ్వరూకూడా ప్రెజెంటేషన్లు ఇవ్వరాదు, ఇచ్చినా స్వీకరించకూడదు

ఈ చర్యలవల్ల కొంత మార్పు రావచ్చునని నా అభిప్రాయం' అని తన ఉపన్యాసాన్ని ముగించింది శర్వాణి అందరి మనస్సుల్లోనూ ఆలోచనలు రేకెత్తనయ్యి 'స్త్రీకి శత్రువు స్త్రీ' అన్న పూర్వోక్తి కొన్నికొన్ని విషయాల్లో యింకా యింకా నిజమే అవుతున్నాయని అనుకొన్నారు కొందరు.

ఆడవాళ్ళలో ముందువరసలో కూర్చున్నది సత్యభామ. మగవారిలో వెనకవైపు చివరన కూర్చున్నాడు కోసలరామ్ అతని దృష్టి అంతా జగదీష్ మీదనేవున్నది బాల్య, యౌవ్వన, కౌమార, వార్ధక్య దశల్ని అనుభవించిన పూర్ణవయస్కుడుకాదు జగదీష్ యౌవ్వనదశలో అడుగుపెట్టినా, ఏ బాదరబందీ లేకుండా, నిర్విఘ్నంగా శారీర వాంఛలకు లోనుకాకుండా ఇంతటి సేవా కార్యక్రమాల్ని చేపట్టి చేస్తున్నాడంటే, అది పూర్వజన్మ సంస్కారం అని అందరితోపాటు ఈనాటికి తనూ వప్పుకున్నాడు కోసలరామ్.

ఆఖరివరసలో కుడిపక్కన చివర్న కూర్చున్నది జగదీష్ తల్లి జగదాంబ ఆవిడని తీసుకువచ్చింది రుక్మిణి. జగదీష్ ఉపన్యాసం వినాలనే సంకల్పంతో వచ్చిందావిడ తల్లిని చూసిన జగదీష్ మనస్సులోనే ఆవిడకు నమస్కరించాడు

(ఇంకావుంది)

బహుమతి పొందిన లేఖ

భారత భాగ్య విధాతకు

భారత యువత సర్వం చేసికొంటున్న విన్నపము. మేం నిరుద్యోగంవల్ల నిరాశగా వున్నామనో, కులతత్వం కోరల్లో మా మేధస్సు నిస్తేజమై ఏమి చేయలేని స్థితిలో వున్నామనో మా ప్రభుత మాకో కొత్త ఆయుధాన్నిచ్చింది. దీనితో మా ఆశలు తీర్చుకోగలమో, లేమో?

కొత్తగా వచ్చిన "ఓటు హక్కు"తో భారత యుద్ధంలోని అభిమన్యునిలా ప్రవేశమే కాని, నిష్క్రమణం తెలియకుండా... పాలనా వ్యూహంలోకి ఉపక్రమిస్తున్నాం. కాని మాలోని ఆశల ఆరాటం, ఉద్యమాల ఉబలాటం మమ్మల్ని ఉర్రూత లూగిస్తున్నాయి. భూతలాన్ని విజ్ఞానంతో స్వర్గ ధామం చేయాలని, విశ్వమానవుల మందరం ఒకటై విభేదాలు మరవాలని, విశ్వశాంతి సాధించాలని మా ఆవేదన. ఈ ఆశయాల కొలిమిలో మరిగి నిర్మలమైన మమ్మల్ని సరియైన విధంగా మూసలో పోసే బాధ్యత మీదే.

మీరు మాకు అండగా లేకుంటే, మతం పేరిట జరిగే యీ మారణహోమాన్ని, జాతిపేరున జరిగే దారుణ హత్యల్ని, కులం పేర జరిగే కల్మిత రాజకీయాలనీ రూపుమాపలేం. అంతే కాదు పత్రికలు, విజ్ఞులు, ఛజ్జులు అంతా వెన్ను కాచి, సదసత్ విచక్షణ ప్రజలకు కలగచేసే మా కార్య క్రమంలో సహాయపడాలి.

కనుక ఓ భారత భాగ్యవిధాతా, నీ పరివారాన్ని ఉద్యుక్తులను చేసి, నేటి మా యువ చైతన్యాన్ని యుద్ధోన్మాదుల బారినుండి, మత దురహంకారుల పన్నాగాల నుండి రక్షించే ఏర్పాటు చేయించు. అగ్ని పంజరబద్ధమైన శాంతి కపోతాన్ని విడుదల చేసే మా ప్రయత్నానికి చేదోడుగా నిలువవలెనని మా ప్రార్థన.

జి. యస్ సుబ్బారావు (పార్వతీపురం)

వీక్లీ పోస్ట్

కమలం

నూతన నటి దీపిక ముఖచిత్రం
వారపత్రికలో వికసించిన కమలం
పట్టుకుంటే వదలు బుద్ధికాదు పుస్తకం
(మా) అందరి దిగులు పోగొట్టే ఔషధం
అదే చదువుతుంటే వస్తుంది ఆనందం
అబ్బా! సీరియల్స్ అన్నీ అద్భుతం
మాలో వికసించింది వలపురాగం
దీనితో నే మా నూరేళ్ళ బంధం

– కె సత్యనారాయణ (పెనుగొండ)

నలభీమపాకం

ఇంత కాలం ఏదో కూరలేద్దూ– ఆకలి తీరు తోందిగా అనుకున్నాను. కానీ, ఇప్పుడు మీరు అందిస్తున్న రుచి– వహ్వా– నలభీమపాకం లాగా వుంది! ఇంత నైపుణ్యం వుంచుకుని ఇంత కాలం ఎందుకు ఊరుకున్నారు? ఇప్పుడు నా చేతిలో వున్న మన పత్రిక– పదహారేళ్ల కన్యలా– చాలా అందంగా వుంది.

– కోలపల్లి ఈశ్వరరావు, నెల్లూరు

ఇంగ్లీషు గమ్మత్తులు

వోవెల్స్ (అచ్చులు) వున్న ఇంగ్లీషు పదము లనేకములున్నవి వాటిలో కొన్ని ఈక్రింద నుదహ రిస్తున్నాను

1 అబ్‌స్టీమియస్

దీనిలో అచ్చులు అన్నీ ఉండటమే కాకుండా ఇంగ్లీషు అక్షర మాలలో వున్న వరుస క్రమంలోనే వున్నాయి

2 యాంబీడెక్స్ట్రస్

3. ఈక్వివోకల్

4. గ్రెగేరిఎస్

వేమగిరి జ్ఞానేశ్వర్ (ఒంగోలు)

అనుమానం

హౌస్‌వైఫ్ సీరియల్ ప్రారంభంలో మీ సూట్లు లాండ్రికి పంపించటం కోసం అయ్యగారికి ఈ మధ్య మతిమరుపు ఎక్కువైందిగా అందుకే ఇంపార్టెంటు పేపర్సు జేబుల్లో మరిచి పోయినవి తనిఖీ చేసి బయటకు తీస్తున్నాను అంది అతని ముఖంలో మారే రంగులను పసిగడుతూ ఆ మాట వినగానే తేలుకుట్టిన దొంగలా కంగారు పడుతూ దానికి ఇప్పుడే అర్థంటయిందా నాకు అర్జంటుగా కాఫి కావాలి అన్నాడు మారాం చేస్తున్నట్లు బుంగమూతి పెడుతూ ఇప్పుడే కదా! టిఫిన్ చేసి కాఫి త్రాగారు అబ్బ నీ చేతులతో చేసిన కాఫి అమృతంగా వుంటుంది ఎన్నిసార్లు త్రాగినా మళ్ళీ మళ్ళీ త్రాగాలనే వుంటుంది ప్లీజ్! మరో కప్పు చేసి తీసుకురా అన్నాడు. సులోచన సరే అని కిచెన్ లోపలికి వెళ్ళింది ఆమె అలా వెళ్ళగానే గుట్టల్లో పడి వున్న కోటు జేబులన్నీ వెతుక్కుని ఫోటో వున్న కవరు దొరగ్గానే రహస్యంగా జేబులో పెట్టు కున్నాడు అమ్మయ్య ఎంత ప్రమాదం తప్పింది అని తేలిగ్గా నిట్టూర్చి ఏమీ తెలియని వాడిలా సోఫాలో కూర్చున్నారు కిషోర్ వెళ్ళిపోయిన తర్వాత సులోచన కూలబడిపోయింది నా కొంప ముంచి ఎంతో ప్రేమ వున్నట్లు ఎంత అందంగా నటి స్తున్నాడీయన అనుకుంది

ఇది సీరియల్ నవల కాబట్టి ఆ ఫొటో ఏమిటో అని పాఠకులు ఆసక్తితో చదివి అసలు విషయం తెలుసుకుంటారు వాస్తవంకి కొన్ని కుటుంబాలలో ఇలాటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి భార్యాభర్తలు అనుమానాలతో వారి పచ్చని సంసారమును సర్వనాశనం చేసుకుంటున్నారు వారికి వచ్చిన అనుమానం బయటపడకుండా వేర్వేరు రకములుగా తగాదాలు పడి సంసారమును ఛినాభిన్నము చేసుకుంటున్నారు అలా కాకుండా భార్యాభర్తలకి అనుమానం వచ్చినప్పుడు ఒకరి కొకరు ఆ అనుమానం అడిగి తెలిసికొని వారి పచ్చని సంసారమును కష్టాలు పాలు కాకుండా చూచు కోవాలి

పోలాశి రమేష్‌బాబు, గురజాడ

మా కుక్క అరుపుల వల్ల మీకు నిద్రాభంగం జరుగుతున్నట్లు గ్రహించాం! కాబట్టి ఇల్లు ఖాళీ చెయ్యండి!!



జౌట్

16-12-88 ఆంధ్రపత్రిక వీక్లీ సంచికలో 16వ పేజీలోని క్రీడారంగం క్విజ్-2 లో 7వ ప్రశ్నకి సమాధానం శ్రీ జి ఆర్ విశ్వనాథ్ అత్యధిక స్కోర్ 222 (ఔట్) కీత్‌ఫ్లెచర్ కెప్టెన్సీలో మద్రాస్ టెస్ట్‌లో శ్రీ విశ్వనాథ్ చేసిన అత్యధిక స్కోరు 222. ఇటీవల కాలంలో వార పత్రికలో మీరు తెస్తున్న మార్పులు శ్లాఘనీయం

–చెరుకుపల్లి మురళీకృష్ణ, రాజమండ్రి

సకాలంలో రావాలి

16-12-88 దీపిక ముఖ చిత్రంతో వెలువడిన సంచిక యందలి ప్రయోజనాత్మక ఎడిటోరియల్ యువతరం వోటర్లను సున్నితంగా హెచ్చరించిన విధానం చాలా బాధ్యతాయుతంగ వున్నదనటంలో సందేహం లేదు అన్ని రకాల పాఠకులను తృప్తి పరిచే విదంగా ఎన్నో కొత్త శీర్షికలు మొదలు పెట్టడం నిజంగా అభినందనీయమైన విషయము కాని పత్రిక సకాలంలో విడుదల చేయలేకపోవటం కొద్దిగా సోచనీయమైన విషయంగా అనిపిస్తోంది

–కె వి కె రావ్, ఆదోని

సినిమా...సినిమా

-జి.వి.జి.

శ్రీ విజయకృష్ణా మూవీస్ కొత్త చిత్రంలో కృష్ణ, విజయనిర్మల, నరేష్

"కృష్ణగారు ఎస్. పి. ఆయన భార్య అయిన డాక్టర్ పాత్ర నేను పోషిస్తున్నాను. కృష్ణగారు, నరేష్ కలిసి నటిస్తున్న తొలిచిత్రమిది", అన్నారు విజయనిర్మల. ఈమె స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్న శ్రీ విజయకృష్ణా మూవీస్ కొత్త చిత్రంలో జగ్గయ్య, సత్యనారాయణ, రంగనాధ్, సుధాకర్, కోట శ్రీనివాసరావు ఆదిగాగలవారు పాల్గొంటున్నారు. త్రిపురనేని మహారధి సంభాషణలు, రాజ్-కోటి సంగీతం, లక్ష్మణ్‌గోరే ఛాయ, భాస్కరరాజు శిల్పం; ఎస్. రవికుమార్ నిర్వహణ, ఆదుర్తి హరనాధ్ కూర్పుతో ఎస్. రఘునాధ్ సహనిర్మాత. "జనవరి 1 నుండి 20 వరకు ఒక షెడ్యూల్. ఫిబ్రవరిలో జరిగే తదుపరి షెడ్యూల్‌తో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు నిర్మాత ఎస్. రమానంద్.

యువచిత్ర ఆర్ట్స్‌లో బాలకృష్ణ, గౌతమి

"వినోద ప్రధాన చిత్రం. బాలకృష్ణ సరసన గౌతమి నాయిక. మరో నాయికగా ఓ కొత్త యువతిని పరిచయం చేస్తున్నాం. మార్చి నుంచి షూటింగ్", అన్నారు కె. మురారి. ఈయన "సీతామాలక్ష్మి, గోరింటాకు, త్రిశూలం, సీతారామ కల్యాణం, శ్రీనివాస కల్యాణం, జానకిరాముడు" అనంతరం నిర్మించే యువచిత్ర ఆర్ట్స్ చిత్రంలో శారద, సత్యనారాయణ, మోహన్‌బాబు, గొల్లపూడి మారుతీరావు, వేలు, రమాప్రభ, వై. విజయ ఇతర తారాగణం. సత్యమూర్తి కథకు డి. వి. నరసరాజు సంభాషణలకర్త. కె. వి. మహాదేవన్ సంగీత దర్శకుడు. కె. నరసింహం నాయుడు సమర్పించే ఈ చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు.

పి. ఎన్. ఆర్. మూవీస్‌లో సుమన్

"జనవరి 18న షూటింగ్ ముహూర్తం," అన్నారు రవిరాజా పినిశెట్టి. ఈయన దర్శకత్వంలో పింజల నాగేశ్వరరావు నిర్మించే చిత్రంలో సుమన్ సరసన రజని నాయిక.



"యమపాశం"లో శాంతిప్రియ

తాజ్‌మహల్ యాత్ర–రాధ



ఇటీవల అనుకోకుండా మూడురోజుల గాప్ దొరికితే, తాజ్‌మహల్ చూసొచ్చాను. ఎప్పుడూ బిజీగా ఉండే నాలాంటి ఆర్టిస్టులు అడపాదడపా అలాంటి చూడవలసిన ప్రదేశాలు చూసొస్తే, ఎంతో నూతనోత్సాహంగా ఉంటుంది!" అంటూ రాధ తన ఆగ్రా యాత్ర గురించి ఇలా వివరించింది.

"చాలా కాలంగా తాజ్‌మహల్‌ని చూడాలని ఆశ. ఎప్పుడెప్పుడు వీలవుతుందాని ఎంతో కాలంగా ఎదురు చూస్తూ వచ్చాను. సడన్‌గా 'పిక్‌పాకెట్' అనే తమిళ చిత్రం షెడ్యూల్ కేన్సిల్ అయింది. అంతే. ఎకాఎకీన అమ్మతో ఢిల్లీకి ఎగిరి వెళ్లాను. అక్కడున్న మా బంధువుల కారులో ఆగ్రాకు చేరుకున్నాం. ఇక తాజ్‌మహల్ ఎదురుగా నిలుచో గానే నన్ను నేను మరిచి పోయాను సుమండీ!

తాజ్‌మహల్ లోకి స్లిప్పర్స్‌తో వెళ్లకూడదు. స్లిప్పర్స్ లేకుండా ఎక్కువ దూరం నడిచే అలవాటు లేదునాకు. మెల్లగా లోపలికి ప్రవేశించాను. అదో స్వప్నసౌధంలోకి అడుగెట్టినట్లనిపించింది. గంభీర మైన వాతావరణం. ఆ రోజు జనం రద్దీ అంత ఎక్కువగా లేదు. ఎక్కువ జనసమ్మర్దం ఉంటే, ముంతాజ్ – షాజహాన్‌ల సమాధులవే అంటూ ఒక చోట చూపిస్తారట గైడ్‌లు. నిజానికి ఆ ప్రదేశం కిందనే ఉన్నాయి ఆ సమాధులు. వాటిని చూడడానికి మెట్లు దిగుతూ ఉంటే, రీరికార్డింగ్‌లా ఎక్కడో స్పీకర్‌లోంచి టేప్ చేసిన మృదుమధురమైన సంగీతం వినిపిస్తూంటే, ఎటువంటి వారికైనా హృదయం ద్రవించిపోతుంది. మరణించిన భార్య స్మృత్యర్థం ఎంత వ్యయ ప్రయాసలకోర్చి, అపురూప లావణ్యంతో షాజహాన్ ఆ జగత్ప్రసిద్ధికెక్కిన తాజ్‌మహల్‌ను నిర్మించాడు! బయట కొన్ని కుడ్యాలకు పొదగబడిన అతి ఖరీదైన నవరత్నాలను ఆంగ్లేయులు తీసుకెళ్లిపోయారట.

తాజ్‌మహల్‌ను కనులారాగాంచి బయటకు రాగానే మళ్ళీ ఈ లోకానికొచ్చి పడ్డట్లయింది. ఇంతలో పక్కన ఏదో గలభా. ఒక 13 ఏళ్ళ అమ్మాయిని ఇద్దరు పట్టుకొని చితక బాదుతున్నారు. దగ్గరికి వెళ్లి, ఏమిటని అడిగా. ఒక విదేశీ వనిత హేండ్‌బాగ్‌ను ఆ అమ్మాయి కాజేయడానికి ప్రయత్నించిందట. "నన్ను కొట్టకండి. ఇటుపైన దొంగతనం చేయను. ఖుదాకీ కసమ్" అని ఆ అమ్మాయి ఏడ్చి గోపెట్టినా వాళ్ళు దెబ్బలు కొడుతూనే ఉన్నారు. 'ప్లీజ్! ఆ అమ్మాయి ఇటుపైన దొంగతనం చెయనంటోందిగా? పాపం– వదిలేయండి!' అని కోరాను. వాళ్ళు వదిలేయగానే ఆ అమ్మాయి తుర్రున పారిపోయింది. వాళ్ళు మెల్లగా నా దగ్గర కొచ్చారు. 'మీరు సౌత్ ఇండియన్ స్టార్ రాధ కదండీ? మాకు ఆటోగ్రాఫ్ ఇస్తారా?' అంటూ జేబుల్లోంచి పుస్తకాలు తీశారు. విహారయాత్ర కొచ్చినా ఈ ఆటోగ్రాఫ్‌లు ఇచ్చే అవస్థ తప్పేలా లేదు.

మొత్తం మీద తాజ్‌మహల్ యాత్ర నాలో మరపురాని అనుభవంగా మిగిలిపోయింది".

–(జి. ఏ. జి.)

సినిమా

ఆర్. జె. ఆర్. ప్రొడక్షన్స్

"రాజమండ్రి పరిసరాలలో జనవరి 21 నుండి ఫిబ్రవరి 5 వరకు జరిగే రెండో షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు ఎస్. జయరామారావు. ఈయన నిర్మాణ సారథ్యంలో రావు గోపాలరావు సమర్పించే పై సంస్థ చిత్రంలో డాక్టర్ రాజశేఖర్, నదియా నాయకా నాయికలు. జగ్గయ్య, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రాళ్ళపల్లి, వేలు, ప్రదీప్‌శక్తి, చక్రపాణి, రాధాకృష్ణ, గరగ, జవ్వాది రామారావు, అన్నపూర్ణ, వై. విజయ, సంధ్య, బేబీ సుజిత, సుధారాణి తదితర నటవర్గం. తనికెళ్ళ భరణి మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, విజయ్ ఛాయ. ఏ. ఆర్. ప్రతాప్ సంయుక్త దర్శకత్వం, రాజు శిల్పం, శివ – రమణ సహకార దర్శకత్వం, సాహుల్ సాహసాలు, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, సురేష్ తాతాకూర్పుతో ఎస్. అంబరీష్ నిర్మించే ఈ చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకుడు.



"సింహస్వప్నం"లో జగపతిబాబు, వాణీ విశ్వనాథ్

"పార్థుడు" కృష్ణ

"మూడు పాటలను ఊటీలో, మిగతా చిత్రమంతా హైద్రాబాద్‌లో పూర్తి చేశాం. పోలీసు అధికారిగా కృష్ణ, లాయర్‌గా శారద అమోఘంగా నటించారు..' అన్నారు కె. ఎస్. ఆర్. దాస్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వడ్డే అంజమ్మ సమర్పించే శ్రీ బాలాజీ ఆర్ట్ కంబైన్స్ వారి "పార్థుడు" చిత్రంలో రాధ. నూతన్‌ప్రసాద్, శ్రీధర్, వేలు, వినోద్, రమణారెడ్డి, మునిరాజ్, అన్నపూర్ణ, వై. విజయ, చంద్రిక, రేఖ, కె ఎన్. టి. శాయి నటించారు. పరుచూరి సోదరుల రచన, చక్రవర్తి సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, వేటూరి గీతాలు. సలీం-శీను నృత్యాలు. కుర్రా రంగారావు –– పార్థసారథి . సంయుక్త దర్శకత్వం, సాహుల్ సాహసాలు. వేంకటేశ్వరరావు కూర్పుతో ప్రత్తిపాటి పుష్పలత, వడ్డే పుల్లయ్య నాయుడు సహ నిర్మాతలు."ఫిబ్రవరిలో విడుదల చేయాలని సంకల్పం" అన్నారు నిర్మాత వడ్డే బాలాజీరావు

ఫిబ్రవరి నెలాఖరున "విక్కీదాదా"

"నాగార్జున లాయరు. సమాజాన్ని ఉద్ధరించాలనే ఉద్దేశంతో కాలేజ్ నుంచి బయటకు వచ్చిన హీరో సమాజంలోని అస్తవ్యస్థ పరిస్థితులకు చలించి పోతాడు. తన చెల్లెల్ని హత మార్చారని సాక్ష్యం చూపినా న్యాయం జరగకపోవడంతో నల్లకోటును ధర్మదేవత ముఖం మీద విసిరి, అన్యాయాన్ని అన్యాయంతోనే ఎదిరించాలని నిర్ణయించుకొని విక్కీదాదాగా మారి, హంతకులను హతమారుస్తాడు. రాధ కారు మెకానిక్. హీరో చేసే ప్రతి పనిలో చేదోడు వాదోడుగా ఉంటూ, చివరికి తన ప్రాణాన్నే త్యాగం చేయవలసి వచ్చిన పాత్ర. 'మర్డ్'లో నటించిన కుక్క 'బ్రౌనో' ఈ చిత్రంలో ఆద్యంతం కనిపిస్తుంది", అన్నారు ఎ. కోదండరామిరెడ్డి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే కామాక్షి ఆర్ట్ మూవీస్ వారి "విక్కీదాదా" చిత్రంలో సత్యనారాయణ, జూహీ చావ్లా, రంగనాథ్, గొల్లపూడి మారుతీరావు, సుధాకర్, కన్నడ ప్రభాకర్, ప్రసాద్‌బాబు, బ్రహ్మానందం, థమ్, వినోద్, శ్రీవిద్య, వరలక్ష్మి ఇతర నటవర్గం. యండమూరి కథ, పరుచూరి సోదరులు స్క్రీన్‌ప్లే, గణేష్‌పాత్రో మాటలు రాశారు. రాజ్‌కోటి సంగీతం. సుధాకరరెడ్డి ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు, సుందరరాజా సహకార దర్శకత్వం, కె. సదాశివరావు సంయుక్త దర్శకత్వంతో మోహన్ ప్రొడక్షన్ కంట్రోలర్, సుబ్రహ్మణ్యం ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. "జనవరిలో షూటింగ్ పూర్తవుతుంది. ఫిబ్రవరి నెలాఖరున విడుదల చేయాలనుకుంటున్నాం", అన్నారు నిర్మాత డి. శివప్రసాదరెడ్డి.



Printed and Published for Nageswararao Estates Private Ltd; by S. Nageswararao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Chief Editor : S. Radhakrishna, Advisory Editor : Veeraji,
Editor M Madhavarao

Phones Bussiness 61247, 61248, 75569 and Editorial 75667

సినిమా...



"గడుగ్గాయి" తో రజని

"నీరాజనం" సినిమాస్కోప్ చిత్రం

."విశ్వాస్, శరత్‌బాబు అన్నదమ్ములు. శరత్‌బాబు, రాజలక్ష్మిని ప్రేమిస్తాడు. కాని, వివాహం చేసుకోలేక పోతాడు. దానితో శరత్‌బాబులో ప్రేమ స్థానంలో ద్వేషం చోటు చేసుకుంటుంది. తన సోదరుడు విశ్వాస్ కూడా అతను ప్రేమించిన శరణ్యా విషయంలో భంగ పడతాడేమో నని వారించాలని చూస్తాడు. కాని, అందర్నీ ఎదిరించి పెళ్ళి చేసుకున్న శరణ్యాను కోల్పోవడంతో విశ్వాస్ మతిభ్రష్టుడవుతాడు. అమెరికా నుంచి వచ్చిన శరణ్యా చెల్లెలి వల్ల మామూలు మనిషి అవుతాడు. కా[illegible] తనను పెళ్ళి చేసుకోమని విశ్వాస్ అడిగి[illegible] ఆమె తిరస్కరిస్తుంది. దీనితో కథ ఎ[illegible] మలుపులు తిరుగుతుంది.

డిసెంబర్ 3నుంచి 15 వరకు జ[illegible] షెడ్యూల్‌లో ఆరు పాట[illegible] చిత్రీకరించాం. రెండవ షెడ్యూల్ జన[illegible] మూడవ వారంలో మద్రాసు[illegible] జరుగుతుంది. చివరి షెడ్యూల్ ఊటీలో ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు. ఈ షెడ్యూల్‌లో మిగిలిన 4 పాటలు చిత్రీకరిస్తాం. ఖరీదైన అత్యాధునిక కెమెరా వగైరా పరికరాలను ఉపయోగిస్తున్నాం. మార్చి 30న విడుదల", అన్నారు లలిత శ్రీ కంబైన్స్ అధినేత ఆర్. వి. రమణమూర్తి. ఈయన నిర్మిస్తున్న "నీరాజనం" చిత్రంలో విశ్వాస్, శరణ్య (ద్విపాత్రలు), శరత్‌బాబు, జె. వి. సోమయాజులు, రాజ్యలక్ష్మి వగైరా నటవర్గం. ఆర్. వి. రమణమూర్తి కథకు యద్దనపూడి సులోచనారాణి ట్రీట్‌మెంట్ రాశారు. ఆత్రేయ సంభాషణలకర్త. ఓ. పి. నయ్యర్ స్వరకల్పనలో ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, వెన్నెలకంటి గీతాలు రాశారు. బి. చలం శిల్పం, మాధురి నృత్యాలు, పి. శివసత్యనారాయణ-మురళి ప్రొడక్షన్, లెనిన్‌బాబు కూర్పుతో ప్రముఖ ఛాయాగ్రాహకుడు అశోక్ కుమార్ దర్శకుడు. ●